అధీకార నివేదిక

(పన్నెండవ సమావేశము: ఇరవై ఒకటవ రోజు)

గురువారము, 17 మార్చి, 1994

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రశ్నలు – వాయిదా సమాధానములు

నార్కెట్‌పల్లి వద్ద 220 కె.వి. సబ్ స్టేషన్

172—

*9311– శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ).– విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి గ్రామంలో లేదా నార్కెట్‌పల్లి గ్రామం చుట్టూ పక్కల 220 కె.వి. సబ్ స్టేషన్‌ను నిర్మించుటకు ప్రతిపాదన ఉన్నదా:

(ఆ) అయినచో, అది ఎప్పటిలోగా ప్రారంభించబడును?

విద్యుచ్ఛక్తి శాఖమాత్యులు (శ్రీ ఎస్. చంద్రశేఖర్):– (అ) అవునండీ. నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లిగాని లేదా ఆ గ్రామం చుట్టుపక్కలగాని 220 కిలో వాట్ల ఉప కేంద్రాన్ని నిర్మించే ప్రతిపాదనను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ పరిశీలిస్తున్నది.

(ఆ) పరిశీలన జరిపిన మీదట, సదరు ప్రతిపాదన అవసరమైన, సాధ్యమైనదని భావించినట్లయితే పనులను 1996-97/1997-98 నాటికి పూర్తిచేయడమవుతుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఎలా ఉందంటే, ఇంటిముందు ఒకాయన వచ్చి అన్నంపెట్టమని అంటే, పెట్టా ఇక్కడ కూర్చోమని అంటే, పెడ్తుందని వాడు అక్కడే కూర్చొని ఉంటే ఆకలికి ప్రాణం పోయిందట, కాబట్టి మంత్రిగారు.....

(అంతరాయం)

*An asterisk before the name indicates confirmation by the Member.

నార్కెట్‌పల్లి దగ్గర 220 కె.వి. సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గత 4 సంవత్సరాలుగా అనేక ప్రయత్నాలు చేస్తున్నాము. ల్యాండ్ కూడా ఇవ్వడం జరిగింది. పోయిన నెల పేస్తామన్నారు, పోయిన నెల నర్సీ మొదలుపెట్టాలున్నారు. బోర్డ్ వారిది తప్పా, ప్రభుత్వానిది తప్పా, కిందఉన్న ఆఫీసర్సుది తప్పా? ఎమీ తెలియడం లేదు. నల్గొండలో టౌన్‌లో పవర్ ప్రాబ్లమ్ ఉంది. రో వోల్టేజీ ఉంది. 132 కె.వి. సబ్ స్టేషన్ నల్గొండలో ఉన్నది కానీ చామన్నపేటలో ఉన్న వాటి కెపాసిటీ ఇవ్వడంలేదు. కాబట్టి ప్రయారిటీ బేసిస్‌లో తీసుకోవాలనే కార్యక్రమం చాలాకాలంగా ఉంది. ఒకమ్మెపు అర ఏకరము, ఒక ఎకరం రైతులు వెంటబడి ఎండిపోయి నానా ఇబ్బందులు పడుతూ ఉన్నా సీమ్మకు నీరెత్తిన్నుకూర్చుంటారు. ఇది అర్థం కావడం లేదు. ప్రాజెక్టు పోయిన తర్వాత ఇస్తారా? అదేవిధంగా నల్గొండ జిల్లాకు రు. 140 కోట్లతో ఫ్లెలెట్ స్కీమ్ పేపర్ చేస్తామని వాళ్ళో జర్మన్ పెట్టుకొని ఏషియన్ బ్యాంక్, వరల్డ్ బ్యాంక్‌లతో చేస్తామన్నారు. మొత్తం జిల్లాలో లో వోల్టేజీ ప్రాబ్లమ్ ఉంది ఇ సబ్ స్టేషన్ లేదని స్కీమ్ మొత్తం పెండింగ్‌లో ఉంది. నల్గొండ టౌన్‌కే రు. 5 కోట్లతో ఫ్లెనెట్ స్కీమ్ చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉంది. కిష్టర్తిలో, అస్పాజిపేటలో సబ్ స్టేషన్లు కావాలని గత రెండు సంవత్సరాలుగా పోరాడుతున్నా డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్ ఉంది. డిపార్ట్‌మెంట్ ఉద్దేశమేమిటి? ప్రభుత్వ ఉద్దేశమేమిటి? నల్గొండ రైతులను ఆదుకుంటారా లేదా? సవతితల్లి ప్రేమ ఎందుకో జిల్లాకు. తెలుగుదేశం ప్రభుత్వంలో 35 సబ్ స్టేషన్‌లు ఉంటే, 87 సబ్ స్టేషన్లు తీసుకొచ్చామని అంటారు. దీనిని త్వరగా చేయడానికి ప్రయత్నం చేయాలి.

మిస్టర్ స్పీకర్:–ఈ క్వశ్చన్‌లో అన్ని సబ్ స్టేషన్లు ఉన్నాయా?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– నార్కెట్‌పల్లిలో 220 కె.వి. సబ్ స్టేషన్ నల్గొండకు రు. 140 కోట్లతో ఫ్లెలెట్ స్కీమ్ నల్గొండ టౌన్‌కి ఎంత సమయంలో చేస్తారు? ఎప్పటి లోపల చేస్తారు, చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– ఫ్లెలెట్ స్కీమ్ ఈ ప్రశ్నతో సంబంధం లేదు. 220 కె.వి. సబ్ స్టేషన్ అతిత్వరలో వారం, పది రోజులలో సాంక్షన్ చేయిస్తాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అది నల్గొండ జిల్లాకు సంబంధించినదే. రైతుల విషయం. చెప్పామ్మ కదండీ.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– ఫ్లెలెట్ స్కీమ్ సెంట్రల్ స్కీమ్. దానికి సెపరేట్ క్వశ్చన్ వేయండి. దీనికి మాత్రం శాంక్షన్ చేయిస్తాము.

మిస్టర్ స్పీకర్:– దీని వివరాలు ఉంటే వాళ్ళని పంపించండి. అక్కడ ఇస్తే సమాచారం ఇస్తారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, మేము సమాచారం అడిగాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- మంత్రిగారు 220 కె.వి. సబ్ స్టేషన్ పరిశీలనలో ఉందన్నాము. పరిశీలనకాగానే చేస్తామన్నారు. నల్గొండలో ఉన్న [illegible] నాగార్జునసాగర్ నుండి రావడంవల్ల లో వోల్టేజ్ మూలంగా ఈ సంవత్సరం [illegible] ఎకరాలు ఎండిపోయాయి. మిపన్లు కాలిపోయాయి. పెంజు నాగ్రెంపల్లి 220 కె.వి. సబ్ స్టేషన్ నిర్మించడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. అలాగే నల్గొండ జిల్లాలో ఇంకా ఏ ఏ సబ్ స్టేషన్లు తీసుకువస్తారు. సమాధానం చెప్పండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- గౌరవ సభ్యులు అడిగినదానికి ఇంతకుముందే సమాధానం చెప్పాను. వారంరోజులలో శాంక్షన్ చేయిస్తాము 1996-97లో పూర్తి చేయడానికి 1995-96లో పెట్టడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- నల్గొండలో 132 కె.వి./220 కె.వి. సబ్ స్టేషన్లు ఇంకా వచ్చే సంవత్సరం కన్సిడర్ చేసే ఉన్నాయా చెప్పండి, ఎందుకంటే అక్కడ లో వోల్టేజ్ ఉంది.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- భువనగిరిలో 220 కె.వి. సబ్ స్టేషన్ 1995-96లో తీసుకుంటున్నాము, చౌటుప్పల్, పాలిగొరారంలో 132 కె.వి. సబ్ స్టేషన్ తీసుకుంటున్నాం.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గత సంవత్సరమే 220 కె.వి. సబ్ స్టేషన్ భువనగిరికి మంజూరు అయ్యింది. స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము, ఒక సంవత్సరం నుండి వేపట్టకపోవడానికి కారణాలేమి? 132 కెవి. చౌటుప్పల్, 220 కె.వి. భువనగిరి నా నియోజకవర్గంలో వస్తాయి. గత సంవత్సరం నుండి అక్కడ స్థలం ఇస్తామన్నప్పటికి మొదలు పెట్టకపోవడానికి కారణాలేమి? అంతేకాకుండా మొన్ననే ప్లానింగ్ బోర్డులో రెజిల్యూషన్ చేశాము. భువనగిరి 220 కె.వి. సబ్ స్టేషన్ రంగారెడ్డికో వేరేచోటకో షిఫ్ట్ చేసే ఆలోచన మానుకోవాలని చేశాము. మార్చడానికి వీలు లేదని, రిజిల్యూషన్ చేయడం జరిగింది. ఇప్పుడు ఈ సంవత్సరం 220 కె.వి. సబ్ స్టేషన్ ఎప్పుడు వేపడ్తారు? ఎందుకంటే మా వద్ద లో వోల్టేజ్ ఉంది.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- 1995-96లో చేపడ్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):- 1995-96లో కాదు, 94-95 అనండి, శాంక్షన్ అయ్యింది క్రితం సంవత్సరం.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- ఆల్రెడీ ప్రోగ్రామ్‌లో ఫిక్స్ అయ్యింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నార్కెట్‌పల్లి 1995-96లో అన్నారు. కానీ 1994-95లోనే తీసుకోండి. ఇంకొకటి 95-96లో తీసుకోండి. అంతవరకూ లో వోల్టేజ్ ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది. భువనగిరి 1994-95లో తీసుకోండి.

కే, ఎస్· చంద్రశేఖర్:- ప్రయత్నం చేస్తాము, చేసుకుంటాము·

శ్రీ ఎ మాధవరెడ్డి:– గత సంవత్సరం మంజూరయ్యింది· ఒక సంవత్సరం నుండి పెండింగ్‌లో వుంది· 94-95లో తీసుకోమని అడుగుతున్నాను·

శ్రీ ఎస్· చంద్రశేఖర్·– 1994-95లో తీసుకుంటాము·

శ్రీ ఎమ· వెంకటేశ్వరరావు (దీప్‌పల్లి):– కృష్ణా, గుంటూరు, వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరిలో ఎన్ని యూనిట్స్ ఎలక్ట్రిసిటీ కాలుతోంది· ఎంత రెవిన్యూ వస్తుంది· బకాయి ఎంత ఉంది· తెలంగాణాలో బకాయి ఎంత ఉంది· మార్కాలగూడలో కరెంటు 15, 16 గంటలు ఉంటే అక్కడి నుండి నా నియోజకవర్గానికి కరెంట్‌మస్తు, మావగ్గ మాత్రం 12, 13 గంటలు మాత్రమే ఉంటుంది మార్కాలగూడ నుండి నందిగామకు ఆపరేట్ చేస్తారు· మేము ప్రతీసారి బిల్లు కడ్తూ ఉంటాము నల్గొండ జిల్లాలో ఎంత బాకాయి ఉందో, ఖమ్మంలో ఎస్సీ కొబ్బి ఎకాయి ఉందో దయచేసి చెప్పండి·

మిస్టర్ స్పీకర్:- మీరు పంపించండి, సమాధానం నేను చెప్పిస్తాను·

శ్రీ సి· ముత్యంరెడ్డి (దొమ్మాట).– సిద్దిపేటలో పొలాలు ఎండిపోతున్నాయి· అక్కడ 220 కె·వి· సబ్ స్టేషన్ ఎప్పుడు ప్రారంభిస్తారు· దాని వ్వెన్స్‌కి టెండర్స్ పిలిచారా ఈ విషయం మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను·

(అంతరాయం)

8·40 శ్రీ ఎస్ చంద్రశేఖర్:– అధ్యక్షా, టెండర్లు పిలవడానికి నిర్ణయం చేశాము· పది, ప. పదిహేను రోజులలో జరుగుతుంది·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రం అంతట 13 గంటలు కరెంటు ఇస్తామని చెప్పారు, నల్గొండ జిల్లాలో కనీసం రెండు గంటల్నైనా కంటిన్యువస్‌గా కరెంటు రావడం లేదు, కాబట్టి ఎన్ని గంటలు కరెంటు కంటిన్యువస్‌గా సరఫరా చేస్తారు, రెండు గంటలా? నాలుగు గంటలా? లేక పది గంటలా ఖచ్చితంగా చెప్పండి· ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు, రైతులు చాలా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా మానవతా దృష్టితో చెప్పాలండి·

శ్రీ ఎస్· చంద్రశేఖర్:– చర్య తీసుకొంటున్నాము అధ్యక్షా·

కరీంనగరు – ఆదిలాబాదు జిల్లాలను కలుపుతూ గోదావరిపై వంతెన

173—

*9306– శ్రీ వి· శేషిరెడ్డి (పత్తికొండ):– రోడ్లు, భవనముల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగరు – ఆదిలాబాదు జిల్లాలను కలుపుతూ గోదావరినదిపై వంతెన గత 16 సంవత్సరములుగా నిర్మాణంలోనే ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అలశ్యము కారణంగా అంచనా వ్యయం మూడింతలు పెరిగిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరుషంతెన నిర్మాణము ఏ దశలో ఉన్నది· అది ఎప్పటిలోగా పూర్తి కాగలదు?

రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ టి· పురుషోత్తమరావు):– (అ) ఈ వంతెన నిర్మాణం 1980, మే నుండి మాత్రమే జరుగుతున్నది·

(ఆ) నిర్మాణ ఖర్చులు పెరిగాయండీ·

(ఇ) ఫినిషింగ్ తప్ప వంతెన భాగం దాదాపుగా పూర్తి అయింది· అప్రోచ్ పనులతో సహా మొత్తం పని 1994, ఏప్రిల్ నాటికి పూర్తిగాగలదని ఆశిస్తున్నాము·

జి· నర్సయ్య (ఎల్లందు):– అధ్యక్షా, ఇది గౌరవనీయులు శ్రీ వెంగళరావుగారు ఉన్నప్పుడు పునాది రాయి వేశారు· కొత్తగూడెం నుంచి బెల్లంపల్లిలోని మాదన వరకు కోల్ బెల్ట్ రోడ్‌గా నామకరణం చేసి ఆ రోజు ప్రారంభించారు· కానీ 16 సంవత్సరాలు అయినా పూర్తి కాలేదు· ప్రారంభించిన అప్పుడు దాని అంచనా ఎంత? ఈ రోజుకి అంచనాలో ఎంత వరకు పెరిగాయి? ఎప్పటి వరకు పూర్తి చేస్తారు?

శ్రీ టి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, దిని అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ 4-8-1977లో జరిగింది· ఇప్పుడు దాని అంచనా 210 లక్షలు· టెక్నికల్ సాంక్షన్ 11-11-1991న జరిగింది· తరువాత ఆ రోజు టెక్నికల్ సాంక్షన్ 220 లక్షలు ఇచ్చారు, దాని టెండరు 23-1-1978న పిలిచారు· లోయస్ట్ టెండర్ 1979లో ఒప్పుకొని స్టేట్ హోండ్ ఓవర్ చేయడం జరిగింది· ఇప్పుడు దాని అంచన 569 లక్షలు· ఈ పని ఏప్రిల్ వరకు పూర్తి చేస్తాము·

శ్రీ వి· పురుషోత్తమరావు:– మంత్రిగారు మూడు కోట్ల రూపాయలు ఎక్కువ ఖర్చు పెట్టి పూర్తి చేయడం జరుగుతోంది, దీనికి సంబంధించిన అధికారులు కారణమా? కాంట్రాక్టర్స్ కారణమా? ప్రభుత్వం అమౌన్ట్ విడుదల చేయడంలో ఆలేశ్యమా? దాని కారణాన ఇన్ని సంవత్సరాలు ప్రజలకు అసౌకర్యం కల్గింది, అదే విధంగా ప్రభుత్వానికి మూడు, నాలుగు కోట్ల రూపాయలు ఎక్కువ ఖర్చు పెట్టడం జరిగింది· దీనికి బాధ్యులను గుర్తించారా?

శ్రీ టి· పురుషోత్తమరావు:-ముందే మనవి చేసినట్లు అక్నువల్గా పని 1980లో ప్రారంభింపబడినది, మొదటి కాంట్రాక్టర్ పనిని ఆపినందువల్ల అతనిని క్యాన్సిల్ చేయడం జరిగింది· 2-5-1980న రెండవ కాంట్రాక్టర్‌కి ఇవ్వడం జరిగింది· టార్గెట్ డేట్ 11-2-1983న ఇవ్వడం జరిగింది, అయినా అతను పూర్తి చేయలేదు· దీనిని ఈ మధ్యనే 27-12-1993న స్టేట్ ఇన్స్‌పెక్ట్ చేశాము, ఏప్రిల్ వరకు పని పూర్తి అవుతుంది·

మిస్టర్ స్పీకర్:- అమౌంట్ ఎంత స్పెండ్ చేశారని అడుగుతున్నారు·

శ్రీ పి·పురుషోత్తమరావు:- బాధ్యులు ఎవరండి····

శ్రీ టి· పురుషోత్తమరావు:- బాధ్యులు ఎవరు అనే ముచ్చట· కాదు· అక్నువల్గా 12-5-1980న పని ప్రారంభించడం జరిగింది, పని ప్రారంభించి మొట్టమొదట ఇచ్చినప్పుడు డిజైన్ స్పెసిఫికేషన్స్, టెండర్స్, వాళ్ళని పిలిచారు, ఆ టెండర్లు పిలవడంద్వారా డిజైన్ స్పెసిఫికేషన్స్ ఇచ్చి కాంట్రాక్ట్ సెటిల్ చేయడంలో కొంత జాప్యం జరిగింది, ఇది 1980 నాటి ముచ్చట·

శ్రీ వి· నాగేశ్వరరావు:- వంతెన నిర్మాణం త్వరలో పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటి? తీవ్రమైన జాప్యం జరగకుండా ఉండడానికి ఎవరైనా ప్రయివేటు వ్యక్తులు కాని, సంస్థలు కానీ ముందుకు వస్తే, టోల్‌గేట్ కలెక్ట్ చేసుకొనే ప్రతిపాదన ఏమైన ప్రయివేటు సంస్థలకు కన్‌స్ట్రక్షన్ వర్క్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా? టోల్ గేట్ టాక్స్ కలెక్ట్ చేయాలనే ప్రతిపాదన పెద్ద పెద్ద వంతెనలపైన ఏమైనా ఉన్నదా, ఉంటే అది ఎంత వరకు నిజం· ప్రభుత్వం దీని గురించి ఏమి ఆలోచిస్తున్నది·

శ్రీ టి· పురుషోత్తమరావు:- నిజమే, ఈ బ్రిడ్జ్ ప్రయివేట్ వారికి ఇచ్చి తొందరగా కంప్లీట్ చేయాలనే ఉద్దేశ్యంతో టోల్‌టాక్స్‌ని కలెక్ట్ చేస్తే బాగుంటుందన్న మాట వారు చెప్పిన దానిని పరిశీలిస్తాము·

మారిషస్‌కు పాల ఎగుమతి

174—

*9323- సర్వశ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి), కె· యాదగిరిరెడ్డి (రామన్నపేట), సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్), మహమ్మద్ రజబ్ అలీ, (సుజాతనగర్), కె· బిక్షం (బూర్గంపాడు), వి· నాగేశ్వరరావు (ఖమ్మం):- పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మారిషస్‌కు పాలను ఎగుమతిచేసే ఒక పథకమును ప్రభుత్వం చేపట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఎప్పటినుంచి పాలను ఎగుమతి చేస్తారు; పాలధర ఎంత;

(ఇ) ఎగుమతి చేయతలపెట్టిన పాల పరిమాణం (లీటర్లలో) ఎంత?

పాడిపరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):– (ఆ) అవునండీ, మన ప్రతిపాదనలకు మారిషస్ ప్రభుత్వం నుండి సమాధానం అందవలసి ఉంది·

(ఆ) (ఇ) అందువల్ల, ఎంత పరిమాణంలో పాలు ఎగుమతి చేసేది, ఏతేదీ నుండి ఎగుమతి చేయడం ప్రారంభించేది ఇప్పుడే చెప్పడం తొందరపాటు చర్య అవుతుంది·

శ్రీ డి. చినమల్లయ్య:– అవునండీ అని మంత్రిగారు అంగీకరించారు అలా అన్నప్పుడు మారిషస్‌వారితో సంప్రదించి ఈ పథకం వేశారా? వారితో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే పథకం వేశామా? ఒక వేళ వారితో సంప్రదించి పథకం వేస్తే ఎంత పాలు వారు తీసుకొంటామని అన్నారు? ఎంత ధర ఇవ్వగల్గుతారు ఏ పరిమాణంలో పంపించాలని మన ప్రభుత్వం ఆలోచించలేదా?·ఒక వేళ ఆలోచించక పోతే మరి వారు అంగీకరించలేదా? వారు అంగీకరిస్తే ఈ పరిమాణం చెప్పడానికి ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తోంది?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, 23-11-1993న మారిషస్ ప్రధాని శ్రీ అనిరుధ్ జగన్నాథ్‌గారు పుట్టపర్తి సందర్శించినప్పుడు నన్ను ముఖ్యమంత్రిగారి తరఫున అక్కడికి పంపించారు, ఆ రోజు వారితో నేను మా జిల్లా కలెక్టర్ మిగిలిన అధికారులు, మారిషస్ విద్యాశాఖ మంత్రితో కలిసినప్పుడు వారితో చర్చించినప్పుడు వారు నూటికినూరు పాళ్లు పాలు, పాల ఉత్పత్తులు దిగుమతి చేసుకొంటామని చెప్పారు· అక్కడ నివసిస్తున్న వారు ఎక్కువగా భారతదేశం నుంచి వెళ్లిన వారే కాబట్టి ఇక్కడ మా దగ్గర ప్రొడ్యూస్ ఎక్కువగా ఉంది కాబట్టి ఆ ప్రొడ్యూస్‌ని తీసుకోండని చెప్పినప్పుడు వారు ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకోవడం జరిగింది, ఆ డిటేల్స్ పంపించుతామని చెప్పడం జరిగింది· ఆ డిటేల్స్ పంపించాము· గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారికి 14-12-1993న ఉత్తరం వ్రాయడం జరిగింది· మన ప్రధాన మంత్రిగారు దానిని మారిషస్ ప్రధానమంత్రితో మాట్లాడతామని చెప్పారు, తరువాత బలరాం జక్కర్, ప్రణబ్ ముఖర్జీ వారితో కాంటాక్ట్ చేస్తామని చెప్పి ఇక్కడి ప్రొపోస్ ఏమని, ప్రొడక్ట్స్ ఏమని, అన్ని వివరాలు ఇవ్వమని మనవి అడుగగా మనం అవి అన్నీ వారికి పంపించడం జరిగింది· కాని ఇంతలోనే ఫిబ్రవరిలో అక్కడ స్నెక్లోన్ రావడం జరిగింది· అందువల్ల, అక్కడ నుంచి ఒక మేసేజ్ వచ్చింది, ఇప్పుడు స్నెక్లోన్ వచ్చింది, ఇప్పుడు మాట్లాడడానికి అనువైన పరిస్థితి కాదు మళ్లీ మేము కాంటాక్ట్ చేసి చెపుతామని సమాచారం వచ్చింది· అందువల్ల రిప్లయి కోసం వేచి చూశాం· ఇదివరలోనే మా అధికారులను గల్ఫ్ దేశాలకు పంపించడం జరిగింది, మిగిలిన దేశాలకు పంపివండం జరుగుతోంది, గల్ఫ్ నుంచి ఆర్డర్స్ కూడా వచ్చాయి 36 ఉన్నుల మొదటి కన్‌సైన్‌మెంటుగా ఘీ ఎక్స్‌పోర్ట్ చేయడం జరిగింది· ఇప్పుడు డుబాయికి 30 మెట్రిక్

టన్నుల ఘీనీ, అలెగ్జాన్‌డ్రియా కి 400 మెట్రిక్ టన్నులు మిల్క్ పౌడర్ కావాలని చెప్పి యింక్వయిరీస్ వచ్చాయి. గల్ఫ్ దేశాలలో ఏజన్సీలు కూడా పెట్టాలని మేము ఆలోచిస్తున్నాము.

10.50 శ్రీ నిహోష్. విశ్వేశ్వరెడ్డి:– మన రాష్ట్రంలో యిప్పుడు ఎన్ని లీటర్ల పాల ఉత్పత్తి 3. ఇరగుతున్నది. అది మన ప్రజలకు సరిపోగా ఎంత మిగులుతున్నది? మిగిలిన దానిని మీరు ఎగుమతి చేస్తారు కదా? ఎగుమతి చేసేందుకు తిరిగి మారిషస్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి అగ్రిమెంటు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– ఒక ప్రభుత్వానికి సంబంధించినదే అగడమంటున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, వాళ్లనుంచే ప్రత్యుత్తరం వచ్చినవెంటనే వాళ్లతో సంప్రదించి పంపడం జరుగుతుంది.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్:– అధ్యక్షా, మన రాష్ట్రంలో పాల ఉత్పత్తిలో మిగులున్న మాట వాస్తవమేనా? వాటి అమ్మకాలకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– దాదాపు 13 కోట్ల రూపాయల విలువగల పాల ఉత్పత్తి నెల్లలు వున్నాయి. దాని వివరాలలో నెయ్యి గురించి ప్రస్తావించం లేదు. ఇక్కడ బి.టి.డి. వారు కొంటున్నారు. మిగిలినది పౌడర్. అదికూడా ఇప్పుడు సమ్మరు సీజను కాబట్టి ఏదో లీక్విడేట్ చేసి అమ్మే అవకాశంవుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పుడు పాల ఉత్పత్తులు మిగులు తున్నాయని మంత్రిగారు చెప్పారు. దీనిని ఈ ప్లాదరాబాదు, పెద్ద పెద్ద టౌన్లలో ఎండాకాలం గనుక మజ్జిగ, పెరుగు రూపంలో ఎక్కువ షాపులు పెట్టి వికయిస్తే, మిగులు సమస్య లేకుండా పోతుంది కదా? ఆవిధంగా రైతులకు మిగులు సమస్య లేకుండా చేయడానికి ప్రయత్నిస్తారా?

మిస్టర్ స్పీకర్:– ప్రతిపాదన అందవలసి ఉంది అన్నప్పుడు, యిక పాల ఉత్పత్తిలో సర్‌ప్లస్ ఎలా వస్తుంది?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మరిషస్ నుంచి ప్రతిపాదన అందవలసి వుంది అంటున్నారు కనుక పాల ఉత్పత్తుల మిగులును వేరే రూపంలో అమ్మకం జరిపి రైతులకు నష్టం కలుగకుండా చేసేందుకు పట్టణాలలో మజ్జిగ, పెరుగు షాపులను పెట్టించి అమ్మకాలు జరిపిస్తారాని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– గౌరవ సభ్యులు మంచి సలహా యిచ్చారు. దానిని తప్పకుండా అటువంటి చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– మంత్రిగారు కొంచెం ఆలోచించి చెప్పండి. మన దేశంలో పాల వాడకం అంటే, పాల కన్‌జంప్‌షన్‌తో తలసరి చాలా తక్కువగా ఉపయోగిస్తున్నారని యితర దేశాలతో కంపేర్ చేస్తే తెలుస్తుంది. మరి మనదేశంలో పాల ఉత్పత్తులు కూడా తక్కువగా వున్నాయిన ఫెడరేషన్స్ ద్వారా తెలుస్తున్నాయి. మరి అవి నష్టాల ఊబిలో కూరుకుపోయినప్పుడు, మారిషస్‌కు యిస్తాం, పంపుతాం అంటూ ఈ ప్రకటనలు ఏమిటి? మనకే తిండికి గతిలేనప్పుడు వేరే వాళ్లకు పెట్టడం ఆలోచన ఎందుకు చేస్తున్నారు? మరి ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూసి ఈ పాల ఉత్పత్తులను పెంచి, మన తలసరి పాలవాడకం రేటును పెంచడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అభివృద్ధిచెందిన దేశాల పాలవాడకం రేటు స్థాయితో మనదేశాన్ని చేర్చడానికి ఏమి చర్యలు తీసుకుంటారో తెలుపండి?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పినట్లు మన దేశంలో పాల పర్‌కాపిటా కన్‌జంప్‌షన్ చాలా తక్కువగా వున్న మాట వాస్తవం. అయితే యిది, ఒకటి, రెండు రోజుల్లోనూ, కొద్ది కాలంలోనూ పెంచడానికి సాధ్యం కాదు, ఎందుకంటే మన ఆర్థిక పరిస్థితులు కూడా సహకరించవు. ఇప్పుడు మనదేశంలో తలసరి పాలవాడకం 250 గ్రాములు వుండాల్సింది 178 గ్రాములుగానే వుంది. మనకు వున్న మీగులును ఖర్చుపెట్టడానికిగానీ, ఎగుమతి చేయడానికి గానీ, రైతులను ఆదుకోవడంలోగానీ ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటోంది.

శ్రీ పి. వెంకట్రావు (నూజివీడు):– అధ్యక్షా, ఇప్పుడు ఇంటర్నల్ సూర్‌ప్లస్ వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని ముఖ్యమంత్రిగారన్నారు. మరి ఈ ఉత్పత్తి పదింతలు పెరగడానికి అవకాశాలు చాలా వున్నాయి. కొత్తగా వచ్చిన దేశాలలోని వాళ్లకు, రష్యాలోనూ పాల ఉత్పత్తులలో యిబ్బందులు వున్నాయి.. కనుక మొత్తం వాటిని చూసేందుకు ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి ఎక్స్‌పోర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఎందుకంటే గుజరాత్ వాళ్లు ఎక్స్‌పోర్ట్ చేస్తున్నారు. మరి మన వాళ్లు కూడా అలా ఎక్స్‌పోర్ట్ చేస్తారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– చాలా మంచి సలహానండి, నేను చూస్తాను.

టి.బి. అనుపత్రిని జనరల్ అనుపత్రిగా మార్చుటకు కమిటీ నివేదిక

175—

*9334–సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్), బి. వెంకటేశ్వరరావు (మధిర), డి. రాజగోపాల్ (ఆచంట), పి. రామయ్య (నీడుమోలు):– ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వైద్యరాబాద్‌లోని ఛాతీ వ్యాధుల ఆసుపత్రిని జనరల్ ఆసుపత్రిగా మార్చడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ తన నివేదికను సమర్పించిందా; అయినచో, అందుపై తీసికొన్న చర్యఏమి:

(ఆ) ఫిర్యాదులుగా టి.బి.తో బాధపడుతున్న వ్యవసాయకార్మికుల ప్రయోజనాల [illegible], వాళ్ళ వ్యాధుల అనుపత్తిని ప్రభుత్వం కొనసాగిస్తుందా; అదే అవరణలో ప్రత్యేకంగా జనరల్ అనుపత్తిని ప్రభుత్వం నెలకొల్పుతుందా?

ఉప్పర్, ఆరోగ్య కార్యా మంత్రి (శ్రీ ఎన్. రాఘువరెడ్డి):- (అ) అవునండి. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ ఎన్. రాఘువరెడ్డి:- మంత్రిగారు ఒక ప్రశ్నకు జవాబు అన్నారు. ఇప్పుడు చెస్ట్ హాస్పిటల్ అది చాలా మంది గ్రామాలలోని హరిజన, గిరిజనులు తదితర [illegible] వారికి టి.బి. మొత్తం మొత్తంగా యింట్లో కూర్చుని ఒకటిన్నర సంవత్సరం మందులు తినలేకపోవడంతో వారికి ఆ వ్యాధి తిరగబెట్టడంతో ఆలాంటి క్రానిక్ వ్యాధుల కొరకు యిక్కడ చేరి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. మరి అలాంటి దానిని భద్రతతంగా వుంచకుండా తీసి వేస్తానడం బాగాలేదు. దానిని తీసి వేసి జనరల్ హాస్పటల్‌గా మారుస్తున్నాం అన్నారు. మరి అంత పెద్ద అవరణ వున్నప్పుడు యింకో హాస్పటల్ జనరల్‌కొరకు పెట్టవచ్చుకదా? దీనిని తీసి వేస్తే పేద ప్రజలు యిబ్బంది పడుతారు.

శ్రీ కె. రోశయ్య:- ఒక నాడు క్షయ అన్నది అంటువ్యాధనీ, దానిని ట్రీట్ చేయడానికి ఏనాలేటెడ్‌గా ప్రత్యేకమైన హాస్పటల్ వుండేది. ఇప్పుడు అనేక వైద్య, శాస్త్రీయ పరిశోధనల ద్వారా మార్పుల ద్వారా ఈ జబ్బు కొరకు ప్రత్యేకమైన హాస్పటల్ అవసరం లేదనీ, అయినా ప్రజల కోరిక ప్రకారం చెస్ట్ హాస్పటల్‌ను జనరల్ హాస్పటల్‌గా మార్చాలన్న విజ్ఞాపనలను పరిశీలించి అందులో వున్న 670 పడకలలో సుమారుగా కొన్ని ఈ వ్యాధి కొరకు దెడ్ వుంచి, తక్కిన వాటిని జనరల్‌గా మార్చడం జరుగుతుంది. అది కూడా ప్రభుత్వం ఒక కమిటీ వేసి విచారణ చేసి, దీనిని డి.యం.ఇ వాళ్ళు యింకా లోతుగా పరిశీలించిన అనంతరం హాస్పటల్‌ను మార్చడం జరగుతుంది. అదికూడా ఈ 1993-94లో కాదు, 1994-95లో ఆలోచిద్దాము.

శ్రీ ఎస్. రాఘువరెడ్డి:- సమస్య అన్నది మీరన్న జనరల్ హాస్పటల్‌ను అక్కడే పెట్టినట్లయితే, అసలే అది అంటువ్యాధి, ఇతరులకు కూడా యిబ్బంది కలుగుతుంది; నేననేది. అది కాదు. అక్కడ అంత అవరణ వుంది. కనుక అక్కడే యింకో హాస్పటల్ కట్టండి. దీనిని యథాతథంగా వుంచండి. క్యానిక్ డిజీజ్‌ను ట్రీట్‌మెంట్ పొందడానికి పేద ప్రజలు యిక్కడికి వస్తూ వుంటారు. పట్టణ ప్రజలను నేను వద్దనడం లేదు; అంత పెద్ద అవరణ వుంది కనుక అక్కడే యింకో హాస్పటల్ జనరల్ కొరకు కట్టి, ఇప్పుడున్న చెస్ట్ హాస్పిటల్‌ను యథాతథంగా వుంచండి.

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అది నా నియోజకవర్గానికి సంబంధించినది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మీ నియోజకవర్గానికి సంబంధించినదీ అయితే అయ్యండి వద్దు నేనన్నది·····

(అంతరాయం)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా కొత్త సాంప్రదాయం అవలంబిస్తున్నారు సభలకు· మంత్రులు ప్రశ్న వేయడం నేను ఎన్నడూ చూడలేదు· పరిసరాలు బాగోలేదు· వసతుల్ని ప్రశ్నలు వేయడంకంటే ఆయన అపోజిషన్‌లోకి వచ్చి ప్రశ్న వేస్తే బాగుంటుంది·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, నేను ప్రశ్న వేయడంలేదు·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, point of order....

Mr. Speaker:- I know your point of order. It is his Constituency. So he wants to speak.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, if the Minister uses the time of the House, it is not correct, Under the Constitution, they are all collectively responsible to the Legislatture. Is it fair to address a supplementary to his colleague Minister?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, నేను మొట్టమొదట ఎం·ఎల్·ఏ·ను నేను ప్రస్తుతానికి ఎం·ఎల్·ఎ·ను నా బాధ్యత అక్కడ ప్రజల గురించి చెప్పడం·

Sri P. Ashoka Gajapathi Raju (Vijayanagaram):- The Minister has got other avenues open to him. He can summon the officers to him. Is this the way?

Mr. Speaker:- Knowing fully well also, I permitted him because it is his Constituency.

Sri P. Ashoka Gajapathi Raju:- Kindly extend that facility to other also. It is the violation of rules. It is the irresponsibility of the Government.

Sri K. Rosaiah:- It is the irresponsible statement of Mr. Ashok.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, మంత్రులు కూడా ప్రశ్నలు అడిగే రోజులు–దగ్గర పడ్డాయి·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, టి·టి· అసుపత్రి నిజాం సర్కారు ఉన్నప్పుడు అది సిటీ బయట ఉండాలని ఉద్దేశ్యంతో అక్కడ పెట్టడం జరిగింది· ఇప్పుడు మొత్తం

జనరల్ టి.బి. ఆసుపత్రి మచిలీపట్నంలో ఉన్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే అక్కడ జనరల్ ఆసుపత్రి చాలా అవసరం ఉంది. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా కోరడం జరిగింది. ఇప్పుడు కోరడం జరిగిందని చెప్పి మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పినటువంటి సలహా శ్రీ జనార్ధనరెడ్డిగారి కోరిక అన్నిటిని కలిపి ఆలోచిస్తాము.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, టి.బి. ఆసుపత్రిలో కనీసం మందులు లేని విషయం వాస్తవమా? మీ దృష్టికి వచ్చిందా? రాష్ట్రంలో ఇటువంటివి ఎన్ని టి.బి. ఆసుపత్రులు ఉన్నాయి. ఈ ఆసుపత్రిని జనరల్ ఆసుపత్రి చేయకుండా టి.బి. ఆసుపత్రిగానే ఉంచుతామని ఈ హౌస్‌లో హామీ ఇస్తారా?

శ్రీ కె. రోశయ్య:– నిన్ననే 304 క్రింద మందుల కొరత అనే విషయం బహుశ రెండు గంటలు చర్చించాము. మరి దానిని రిపీట్ చేయవలసిన అవసరంలేదు. ప్రత్యేకంగా అలాంటి సమాచారం ఉంటే యాక్షన్ తీసుకుంటాము. ఎన్ని టి.బి. ఆసుపత్రులు ఉన్నాయి అనే నా దగ్గర రడీ ఇన్‌ఫర్‌మేషన్ లేదు. ఒక పర్టిక్యులర్ టి.బి. ఆసుపత్రి కన్‌వర్షన్ గురించి ప్రశ్న. జనరల్ క్వొశ్చన్ కాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, రాఘవరెడ్డిగారు చెప్పిన విషయం, శ్రీ పి. జనార్ధనరెడ్డిగారు నా నీయోజకవర్గం అని చెప్పడం మాకు అభ్యంతరంలేదు. టి.బి. అంటే అంటు వ్యాధి మంత్రిగారు చెప్పినారు సగం బెడ్లు కేటాయిస్తామని అన్నారు. అదీ సర్వెనది కాదు. అందువల్ల దానిని సవరేటు చేయాలి. దానికి స్థలం ఉంది. అభివృద్ధి పరచేదానికి ఆయన చెప్పినారు. ఈ నీవేదిక వచ్చి ఎంత కాలం అయినది.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఈ విషయాన్ని 26–6–1992 నాడు పరిశీలన చేయమని కోరడం జరిగింది. వారి నివేదిక సమర్పించిన తరువాత డి.ఎం.ఇ.ని ఇప్పినటువంటి నివేదికను జాగ్రత్తగా స్టడీ చేసి చెప్పమని చెప్పాము. డి.ఎం.ఇ. రిపోర్టు మధ్యలో వచ్చింది. 28–12–1993 రోజున నా చాంబరులో పి.పి.ఎస్.ఇ. మీటింగు జరిగింది. కాలయాపన లేకుండా చేస్తున్నాము. నేను డాక్టరును కాదు కాని వెనకటి రోజుల్లోలాగా అంటువ్యాధి అని భయపడనవలసరంలేదు. వాళ్లు చెప్పినవి వీళ్లు చెప్పినవి అన్ని అందరి అభిప్రాయాలు దృష్టిలో పెట్టుకొని ఒకవేళ ఆసుపత్రి అదనంగా భారీగా ఉన్నటువంటిది దానిని జనరల్ ఆసుపత్రిగా చేస్తే డిసీజెస్ ఇతరులకు సపరేట్ అయినా ప్రాముఖ్యత ఉంది ప్రత్యేకంగా ఎగ్జామ్ చేయించి మీరు చెప్పినటువంటి సలహాలు దృష్టిలోపెట్టుకొని ఆలోచన చేస్తాము. శ్రీ రాఘవరెడ్డిగారు పదేపదే అంటున్నారు. అక్కడ బాగా ఉందని హాస్పటల్ కట్టమని, ఉన్నటువంటి ఆసుపత్రులకు మెయిన్‌టెనెన్సు చేయడానికి సవ్యంగాలేదు. తృప్తికరంగా లేదు తీవ్ర అంధోళన చెందుతున్నాము. టీర్మింగు కాస్టు. Now it runs into crores of rupees. చెస్టు ఆసుపత్రిలో 670 బెడ్లు అంతా ఉపయోగం లేకుండా ఉన్నాయని సమాచారం కూడా ఉంది. మీరు చెప్పినటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని మరొకసారి జాగ్రత్తగా ఆలోచనచేస్తాము.

శ్రీ పి·రామయ్య:– అధ్యక్షా, ఇది చాలా సున్నితమైనది· టి·బి· అప్పుడు అంటు వ్యాధి, ఇప్పుడు అంటు వ్యాధి· అయితే డబ్బులు దస్కం ఉన్నవాళ్లకే ఉపయోగం జరుగుతున్నది· అయితే పేదలకు మాత్రం అందుబాటులో ఉండదు· దానికి తగిన ఆహారం అవి అన్నీ అవసరం· ఛెస్టు ఆస్పత్రి అనేది ఎక్కువ ఉపయోగకరమైనది· ఇప్పుడు గౌరవనీయులైన శ్రీ జనార్దనరెడ్డిగారు చెప్పినట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు ఒకటి కాదు, రెండు కాదు, మూడు కట్టమనండి మాకు అభ్యంతరంలేదు· అయితే అక్కడ ఉన్నటువంటి ప్రత్యేకతను తీసివేయడానికి వీలువేదు· సూపర్‌స్పెషాలిటి అంటున్నాము· ప్రత్యేకతను గుర్తించి సీట్లను పెంచి ఆసుపత్రి ప్రతిపత్తి అట్లాగే కొనసాగించాల్సిన అవసరం ఉంది· కావాలంటే వేరే ప్రభుత్వ ఆసుపత్రిని పెట్టండి దాని ప్రత్యేకతను తొలగించడానికి వీలులేదు·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, వారు చెప్పినటువంటి మాట మనస్సులో పెట్టుకొంటూ ఒక స్థాయిలో ఆలోచన జరిగినప్పుడు కూడా అన్ని కలిపి ఉండవు అండి· డిఫరెంటు బ్లాక్సు ఉన్నాయి· ఒక బ్లాకు మారొక బ్లాకు ఒక రకంగా చేయించాలని అనుకొన్నాము· గౌరవ సభ్యులు చెప్పినటువంటి సలహాలు దృష్టిలో పెట్టుకొని మరల ప్రపోజలు గురించి 1994–95లో ఎగ్జామ్ చేస్తాము·

శ్రీ ఎం· ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, 650 పడకలు ఉంటే కొద్దిగా మాత్రమే ఉపయోగం మిగాతావి ఖాళి అంటున్నారు కారణం ఒకటి· పేషెంట్సు ఎవర్నైతే ఉన్నారో వచ్చిన వారికి డబ్బులేదు· చేయించుకోవడంలేదు· మేము రాసిన ఉత్తరాలు కొన్ని ఖాతరు చేస్తున్నారు· కొన్ని ఖాతరు చేయడంలేదు· మేము రాసి ఇచ్చిన పేషంట్సు వారి ఇచ్చిన తేదీలోపలేనే వచ్చిపోతున్నారు· డబ్బులేని కారణం చేతనే ఆసుపత్రిలో బెడ్సు అన్నీ ఖాలీగా ఉంటున్నాయి· ఇది మీదృష్టికి వచ్చినట్లయి వచ్చిన పేషంట్సు అందరికి వైద్య సదుపాయం కల్పించాలి, శ్రీ జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లుగా దాదాపు రెండు దశాబ్దాల నుంచి అక్కడ ప్రభుత్వ ఆసుపత్రి కావాలని అంటున్నమాట నిజం· దానిని ఏర్పాటుచేయడం మంచిది· కాని టి·బి· ఆసుపత్రిని కనవర్టు చేయకుండా ఇప్పటికే మంగళగిరిలో మూతపడిపోయింది· మదనపల్లిలో మూతపడిపోయింది· వికారాబాదులో మూతపడిపోయింది వరంగల్సులో కొత్తగా వచ్చింది· మన టి·బి· ఆసుపత్రులు చాలా క్యూరబుల్ కానీ అదే సమయంలో బాగా వ్యాపిస్తున్న వ్యాధి వాళ్లకు అందుబాటులో లేకుండా పోయింది· ఆ దృష్ట్యా అందరికి కలుగచేస్తారా?

శ్రీ కె·రోశయ్య:– అధ్యక్షా, నేను చెప్పినటువంటి సమాధానం ఒక రిపిటు అనుకొన్నాము ఖాళీగా ఉన్నాయి కాబట్టి వాడుతున్నాము కాదు· వాటిని వాడగా మిగిలినటువంటి వాటికి అవకాశం ఉంది· పెద్దుగా ఖర్చులేకుండా ఒక బ్లాకును ఏదైనా సపరేటు చేస్తే చేయవచ్చు అనేటటువంటి ఆలోచన వచ్చింది· డబ్బు లేకపోవడంవల్ల అడ్మిట్ చేయడం లేదని గౌరవ 9·10 సభ్యులు చెప్పారు· అది కరెక్టు కాదు· అవసరమైతే మంగళగిరిలో కాని మదనపల్లిలో ఉ· కాని ఎక్కడైనా కాని అడ్మిట్ చేసుకొంటున్నారు· ఖాళీ లేదని, డబ్బు లేదని అడ్మిట్ చేయలేదని సమాచారం మీ దగ్గర ఉంటే మాకు పాస్‌ఆన్ చేయండి· మేము తగు చర్య తీసుకుంటాము·

వాణిజ్య పన్నుల బకాయిలు

176—

*9302– శ్రీ పాలడుగు వెంకట్రావు (నూజివీడు):– వాణిజ్య పన్నుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వర్తకులనుండి వసూలు కావల్సివున్న వాణిజ్య పన్ను బకాయిలు ప్రస్తుతమెంత;

(ఆ) 1993–94 సంవత్సరంలో వసూలు కాగలదనుకుంటున్న వాణిజ్య పన్ను అంచనా మొత్తమెంత;

(ఇ) మదింపు సక్రమంగా జరుగుటలేదన్న విషయం వాస్తవమేనా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– (అ) అన్ని చట్టాల క్రింద 1–1–1994 తేదీ నాటికి రూ· 431·15 కోట్లు·

(ఆ) ఆరు చట్టాల క్రింద సమారు రూ· 2,400 కోట్లు· ఎ·పి·జి·ఎస్·టి·, సి·ఎస్·టి·, ఎ·పి· అడ్వర్టిజ్‌మెంటు టాక్సు, ప్రొఫెషనల్ టాక్సు, లగ్జరీ టాక్సు, హార్స్ రేసెస్ బెట్టింగు – ఈ ఆరు చట్టాల క్రింద వేయవలసి ఉంటుంది·

(ఇ) లేదండి·

శ్రీ పి· వెంకట్రావు:–అధ్యక్షా, నేను ఎవరినీ తప్పు పట్టడానికి వేసిన ప్రశ్న కాదు· మన రాష్ట్రానికి రావలసిన ఆదాయం రావడం లేదని నేను ఒక కంప్యూమర్‌గా, రాష్ట్ర పరిపాలనలో భాగస్వామిగా ఫీల్ అయి ఈ ప్రశ్న వేసాను· మన రాష్ట్రంలోని ఉత్పత్తులకు అసలు మీ దగ్గర ఉన్నటువంటి ఎసెస్‌మెంటు ఏమిటి? అసెస్‌మెంటుకు తగినట్లుగా మీకు టాక్సు వస్తున్నదా లేదా? రావడం లేదని నాఉద్దేశం· అది ఫుడ్ ప్రొడక్షను మీద కానీ ఇండస్ట్రియల్ ప్రొడక్షను మీద కానీ· మన చుట్టు ప్రక్కల ఉన్నటువంటి రాష్ట్రాలకన్నింటికి మన రాష్ట్రంనుంచి వెళ్లే దానిలో ఎసెస్‌మెంటు సరిగా జరగడం లేదు· అట్లాగే రాష్ట్రాలకన్నింటికి మన రాష్ట్రం నుంచి వెళ్లే దానిలో ఎసెస్‌మెంటు సరిగా జరగడం లేదు· అట్లాగే బైట రాష్ట్రాలనుంచి మన రాష్ట్రానికి వచ్చేదానిలో కూడా ఎసెస్‌మెంటు సరిగా జరగడం లేదు· ఉదాహరణ కూడా నేను మంత్రిగారికి ఇస్తున్నాను· ఆయిల్ వెహికిల్సు ఇక్కడినుంచి మహారాష్ట్రకు వెళ్లేవి ఉన్నాయనుకోండి· నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎగ్జంప్షన్లు కోటేసి ఎ·సి·టి·తో ఎంక్వయిరీ చేయించి లెటర్సు కూడా వ్రాస్తే దానికి సమాధానంరాలేదు· బైటనుంచి వచ్చే వనస్పతి ఉత్పత్తుల మీద అసెస్‌మెంట్సు సరిగా రావడం లేదు· మేమకున్నటువంటి కంజంప్షనుతో మనకు ఎసెస్‌మెంటురావాలి, అది రావడం

లేదు· మనం కన్జ్యూమర్‌గా షాప్‌కు వెళ్ళి సామానులు ఇమ్మని అంటే అవి చెక్‌చేసి డబ్బులు తీసుకొని ఇచ్చివేస్తాడు· బిల్లు ఇమ్మని అంటే మన ముఖం 3,4 సార్లు చూసి వీడు తెలివి తక్కువ వాడు అనుకొని బిల్లు ఇచ్చే పరిస్థితి ఉంది· అసెస్‌మెంటు సరిగా జరగడం లేదు· ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఉత్పత్తులకు తగినటువంటి పద్ధతిలో మనకు ఆదాయం రావడంలేదు· అట్లాగే దిగుమతుల మీద రావలసిన ఆదాయం కూడా మనకు రావడం లేదు· ఎక్సపోర్టుల చేసే వాటిలో కూడా మనకు అన్యాయం జరుగుతున్నది· ఈ 2400 కోట్లే కాకుండా ఇంకా 500, 600 కోట్లు వచ్చే అవకాశం ఉంద·ఇ స్సెంటిఫిక్ బేసిస్‌మీద ఈ లూప్ హోల్సును ప్లగ్ చేస్తే తప్ప మన రాష్ట్రం బాగు పడదు· దానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, ఎసెస్‌మెంటు సక్రమంగా చేస్తున్నారా అని గౌరవ సభ్యులుల అడుగుతున్నారు· స్సెంటిఫిక్‌గా చేయాలనే సంకల్పం జరుగుతున్నది· ఇతర రాష్ట్రాలలో జరుగుతున్నటువంటి వాటిని మనం టాలీ చేసుకోవడం జరుగుతుంది· అలాగే ఇప్పుడు ఇతర రాష్ట్రాలలో కమొడిటీస్ మీద టాక్సు ఎసెస్‌పమెంటు ఏవిధంగా చేస్తున్నారో ఆ దరిదాపులోనే మనం కూడా చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతున్నది· ఇది సంవత్సరం, సంవత్సరానికి ఫిగరు ఇన్‌క్రీజ్ అవుతూ ఉంటుంది· అవిధంగా మనం కూడా స్సెంటిఫిక్ వే ఆఫ్ ఎప్రోచ్‌తో అన్ని మెతడ్సు ఎడాప్ట్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను· ఎసెస్‌మెంటు సక్రమంగా జరగడంలేదని అభిప్రాయం గౌరవ సభ్యులు తెలియజేసారు· ప్రస్తుతం స్కీం ఆఫ్ ఎసెస్‌మెంటు ఏమిటంటే – డీలరు మనకు గ్యాస్ టర్నోవరు, ఎగ్జంప్టెడ్ టర్నోవరు నెట్ టర్నోవరు – అన్నీ మెన్షను చేసి మంత్లీ ఎసెస్‌మెంటు చేయడం జరుగుతుంది· ఇవి క్యుమ్యులేటివ్‌గా 12 మాసాల ఎసెస్‌మెంటు నుంచి యాన్యువల్ ఎసెస్‌మెంటు చేయడం జరుగుతుంది· అది ఒక సంవత్సరం నుంచి 4 సంవత్సరాల లోపుగా సి·టి·ఓ·, కానీ డి·సి·టి·ఓ·, కాని వాటిని ఎసెస్‌మెంటు చేయడం జరుగుతుంది· ఎవేజన్సు లేకుండా మామటకు ఇనస్సెక్షన్సు చేయడం జరుగుతుంది· ఇన్‌క్రిమినేటరీ డాక్యుమెంట్సు ఏమైనా దొరికితే వాటిని మళ్ళీ ఎసెస్‌మెంటు రివైజుచేసి దొరికిన ఎవిడెన్సు ప్రకారం వారి మీద టాక్సు ఇంపోజు చేయడం జరుగుతుంది· అలాగే filling of Trading Account, Profit and Loss Account, List of Exemptions, Claims etc., in suport of the returns filed by them.., వారు చేస్తారు· దానిని ఆధారం చేసుకొని సి ఫారమ్సు, డి ఫారమ్సు అన్ని సక్రమంగా చేస్తే, ఎసెస్‌మెంటు సక్రమంగా ఉంటే వారికి సక్రమంగా మనం ఎసెస్‌మెంటు చేయడం జరుగుతుంది· చెక్‌పోస్టుల నుంచి అవుట్ పోగూడ్సు ఎట్లాగవోతున్నాయి, ఏవిధంగా ఎవేజన్ జరుగుతున్నది అవన్నీ చేక్ చేయడం జరగుతుంది· వీటన్నింటిమీద ఏమైనా లోపాలు ఉంటే· Latest modern way of simplifying the taxation policy when compared to the other countries.... with the opinion. మనం రాజా చెల్లయ్యగారి కమిటీని అప్పాయింటు చేయడం జరిగింది· వారి రిపోర్టు వచ్చిన తరువాత ఈ ఎన్‌టైర్ టాక్సేషన్ స్ట్రక్చరును రీవాంప్ చేసి ఆఫ్ యాంటిక్విటీ ఉంటే ఆ ఇస్యూస్‌ను సాల్వ్ చేయాలనేటటువంటి అభిప్రాయం ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను·

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I):– అధ్యక్షా, రాష్ట్రానికి ప్రధానమైన ఆదాయం వాణిజ్య పన్నుల ద్వారా వస్తుంది· 4·5 సంవత్సరాల నుంచి మన రెవిన్యూ చూస్తే దీని క్రింద బకాయిలు ఉంటున్నాయి· బకాయిలు సరిగా వసూలు చేయడం లేదు· మంత్రిగారు ప్రధాన ప్రశ్నకు సమాధానం ఇస్తూ 2400 కోట్లు ఉన్నట్లు వారి జవాబులో చెప్పారు· ఈ శాఖ క్రింద మనం అనుకున్న రెవిన్యూ రాకపోవడం జరుగుతున్నది· మన విధానంలో లోపం కనిపిస్తున్నది· ఆ లోపాన్ని సరిదిద్ది దానిని పటిష్టపరచి అనుకున్న ఆదాయాన్ని వసూలు చేయడం కోసం నిర్దుష్టమైన చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, బకాయిలు వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము· వేరియస్ సేల్స్‌టెక్స్‌లో ఉంటాయి· బకాయిలు వసూలు చేయడానికి సుప్రీం కోర్టులో సేల్స్ ఉంది, హైకోర్టులో సేల్స్ ఉంది· అడిషనల్ కమీషనరు దగ్గర సేల్స్ ఉంది· డెప్యూటీ కమీషనరు దగ్గర సేల్స్ ఉంది· ఇట్లాగ వేరియస్ సేల్స్‌లలో సేల్స్‌లు ఉండటంవల్ల కొంత టైం కంజ్యూం అవుతూ ఉంటుంది· కలెక్షన్స్ అన్నీ చేసుకుంటూ పోతూ ఉన్నా మన గ్రోత్ రేటు 22·81 ఉంది· మనం బకాయిలు వసూలు చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము· సుప్రీం కోర్టులో మనకు బెస్టు అడ్వకేట్ అన్ రికార్డు ఉన్నారు· అక్కడ పెండింగులో ఉన్నటువంటి ఇస్యూలను ఎక్స్‌పిడైట్ చేయాలని వారినీ కూడా కోరుతున్నాము· అట్లాగే హైకోర్టులో కాని ట్రిబ్యునల్‌లో కాని ఉన్నవి ఎక్స్‌పిడైట్ చేయడానికి మనం చేయవలసిన ప్రయత్నాలన్నీ చేస్తున్నాము·

(ఇంటరప్షన్స్)

9·20 శ్రీ·సి·నర్శిరెడ్డి (మక్తల్):– అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌లో అందరికి సమాన హక్కు
ఉ· కలిగి వుంటుందనేది గుర్తించాలని కోరుతున్నాను· బకాయిల విషయంలో మంత్రిగారు వెరిఫికేషన్‌లో 431·15 కోట్లు బకాయిలు గత సంవత్సరము డిసెంబరు ఆఖరి వరకు వున్నాయి· బకాయిలు వసూలు చేయడంలో డిపార్టుమెంటు సక్రమంగా వ్యవహరించడంలేదని, వ్యాపారస్థుల నుండి రావలసిన డబ్బు వసూలు చేయడంలో తీరుగుబాటు వహిస్తున్నట్లు తెలుస్తున్నది· కనుక బకాయిలను వసూలు చేయటానికి ప్రత్యేక డ్రయివు నిర్వహించి, వసూలు చేసే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వము దగ్గరుందా? ఈ పన్నుల ఎగవేత దినదినానికి పెరిగిపోతున్నది· ఇది బహుశా ప్రభుత్వ దృష్టికి వచ్చి వుంటుంది· దీన్ని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకోంటున్నారు·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– అనవసరమైన డిస్టరెబన్స్· స్థానాన్ని విడిచిపెట్టి అడిగే ప్రయత్నం చేయండి, సత్యనారాయణగారు· (టి·డి·పి·) మీకు 6–7– ప్రశ్నలు యిచ్చిన సందర్భాలున్నాయి·

శ్రీ సి·నర్శిరెడ్డి:– పన్నుల ఎగవేత మాములైపోయింది· వసూలు చేయడంలో చాలా ఇబ్బందులు వుంది· స్పెషల్ డ్రయివ్ నిర్వహించి వసూలు చేస్తారా?, ఎప్పటిలోగా వసూలు కంప్లీట్ చేస్తారు? ఎగవేతను అరికట్టడానికి ప్రత్యేకమైన మార్గాలను అన్వేషిస్తున్నారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– ప్రతీ సంవత్సరం పన్నులు ఎగవేసిన కేసులు సుమారు 98 శాతం వుంటుంది. టాక్స్‌లో 2 శాతం మాత్రమే పరిష్కారమై మిగిలిన సంవత్సరాల తరబడి సేల్సు సుప్రీం కోర్టులో, హైకోర్టులో, ట్రిబ్యునల్స్‌లో పెండింగులో వుంటున్నాయి. ఈనాటివరకు అక్కడ అయిపోయినవి సుప్రీం కోర్టులో, ఏ.పి.జి.ఎస్.టి., సి.ఎస్.టి కి సంబంధించిన ఎండార్‌మెంటులో టాక్స్, ప్రొఫెషనల్ టాక్స్ లగ్జరీ టాక్స్‌కు సంబంధించి 34 కోట్లు, హైకోర్టులో పడి హైకోర్టులో 78 కోట్లు, పెండింగులోవుంది. ట్రిబ్యునల్‌లో ... కోట్లు, ఎస్.టి.ఏ.టి.లో ... కోట్లు, అడిషనల్ కమీషనర్ 40 కోట్లు, అసిస్టెంట్ కమీషనర్ 16 కోట్లు, ఇన్‌స్పాక్షన్ పీ చేసింది 4 కోట్లు, కొనిక్కాషన్‌లో ... ఆర్.ఎం.ఎండ్ సి.ఆర్. యూక్ట్ క్రింద 32 కోట్లు, డి.ఐ.జి ఆర్. క్రింద ... కోట్లు, డిఫర్‌మెంట్ క్రింద 7 కోట్లు ఇలాగా కిందిస్థాయి లెవెల్స్‌లో ... కోట్లు మొత్తం వుంది. కోర్టును త్వరలో డిస్పోజ్ చేయమని అనటానికి కేసు లేదు. అయితే 6 నుండి సంవత్సరాలుంటాయి సుప్రీం కోర్టులో మన ఎడ్వకేట్‌ను మార్చటానికి ఎక్స్‌పెడైట్ చేయమని పెర్సు చేస్తున్నాము. అలాగే హైకోర్టులో మన గవర్నమెంట్ ప్లీడర్‌ను పీల్చినంత వరకు ఎక్సపిడియట్ చేయమని కోరుతున్నాము. నేను చెప్పిన ఒకాయనకు 30 సంత్సరాల నుండి వున్నాయి. అది ఒక సంవత్సరానిదికాదు.

Sri P. Ashoka Gajapathi Raju:– Mr. Speaker Sir, many Legislations which have been enacted from here, i.e., from this House and Parliament.....

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జానీ:– నేను అడిగిన దానికి సమాధానము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి.

Sri P. Ashoka Gajapathi Raju:– Mr. Speaker Sir, according to the Legislations of this Assembly and Parliament also, Commercial Taxes Department raises demands, and from the demands they collect taxes. Sir, in the demands that were presented to us in the Legislature, in two major acts – GST and CST, the collection in 1992-1993 was 85.34%. When I was the Minister for Commercial Taxes, we had gone up to 97% collection. Now, as per the percentage... according to the figures you have shown is 24.00 crores. That means that if

you can even take the collections upt 95% you have already got 240 crores, additionally. Why is it that you are not able to collect demands you have raised according to the laws of the land, is the first question. Then the second question is the Legislations that have been enacted by this House and Parliament, do not give rights of Stay or Collection to Ministers and what you termed as Higher Authorities. Under what law do Ministers of the so called Higher Authorities draw their power to give stay on lawful collections of taxes? You, yourself have admitted that you have given stays. Kindly tell that.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- అధ్యక్షా మీనిస్టర్సు సేఫ్ ఇవ్వడం అనేది జరగదు.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I had asked a question, and in a written answer that I had got - that Higher Authorities have given stays inclusive of Ministers. I am quoting that....

Sri Kudipudi Prabhakar Rao:- Stays generally given by the officers only...

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, under the Act I am not asking. Sir, under the act people who have got powers, I am not asking about them. Those who are not covered under the Act, they are giving stays.

Sri Kudipudi Prabhakar Rao:- I have not come across any such thing Sir. If any such thing is there....

Sri P. Ashoka Gajapathi Raju:- The Minister is denying that Sir. Those who....

Sri Kudipudi Prabhakar Rao:- You please bring it to my notice. If any such specific case is there, where.....

Sri P. Ashoka Gajapathi Raju:- You have answered to that. The written answer you have given me. I brought to your notice in your room only.

Mr. Speaker:- No cross examination.....

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I am not conducting a cross examination. I have asked a supplementary. Let the Minister categoricllly deny it. I will move a privilege notice, if you....

Mr. Speaker:- Please resume your seat. He can tell you.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– మీరు చెప్పిన స్కీములు అన్నీ [illegible] మినిష్టరును ఇచ్చేవి కావు· వివిధ లెవెల్సులో డిప్యూటీ కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్ కావచ్చును, అడిషనల్ కమీషనర్ కావచ్చు·

Sri P. Ashoka Gajapathi Raju:– They have covered by the Act.

Sri Kudipudi Prabhakar Rao:– Covered by the Act, అనేంత నేను చెప్పేది· Covered by the Act. కాకుండా how can I do it, Sue- motto I cannot...

Sri P. Ashoka Gajapathi Raju:– I am not asking about covered under the Act Sir.

Sri Kudipudi Prabhakar Rao:– I myself never did it. I cannot bypass the Act and the Laws of the land.

Sri P. Ashoka Gajapathi Raju:– Your Government has by-passed Sir. I will give you a notice. I will get you that case.

Sri Kudipudi Prabhakar Rao:– No, Sir, let the Hon'ble Member bring any such case to my notice, I will get it verified Sir.

శ్రీ సిహెచ్· రామచంద్రరావు (తాళ్లరేవు):– మంత్రిగారి సమాధానములో స్కీములు సాక్ష్యధారాలతో హైకోర్టులో పెండింగులో వున్నాయి· కొంత ఆదాయం కోల్పోయిందని అన్నారు· స్కీములు వెకేట్ అయిన తరువాత, ప్రభుత్వమే అనేక స్కీములు ఇచ్చిన సందర్భాలున్న మాట వాస్తవమేనా? ఏదయితే ఆర్నెవర్ టాక్స్ మీద రాజా చల్లయ్య కమిటీని వేశారో, వారి రిపోర్టు అందిందా? ఆ వివరాలను పరిశీలన చేస్తామని అన్నారు· అవి ఏవి? ముఖ్య మంత్రిగారు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, నిత్యావసర వస్తువుల మీద పన్ను రాయితీలు ఇస్తున్నామని గతములో ప్రకటించారు· అవి ఏవి? హైకోర్టులో స్కీమ్ వెకేట్ అయిన తరువాత మంత్రిగారు స్కీములు యిచ్చిన సందర్భాలున మాట వాస్తవమేనా? విశాఖపట్టణం జిల్లాలో బెల్లం వర్తకులకు స్కీమ్ ఇచ్చిన మాట వాస్తవమేనా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్టపల్లి):– మూడు వేల కోట్ల వరకు టాక్స్ వసూలు చేయవలసి వుందని మంత్రిగారే చెబుతున్నారు· దీని మూలంగా, ప్రభుత్వము పేద ప్రజలుకోసము చేపట్టవలసిన కోట్ల రూపాయల వీలుపైన పథకాలను చేపట్టలేకపోతున్నది· పన్ను ఎగవేత బేసిక్‌గా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నది· ఎగవేతపై గతములో శాసనసభలో ప్రభుత్వము ఒక కమిటీని నియమించింది, ఆ కమిటీకి అయ్యపరెడ్డిగారు చైర్మన్‌గా వున్నారు· వారు ప్రభుత్వానికి చాలా సూచనలు చేశారు ఆ కమిటీ రిపోర్టుద్వారా, ఆ సజెషన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మార్కెటు యార్డులలో అక్కడ కమర్షియల్ 9·30 టాక్సెస్ విభాగాలు లేకపోవడం వల్ల కోట్ల రూపాయల టాక్స్ ఎవేడెన్ జరుగుతున్నది కాబట్టి ఉ·

ప్రతి సూట్‌కేస్ చూశాక్ష్‌లో ఈ కమర్షియల్ టాక్సులకు సంబంధించిన విభాగాలను సెపరేట్ చేసి ఇవ్వడం జరిగింది· ఈనాడు ఆ సజెషన్ ఇంప్లిమెంటు కావడం లేదు· ఒక మూవీ షూటింగ్‌లో కోటి రూపాయల వాణిజ్య పంట అమ్మితే కేవలం రు· 10 లక్షల మాత్రమే అమ్మకపు పన్నుగా చూపెడుతున్నారు· మీద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను· కమర్షియల్ టాక్సుల విభాగాలను ఇటువంటి మార్కెట్ యార్డులలో పెట్టేటటువంటి ప్రతిపాదనగానీ ఉన్నదా (2) రాష్ట్ర వ్యాప్తంగా మీరు విఫలమైనారు· కేవలం కొన్ని కోర్టు ఆదేశాలు మాత్రమే ఇస్తూ చూపెడుతున్నారు· మహమ్మద్ జానీగారు అడిగినట్లుగా అసలు ఈ సంస్థ యొక్క ఆర్గనైజేషన్ కోట్లాది రూపాయల వసూలు చేయడములో ఎందుకు విఫలమవుతోందని అన్నది చెప్పలేదు· ఈనాడు సామాన్య రైతులు కరంటు బిల్లు కట్టకపోతే, సోడాగ్లాస్ కూడా కుటుంబాన్ని కట్టకపోతే, పిన్న విషయానికి మీరు ఇల్లు జప్తు చేస్తున్నారు, ఎంతో కఠినాతికఠినమైన శిక్షలను వేస్తున్నారు· కాని కమర్షియల్ టాక్సులు ఎవేడ్ చేస్తే మీరు ఏమీ చర్యలు తీసుకోవడం లేదు· ఈ బాధ్యత రైతులకు ఏమైనా అప్పచెపుతారా? ప్రభుత్వ ప్రయత్నాలుగానీ విఫలమైంది కమర్షియల్ టాక్సుల వసూలు చేయడములో కాబట్టి ఎక్కడ ఈ బాధ్యత అప్పచెపుతారో? మీరు ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను·

Mr. Speaker:- You have already got the answer except a little bit of Ayyapa Reddy's question.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– ఇప్పుడు ఎరియర్స్ ఉన్నటువంటి మాట వేల కోట్ల రూపాయలు కాదు రు· 430 కోట్లు అని చెప్పాను· అది వేరియస్ సెట్టిల్‌లో, సుప్రీంకోర్టులో పెండింగులో, హైకోర్టులో పెండింగులో, అపెలెట్ ట్రిబ్యునల్స్‌లో పెండింగులో ఉంటున్నాయి· మన అడ్వకేట్స్ ఎక్కడయితే ఉన్నారో వారందరిని ఎక్స్‌పిడైట్ చేయించమని చెప్పవలసి అడుగుతున్నాము· But we cannot command the Court. At the most we can ask our Advocates to get the matter expedited. ఈ మేటర్స్ అన్నీ 30 సంవత్సరాల నుంచి పెండింగులో ఉన్నాయి· ఈవేళ ఒక్క సంవత్సరములో పెండింగులో ఉన్న విషయం కాదు· అలాగే ప్రభుత్వం తీసుకోవలసినటువంటి మేగ్నిమమ్ పాసిబుల్ ఎఫర్ట్స్ అన్నీ కూడా తీసుకుంటోందని చెప్పి మీతో మనవి చేస్తున్నాను· అలాగే మార్కెట్ యార్డులలో ఎవేజన్, ఇవన్నీ చెప్పేవి అన్నారు· తప్పకుండా – డిటెయిల్స్‌కి నా దగ్గర ఇన్‌ఫర్‌మేషన్ లేదు· ప్రస్తుతం మీరు ఇచ్చినటువంటి సలహా డిఫినెట్‌గా రేపు డిమాండ్ మీద రిప్లయి వచ్చినప్పుడు తప్పకుండా మీరు చెప్పినటువంటి పాయింట్స్ అన్నిటికి కూడా· I shall try to meet the requirements of the answer. For the time being it is not within the purview of the question. That is what I mean.

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా·····

Mr. Speaker:- You are not the questioner. Mr. Paladugu Venkat Rao should ask. మీరు అడిగిన దానిని విద్యాసాగరరావుగారు కూడా అడిగారు. మీరు ఆయనను ఇబ్బంది పెట్టేటట్లు వేస్తే ఏమి చేస్తారు· స్పెంటిఫిక్ డివలప్‌మెంట్ కొరకు. He has already said the answer.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- నన్ను ఇబ్బంది పెట్టే ప్రసక్తి ఏమిలేదండి· లరియర్స్ అనేటటువంటివి 30 సంవత్సరాల నుంచి వస్తున్నటువంటివి సార్····

Mr. Speaker:- You have not followed. మీరు స్పెంటిఫిక్ దాని మీద చెప్పినారు· ఇబ్బంది అనవసరంగా పెడుతున్నారని కూడా అడుగుతున్నాను· మీకు చెప్పినా కూడా మీరు ఏదో కాంబ్రవర్స్····

Sri Kudipudi Prabhakar Rao:- I am very much thankful to the Chair for having come to my rescue.

మిస్టర్ స్పీకర్:- మీ మైండ్‌లో కాంబ్రవర్సీ పెట్టుకొని వస్తే I cannot help. మీకు చెప్పింది కూడా వస్తుందనే భావన ఉంటే నేను ఏమి చేయలేను·

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా····

Mr. Speaker:- I hope you have got your seat. Please resume the seat first.

శ్రీ టి· ముద్దుకృష్ణమనాయుడు (కుప్పం):- ఇది చాలా ఇంపార్టెంట్· రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి సంబంధించినది· టాక్స్ ఎవేజన్ జరుగుతున్నది· అది అందరూ ఒప్పుకుంటున్నారు· కాని ఈరోజు అనకాపల్లి బెల్లం వ్యాపారస్తులు, కాణితల సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి, అతను దాదాపు రెండు మూడు కోట్ల రూపాయలు పెనే టాక్స్ కట్టవలసి ఉంటే అతను హైకోర్టుకి వోయిస్టే తెచ్చుకుంటే హైకోర్టు కూడా స్టే వెకేట్ చేస్తే ముఖ్యమంత్రిగారు స్వయంగా స్టే ఇచ్చినది అవునా, కాదా? అకుట ప్రకారం ముఖ్యమంత్రిగారు స్టే ఇవ్వకూడదు· కమిషనర్, అడిషనల్ కమీషనర్, డెప్యూటీ కమీషనర్ ఇవ్వవలసిన దానిని అధికారం లేకపోయినప్పటికి కూడా ముఖ్యమంత్రిగారు స్వయంగా స్టే ఇచ్చి దానిని అపుదల చేసిన మాట వాస్తవం కాదా? హైకోర్టు స్టే వెకేట్ చేసినా కూడా ముఖ్యమంత్రిగారు స్టే ఇవ్వడం, మంత్రులు స్టే ఇవ్వడం ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం మొత్తం కూడా తగ్గిపోతూ ఉన్నది· ఇది వాస్తవం అవునా, కాదా?

మిస్టర్ స్పీకర– ఆదాయం పెంచే పరిస్థితి·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– వారిని ప్రత్యేకమైనటువంటి ప్రశ్నను వేయమని చెప్పండి, దానికి సమాధానం చెపుతాను·

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ముఖ్యమంత్రిగారు సేల్స్ ఇచ్చారు. దాదాపు నాలుగైదు కోట్ల రూపాయలు ఉరువు చేసే టాక్స్ ఎవేడెన్, హైకోర్టు సేల్స్ వెకేట్ చేస్తే, హైకోర్టు సేల్స్ వెకేట్ చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు సేల్స్ ఇవ్వడం ఎంత అన్యాయం, రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత నష్టం? ఇది అరియర్స్ క్రిందనే వస్తుంది. ఇది సెపరేట్ కాదు. సేమ్ క్వశ్చన్ అడుగుతున్నాము. కొణతల సుబ్రహ్మణ్యం, బెల్లం మర్చంట్.....

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– వారు ఒక సెపరేట్ క్వశ్చన్ వేసినట్లయితే నేను అన్సర్ తెప్పిస్తాను. Under the sky I can ask any supplementary వెప్పేసి అంటే, ఇది it is beyond the purview of the question. I don't have the answer for that specific question.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– వారికి ఇస్తాను అని చెప్పాను. మీరు 50 అడుగుతారు. ఇంకొకరికి ఇమ్మంటారు. ఈజ్ ఇట్ ది వే. మంత్రిగారు అడుగు అంటారు అంటే మళ్లీ 5 సప్లిమెంటరీస్ ఎక్కువ వేయిందారు, ఎక్కడి పొసిజర్ అంటారు.

శ్రీ పాలడుగు వెంకటరావు:– ఈ ప్రశ్న వేయడంలో ఉద్దేశ్యం రాష్ట్రానికి ఆదాయం ఎక్కువ తెచ్చుకోవాలని. అరియర్స్ విషయములో ఎట్లాగో చేస్తాము అన్నారు. నేను ఏమి అడుగుతున్నాను అంటే కన్స్యూమర్స్ దగ్గర నుంచి ఈ టాక్స్ నూటికినూరుపాళ్లు వ్యాపారస్థులు వసూలు చేస్తున్నారు. తిరిగి అది రాష్ట్రానికి రావడం లేదు, అటు కొనుగోలుదారుకు లాభం లేదు, ఇద్దరూ నష్టపోతున్నారు. దీనికి ఉదాహరణ బజారుకి వెళ్లిన ప్రతి కన్స్యూమర్ అనుభవం. దీనిని ఏవిధంగా అరికడతారు? కొనుగోలుదారుకి మేలు లేదు. రాష్ట్రానికి మేలు లేదు. మధ్యలో డబ్బు మాత్రం పోతూ ఉంది. దానిని అరికట్టి రాష్ట్రానికి ఇంకా రు. 700 కోట్లు, రు. 800 కోట్లు వచ్చే దానికి దానిని ఎట్లా చేస్తారని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీరు కూడా అట్లా అడిగితే – అది సెపరేట్ క్వశ్చన్ అని చెప్పడం తప్ప అయన ఏమీ చేయలేరు. మీరు సెపరేట్ క్వశ్చన్ వేయక...

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– వారు ప్రత్యేకమైనటువంటి ప్రశ్న వేసినట్లయితే సమాధానం తెప్పిస్తాను. రేపు డిమాండ్ వస్తుంది. ఆ చర్చలలో పాల్గొన్నప్పుడు మీరు చెప్పవచ్చు.

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు దయచేసి ఒకసారి క్వశ్చన్ పరిశీలన చేయండి. The estimated amount of Commercial Taxes expected to be collected during 1993-94, whether it is a fact that the assessment is not being done properly? ఒక ప్రక్కన ఆర్థిక

శాఖామాత్యులు లోటుబడ్జెట్, ఆదాయం పెంచుకోవాలని చెప్పి ఆలోచిస్తున్నారు; మన బడ్జెట్‌లో కూడా చెప్పడం జరిగింది· చాలా క్లియర్‌గా క్వశ్చన్ అడుగుతాను· అశోకగజపతిరాజుగారు స్పష్టముగా రెండు క్వశ్చన్స్ వేశారు· అక్కు ప్రకారం అధికారం లేని వారు సేల్ ఇచ్చిన మాట టాక్స్ కలక్షన్స్ నిలిపివేస్తూ అని చెప్పి అడిగితే నేను ఇవ్వలేదు అన్నారు· రిటెన్ ఆన్సర్‌లో కూడా మీరు ఇచ్చినది మా దగ్గర ఆధారం ఉంది రిటెన్ ఆన్సర్‌లో కూడా మీరు ఇచ్చారని చెపితే దానికి సరయిన సమాధానం చెప్పలేకపోయారు·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– నేను చెప్పినది· I don't have answer for that specific question.

మిస్టర్ స్పీకర్:– నా దగ్గర ఆన్సర్ లేదు, మీకు పంపిస్తాను అన్నారు·

Sri K. Vidyadhara Rao:- He is supposed to come with preparation to face the questions. When this question is pertaining to not collecting taxes properly and the question is collection of taxes, he must try to explain to us. You should pull him off I am not bothered.

Sri Kudipudi Prabhakara Rao:- It is humanly possible?

మిస్టర్ స్పీకర్:– సమాధానం లేనప్పుడు···

శ్రీ కె· విద్యాధరరావు:– బడ్జెట్ స్టాటస్టిక్స్‌లో మీరు ఇచ్చారు· 85.3% total collection అని whereas it was upto 95%. He himself has said. What are the reasons for it? అంటే దానికి సమాధానం లేదు· ఇప్పుడు స్పష్టముగా ముద్దుకృష్ణమనాయుడుగారు ఒక ప్రశ్న అడిగారు· ముఖ్యమంత్రిగారు కూడా సభలోనే ఉన్నారు· Konathala Subrahmanyam and 11 other companies of Anakapally Jaggeries scandal has rapped up this Assembly. ప్రభాకరరావుగారికి కూడా తెలుసు గత శాసన సభలో వచ్చినది· కొన్ని సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారు ఆ 11 కంపెనీలు టాక్స్ ఎగవేతలో· అది ఈనాడు· హైకోర్టు వారు ఇచ్చిన సేల్ వెకేట్ చేస్తే తిరిగి ముఖ్యమంత్రిగారు ఇచ్చారని చెప్పి స్పెసిఫిక్‌గా ఈ ముఖ్యమంత్రిగారు ఇచ్చారని చెప్పి వారు దానికి వివరణ అడిగితే నా దగ్గర సమాధానం లేదని చెప్పి మీరు అంటున్నారు· ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు· లేచి చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్:– సమాధానం ఉంటే వారే ఇస్తారు, లేదు కనుకనే ఇవ్వలేదు·

Sri K. Vidyadhara Rao:- We are asking specific cases only. The total Collection has come down from 97% to 85.3%. అన్నారు· హైకోర్టు కేసు కొట్టివేసినా మీరు సేల్ ఇచ్చారని, ఇవన్నీ మేము స్పెసిఫిక్‌గా

చెపుతూ ఉంటే – కొణతల సుబ్రహ్మణ్యం కేసు తమరికి కూడా తెలుసు. It has rapped this Assembly. టాక్స్ ఎవేజన్‌లో. అటువంటి దానికి హైకోర్టులో కేసు కొట్టి వేస్తే కేవలం కాంగ్రెసు ఎమ్.పి. అవడం మూలాన ముఖ్యమంత్రిగారు స్టే ఇచ్చారని ముద్దుకృష్ణమనాయుడుగారు అడిగితే – దానికి సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:– తరువాత జవాబు పంపుతానన్నారు.

3.40 p.m. శ్రీ కె. విద్యాధరరావు:– ఇది బాగాలేదు, మంత్రులచేత సమాధానం చెప్పించకుండా మీరే సమాధానం చెప్పడం బాగాలేదు. కేవలం ప్రభుత్వానికి మేము అడిగిన క్వశ్చన్ ఇబ్బందికరంగా ఉందని మీరు మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఇబ్బందికరంగాలేదు, కాని సమాధానం లేదు, పంపుతామన్నారు.

Sri K. Vidyadhara Rao:- The Hon'ble Chief Minister is here. We are making specific allegation. A case which is being decided by the High Court, Chief Minister intervened and gave the Stay. It is a fact or not?

శ్రీ కుముదూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, క్వశ్చన్ క్లియర్‌గా ఉంది, ప్రస్తుతానికి వర్కుఆనుంచి రావలసిన వాణిజ్య పన్నుల బకాయిలు ఎంత? అని అడిగారు, ఫిగర్ అడిగారు, అంతెతప్ప రాష్ట్రం మొత్తం మీద ఎవరెనరు ఎంతెంత బకాయిలు వున్నారని ఇండివిడ్యూవల్‌గా అడగలేదు. అదేవిధంగా 1993-94లో వసూలుచేయాలని అశించిన మొత్తం ఎంత? అన్నారు. పన్ను నిర్ధారణ సక్రమంగా ఉందా లేదా, అని అడిగారు, అంతెతప్ప స్రిపంచంలో వుండే విషయాలన్నింటికి సమాధానం చెప్పమంటే సాధ్యమా? ఇది విద్యాధరరావుగారికి తెలియక కాదు, అయనకు తెలుసు, ఒక స్పెసిఫిక్ ఇష్యూ గురించి అడిగితే ఇప్పటికిప్పుడే సమాధానం చెప్పలేమని తెలుసు. కాని వారు కావాలనే అడగడం – అంతే.

మిస్టర్ స్పీకర్:– ఈ పద్ధతిలో మీరు సాల్వ్ చేయులేదు; మిగతావాళ్ల అంశాలు వోగొడుతున్నారు మీరు ... నెక్స్ట్ క్వశ్చన్ తీసుకోంటున్నాను....

శ్రీ కె. విద్యాధరరావు:– 97 పర్సెంట్ నుంచి 84 పర్సెంటుకు పడిపోయింది. అంటే 13 పర్సెంట్ పడిపోయింది కలక్షన్.

(ఈ సందర్భంలో శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ ఎ. మాధవరెడ్డి, శ్రీ సివెచ్. విద్యాసాగర్‌రావు ప్రభుతులు నిలుచున్నారు)

మిస్టర్ స్పీకర్:– ఇంతమంది లేస్తే ఎట్లా? కూర్చోంటారాలేదా?

శ్రీ కె· విద్యాధర్‌రావు:– కొణతాల సుబ్రహ్మణ్యం కంపెనీ పన్ను ఎగవేసిందనీ, ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందనీ, దోషం చేసిందీ సి·ఏ·జి· రిపోర్టులో ఉంది····

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– (తెలుగుదేశం సభ్యులను ఉద్దేశించి): మీ అలవాటు కొద్దిగా మానీ ఎవరైనా ఒక్కరు మట్లాడండి····

శ్రీ కె· విద్యాధర్‌రావు:– ఏం అలవాటు?···

మిస్టర్ స్పీకర్:– ఒకేసారి ఇంతమంది లేచి అడిగితే ఎట్లా వినపడుతుంది? ఎట్లా సమాధానం చెపుతారు?·····

శ్రీ కె· విద్యాధర్‌రావు:– ఏం చేయమంటారు? సమాధానం చెప్పనివ్వకుండా మీరు అడ్డుకొంటే ఎట్లా?·····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా ఒక సజెషన్·····

శ్రీ కె· విద్యాధర్‌రావు:– మీ బడ్జెట్‌లో ఇచ్చిన స్టాటిస్టిక్స్ ప్రకారంగా కలక్షన్ 85·3 పర్సెంట్, ఇంతకుముందు 97 పర్సెంటు వుంటే 85·3 పర్సెంట్‌కు పడిపోయింది· ఒక పాయింట్‌కు 20 కోట్లు, అంటే Total Rs. 240 crores the collection has fallen down. The reason for it is this specific case. In regard to Konathala Subramanyam and their eleven other companies C.A.G. has clearly pointed out the negligence on the part of the Government in collecting recoveries from them. అని చెప్పి అనేకసార్లు రిపోర్టులో పాయింట్‌వుట్ చేశారు· వ్యాకోర్టు కేసును కొట్టివేసినా ముఖ్యమంత్రిగారు సేఫ్ ఇచ్చారు· అందుకు కారణం మీ ఎం·పి· కొణతాల రామకృష్ణ ఉన్నారని ఈ పక్షపాత వైఖరి·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– అధ్యక్షా, గట్టిగా అరిచినందువల్ల జరగనిది దానిని జరిగింది అని అనుకొంటారంటే పొరపాటు, ఎప్పుడైనసరే తెలుసుకొని చెప్పాలి· ప్రతిసారి ఇట్లా చేయడం మంచిది కాదు· నేను ముఖ్యమంత్రి అయిన తరువాత సేఫ్ ఇవ్వలేదు·····

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పుట్లు)

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– ఇచ్చారండీ·····

మిస్టర్ స్పీకర్:– నెక్స్ట్ క్వశ్చన్····

'వుడా' చే కేటాయించబడిన ప్లాట్ల రిజిస్ట్రేషను ఛార్జీలు

177—

*9511–సర్వశ్రీ సిహెచ్· విద్యాసాగరరావు, ఆర్· రవీంద్రనాధరెడ్డి (అలంపూర్), వి· జయపాల్ (పర్కాల), టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట), ఎ· నరేంద్ర (హిమాయత్‌నగర్), బద్దం బాల్‌రెడ్డి:– పురపాలకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రస్తుత మార్కెటు విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషను ఛార్జీలను చెల్లించ వలసిందిగా 1980 సంవత్సరంలో విశాఖపట్టణం పట్టణాభివృద్ధి సంస్థ ప్లాట్లను కేటాయించిన వారిని కోరుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు రిజిస్ట్రేషను ఛార్జీలు ఇంచుమించుగా వారి ఇళ్ల ఖరీదుకు సమానమైన విషయంకూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, పాతరేట్లకే రిజిస్ట్రేషను ఛార్జీలను వసూలు చేయుటకు ప్రభుత్వం యోచిస్తుందా?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ యం· నరసింహారెడ్డి):– (అ) అవునండి·

(ఆ) కొన్ని కేసులు విషయంలో రిజిస్ట్రేషను ఛార్జీలు, ఇళ్ల ధరకు దాదాపు సమానంగా ఉన్నాయి·

(ఇ) దస్తావేజు వ్రాసియిచ్చిన తేదీ నాటికి వున్న ఆస్తి యొక్క మార్కెటు విలువను పరిగణనలోకి తీసుకోవాలని భారతీయ స్టాంపు చట్టంలోని 47–ఎ విభాగం 6వ ఉప విభాగం నిబంధిస్తున్నందున ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, విశాఖపట్టణంలో 'ఉడా' ద్వారా ప్లాట్లు మధ్యతరగతి కుటుంబాలవారు ఎన్నో సంవత్సరాలనుంచి ముఖ్యమంత్రికిగాని, సంబంధిత మంత్రులకుగాని నివేదికలు సమర్పించుకొంటున్నారు· ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి ముఖ్యమంత్రిగారు వినాలని నేను కోరుతున్నాను· వారి వింటే ఈ సమస్య పరిష్కారమవుతుందని నా భావన····

శ్రీ కె· ముద్దకృష్ణమనాయుడు:– ఎవిడెన్స్ తెప్పిస్తాం· తొందరపడకండి····

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, నేను ఇప్పుడు కమర్షియల్ టాక్సెస్ విషయం మాట్లాడడం లేదు, "ఉడా" గురించి మాట్లాడుతున్నాను· 1980లో విశాఖపట్టణంలో

"ఉడా" ద్వారా మధ్యతరగతి కుటుంబాలవారు ప్లాట్లు కొన్నారు, అక్కడ గృహాల నిర్మాణం కూడా జరిగిపోయింది· అయితే పర్చేస్ చేసిన డేట్‌నాడు ఉన్న మార్కెట్ వాల్యూ ప్రకారం కాకుండా ప్రస్తుతం ఉన్న వాల్యుయేషన్ ప్రకారం రిజిస్ట్రేషన ఛార్జులు చెల్లించి ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసుకొమ్మంటున్నారు· ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ఛార్జీ దాదాపు ఇళ్ల ధరకు సమానంగా ఉందని మంత్రిగారు ఒప్పుకొన్నారు. వారికి ధన్యవాదాలు అందువల్ల ప్రస్తుతం వాల్యుయేషన్ ప్రకారం కాకుండా, ప్లాట్లు కొన్ననాడు ఉన్న వాల్యుయేషన్ ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయించుకోనేందుకు అనుమతిస్తారా? రిజిస్ట్రేషన్ అక్కు ప్రకారం ఆ విధంగా చేయడానికి వీలులేదని మంత్రిగారు ఒక ప్రొవిజన్ చూపించారు· అయితే ఇంతకుముందు హౌజింగ్ బోర్డువారికి రిలాగేషన్ ఇచ్చారు··· అధ్యక్ష, అంతరాయం కలుగుతున్నది, కమర్షియల్ టాక్సెస్ భూతం ఇంకా పోలేదు, గెలరీలో ఉన్న అధికారులు— and they are doing injustice for my question. సభలో అర్డర్ ఉండాలి· ప్రస్తుత రేట్ల ప్రకారం వారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే చాలా ఖర్చు అవుతుంది· అందువల్ల ప్లాట్లు కొన్నప్పుడు వున్న మార్కెట్ వాల్యూ ప్రకారం వారు రిజిస్ట్రేషన్స్ చేయించుకొనడానికి చట్టాన్ని సవరించి వారిని అదుకోవలసిన అవసరం ఉంది· అందువల్ల హౌజింగ్ బోర్డుకు మినహాయింపు ఇచ్చినట్టుగా 'ఉడా' కు కూడా ఇవ్వండి· ఇప్పుడు ఉన్న ధరల ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయించాలంటే మధ్య తరగతి కుటుంబాలకు 'ఉడా' ప్లాట్లు ఇవ్వలేని పరిస్థితి ఉంది· అందువల్ల దీనిగురించి మీరు ఆలోచిస్తారా?

శ్రీ యం· నరసింహారెడ్డి:– అధ్యక్ష, విద్యాసాగర్‌రావుగారు చెప్పింది వాస్తవం· ఆంధ్రప్రదేశ్ హౌజింగ్ బోర్డుకు ఎగ్జెంప్షన్ ఇవ్వడం జరిగింది· This facility is not extended to any of the authorities except the Andhra Pradesh Housing Board. దీనిని దృష్టికి ఉంచుకోని 15·11·1993 నాడు జరిగిన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ మీటింగ్‌లో డిస్కస్ చేయడం కూడా జరిగింది· This is been sent to the Government for consideration.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:– గవర్నమెంట్ అంటే ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి వారు ఎస్యూరెన్స్ ఇస్తే సరిపోతుంది····

శ్రీ యం· నరసింహారెడ్డి:– మీరు కాస్త ఓపికగా వినండి రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌వారు ఏమంటున్నారంటే ఏరోజున డీడ్ ఫైనల్‌గా చేశారో ఆరోజున ఉన్న మార్కెట్ వాల్యూ ప్రకారం డబ్బు కట్టవలసి వుంటుంది. ఈవిధంగా ప్రభుత్వం ఎగ్జెంప్షన్స్ ఇస్తూపోతే తమ డిపార్ట్‌మెంట్‌కు రావలసిన డబ్బు రాకుండాపోతుంది అని అంటున్నారు· అయితే ఆంధ్రప్రదేశ్ హౌజింగ్ బోర్డుకు ఏవిధంగా ఎంగెజ్‌మెంట్ ఇచ్చారో అదేవిధంగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విషయంలో అడిగారు· ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది· We are considering it. – –

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:– ఈ విషయం ప్రభుత్వం పరిశీలిస్తోంది కాబట్టి ఫైనలైజ్ అయ్యేంతవరకూ రిజిస్ట్రేషన్ కొరకు వత్తిడి చేయకండి···

శ్రీ యం· నరసింహారెడ్డి:– రిజిస్ట్రేషన్స్ అవుతులేవని కాదు, రిజిస్ట్రేషన్స్ అవుతున్నాయి· కాని ఆ డాక్యుమెంట్స్‌ను మాత్రం రిలీజ్ చేయడంలేదు· ఇది డిస్మిడ్ అయిన తరువాత రిలీజ్‌చేస్తారు·

ఇంటర్మీడియట్ బోర్డువారిచే సప్లిమెంటరీ పరీక్షలరద్దు

178-

*9361—శ్రీ టి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియపరచగలరా:

(అ) ఇంటర్మీడియట్ బోర్డువారు ప్రతి సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు నెలలలో నిర్వహించే సప్లిమెంటరీ పరీక్షలను 1994–95 విద్యాసంవత్సరం నుండి నిర్వహించరాదని నిర్ణయం తీసికొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో దానికిగల కారణాలేవి?

ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యాశాఖ మంత్రి (డాక్టర్ పి·వి· రంగారావు):– (అ) అటువంటి నిర్ణయం ఏదీ తీసుకోలేదు·

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ టి· ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, సప్లిమెంటరీ పరీక్షలను రద్దుచేస్తామని ప్రకటిస్తే దాదాపు రెండు నెలలదాకా విద్యార్థులు స్ట్రయిక్ చేశారు· ఇప్పుడేమో ఏమిలేదని అంటున్నారు· ఇప్పటికైనా కళ్ళు తెరచి సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ పెడతామన్నారు· ఇక రెండవది ఏమిటంటే ఇంటర్మీడియట్ బోర్డును సెకండరీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌తో కలుపుతామంటే దానిపై కూడా విద్యార్థులు ఎటిటేట్ చేశారు· అందువల్ల సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ పెడతామని, అదేవిధంగా ఇంటర్మీడియట్ బోర్డును సెకండరీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌తో కలపడం జరగదనీ ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది· ఇంటర్మీడియట్ బోర్డును రద్దుచేసి బోర్డ్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్‌లో కలుపుతామన్నారు· అలాంటి ప్రతిపాదన ఏదైనా ఉందా?····

డాక్టర్ పి·వి· రంగారావు:– గౌరవ సభ్యులు మర్చిపోయి ఉంటారు, నేను మొన్ననే క్లారిఫికేషన్ ఇచ్చాను· ఇంటర్మీడియట్ బోర్డును హైస్కూల్ ఎడ్యుకేషన్‌తో కలిపే ప్రతిపాదన ఏమిలేదు· ఇద్దరు సెక్రెటరీల మధ్య ఫైల్ మూమెంట్‌కోసం ఆ రకమైన అరెంజ్‌మెంట్

చేశారు· కాని అది కొన్ని అవాంతరాలకు దారితీసినందువల్ల ఆ అరేంజ్‌మెంట్‌ను కూడా రద్దుచేసి పాత పద్ధతినే కొనసాగిస్తున్నారు· అందువల్ల అలాంటి అవాంతరం అవసరం లేదు, స్కూల్ ఎడ్యూకేషన్‌లో ఇంటర్మీడియట్ బోర్డు కలవడంలేదు·

శ్రీ జి· ముద్దకృష్ణమనాయుడు:– ఇంటర్మీడియట్ బోర్డును రద్దుచేసి గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ బోర్డుతో కలుపుతారా?

డాక్టర్ పి·వి· రంగారావు:– అలాంటి ప్రతిపాదన ఏమిలేదు· ఇంతకుముందే నేను చెప్పాను, ఇప్పుడు పునరుద్ఘాటిస్తున్నాను· ఇక సప్లిమెంటర్ ఎగ్జామినేషన్స్‌ను రద్దుచేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వంలో లేదు· ఇకముందు ఎప్పుడైనా ఉంటే మిమ్ములిని పిలిచి మీ సలహా తీసుకొంటాం·····

ఎస్·ఆర్·బి· కాలనీలలో రెండు, మూడు అంతస్తుల భవనములు

179—

*8383—సర్వశ్రీ డి· కిరణ్‌కుమార్ (అచ్చంపేట), వి· మోహన్‌గౌడ్ (నాగర్‌కర్నూలు), సి· నర్సిరెడ్డి (మక్తల్):– పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రామ్‌నగర్, జమిస్తాన్‌పూర్, సనత్‌నగర్‌లలోని పారిశ్రామిక గృహ నిర్మాణం క్రింద ఉన్న ఒకప్పటి ఎస్·ఆర్·బి· కాలనీలలో ఎమ్·సి·హెచ్· అనుమతిలేకుండా పెక్కు రెండంతస్తుల, మూడంతస్తుల భవనముల నిర్మించబడిన విషయం, వాటిపై పన్ను ఎగవేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అట్టి నిర్మాణములను కనుగొనేందుకు ఎమ్·సి·హెచ్· ఏదైనా సర్వే జరిపిందా; అయినచో, వాటి సంఖ్యఎంత?

మునిసిపల్ శాఖ మంత్రి (శ్రీ ఎం·· నర్సింహారెడ్డి):– (అ) అవునండీ·

(ఆ) అందుకోసం ఎట్టి సర్వేను నిర్వహించలేదు· అయితే, పట్టణ ప్రణాళిక, ఆస్తిపన్ను విభాగాల సిబ్బంది ఆ ప్రాంతాలను నియతకాలికంగా తనిఖీ చేసినప్పుడు అనధీకృతంగా 164 ఇండ్లపై రెండతస్తుల, 13 ఇండ్లపై మూడంతస్తులు నిర్మించినట్లు కనుగొనడం జరిగింది·

శ్రీ సి· నిర్సిరెడ్డి:– అధ్యక్షా, యి రామ్‌నగర్ కాలనీలో అనుమతి లేకుండా – 9·50 సెలవు లేకుండా నియమనిబంధనలకు వ్యతిరేకంగా కనీస సౌకర్యాలు లేకుండా 164 యిల్లు ఉ·

రెండు అంతస్తులు, 13 ఇళ్లు 3 అంతస్తులు నిర్మానం జరిగింది· నిర్మానం అయ్యేవరకు కూడా ఎవరూ ఏమీ పలకరించలేదు; పట్టించుకోలేదు· నిర్మానంపూర్తి అయిన తరువాత ఇన్‌సెప్షన్లలో కనుకొన్నామని చెప్పుతున్నారు· ఎప్పుడు కనుగొన్నారు? ఇప్పటికైనా ఏమైనా చర్య తీసుకున్నారా? అలాంటి నిర్మాణాలను అరికట్టండి. అలాంటి నిర్మానాలను అరికట్టడానికి ఏమైనా పద్ధతి వుందా? దానికి నిబంధనలున్నాయా? ఒకవేళ నిర్మాణం పూర్తి అయిన తరువాతనే కనుకొంటారా? నియమనిబంధనలకు విరుద్ధంగా వున్నది· యీ నిర్మాణాలను ఆపి నిర్మాణం చేసిన భవనాలను కూలకొడతారా? కనీస సౌకర్యాలు వారికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:– అధ్యక్ష, నీర్సిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు యిది 1952– 54 సంవత్సరంలో 1186 ఇళ్లు నిర్మాణం చేయడం జరిగింది· యివి రామ్‌నగర్, జమిస్తాన్‌పూర్, సనత్‌నగర్ ఏరియాలో నిర్మించబడ్డాయి· అందులో 163 ఇళ్లు డబుల్ స్టోరీస్ వేశారు· 13 ఇళ్లు 3 అంతస్తులు చేశారు· మొత్తం 177 వున్నాయి· అందులో 104 రెగ్యులర్నైజ్ అయ్యాయి; 62 మాత్రం రెగ్యులర్నైజ్ కాలేదు· వాటికి కూడా కొత్త నిబంధనలు వచ్చాయి; జి·ఓ ఎం·ఎస్·నెం· 87 తేది 12–2–1992 క్రింద అవి కూడా అప్లికేషన్స్ వారిని సబ్‌మిట్ చేయమన్నాము· వాటిని కూడా రెగ్యులర్నైజ్ చేయడం మా దృష్టిలో వున్నది· వాటిని కూడా రెగ్యులర్నైజ్ చేస్తాము·

శ్రీ సి· నర్సిరెడ్డి:– కనీస సౌకర్యాలు గురించి····

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:– వాటిని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము·

వేంపాడు మేజర్

46—

*9101— శ్రీ పాలడుగు వెంకటరావు (నూజీవీడు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నాగార్జునసాగరు ఎడమకాలువ క్రింద వేంపాడు మేజర్ పనులను చేపట్టినారా; అయినచో ఎప్పుడు, ఇంతవరకు దానిని పూర్తి చేయకుండుటకు కారణాలేవి; అందునిమిత్తం ఇంకా ఎంత సొమ్ము కావలసియున్నది;

(ఆ) సదరు మేజర్ క్రింద రబీకాలంలో నీరుపారుదల చేయదలచిన ఆయకట్టు ఎంత; దానిని ఎప్పటిలోగా పూర్తి చేయు అవకాశము కలదు?

వాణిజ్య శాఖ మంత్రి శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (ముఖ్యమంత్రిగారి తరపున) – (అ) బ్లాకు నెం. 21/11లో వేంపాడు మేజరు అమలు పనిని 1978–79లో ప్రారంభించారు. హెడ్‌రేచి పని 1983లో పూర్తి అయింది. 1979 సంవత్సరంలో అప్పుడున్న ఆర్థిక పరిస్థితి కారణంగా బ్లాక్ నెం. 21/11లో పనుల అమలుపై ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. దరిమిలా, 25–2–1985 తేదీగల సాగునీటి (ప్రాజెక్టుల విభాగం) శాఖ ఎం ఎస్ నెం 47 డి ఓ.లో ఆ నిషేధాన్ని ఎత్తివేయడంతో లోయర్ రీచ్‌లలో పనులను తిరిగి ప్రారంభించారు పంపిణీ వ్యవస్థలో కొన్ని రీచ్‌లు మొనరుూ తప్ప మిగిలిన పనులు చాలావరకు పూర్తి అయ్యాయి నిధులు తగినంతగా లభ్యం కానందు వల్ల పనులను పూర్తిచేయడానికి షీలుకాలేదు ప్రత్యేక మరమత్తులతో సహా వేంపాడు మేజరుపై పనులు పూర్తి చేయడానికి కూడా సుమారు రూ 1170 లక్షలు కావలసివుంది

(ఆ) వేంపాడు మేజరు క్రింద సుమారు 14,532 హెక్టార్లు, ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కల్పించాలని సంకల్పించడమయింది నిధులలభ్యతను బట్టి దశలవారిగా 1996–97 సంవత్సరం అఖరు నాటికి ఈ మేజరు పనిని పూర్తి చేయాలని ఉద్దేశించడ మయింది.

శ్రీ పాలడుగు వెంకట్రావు:– యిది యిప్పుడు 1979న తవ్వడం అయింది. చిన్న చిన్న కారణాలవల్ల అగిపోయింది. దీనికి డబ్బు అవసరం. 36 వేల ఎకరాల భూమికి పంటలు పండించవలసిన అవసరం వున్నది. చిన్న మొత్తం డబ్బుయివ్వలేక అపడం జరిగింది. యి 11 కోట్ల రూపాయలు ఎస్కాబ్లిష్ ఛార్జెస్ వారి టీతభత్యాలు అన్నిటికి కూడా కలిపి యిచ్చారు 1995 నవంబరు నాటికి యివ్వడానికి అవకశాం వున్నది. ముఖ్యమంత్రిగారు 10 కోట్ల యిచ్చారు. ఇంకా రెండు, మూడు కోట్లు యిచ్చి దీన్ని పూర్తి చేస్తే, 36 వేల ఎకరాల భూమికి నీరు అందే అవకాశం వున్నది. 1995–96లోనే పూర్తి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు – అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మొన్న యీ నాగార్జునసాగర్ కెనాల్స్ రిపేరు కోసం 20 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.లెఫ్టు బాంకుకు 10 కోట్లు; రైటు బాంకుకు 10 కోట్ల కేటాయించారు. అది మేన్ కెనాల్ 187 కి.మీ. 170 కి.మీ 21 మేన్ బ్రాంచి కెనాల్ ఆఫ్ మేజర్ బ్రాంచ్ కెనాల్ దీన్ని ఎబౌ మేన్ కెనాల్ యొక్క మేన్ డిస్ట్రిబ్యూటరీస్ కవరింగ్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఏరియాస్ అక్కడ వుండే, వల్నరెబుల్ బ్రీచెస్, ఫ్రీక్వెంట్ డామేజ్ అయి ప్రాసెస్ కెనాల్ బాంక్సుకు మాత్రమే టాకిల్ చేయడానికి మాత్రమే ప్రస్తుతం యీ ఎమౌంటు ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాలెన్సు వర్కు యిప్పుడు గౌరవ సభ్యులు చెప్పిన దానికి సుమారు 11 కోట్ల 70 లక్షల రూపాయలు స్పెషల్ రిపేర్స్ కావలసి వుంటుంది. అది సబ్మిట్ అవెలిబిలిటీ ఆఫ్ ఫండ్స్ అంటే, 1996–97లోనే వీలుపడుతుంది. యీ సంవత్సరం వీలు పడదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– యిప్పుడు మంత్రిగారు చెప్పారు. 20 కోట్ల రిపేర్ల కోసం కేటాయించామన్నారు. నాగార్జునసాగర్ కుడి, ఎడమ గట్ల, కాలువలకు

కేటాయించారు· వేంపాడు మేజర్ దానికి 11 కోట్లు 70· లక్షలతో 36 వేల ఎకరాలు అవుతుందన్నారు· దాదాపు ఎడమ కాలువ క్రింద లక్ష ఎకరాలు వున్నది· యిప్పుడు డెవలప్‌మెంట్ చేయాల్సి వుంది· యిందులో 10 కోట్లు; ఎంత కేటాయించారో చెప్పాలి? రెండవది – అదేవిధంగా, వేంపాడు మేజర్‌లో ఇరిగేట్ చేస్తుంది· నూజీవీడు బ్రాంచ్ కెనాల్ కూడా వున్నది· 132 కి·మీ· ఏడు· యుటి· కొలాప్స్ కావడం వల్ల దాదాపు 20 రోజుల నుంచి కాలువ మునివేశారు; నీరు యివ్వడం లేదు· మార్చి నెలాఖరుకుడిస్మెడ్; చేసినప్పటికీ Because of collapse of UT for the past 20 days, that area is not getting water. వెంటనే రిపేర్ చేసి, కొలాప్స్ అయిన యు·టి· ఏది అయితే వున్నదో అక్కడ బ్యాలెన్సు పీరియడ్, రబీ క్రాప్ దెబ్బ తినకుండా వుండడానికి ఏప్రిల్ నెలలో నీరు యిస్తారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– తమరు చెప్పినటువంటివాటికి టెమ్‌కి ఏక్షన్ తీసుకోవడం జరగుతున్నది· ఇంజనీరును పెట్టడం జరిగింది· రిపోర్ట్ చేయడం జరిగింది· నీరు సక్రమంగా, స్మూత్‌గా వెళతా వున్నది·

శ్రీ కె· విద్యాధరరావు:– వెరిఫై చేసుకోండి? నూజీవీడు బ్రాంచి కెనాల్ స్పిల్ యిజ్ యిజ్ నాట్ గొయింగ్? You can ask the concerned Legislator also ఇంకా ఆ ఏరియాకు నీరు రావడంలేదు· యిప్పుడు దానికి యుటిఎస్ కొలాప్స్ అయింది· ఏక్షన్ టేకింగు ప్లేస్, రిపోర్ట్ అయ్యాక కరెస్పాండింగు పిరియడ్ పిష్ దె వోష్ లాస్ట్ వాటర్ మీరు తదుపరి ఏప్రిష్ నెలలో యిస్తారో?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– తమరు చెప్పంది కరెక్టే· రెపోర్ట్ చేసిన తరువాత· బాగా ఫీలప్ చేసి, టేల్ ఎండుకు వెళ్లడానికి టెమ్ పడుతుంది· చీఫ్ ఇంజనీరు నాగార్జునసాగర్ పని పూర్తి చేయడం జరిగింది· వాటర్ వెళ్లడానికి షీలుపడుతుంది·

శ్రీ కె· విద్యాధరరావు:– డిలే అయింది; ఆ కరెస్పాండింగు పీరియడ్‌కు రబీ క్రాప్‌ను సేవ్ చేయడానికి నీరు యిస్తారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– నేను యింజనీర్లను పిలిచి మాట్లాడతాను·

శ్రీ కె· విద్యాధరరావు:– ఎలాట్‌మెంటు ఎంత యిచ్చారు?····

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– సరైన్ పారామీటర్స్ వున్నాయి· Rs. 20 crores is meant to tackle the main canal of 183 Kms., 170 Kms. of main branch canals, all major branch distributaries within and above the main canal, major distributaries covering all

developed areas all vulnerable things are now being tackled this year to ensure continuity of water supply during crop period to the ayacuts already served. యీ పారామీటర్స్‌ను పిక్సు చేసి– అల్‌రెడి చీఫ్ ఇంజనీరు ఐడెంటిఫై చేశారు·

శ్రీ కె· విద్యాధరరావు:– నేను కాదనడం లేదు· పారామీటర్స్ ఫిక్స్ చేశారు· 11.10 00 కోట్ల రూపాయలు కేటాయిస్తే 30 వేల ఎకరాలకు సాగు నీరు ఇవ్వవచ్చు అన్నారు·ఉ· 1978వ సంవత్సరంలో ప్రారంభం చేశారు అన్నారు· ప్రత్యేకంగా రు· 11 కోట్ల నిమిత్తం ఎంత కేటాయించారు? 54 కిలో మీటర్ల పొడవున వేంపాడు మేజర్ రావడానికి 3700 క్యూసెక్స్ నీటి ప్రమాణం గల యు·టి· కావలసి వుంటుంది· ఆ యు·టి· వీక్‌గా వుండడం మూలంగా 1200, లేక 1500 క్యూసెక్స్ పరిమాణం కన్నా ఎక్కువ నీరు పెడితే యు·టి· కొలాప్స్ అవుతుందని 1500 క్యూసెక్స్ నీటి ఎన్నా ఎక్కువ వదలడం లేదు· దీని వలన సెకెండ్ జోన్‌కు కానీ, నూజివీడు మేజర్‌కు కానీ వేంపాడు మేజర్‌కు కానీ నీరు రావడం లేదు· ఫీలెండ్ ఏరియాస్‌కు నీరు రావడం లేదు· అందుచేత 54 కిలో మీటర్ల యు·టి·ని స్ట్రెంగ్థన్ చేసి దానియొక్క కెపాసిటీ ప్రకారం 3,700 క్యూసెక్స్ నీటిని పారుదల చేయడానికి చర్యలు తీసుకుంటారా? లేకపోతే ఎప్పుడు తీసుకునేది చెబుతారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– టైమ్ చెప్పమంటే ఇమీడియట్‌గా చెబుతాను· ఆఫీసర్స్‌ను పిలిపించి మాట్లాడుతాను·

శ్రీ కె· విద్యాధరరావు:– ఈ విధంగా రెండు సంవత్సరాల నుంచి నడుస్తున్నది· కనీసం ఖరీఫ్ సీజన్‌కు అయినా నీరు ఇస్తారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు.– నిధులకు సంబంధించిన విషయం కాబట్టి నిధులు వుంటే తప్పక చేస్తాము·

శ్రీ కె· విద్యాధరరావు:– రు· 10 కోట్ల ముఖ్యమంత్రిగారు కేటాయించారని ఇప్పుడే చెప్పారు·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– ఈ కాలువలలో నీరు రావాలనే ఉద్దేశ్యంతో రు· 10 కోట్లు త్వరగా ఇచ్చాము· ఇంజనీర్సును పిలిపించి వెంటనే ఏ విషయం తెలుపుతాము·

శ్రీ నిహెచ్· విద్యాసాగరరావు:– సర్, సర్·····

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– క్వశ్చన్ అవర్ అయిపోయింది, ఇప్పుడు జీరో అవర్ తీసుకుంటున్నారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారు రోజు ఈ విధంగానే జవాబు ఇస్తే మేము చాలా సంతోషిస్తాము.

సభాకార్యక్రమము

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- విద్యాసాగరరావుగారు, సిన్న, మొన్న, చాలా రికార్డ్స్ నుంచి తీసి వేశారు, తీసి వేశారని అన్నారు. తీసి వేసినవి అన్నీ పత్రికలలో వస్తున్నాయి, మీరు ఏమి చర్య తీసుకుంటారు? మిమ్ములను గురించి కాని సభను గురించి కానీ ప్రజలు ఏమి అనుకుంటారో అది తెలుసుకోవాలి. రికార్డ్స్ నుంచి తొలగించిన తరువాత బయటకు వెళ్ళి పత్రికలకు చెప్పి వేయించడం న్యాయమా? మీరు ఒకసారి రికార్డుల నుంచి తొలగించిన తరువాత అసి పబ్లిష్ గాకుండా చర్య తీసుకోకపోతే అది మీ కుర్చీకే అగౌరవం అవుతుంది. భంగం కలుగుతుంది.

(గౌరవ సభ్యులు శివరామరాజు, చంద్రబాబునాయుడు, మాధవరెడ్డి లేచి ఏదో మట్లాడుటకు ప్రయత్నించసాగారు)

రికార్డుల నుంచి తొలగించామని మీరు పదే, పదే అంటున్నారు, అయినా పత్రికలలో వస్తున్నాయి. దీనిని ఆచరణలో పెట్టే విధానం ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్:- దయచేసి సీట్లలో కూర్చోండి. ఒక మాట వింటారా? రికార్డుల నుంచి నేను తొలగించమని చెప్పినవి పేపర్లో వస్తే పేపర్ల మీద చర్య తీసుకోవలసి వుంటుంది. చర్య తీసుకోడానికి సూత్రాలు వున్నాయి. వాటి ప్రకారం చర్య తీసుకుంటున్నాను. రెండవది బయట ఎవ్వరయినా మట్లాడే దానికి నాకు సంబంధంలేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- అలా మాట్లాడిన దాని మీద కూడా మీరు చర్య తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- బయట మట్లాడిన దానికి మాకు సంబంధం లేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- రికార్డల నుంచి తొలగించినాము అన్న తరువాత మేము కూడా బయటకు వెళ్ళి పత్రికలకు చెబితే అది పత్రికలలో వస్తే?

మిస్టర్ స్పీకర్:- రికార్డుల నుంచి తొలగించిన తరువాత మరల పత్రికలలో వచ్చాయని మీరు నోటీసు ఇస్తే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. బయటి ఎవ్వరు మాట్లాడినా నాకు సంబంధం లేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి.– మీరు దానిని అపార్థం చేసుకుంటున్నారు ఇక్కడ మీరు రికార్డుల నుంచి తొలగించిన తరువాత నేను వెళ్లి అదే విషయాన్ని బయట చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– నేను తొలగించమని చెప్పినది ఏదయినా వుంటే పరిశీలించి తప్పకుండా చర్య తీసుకుంటాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, తమరి రూలింగ్ కన్‌ఫ్యూజన్ సర్.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, శాసనసభలో జరిగిన చర్చల సందర్భంగా తమరు రూలింగ్ ఏది ఇచ్చినా అది పాటించి తీరవలసిందే అది పాటించకపోతే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రిందకు వస్తుంది For legislators, because the Hon'ble Speaker has expunged some speeches here, it does not mean that we should not go to the Press and make a statement. The only thing is we cannot have the immunity of what we have in this House.

Mr. Speaker:- You hear me.

Sri K. Vidyadhara Rao:- It is our democratic right. Under Act. 14, we have got right. అంతే కానీ దాని మీద చర్య తీసుకోవాలని అనడం దురదృష్టకరం. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ముఖ్యమంత్రిగారికి ఆ ఆలోచన ఎందుకు వచ్చింది?

మిస్టర్ స్పీకర్:– మీరు వినకుండా మాట్లాడితే నేను ఏమి చెప్పాలి?

శ్రీ కె. విద్యాధరరావు:– ప్రజాస్వామికంగా మాకు మట్లాడే హక్కు వున్నది.

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పేది వినడం లేదు. వారు అడిగినది మిస్‌అండర్ స్టాండింగ్ చేసుకుంటున్నారు. వారు అడిగింది వినండి. నేను రికార్డుల నుండి తొలగించమని చెప్పినది ఏదయినా మీరు బయట మాట్లాడిన దానిలో వస్తే పరిశీలించి తప్పకుండా చర్య తీసుకుంటాను. నేను ఎక్స్‌పంజ్ చేసినవి వస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ కె. రోశయ్య:– ఇది ముఖ్యమంత్రిగారు ప్రస్తావన చేయడమేగాకుండా మనం అందరం కూడా ఆలోచించవలసిన విషయమే. కొన్ని కొన్ని మాటలు.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము కన్‌ఫ్యూజ్ అవుతున్నాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– కన్‌ఫ్యూజ్ అవుతున్నాము సర్. సబ్జక్ట్.....

శ్రీ కె. రోశయ్య:– వారు సరిగ్గా వుండడం నేర్చుకుంటే ఎవరికి కన్‌ఫ్యూజన్ వుండదు. వారు ఇద్దరు ఒకే బెంచీలో కూర్చుని ఒకే సారి లేచి మాట్లాడడం మొదలు పెడితే కన్‌ఫ్యూజన్ కాక ప్రశాంతత ఎలా వుంటుంది? సభ సవ్యంగా ఎలా నడుస్తుంది? నేను మాట్లాడుతున్నప్పుడు ఈ విధంగా చేసే పద్ధతి ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– విద్యాసాగరరావుగారు కూర్చున్నారు. మీరు కూర్చోండి. నేను మరొకసారి చెబుతున్నాను. నేను సభలో రికార్డుల నుంచి తొలగించనవి ఏవయినా వచ్చాయని నా నోటీసుకు తెస్తే దానిని పరిశీలించి తప్పకుండా చర్య తీసుకుంటాను. రెండవది వారు చెప్పే ఏమిటో కొద్దిగా వినండి. మీరు బయట మట్లాడారో, ఇక్కడ మాట్లాడారో అయన చెబుతారు, నేను కాదు, నాకు సంబంధించిన వరకు చర్య చెప్పాను. తప్పు అర్థం వేసుకుంటే ఎలా ?

శ్రీ. కె. రోశయ్య:– మన సభా గౌరవాన్ని, మనందరి గౌరవాన్ని పెంచుకోవడానికే ముఖ్యమంత్రిగారు సూచన చేశారు. అధ్యక్షా, ఇది అది అని కాదు, చాలా సందర్భాలలో ఇటు వైపు నుంచి కానీ, అటు వైపు నుంచి కానీ ఉద్రేకంతో మట్లాడుతున్న మాటలు తమరు ఆలోచించి ఇది సవ్యంగా లేదని అనుకుని ఎక్స్‌పంజ్ చేస్తున్న సందర్భాలు వున్నాయి. కానీ దురదృష్టవశాత్తు ఎక్స్‌పంజ్ చేసిన తరువాత కూడా కొన్ని వస్తున్నాయి. ఇలా వస్తున్నాయి. వారి, వారి విజ్ఞతకు వదలి వేస్తున్నాను అని ఒకటి, రెండు సార్లు మీరు కూడా అన్నారు. అదొక్కటే కాదు. మరొక క్రొత్త ప్రక్రియ ఏమిటంటే ఇక్కడ ఏ విషయం అయితే ప్రస్తావన చేస్తారో ఆ విషయాన్ని మీరు ఇక్కడ ఎక్స్‌పంజ్ చేసిన తరువాత బయటకు వెళ్లి అదే విషయాన్ని – ఇంకో విషయాన్ని మట్లాడే శ్వేచ్ఛ లేదు. అరికట్టమని నేను చెప్పడం లేదు. ఒక మంత్రిగారు ఆయన దగ్గరకు విజ్ఞప్తులు వస్తే మేము దానాలు ఇచ్చాము, ధర్మాలు ఇచ్చాము మాకు ఇవాళ ఏమీ లేకుండా వున్నది, మా సంగతి ఏదన్నా చెప్పండి అంటే చూస్తున్నాం లేవయ్యా అని అంటే విచారణ చేయిస్తున్నాం అని అంటే అది ప్రివిలేజ్ అవుతుంది. శాసనసభ జరుగుతూ వుండగా బయట ఒక మాట మట్లాడితే ఆయన మీద ప్రివిలేజ్ వస్తుంది. కానీ గౌరవనీయులైన సభ్యులు ఎవ్వరయినా సరే, ఏ పార్టీకి చెందిన వారయినా ఇక్కడ మట్లాడిన తరువాత స్పీకర్‌గారు ఎక్స్‌పంజ్ చేసిన తరువాత గడపదాటి, కరెక్టన్ బయటకు వెళ్లి అదే యథాతథంగా వూసగుచ్చినట్లు చెబితే అది ప్రివిలేజ్ కాదా? ఆలోచించండి. ఇది ఒక్కరు మట్లాడితేనో, ఒక పోటుతోనో, ఒక తీరుతోనో పోయేది కాదు. సభ్యులు అందరూ కూడా జాగ్రత్తగా ఆలోచించాలి. మన ప్రమాణాలు పెరగాలంటే ఇక్కడ ఎక్స్‌పంజ్ చేసిన మాట బయట మట్లాడకూడదు. కానీ ఆ విధంగా గాకుండా బయటకు వెళ్లి మాట్లాడుతున్నారు. ఇక్కడ అవకాశం లేక మొత్తం క్వశ్చన్ అవర్ అంతా ఒక క్వశ్చన్‌కే పోతే మిగిలిన వాటి గురించి బయట ఏదయినా మాట్లాడుతారు. మట్లాడుకోండి, ఏదయితే ఇక్కడ ఎక్స్‌పంజ్ చేయడిందో ఆ విషయాన్ని మరల బయట

బయట మాట్లాడడం ఉచితమా? దీని మీద తమరు కన్సిడర్డ్ ఒపీనియన్ ఇవ్వాలి· నేను 10·10 సబ్మిట్ చేశాను కనుక వెంటనే రియాక్ట్ కావాలని కాదు· దయచేసి తమరు ఆలోచించి, ఉ· జాగ్రత్తగా రూలింగ్ ఇవ్వాలి· ప్రమాణాలు పెంచడానికి దానిని పాటించే విధంగా మనుకుందాము· తమరు ఆలోచించి రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పేది ముందు వినండి· శాసనసభలో వచ్చేది, బయట మట్లాడడం అనే దానిపై విజ్ఞత మీదే కానీ చెప్పేది కాదు·

(ఇంటరప్షన్స్)

ఎక్స్పంజ్ చేసింది పత్రికలలో వస్తే తప్పకుండా చర్య తీసుకోవాలి· బయట మట్లాడే దానితో నాకు సంబంధం లేదు· అది మన విజ్ఞతపై ఉంటుంది· రోశయ్యగారు అడ్వయిజ్ చేశారు· దానిపై మీరు ఎం యాక్షన్ తీసుకుంటారో మీకే వదలి పెడుతున్నాను· వారు జనరల్గా చెప్పారు· శాసనసభలో ఎక్స్పంజ్ చేసింది పత్రికలలో వస్తే అది మనకు సంబంధం· ఎక్స్పంజ్ అయిన తరువాత కూడా వస్తే దానిపై చర్య తీసుకోవచ్చు·

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి వప్పట్లు)

శ్రీ కె· రోశయ్య:– మీ రూలింగ్ శిరోధార్యమే, ఆమోదయోగ్యమే· మంత్రులు అయినంత మాత్రాన మా మీద కూడా భారం ఉండరాదు· ఇక్కడ ఏదయితే చెప్పింది, ఎక్స్పంజ్ అయిందో, బయట ప్రెస్ మీట్ పెట్టి, మాట్లాడే స్వేచ్ఛ మాకు ఉందని రూలింగ్ ఉంది· దయచేసి కన్ఫర్మ్ చెయ్యండి·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– సభలో మాట్లాడింది ఎక్స్పంజ్ చేసింది బయట చెప్పడం మంచిది కాదని అడ్వయిజ్ చేశారు·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఇక్క విషయం· రాజ్యాంగం, బిజినెస్ రూల్స్, పార్లమెంటరీ ప్రాక్టీస్ ప్రకారం ఉంటుంది· ఈ విషయం పైన రోశయ్యగారుకి క్లారిఫికేషన్ అడిగే పరిస్థితి ఎందుకు రావాలి? క్రొత్త అనుమానం ఎందుకు వచ్చింది? ప్రజాస్వామ్యం పోయి డిక్టేటర్షిప్లోకి పోతున్నామా?

మిస్టర్ స్పీకర్:– మట్లాడకుండా ఉంటే బాగుంటుందేమో అన్నారు· అది నాకు సంబంధం లేదు·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీ రూలింగ్ క్రిందకు వచ్చింది. వివరణ ఇచ్చారు. నిన్న ఇచ్చిన రూలింగ్‌లో 'అబ్‌యూజెస్' రారాదని అన్నారు. ఆ పదాలు తొలగించారు. పత్రికలలో మీ రూలింగ్‌కు భిన్నంగా ఏమి రాలేదు. రోశయ్యగారు రసభ రూల్స్‌కి విరుద్ధంగా పేపరు చదువుతున్నారు. శాసనసభ రూల్స్ ఏమిటి? రోశయ్యగారు క్లాస్ తీసుకోవాలి.

(ఇంటర్‌ప్షన్స్)

ఇన్ని సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం కూడా, 46 సంవత్సరాలయినా ఏది బయట మట్లాడాలి, ఏది మట్లాడరాదు అనే దానిపై వారికి అనుమానం రావడం విచిత్రంగా ఉంది.

శ్రీ కె. రోశయ్య:– 46 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం కూడా అంటే అప్పటి నుంచి అతి తెలివి తేటలు గల విద్యాసాగరరావు వంటి వారు తగలలేదు. నేను పేపర్ చదవడం లేదు. చూస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎటువంటి బొమ్మలు చూస్తున్నారు?

శ్రీ కె. రోశయ్య:– విద్యాసాగరరావు బొమ్మ చూస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఇంక వదిలేయండి. క్లీరో అవర్ తీసుకున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, రోశయ్యగారు పేపర్ చదవడం లేదు చూస్తున్నాను అన్నారు. అవి సుబ్బిశెట్టి తెలివితేటలు చింతామణిలో.

శ్రీ కె. రోశయ్య:– శాసనసభ సమావేశాల తరువాత కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో విచిత్ర వేషధారణ ఉంటుంది. నేను రాజేంద్రప్రసాద్ వేషం వేస్తాను ఆయన సుబ్బిశెట్టి పాత్ర వేస్తారు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఎవరు ఏ పాత్ర వేస్తున్నారో ఆయన చదవడం లేదు, చూస్తున్నాను అంటేనే అర్థం అయింది.

మిస్టర్ స్పీకర్:– రోశయ్యగారు సలహా ఇచ్చారు. ఇది మంచిది కాదు అన్నారు. రాఘవరెడ్డిగారూ చెప్పండి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– నల్గొండ జిల్లాలో సూర్యాపేట తాలూకాలో, వల్లభాపురం ఉర్లుగుండ గ్రామంలో తోళ్ల ఫ్యాక్టరీ ఒకటి మూతపడి ఉంది. టీడుపడి ఉంది. కొన్ని తోలు ముక్కలు, అల్యుమినం ముక్కలు తీసుకుపోతున్నారని రాములు అనే పిల్లవాడిని పట్టుకుని విపరీతంగా కొట్టారు. ఇంకా నలుగురయిదుగు పేర్లు చెబితే, వారిని కూడా

పట్టుకుని కొట్టారు· ఇద్దరికి కలిపి ఒక బేడీ వేసి, లాకప్‌లో ఒక రూంలో బంధించారు· అంతేకాకుండా కరెంట్ పెడతాము, ముడ్డిలోకారం పెడతాము అన్నారు· చెప్పకపోతే సాయంత్రానికల్లా చస్తావు అని అన్నారు· అతడు హరిజన పిల్లవాడు· ఆ రూంలో కిరోసిన్ వాసన ఉంది· సాయంత్రానికి ఎట్లాగూ చంపుతారని, దానిలో కిరోసిన్ పోసుకుని ముట్టించుకున్నాడు, ఉస్మానియా హాస్పిటల్‌లో చనిపోయాడు· హరిజన కుటుంబానికి చెందిన వాడు; హోం మంత్రిగారు ఇటువంటి విషయాలలో తీవ్రంగా చర్య తీసుకోవాలి· కరీంనగర్ జిల్లాలో కూడా ఇటువంటిది జరిగింది· అప్పుడు చెప్పడమ్మైంది· బలహీన వర్గాల మీద ప్రధానంగా దాడులు జరుగుతున్నాయి; ఇప్పుడు జరిగింది కూడా హరిజన కుటుంబానికి సంబంధించినదే, ఆ పిల్లవాడు దొంగతనం చెయ్యలేదు· వేసింది ఎవరో, ఆ కంపెనీ నుంచి ఫిర్యాదు లేదు· ఇటువంటి పరిస్థితులలో దారుణంగా చంపవేశారు· చేతికి అందిన పిల్లవాడు· ఆ కుటుంబం అధోగతి పాలయింది· సంపాదించే ఆధారం లేకుండా పోయింది· ఆ పోలీసుల మీద చర్య తీసుకోవాలి· మొదలు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి· నష్టపరిహారంగా రు· 1 లక్ష ఇవ్వాలి, కుటుంబం వీధిపాలయింది· ఈ విధంగా 14,15, 16 సంవత్సరాల పిల్లలను తెచ్చి, కొట్టడం గోరం· కంపెనీ వారు కంప్లయింట్ ఇచ్చారా అంటే అదీ లేదు· తోలు ముక్క పోతే దాని మీద ఈ పని చెయ్యడం ఎట్లా సబబో ఆలోచించాలి· తప్పకుండా ఆ కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి· లేకపోతే ఆ హరిజన కుటుంబం వీధిపాలవుతుంది· ప్రభుత్వం ఎప్పుడూ కూడా హరిజనుల సహాయం చేస్తామనే మాటలు చెబుతూ ఉంటుంది· మీ అధికారుల ఒక వైపున ఈ విధంగా ఒ గొడుతున్నారు· చిన్న తోలు ముక్క కోసం బేడీలు వేసి, లాకప్‌లో పెట్టి , చిత్రహింసలు పెట్టవలసిన అవసరం ఉందా? ఇటువంటివి ఎందుకు జరుగుతున్నాయి? తప్పకుండా నష్టపరిహారం ఇవ్వాలి·

శ్రీ ఎ· ధర్మారావు:– వారు చెప్పింది నోట్ చేసుకున్నాను· దీని మీద వెంటనే గట్టి చర్య తీసుకుంటాను· నష్టపరిహారం విషయంలో కలెక్టరుతో రిపోర్టు తెప్పించి, పరిశీలిస్తాను·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– రాష్ట్రంలో మంచినీటి సమస్య రోజురోజుకూ బాగా పెరుగుతోంది· వాటర్ లెవెల్ తగ్గడం జరుగుతోంది· సోర్సెస్ లేవు· బోర్స్ లేవు· సి·ఎం· గారు, మంత్రులు నిధుల కొరత లేదని ప్రకటనలు చేస్తున్నారు· ఎంతైనా ఖర్చు చేస్తామంటున్నారు· జిల్లాలకు పోతే అధికారులు డబ్బు లేదని బోర్స్, మిగతావి చెయ్యడానికి లేదంటున్నారు· వాస్తవానికి ఆర్·డబ్ల్యు·ఎస్·, ఎ·ఆర్·డబ్ల్యు·ఎస్ మంజూరయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేక ఎక్కడివక్కడ స్కీములు ఆగిపోయాయి· ట్యాంకులు లేవు, పైప్స్ లేవు· బోర్స్ ఉంటే మోటార్స్ లేవు· ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రిగారు కానీ, మంత్రులు కానీ ప్రకటన వరకే పరిమితం కాకుండా వెంటనే నిధులు విడుదల చేసి రక్షిస్తారా? లేదా? మీ నియోజకవర్గంలో ఏ పరిస్థితి ఉంది? ఎం·ఎల్·ఎ·లు నియోజకవర్గాలకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది· ఎక్కడకు వెళ్లినా కుండలు, బిందెలతో వస్తున్నారు· దీని మీద ఏమి చర్య తీసుకుంటారో చెప్పండి, 10·20 ఇప్పటికి నాలుగు సార్లు అడిగాము· మంచి నీటి సమస్య కొరకు ఏమి చర్య తీసుకుంటారా? ఉ·

మిస్టర్ స్పీకర్:- అడిగి కూర్చుంటే చెబుతారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- దీనికి సమాధానం రోశయ్యగారు ఎలా చేస్తారు?

మిస్టర్ స్పీకర్:- సమాధానం రావాలంటే మీరు కూర్చోవాలి. ఇది జీ.రో అవర్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- జీరో అవర్ అయినా అందరి సమస్య. నియోజకవర్గాలలో తిరిగే అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చుంటె కదా చెప్పేది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- చెప్పమనండి సర్. మంచినీటి సమస్య మేము అడిగి అడిగి అడుగుతుంటే చేస్తాము అంటే ఎక్కడ చేస్తున్నారు. ఇంతవరకూ ఎక్కడ చేశారు?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- చాలా తీవ్రమయిన సమస్య సర్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మంత్రులు, ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. నిధుల కొరత లేదంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- అందుకే మీకు మొదట అవకాశం రాలేదు. జీరో అవర్ ఈజ్ జీరో అవర్. మీరంతా కూర్చోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వాళ్లు స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు. ఆ స్టేట్‌మెంట్స్‌కు పరిమితం అవుతారా? అధికారులను అడిగితే డబ్బు లేదంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఇదేమీ బాగాలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎట్లా సర్, గ్రామాలలో మమ్ములను తిరగమంటారా? వద్దా? హైదరాబాదులోనే ఉండమంటారా? సమస్య అందరిది. ప్రభుత్వం స్పందించాలి. చెప్పమనండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చుంటే అయన లేస్తారు. జీరో అవర్ ఈజ్ జీరో అవర్. ఒకళ్లు మాట్లాడాలి.

Sri D.K. Samarasimha Reddy:- So far as rural water supply is concerned, I have noted what the Hon. member has said. Government is already on the job. At the appropriatge time, we will make a statement.

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– చాలా సీరియస్ ఇస్యూ సర్·

మిస్టర్ స్పీకర్:– సీరియస్ విషయమే· అప్పుడే వారు సివియర్ యాక్షన్ తీసుకుంటామన్నారు· జీరో అవర్‌లో అంతకన్నా ఏమి ఉంది? జీరో అవర్ జీరో అవర్ లిమిటెడ్‌గా పోవాలి· మహమ్మద్ రజబ్ అలీ· ·

(అంతరాయం)

I hope you realize, this is zero hour.

శ్రీ మహమ్మద్ రాజాబ్ అలీ:– జీరో అవర్ సార్· కో అపరేటివ్ మినిస్టరుగారికి సంబంధించిన విషయం·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో అంతమంది మాట్లాడలేరు·వారు చెప్పారు· వుయారు ఎట్ ఇట్ అన్నాక వారు చెప్పవలసిన అవసరం లేదు· రజాబ్ అలీగారు మాట్లాడండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– రెవిన్యూ మినిస్టరుగారున్నారు చెప్పమనండి·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– రెవిన్యూ మినిస్టరుగారున్నారు చెప్పమనండి· చాలా సీరియస్ విషయం, అందరికీ సంబంధించినది·

మిస్టర్ స్పీకర్:– వారు చెప్పేది చెప్పారు· జీరో అవర్‌లో టి·ఏ·సిడెసిషన్ ప్రకారం ఉండాలి·

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:– అధ్యక్షా, కృష్ణా జిల్లా, ముసునూరు మండలంలో కొర్లకుంట గ్రామ వ్యవసాయ పరపతి సంఘం····

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– ఈ వెళ్ళికి మేము ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాము·

మిస్టర్ స్పీకర్:– మీరు ఏ ప్రొటెస్ట్ చేసినా టి·ఏ·సి రూల్ తప్పి నడవకూడదు· జీరో అవర్‌లో ఒక్కళ్ళే మాట్లాడాలి· It does not look nice. The Minister has already said, "We are at it". You can't protest again and again. You will be a loser.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– రెవిన్యూ మినిస్టరుగారు చెప్పాలి సర్. మీరు కూడా అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:– సమరసింహారెడ్డిగారు చెప్పారు. వుయారు ఎట్ ఇట్ అన్నారు అన్నప్పుడు అందరూ కూర్చోవాలి. ఎట్ ఇట్ అన్నప్పుడు వారు కన్వే చేస్తారన్న భావనకు రావాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అర్థం చేసుకోవాలి సర్.

మిస్టర్ స్పీకర్:– నేను అర్థం చేసుకున్నాను. అంత మంది లేచే అధికారం లేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:– అధ్యక్షా, కృష్ణా జిల్లా, ముసునూరు మండలం కొర్నకుంట గ్రామం వ్యవసాయ పరపతి సంఘం ప్రెసిడెంటు అక్కినేని కృష్ణారావు ఉన్నారు. ఇందులో వందలాది మంది సభ్యులున్నారు. ఆయన గారి ప్యాక్స్ బినామీ పేర్లతో అప్పులు తీసుకుని లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడి స్వంత వ్యాపారం చేసుకుంటున్నాడు. చాలామంది బినామీ పేర్లతో తీసుకోకుండా ఉన్నవాళ్లు కలసి ఇదెక్కడి అన్యాయం లక్షలాది రూపాయలు రుణాలు తీసుకుని నీవు వ్యాపారం చేస్తున్నావని అందోళన చేయడం జరిగింది. ఎంక్వయిరీ జరపమన్నారు. డిపార్టుమెంటు స్పందించి ఎంక్వయిరీ ఆర్డర్ వేశారు. ఎంక్వయిరీ జరిపితే అధ్యక్షుల వారు తన భాగోతం బయటపడుతుందనే భయంతో పాలకవర్గాన్ని అశ్రయించి మంత్రివర్యుల చేత సేం ఆర్డర్ వేయించుకున్నారు, మంత్రివర్యులు సేం ఆర్డర్ ఇచ్చారు. అతని అవినీతిని కాపాడడానికి సేం ఆర్డర్ ఇచ్చారు. అది మీ గమనంలోకి రావడం లేదు. గవర్నమెంటువారు ఈ రకమయిన అధికార దుర్వినియోగం చేస్తూ, లక్షలాది రూపాయలు స్వాహా చేసి పెద్దవేటు వ్యాపారం చేస్తున్న అతని పెన చర్య తీసుకోవడానికి బదులు ఆయన్ని కాపాడడానికి సేం ఆర్డరు ఇచ్చారంటే న్యాయం ఉందా? 51 బినామీ పేర్లతో అప్పులు తీసుకున్న దానిని గోక్కుడగొట్టి వసూలు చేయడానికి, జప్తులు చేయడానికి అస్కారం కలిగిన ఈ సేం వెంటనే రద్దు చేయవలసిన అవసరం ఉందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. లక్షలాది రూపాయలు దుర్వినియోగం జరిగింది. అవినీతికి పాల్పడ్డాడు.

మిస్టర్ స్పీకర్:– దేరీజ్ నో సీక్రెట్. మళ్లీ ఇద్దరు, ముగ్గురు మెంబర్లు మాట్లాడకండి. మట్లాడి డిస్టర్బ్ చేయడం మంచిది కాదని ముందు జాగ్రత్తగా చెబుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– చలా సంతోషం. సీక్రెసీ ఎందుకు ఉంటుంది?

మిస్టర్ స్పీకర్:– నో సీక్రెసీ, ఆల్ ఓపెన్.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. అది ఏదయినా ఉంటే మేము ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకుని తగిన యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:– సర్, విషయం చెప్పండి. అది వెకేట్ చేయకపోతే 51 మంది గోల్కొండగొల్లా వసూలు చేసే ప్రమాదం ఉంది. సర్, ఎత్తి వేయవలసిన అగత్యం ఉంది.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– రిపోర్టు తెప్పించుకుని తగిన నిర్ణయం తీసుకుంటాము. సర్, ఈజ్ ఓన్లీ టెంపరరీ. మూసివుయ్ పిల్ టేక్ యాక్షన్.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, ఒక్క విషయం వినండి.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు అది రాదు. నేను వినే ప్రశ్న లేదు. జీరో అవర్ ఈజ్ జీరో అవర్. మీ ఇష్టం వచ్చినట్లు తీసుకోవడం కాదు.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా):– జనాబ్ స్పీకర్ సాహబ్ హుకూమత్ హమేషా యే కహతీ హై కి హమ్ అకల్లియతోం కే దోస్త్ హైం. ముసల్మానోం కే దోస్త్ హైం. హమ్ ఉన్ కీ హిఫాజత్ కరనా చాహతే హైం. ఉన్ కా కామ్ కరనా చాహతే హైం. ఉన్కీ జబాన్ కీ హిఫాజత్ కరనా చాహతే హైం. ఉర్దూ జబాన్ కో తరక్కీ దేనే కేలియే బడే బడే దావే కరనేవాలే ఆజ్ ఆంధ్రా ప్రదేశ్ మేం పబ్లిక్ సర్వీస్ కమీషన్ కే అందర్ గ్రూప్ (ఏక్) కే ఇమ్తిహానాత్ మునఅఖ్‌ద్ హో రహే హైం. ఇస్మేం సిర్ఫ్ ఇంగ్లిష్ ఔర్ తెలుగూ జబాన్ మేం జవాబాత్ లిఖనే కేలియే కహా గయా హై. ఉర్దూ మేం జవాబాత్ దేనే కీ ఇజాజత్ నహీం హై. హాలాంకి ఇస్ సే పహలే జీ.ఓ.ఎం.ఎస్ నంబర్ 272 మిస్. తారీఖ్ 7-7-1977 కో జారీ కియా గయా థా. ఇస్మేం తక్రీరాత్ కేలియే అలాఖాయీ జబాన్ కే అలావా ఉర్దూ మేం భీ జవాబాత్ లిఖనే కీ ఇజాజత్ థీ. స్పీకర్ సాహబ్ ఆప్ ఔర్ రామ్ రెడ్డీ సాహబ్ ఆప్ ఇస్మేం బాత్ కర్ రహే హైం మేరీ బాత్ కో ఆప్ నహీం సున్ రహే హైం.

మిస్టర్ స్పీకర్:– ఆప్ నే జో జీ.ఓ. కే తాల్లుక్ సే కహా క్యా మైం ఉస్కో దోహరా దూం.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– ఏక్ జీ.ఓ. నంబర్ 271 బతారీఖ్ 28-6-1988 కో జారీ కియా గయా. ఇస్మేం పబ్లిక్ సర్వీస్ కమీషన్ నే ఖుద్ కహా కి ఉర్దూ జబాన్ మేం ఇమ్తిహాన్ దే సక్తే హైం. స్పీకర్ సాహబ్ మైం ఉర్దూ కీ బాత్ కర్ రహా హూం మేరీ బాత్ కో కోయీ సున్నే వాలా నహీం హై.

శ్రీ కె. రోశయ్య:– నేను వారు చెప్పింది అర్థం చేసుకున్నాను. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎక్జామినేషన్స్‌లో ఉర్దూ ప్రాధాన్యత గురించి చెబుతున్నారు. అన్ని శ్రద్ధగా వింటున్నాను.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– జీ హాం జారీ హోతే హైం లేకిన్ ఉస్ కే బావ్‌జూద్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కే ఇమ్తిహానాత్ ఉర్దూ మేం నహీం దే సక్తే. అగర్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వాలే ఉర్దూ మేం జవాబాత్ దేనే కీ ఇజాజత్ దేం తో కుఛ్ బచ్చే ఇమ్తిహానాత్ దేనే కేలియే తైయార్ హైం. గ్రూప్ (ఏక్) కే అందర్ జిస్‌మేం డిప్టీ కలక్టర్, డీ.ఎస్.పీ. వగైరహ్ కే ఇమ్తిహానాత్ హైం ఇస్‌మేం ఉర్దూ మేం జవాబాత్ దేనే కీ ఇజాజత్ దేం తో కుఛ్ ఉర్దూ బచ్చోం కో ఫాయదా హో సక్తా హై. లేకిన్ హుకూమత్ ఐసా కరనే కేలియే తైయార్ నహీం హై. గ్రూప్ (ఏక్) కే ఇమ్తిహానాత్ దేనే కీ ఆఖరీ తారీఖ్ 19 మార్చ్

పై. మీరు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉర్దూ మీడియం వారికి ఉర్దూలో పరీక్షలు రాసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇంకా

వుంటున్నారు· హ్మాకోర్టుకు సంబంధించినంత వరకు శరీరం ఆంధ్రప్రదేశ్‌ది, తలకాయ మాత్రం వేరే దగ్గర నుండి వస్తున్నది· మే 28, 1992 తేదీ నాడు అప్పటి ఛీఫ్ జస్టీస్ శ్రీ యస్·సి·ప్రతాప్‌గారు ముఖ్యమంత్రిగారికి లెటర్ వ్రాస్తూ, ఉత్తరం గౌరవ విజయభాస్కరరెడ్డి గారికి కూడా పంపడం జరిగింది· జడ్జెస్ నియామకం విషయంలో జడ్జెస్ నియామకంలో, శ్రీ యస్·సి· ప్రతాప్ వ్రాసిన లేఖలో ఒక జడ్జి చలపతిరావు గురించి మూడు పేజీల ఉత్తరం· ఒక బూతు కథలాగా వున్న ఉత్తరం వ్రాయడం జరిగింది· ఛీఫ్ జస్టీస్, అప్పుడు న్యాయ శాఖ మంత్రిగా వున్న విజయభాస్కరరెడ్డిగారికి కూడా లెటర్ వ్రాస్తూ, ఇతను ఎంత వ్యభిచారో, తాగుబోతో, జూదరో వ్రాస్తూ అతనిని జడ్జిగా నియామకం చేయడానికి వీలు లేదని వ్రాస్తే అది యిప్పుడు గవర్నర్ పరిశీలనలో వుంది· నేను మనవి చేసేది ఏమంటే రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రికి అధికారం వుండాలి· స్క్రూటినీ చేసే విషయంలో· It is reported in 1966. We can discuss about the character of the judges on the floor of the House. My submission is, you give a direction. సెక్రెట్రేరియట్‌లో డిస్కషన్ కావాలి· తమకు కూడా లెటర్ కాపీలు పంపుతున్నాను· (కాపీలను స్పీకర్‌గారికి పంపడం జరిగింది) కాపీస్ చాలా భయంకరంగా వున్నాయి· ఇతని కథ ఒక బూతు కథ మాదిరీవుంటే, యితన్ని ఎపాయింట్ చేయడానికి వీలులేదని ఛీఫ్ జస్టిస్ వ్రాస్తే – ఇది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు కూడా పోతుంది· మీరు ముఖ్యమంత్రితో స్వయంగా మాట్లాడి, స్క్రూటినీ చేసి పరిశీలన చేయవలసిన అవసరం ఉంది· ఇది చట్టబద్ధంగా వుందో లేదో చూడవలసిన అవసరం ఉంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ అధ్యక్షులు కూడా అహమదాబాదు విషయం చెప్పారు అధ్యక్షా· దీని వల్ల చాలా నష్టం వుంది· న్యాయవ్యవస్థ బాగుపడాలని మనమంతా కోరుతున్నాము, న్యాయవ్యవస్థ కూడా అవినీతిమయం అవుతే చాలా కష్టం· హోం మినిస్టర్‌గారు ఛీఫ్ మినిస్టర్‌గారికి చెప్పి, స్క్రూటినీ చేయాలి· ఇవన్నీ పేపర్లలో కూడా వచ్చాయి· చెప్పమనండి సర్·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను· న్యాయ వ్యవస్థ పటిష్టంగా వుండాలని, గౌరవప్రదంగా వుండాలనే దానిలో బేదాభిప్రాయం లేదు· నేను కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నాను· ఇవి రాజ్యాంగరీత్యా ఏర్పాటుచేయబడినవి మన పరిధిలోలేవు· ఏది ఏమైనప్పటికి మనకు చేతనైనంతవరకు న్యాయవ్యవస్థ యొక్క గౌరవం యినుమడింపచేయడానికి, పతనం కాకుండా చూడడానికి కనీసం ప్రయత్నం చేయడంలో ఈ ప్రభుత్వం వెనుకాడదు అని మనవి చేస్తున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, సుప్రీం కోర్టు జడ్జెస్ విషయంలో 50 శాతం ట్రాన్స్‌ఫర్ అన్నారు· ఇక్కడ కూడా అటువంటి ప్రయత్నం చేస్తే మంచిది·

శ్రీ కె· విద్యాధరరావు:– అప్పుడు యింకో రాష్ట్రం మీద పడతారు·

శ్రీ యం· ఓంకార్:– అధ్యక్షా, ఇది రెవిన్యూ శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం· గ్రామ స్థాయిలో తలారీలు, పెట్టి వారు సేఫ్ సింఛీలు అని పిలువబడే వారు

రాష్ట్రం నలు మూలలనుండి 'చలో అసెంబ్లీ' ప్రొసెషన్‌గా యిక్కడకు వస్తున్నారు. వారు మొదటి నుండి ఎన్నో కష్టాలను ఓర్చుకొని, ఆఫీసర్స్ వెంట తిరిగి బ్రతుకుతున్నారు. వారి టీచాలు కూడా నామమాత్రమే. వారిని నాలుగువ తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారికి యిచ్చే స్కేల్స్ వీరికి కూడా యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఇది న్యాయమైన కోర్కె. ఇదివరలో ముఖ్యమంత్రిగారికి రెవిన్యూ మంత్రిగారికి, ఛీఫ్ సెక్రటరీకి, స్పీకర్‌గారికి కూడా పిటిషన్ యివ్వడం జరిగింది. ఈరోజు వారంతా మెమోరాండం యివ్వబోతున్నారు. మంత్రిగారు సానుకూలంగా స్పందించి అనుకూలంగా నిర్ణయం ప్రకటించాలని కోరుతున్నాను. ఇది వారికేమీ క్రొత్తకాదు. కరతలామలకం కొట్టిన పిండి.

శ్రీ కె. రాంరెడ్డి:- అధ్యక్షా, వారు యిచ్చిన మెమోరాండం తీసుకొని ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, 14వ తారీకునాడు నా నియోజకవర్గంలోని కాగడీనగర్‌లో పెద్ద అగ్నిప్రమాదం సంభవించి లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. అక్కడ జక బట్టల దుకాణం కాలిపోయింది. ఇది లక్ష జనాభా వున్న పట్టణం. పెద్ద వ్యాపార కేంద్రం ఈ పట్టణంలోని కాకుండా. చుట్టు ప్రక్కల 30, 40 కిలోమీటర్ల దూరం 0.40 వరకు ఫైర్ స్టేషన్ లేక మంటలను ఆర్పడానికి చర్యలు తీసుకోలేదు. దానితో ఆస్తి నష్టం జరిగింది. ఎప్పుడు కనివీని ఎరుగని విధంగా ఇంత పెద్ద ఆస్తి నష్టం జరిగింది. అదే ఫైర్ స్టేషన్ ఉంటే కొంత వరకైనా ఆస్తి నష్టాన్ని కంట్రోలు చేసే అస్కారం ఉండేది. కాగడీనగర్ వంటి పెద్ద పట్టణంలో ఇంతవరకు ఫైర్ స్టేషన్ నెలకొల్పకపోవడం వల్ల అటు ప్రజల ఆస్తి మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆస్తులకు కూడ నష్టం సంభవిస్తున్నది. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది ఏమిటంటే, వెంటనే కాగడీనగర్‌లో ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసి, ఆస్తి నష్టాన్ని మరియు అగ్నిప్రమాదలను నివారించవలసిందిగా కోరుతున్నాను.

(వినతి పత్రాన్ని గౌరవ సభాపతికి సమర్పించిరి.

శ్రీ ఎ. ధర్మారావు:- నోట్ చేసుకొన్నాను సార్.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- సార్ నేను చెప్పబోయేది హోమ్ మినిస్టర్‌కు మరియు లేబర్ మినిస్టరకు సంబంధించినది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నేను ఇప్పటికే మూడు సార్లు మెదక్ జిల్లా ప్రతాప్ స్టీల్స్ గురించి చెప్పడం జరిగింది.

మెదక్ జిల్లా పటాన్‌చెరులో ఉన్న ప్రతాప్ స్టీల్స్‌లో పనిచేసే కార్మికులు 10 నెలల క్రిందట యాజమాన్యం చేత నెట్టబడటంతో, ఆకలి బాధలతో వాళ్ళంతా చస్తున్నారు. ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఈ విషయాన్ని నేను హోమ్ మినిస్టరుకు, లేబర్ మినిస్టరుకు ఫదే పదే చెప్పడం జరిగింది. ప్రతాప్ స్టీల్స్‌లో పోలీసులు డైరెక్టుగా పోటీ కార్మికులను పెట్టి లోపల పనిచేస్తున్నాను. ఇది ఎంత అన్యాయం సార్? ఒకవైపు

ప్రభుత్వం ప్రతాప్ స్కీల్స్ యాజమాన్యం అనుసరిస్తున్న చర్యలు చట్ట విరుద్ధమని చెబుతూ డి.ఓ. జారీ చేసినప్పటికీ, యాజమాన్యాన్ని, ప్రాసిక్యూట్ చేయకుండా, రెండవ షెపు హోమ్ డిపార్ట్‌మెంట్ అక్కడ పోలీసులను నియమించి, పోట్ కార్మికులను పెట్టి పని చేయిస్తున్నది· ఇది ఏంతవరకు న్యాయమండీ? ఇటువంటి విధానం ఒక ప్రతాప్ స్కీల్స్‌లోనే కాదు, పటన్‌చేరు ప్రాంతంలో వందలాది పరిశ్రమలు ఈ విధంగా వేస్తున్నాయి· లేబర్ డిపార్ట్‌మెంట్‌లో పోలీసుల జోక్యం లేకపోతే నూటికి ఎనభై సమస్యలు పరిష్కారం అయిపోతాయి· ఈనాడు ఒక షెపున పరిశ్రమలను మూసివేస్తున్నారు· రెండవ షెపు అక్రమంగా కార్మికులను తొలగించి వేస్తున్నారు· ఇటువంటి పరిస్థితులలో లేబర్ డిపార్ట్‌మెంట్ తీసుకోనే చర్యల్లో హోమ్ డిపార్ట్‌మెంట్ కూడా జోక్యం చేసుకోవడం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతున్నాది· ఈ సమస్యపై ఈ శాసనసభ సమావేశాల్లో మూడుసార్లు చెప్పాను· హోమ్ మినిస్టరు స్పందించాలని కోరుతున్నాను·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్ష, ఆయన మూడు సార్లు చెప్పిన మాట నిజమే, ఆయన నాకు పర్సనల్‌గా కూడా చెప్పారు· నేను హోమ్ డిపార్ట్‌మెంట్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను· అంతేకాకుండా, అదర్ సైడ్ నుండి కూడ కంప్లయింట్ ఉంది· డిస్‌కషన్స్ కాకుండా, అసలు సమస్యకు పరిష్కారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:– మేము ఏమి పరిష్కారం చేసుకోవాలండీ? మమ్మల్ని ఫ్యాక్టరీ లోపలికే రానివ్వడం లేదు· ఇంకా మేము ఏమి పరిష్కారం చేసుకోవాలి?

శ్రీ పి· నరసింహారెడ్డి:– అధ్యక్ష, నేను చెప్పబోయే ప్రాబ్లమ్ విద్యాశాఖ మంత్రికి సంబంధించినది· మెదక్ జిల్లా పరిషత్ టీచర్లు 18వ తేదీ నుండి ధర్నా చేయడానికి నోటీసు ఇచ్చారు· జిల్లా పరిషత్ వ్యవహారాలను మాస్తే, పరిషత్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్సు అవకతవకలు చేస్తున్నారు· ఆర్డర్సు ఇస్తున్నారు· వారిపై వచ్చిన వార్తల క్లిప్పింగ్స్, వారి కార్యక్రమాలను వ్యతిరేకిస్తూ, రేపటి నుండి జిల్లాలో విద్యా కార్యక్రమాలను స్థంబింపచేయబోతున్నారు· కాబట్టి విద్యాశాఖ మంత్రి డాక్టర్ పి·వి· రంగారావుగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, ఆ ధర్నా జరగకుండా చూసి, సమస్యలను పరిష్కరించ వలసిందిగా మనవి చేస్తున్నాను· వారు ఇచ్చిన ధర్నా నోటీసులో ఒక విషయం ముఖ్యంగా చెప్పారు, కేవలం రేపు ధర్నా చేయడమే కాకుండా, We also call on the teachers not to accept the responsibility of public examinations in case of further delay in settlement. అందుకొరకు వాళ్లు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ కండక్టు చేయడంలో కో-ఆపరేట్ చేయరు· పిల్లల జీవితాలు పాడైపోతాయి· అంతేకాకుండా వెనుకబడిన ప్రాంతాల్లో నియమించబడిన టీచర్లు వెళ్లిపోతున్నారు· దాని వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి· విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఇబ్బందులు కలుగుతున్నాయి· ఈ సమయ్యలన్నింటిని పరిష్కరించేందుకు విద్యాశాఖ మత్రిగారు ఈ రోజు ఈ సమస్యను పరిష్కారం చేస్తే బాగుటుందని లేకపోతే, రేపటి నుండి జిల్లాలో లా అండ్ ఆర్డరు ప్రాబ్లమ్ కూడ తలెత్తే అవకాశం ఉంది· ప్రస్తుతం జిల్లా కలెక్టరు స్పెషల్ ఆఫీసరుగా ఉన్నారు కాబట్టి వారు తగు శ్రద్ధ వహించే కొరకు

మీరు తగిన ఆర్డర్ను ఇవ్వాలని మీద్వారా విద్యాశాఖమంత్రిగారిని కోరుతున్నాను. దీనికి సంబంధించిన పేపర్లను మీ సన్నిధికి పంపుతున్నాను. తగు చర్య తీసుకోవలసిందిగా మీరు ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా మనవి చేస్తున్నాను.

(గౌరవ సభ్యులు సంబంధిత పత్రాలను గౌరవ సభాపతికి అందచేశారు)

శ్రీ డి. చినమల్లయ్య:– మా జిల్లాలోని హుస్నాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో నెలకు రూ. 250 ల చొప్పున కాంటిజెంట్ వర్కర్స్ దాదాపు 10 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. కాని సంవత్సరం నుండి వారికి జీతాలు చెల్లించకపోవడం వల్ల వారు ఆకలి బాధలతో ఉన్నారు. ఈ సమస్య గురించి ఇదివరకే మంత్రిగారికి చెప్పడం జరిగింది. కాబట్టి వెంటనే మంత్రిగారు వారందరికీ జీతాలు ఇప్పించి, పది ఏళ్ల నుండి చేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఐ.డి.పి.ఎల్. ఫ్యాక్టరీలో రెండు లక్షల రూపాయల విలువ చేసే "మోలిక్ యాసిడ్" చోర్యం చేయబడింది. దానిని హష్ అప్ చేయడానికి ఉన్నతాధికారులు ప్రయత్నం చేస్తుంటే, కార్మికులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు. దీనిపైన హోమ్ మినిస్టర్‌గారు సరైన విచారణ జరపాలని కార్మికులు తమరి ద్వారా హోమ్ మినిస్టరుకు అప్లికేషన్ పెట్టుకొన్నారు. దానిని మీకు పంపిస్తున్నాను.

(గౌరవ సభ్యులు పత్రాలను గౌరవ సభాపతికి అందచేశారు)

శ్రీ జి. ముద్దకృష్ణమనాయుడు:– సార్ నేను చెప్పబోయేది విద్యాశాఖమంత్రికి సంబంధించినది. హైస్కూల్ స్థాయిలో వోకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టారు. వారందరూ నెలకు 600 రూ.ల చొప్పున పనిచేస్తున్నారు. కాబట్టి వారికి ఫుల్–టైమ్ స్కేలు ఇవ్వడానికి, వారిని రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– పిటిషన్ పంపండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఉంది సార్.

మిస్టర్ స్పీకర్:– వేర్ ఈజ్ పిటిషన్?

(గౌరవ సభ్యులు పిటీషన్‌ను గౌ. సభాపతికి అందచేయలేదు)

శ్రీ పి. నాగేశ్వరరావు:– సార్ నా దగ్గర పిటిషన్ ఉంది కాని పంపించడం మంచిది కాదని పంపించడం లేదు. రాత్రి ఎర్రగడ్డ దగ్గర బాంబే రోడ్డు మీద గుడంబా ట్యాంక్ పడిపోయింది. పడిపోయన గుడంబాను ఎత్తుకోవడానికి ఎక్సైజ్ మినిస్టర్ పోవాలి కదండీ.

శ్రీ పి. సుబ్బయ్య:– అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో కుప్పం, పుంగనూర్, పీలేరు, శ్రీకాళహస్తి, పలమనేరు నియోజకవర్గాల్లో "నియోజకవర్గ అభివృద్ధి కమిటీలను రెండు

రోజుల్లో వేస్తామని గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పడం జరిగింది. నెల రోజులైనా యింకా చర్య తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు హైలుతెప్పించి రెండురోజులలో వేస్తామన్నారు.

శ్రీ పి. సుబ్బయ్య:- రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలో అసెంబ్లీ మెంబర్లు కాకుండా వేరే మెంబర్లను వేశారు. ఇప్పటికి నెల అయింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్యగారు ఈ 5 గురు మెంబర్ల వివరాల లెటర్ కావాలన్నారు. మీద్వారా పంపుతున్నాను.

(లేఖ స్పీకర్‌గారికి పంపించారు.)

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు హైలుతెప్పించి రెండురోజులలో వేస్తామన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చంద్రబాబునాయుడుగారు, రామకృష్ణారెడ్డిగారు, డా. సుబ్బయ్యగారు, గోపాలకృష్ణారెడ్డిగారు వీళ్లపేర్లు రోశయ్యగారికి పంపిస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి సార్. మా సమస్య భిన్నంగా వుంది. మా కమీటీలు యింతకు పూర్వమే వేయబడ్డాయి. మమ్మల్ని కూడా ఇద్దరు మెంబర్లను వేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పెట్‌లో ఆర్.ఎస్. నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

Mr. Speaker:- I request though I have a right to instruct all the members, that: 304 క్రింద 3 అంశాలున్నాయి కనుక సమయం తీసుకుని దానిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేయండి. బి.ఏ.సి.లో అనుకున్నట్లు 15 నిముషాలు తీసుకుని, తు.చ. తప్పకుండా పాటించమని సలహాయిస్తూ, సూచన చేస్తూ, కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, శ్రీ విద్యాధరరావుగారు 281 క్రింద ఒక నోటీసు యిచ్చారు నాకు. దానిలో ఇన్‌వాల్యుమెంటు అని చెబుతూ కొన్ని పేర్లు చెప్పారు కాని ఎటువంటి ఇన్‌వాల్యుమెంటో చెప్పలేదు. How they are involved - how they are connected with the society or with this case, అది చెబితే బావుంటుంది. అది లేదని మీద్వారా మనవి చేస్తున్నాను.

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:– హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్·ఎస్·నెం· 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఇన్‌వాల్యుమెంటు ఎలాగో చెప్పలేదన్నారు· జీరో అవర్లో మొన్న 4వ తేదీన మేము ప్రస్తావించినప్పుడు ముగ్గురు వ్యక్తులు ఇన్‌వాల్వు అయ్యారని స్పష్టంగా చెప్పాం· వారు కొంత సమాధానం కూడా చెప్పారు· ఇన్‌వాల్యుమెంటు విషయంలో కొంత మార్పి కూడా చెప్పారు·

Sri K. Ram Reddy:– Sir, I said clearly – it is not involvement – he appeared on behalf of the Society, Once he appears as an Advocate – that is why he is unwilling– వాలంటరీగా మంచి ఉద్దేశంతో చెప్పబోతే వారు దానిని ఏ విధంగా తీసుకుంటున్నారో మీరా? దానిలో క్లియర్‌గా లేనప్పుడు జవాబు చెప్పే ప్రశ్న లేదు· 281 క్రింద ఏదయితే యిచ్చారో చూసి, స్టడీ చేసి· if it is of the public importance you can allow otherwise, I request, in the public interest, not to take their names. Three names sould not be used. I request him not to use such words.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఎందుకు సార్ భయపడతారు?

శ్రీ కె· రామిరెడ్డి:– అటువంటి పదాలు వాడవద్దు· Those words should not be used. Definitely we will give you – entire picture. దాచి వుంచే అవసరం గాని, గతి కాని మాకు పట్టలేదు· పూర్తిగా క్లియర్‌గా యిస్తాం·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– దాచిపెట్టకుండా కరెక్టుగా చెప్పండి· టెక్నికాలిటీస్ అవసరం లేదు· ప్రజాప్రాముఖ్యత కలిగిన విషయంగా మాట్లాడుతున్నాం· దయచేసి అటువైపు, యిటువైపు అందరు ఎం·ఎల్·ఎ·లు 240 కోట్ల విలువ చేసే 240 ఎకరాల భూమి····

మిస్టర్ స్పీకర్:– వారు రిక్వెస్టు చేసి చెప్పిన మాట విన్నారా?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వారు చెప్పింది, మీరు చెప్పింది విన్నాం· మా వద్ద నిజాలున్నాయి·

శ్రీ కె· రామిరెడ్డి:– దాచకుండా మీ ముందు పెడతాం· You can come to a conclusion. This is the situation – let us have a clear picture.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-ఈ ప్రాపర్టీ కాపాడటం కోసం అక్కడ రూలింగు పార్టీ గాని, అపోజిషను పార్టీ గాని అందరం కలిసి సహకరించవలసిన అవసరం ఉంది. మీ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. హైదరాబాదు నడిబొడ్డులో బంజారాహిల్స్‌లో నిజాం పేలస్ ప్రక్కన భూమి, ప్రస్తుతం వెలువ ప్రతి చదరపు గజం రూ. 2000 అమ్ముతోంది. ఆ లెక్కన ఎకరానికి 5000 చదరపు అడుగులు, ఒక కోటి రూపాయల చొప్పున అమ్ముతోంది. టోటల్ ఎక్స్‌టెంట్ వచ్చి 240 ఎకరాలు. ఆ విధంగా 240 కోట్ల రూపాయల వెలువ చేసే ప్రభుత్వ ప్రాపర్టీని కపాడుకోవడం కోసం గవర్నమెంటు 1980 నుంచి ప్రయత్నం చేస్తున్నది. కాని యిటీవల షేక్‌పేట ఓల్డ్ సర్వే. నెం. 403/2లో....

శ్రీ కె. రామిరెడ్డి:- 403/2 కరెక్టు కాదండి. 403 కరెక్టు టెక్నికల్ అబ్జెక్షను చేయడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కరక్టే. ఓల్డ్ సర్వే నెం. 403. ఇందులో న్యూ 11.00
సర్వే నెం. 129/31/1 ఇది 30 ఎకరాలు. 19-3-1982న భవనం వెంకట్రాంరెడ్డి ఈ. సి.ఎం.గా ఉండగా ఎన్‌రిచ్‌కోసం 30 ఎకరాలు ఇచ్చారు. దానిమీద కోర్టులో రిట్ అపీల్ చేశారు. ముగ్గురు వ్యక్తులపై మూడు డిఫరెంట్ కేసులుగా రిట్ ఫైల్ చేయడం జరిగింది. ఇది ఆరోజు ప్రారంభం అయింది. అప్పుడు జస్టిస్ రామానుజులునాయుడు ఓపెన్ కోర్టులో జడ్జిమెంట్ ఇవ్వకుండా ఆయన ఛాంబర్స్‌లో టెక్నికల్ గ్రౌండ్స్‌లో చెల్లదని ఈ మూడు కూడా డిస్‌మిస్ చేశారు. ఆ రోజు, ఈరోజు లింక్ చేస్తే, ఈరోజు వెంకటరెడ్డి అడ్వకేట్ జనరల్, ఆయన కుమారుడు రామిరెడ్డిగారు ఈకేసులో అపియర్ అయినారు. ఆయన ఓపెన్ కోర్టులో కాకుండా జస్టిస్ ఛాంబర్‌లో అపియర్ అయ్యారని తెలియజేస్తున్నాను. దానిపైన కోర్టెశారు. మీరు అలోచించితే, మీ ప్రభుత్వం సిన్సియర్‌గా ఉంటే మళ్ళ అపీల్‌కు పోవాలి. అరోజు అడ్వకేటు జనరల్ వేణుగోపాల్‌రెడ్డి వున్నారు. ఆయన ఇది అపీల్‌కోసం చాలా పర్‌ఫెక్ట్‌గా ఉంది కోర్టుకు వెళితే గెలుస్తాము, ఫిట్ కేసు కాబట్టి అపీల్ ఫైల్ చేయమని కోరారు. అయితే ఈ ప్రభుత్వం ఏమాత్రమూ స్పందించలేదు. ఆయన వెళ్ళిన తరువాత వి.ఆర్. రెడ్డిగారు వచ్చారు. అప్పుడే ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు కూడా వచ్చారు. ఎప్పుడయితే జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారో, అరోజే వి.ఆర్. రెడ్డిగారు రీ ఎగ్జామిన్ చేయించారు. వేణుగోపాల్‌రెడ్డి డెల్హీకు వెళ్లలేదు. నేను వెళ్ళినప్పుడే చేశాను. ఈ కేసు ఏ పరిస్థితిలో కూడా అపీల్ చేయలేము, ఏ గ్రౌండ్స్‌లో కూడా చెల్లదని ఆయన చెప్పారు. మీరు దీనిని బేస్ చేసుకొని ఈ సెటిల్‌మెంట్ ఇచ్చారు. దీంట్లో మూడో మొదటి పేజీలో. The court returned the writ appeals on some technical grounds and further opined that in case of W.P.No. 9414/82 there are certain special features which are distinguishable from the other two cases. ఆ స్పెషల్ ఫీచర్స్ ఏమిటి అని నేను అడుగుతున్నాను. మీ రాజకీయ నాయకులు ఈరోజు కేసులలోకి రావడమా? కావాలని ఈ ప్రాపర్టీ కొట్టేయాలని ఉద్దేశ్యంతో చేశారని అంటున్నాను. ఇది కాక ప్రక్కనే ఇంకొకటి చెప్పారు. మీర్ అక్బర్ అలీఖాన్ ఎవరియితే ఉన్నారో అయన కాస్సా పహాని క్రింద 54-55లో నాకు ఈ ప్రాపర్టీ వచ్చిందని క్లెయిమ్ చేశారు. ఇవి ఫోర్జరీ డాక్యుమెంట్లు, కావాలని సంపాదించనవే తప్ప వేరే కాదు అని మనవి చేస్తున్నాను. ఈరోజు జూబిలీ హిల్స్‌లో

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:– హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

మీకు తెలుసు. ఎటువంటి వసతి కావాలంటే ఏ ప్రాపర్టీకి అవసరమయినా ఇవ్వడానికి హోటల్‌లో సిద్ధంగా వున్నారని తెలియజేస్తున్నాను. అలాంటి థార్డరీ డాక్యుమెంట్లు ఉపయోగించుకొని వాళ్లు క్లెయిమ్ చేసిన దానిమీద అపీల్ చేయకుండా ఉండడం జరిగింది. ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డి, ఆయన ఆర్డర్ యిస్తూ, 13-8-1992, జీ.ఓ. ఎం.ఎస్. నెం. 26165/అసోసీయేషన్ – III/2/72-5, ఈ జీ.వో ఆర్డర్స్ యాడిటీఫ్‌గా ఇంప్లిమెంట్ చేయమని హైదరాబాదు కలక్టరుకు ఆదేశాలు పంపారు. 3 రిట్లు ఫైల్ చేశారు. ఒక్క రిట్‌లో మాత్రం కోర్టు ఆదేశాలు ఇంప్లిమెంట్ చేయమని రెండు మాత్రం అపీల్ చేశారు. రవీంద్రారెడ్డిగారు ఆరోజు రెవిన్యూ మినిస్టరు, ఆయన లాయర్ పడ్డారో మరేమి చేశారో నాకు తెలియదు. నేను ఆయన గురించి అనడంలేదు. ఆరోజు రవీంద్రారెడ్డిగారు ఆ ఫైల్ మీద సంతకం చేయాలని వారు డిసిషన్ తీసుకున్నారో, లేక ప్రెషర్ వలన చేశారో వారి అంతరాత్మకు తెలుసు. వారే చెప్పాలి. వారు కొల్యూడ్ అయ్యారో, లేకపోతే ప్రెషర్ వచ్చిందో వారే చెప్పాలని కోరుతున్నాను. ఇక్కడ మనం ఆలోచిస్తే మనకంటే నీతిమంతులు అని ఆఫీసర్స్ హూప్ వేసుకున్నారు. రవీంద్రారెడ్డిగారు సంతకం పెట్టిన మాట వాస్తవం కాదా? ఎందుకు పెట్టారో, ఏ ప్రలోభానికి లోబడి, ప్రెషర్ వచ్చి పెట్టారో అది వారు చెప్పుకుంటే...

శ్రీ కె. రామిరెడ్డి:– నేను చెబుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మీరు చెపుతారో, ఆయన చెపుతారో మీ యిష్టం.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– నేను సంతకం పెట్టానని అంటున్నారు అధ్యక్షా, అందుకోసం...

మిస్టర్ స్పీకర్:– పూర్తి అయిన తరువాత చెబితే బాగుంటుంది. రెండు నిముషాలలో అయిపోతుంది. తరువాత ఆయన చెబుతారు.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:– నాకు ఏతేదీన సంతకం పెట్టిందీ గుర్తులేదు గానీ ఒక్కటీ మాత్రం నిజం. ప్రజాజీవితంలో ఎప్పుడూ కూడా మన జీవితాలు తెరచిన పుస్తకంలాగా ఉండాలి. ఆఫైల్స్ ఏవో మీ ముందు పెడితే నేను పెట్టానో, లేదో చెబుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:–ఆ ఫైల్స్ స్పీకర్ దగ్గరకు తెస్తే ఎందుకు పెట్టారో ఏమిటో చెబుతారట. కాదు అధ్యక్షా, ప్రజాజీవితంలో ప్రతి ఒక్కరు కూడా మన మీద మచ్చ పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత అందరి మీద ఉంది. వారు సంతకం పెట్టారా లేదో తెలియదు అంటున్నారు. పెట్టారు. ఇది వాస్తవం. మీరు పెట్టారు. జనార్ధనరెడ్డిగారి ప్రెషర్ మీద పెట్టారో, వకాష్‌రెడ్డి ప్రెషర్ మీద పెట్టారో మీకు తెలియాలి.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఆఫైల్స్ మీ ముందు పెడితే మాచి చెబుతాను.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు రెవిన్యూ మంత్రిగా ఉన్నప్పుడు జరిగిందని జవాబులో ఉంది. అధ్యన చూచి చెబుతాను అంటున్నారు. ఆ కారణం అక్కడ ఏమన్నా ఉందా? ఎందుకు పెట్టిందీ అక్కడ రాశారా?

శ్రీ కె. రామిరెడ్డి:- వారికి కూడా తెలుసు. వారు కూడా మంత్రిపదవిలో వున్నారు. ఎప్పుడయినా నోట్ ఫైల్ వచ్చినప్పుడు అందులో వున్న లేగల్స్‌ను డిపార్ట్‌మెంట్ ఎగ్జామిన్ చేసిన తరువాత సి.ఎం. వద్దకు పోతుంది. మీరు సంతకం చేయకపోతే జి.వో ఎట్లా వస్తుంది. That is the procedure but we have to see the contents of that. ఇందులో రాశారా లేదా, సంతకం పెట్టారా లేదా అనేది కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎవరయినా ప్రెరేపించి, ప్రెషర్ పెడితే చేశారా. మరి వాలంటరీగా వారే ప్రలోభానికి లొన్నె చేశారా? దీనిని ప్రజలు చాలా అపార్థం చేసుకొనే ప్రమాదం ఉంది, ఇందులో 240 కోట్ల రూపాయలు ప్రాపర్టీ, ఇది 30 కోట్ల ప్రాపర్టీ మరి డబ్బులు ఇచ్చి చేయించారా అనే అనుమానం ప్రజలలో వస్తుంది. ఇది మీ మీ ఇష్టం. మాకు అవసరం లేదు.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, నన్ను ఏమన్నా తీసుకొని సంతకం పెట్టారా అని అంటున్నారు. నేను గతంలో కూడా చాలాసార్లు చెప్పడం జరిగింది. ఈవిధంగా బురద వల్లడం మంచిది కాదు. ఇప్పుడు కూడా నాకేమీ అభ్యంతరం లేదు. మీరు ఏ ఎంక్వయిరీ వేసినా నాకు అభ్యంతరం లేదు. నా తప్పు వుంటే తప్పకుండా తల వంచుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు ఏ రాజకీయ వత్తిడులకు లొన్నె సంతకం పెట్టారో బయటకు రావడంలేదు. ఎంక్వయిరీకి ప్రిపేర్ అయ్యారు. చాలా సంతోషం సార్, జనార్ధనరెడ్డిగారు....

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మాజీ మంత్రి రవీంద్రారెడ్డిగారు ఖచ్చితంగా డిన్నె కావడంలేదు. He is sympathetic towards Mr. Chandrababu Naidu. He wants to disclose something.

Mr. Speaker:- You are also.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారినీ మేము అనడంలేదు. అప్పుడు వున్న ముఖ్యమంత్రిగారు కానీ, ఇప్పుడు వున్న ముఖ్యమంత్రిగారి కుమారుడుగానీ ఎవరి ప్రోద్బలం వలన జరిగింది అనేది మట్లాడుదాము.

మిస్టర్ స్పీకర్:- వారు సౌమ్యంగా పోతున్నారు. సౌమ్యంగా పోనివ్వండి.

రూలు 304 క్రింద సభాధృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్·ఎస్·నెం· 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి·

11-10 శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ఈ ఫైల్ వెనుక మొదటినుండి కూడా డ్రైవింగ్ ఫోర్స్ ఉంది· ఎవరు దీని వెనుకాల ఉన్నారో, ఏ విధంగా పని చేశారో అనే ఇన్‌ఫర్మేషన్ ఉంది· దాని గురించి వారు చెప్పడం జరిగింది· అయితే, జనార్ధనరెడ్డిగారు ఆ రోజు కోర్టు ఆర్డర్స్ యాజ్ ఇటీజ్ ఇంప్లిమెంట్ చేయమంటే, అధికారులు అందరూ వచ్చి చెప్పారు· అక్కడే రెసిస్టెన్స్ స్టార్ట్ అయింది· అధికారులు వచ్చి చెప్పినప్పుడు, ఇది 30 ఎకరాలకు పరిమితం కాదు, 240 ఎకరాలకు పోతుంది, రు· 240 కోట్లు గవర్నమెంట్‌కు లాస్ వస్తుంది కాబట్టి దయచేసి ఈ డెసిషన్ తీసుకోవద్దని మొత్తం అధికారులు వచ్చి ప్రెజర్ చేసిన తరువాత ఫైలు రీ-సర్కులేట్ చేశారు· అక్కడ నుంచి రీ-సర్కులేట్ చేసిన తరువాత మళ్లీ ఇటీవల ఈ ఫైలుకు కాళ్లు వచ్చాయి· 27-1-1993న ప్రిన్సిపాల్ సెక్రటరీ, రెవిన్యూ ఈ ఫైలు రిజక్ట్ చేశారు· 10-2-1993న లా సెక్రటరీ రిజక్ట్ చేశారు· చీఫ్ సెక్రటరీ కూడా రిజక్ట్ చేశారు· కాని ప్రస్తుత రెవిన్యూ మంత్రిగారు దీనిని ఓ·కె· చేసి, ముఖ్యమంత్రిగారికి ఫైలు పంపించారు· దీంట్లో అంతర్యం చూస్తే ముఖ్యమంత్రిగారు···

Sri K. Ram Reddy:- It is totally wrong.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- నేను చెప్పింది అయిపోయాక సమాధానం చెప్పుకోండి· అదీకాక నేను ఒకటే అడుగుతున్నాను· మీ అందరి సహకారం లేదు· ఈ గవర్నమెంటు సపోర్టు లేదు· కాని అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాత్రం బ్రహ్మాండంగా డవలప్ అయింది· మీరు ఎం·ఎల్·ఎ· క్వార్టర్ కాలనీకి పోతూ ఉంటే, రోడ్డు నెం· 2 నుంచి 12 వరకు ప్రసాద్ ఐ ల్యాబ్ దగ్గర నాలుగు కి·మీ· మట్టిరోడ్డు ఉంది· మొత్తం రోడ్డు అంతా పదరం చేసి, వారం రోజుల్లో భ్రహ్మాండమైన తారు రోడ్డు వేశారు· అదీ కూడా 3,4 కల్వర్ట్స్ కట్టారు· రు· 25 లక్షలు ఖర్చు పెట్టి రోడ్లు వేశారు అంటే, ఎవరిమీద ప్రేమతో వేశారిని అడుగుతున్నాను· అక్కడేమీ ఇళ్లు లేవు· ఈ రోజు, మొత్తం హైదరాబాదులో రోడ్లు సరిగా లేవు· అన్ని రోడ్లు డవలప్ చేయండి· కాని అక్కడే ఎందుకు డవలప్ చేయవలసి వచ్చిందని అడుగుతున్నాను· అంతే కాదు, అక్కడ రోడ్లు అన్ని చూస్తే కూడా నాలుగైదు ట్రాన్స్‌ఫార్మర్లు వేసి, మొత్తం ఎలక్ట్రిక్ పోల్స్ అన్ని తీసుకుపోయి, మొత్తం లైటింగ్ ఇచ్చారు· మొత్తం ట్యూబ్ లైట్స్ వేస్తున్నారు· అది కూడా మామూలు కేబుల్ లాభం లేదని తీక్కర్ కేబుల్ తీసుకుపోయి మొత్తం ఇల్యూమినేషన్ చేసి, లైటింగ్ ఇవ్వగలిగారు· రాష్ట్రంలో రైతులకు కరెంటు లేదు, రోడ్లు లేవు, కాని ఈ కాలనీలో మాత్రం బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగింది· దీనిని బట్టి అర్థమవుతోంది· ఎవరూ లేరా అని అడుగుతున్నాను· నేను ఇంతకు మునుపే చెప్పినట్లు ఈ రోజు రేట్లు స్క్వేరు యార్డు రు· 2,000/- అమ్ముతోంది· ప్లాట్లు కూడా వేసి అమ్మే పరిస్థితికి వచ్చారు· అడ్వాన్సులు కూడా తీసుకున్నారు· మొన్న మా రఘుమారెడ్డి దగ్గరకు ఒక పెద్ద మనిషి వచ్చి నీకు కూడా ప్లాట్ ఇస్తానంటే, ఆయన నాకు అక్కరలేదని చెప్పాడు· ఈ దొంగ ప్లాటు నాకు వద్దనీ చెప్పాడు· అది చాలా క్లియర్ ఇన్‌ఫర్మేషన్· అది

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

వాస్తవమా? కాదా? అని అడుగుతున్నాను. అయితే, ఈవిషయాన్ని మేము అసెంబ్లీలో లేపాము. నాల్గవ తారీఖు డి.ఓ. వల్ల లేపాము. ఆరోజు మంత్రిగారు ఒప్పుకున్నారు. గోదావరి కోపరేటివ్ హౌజింగ్ సోసైటీ ఉంది. అందులో రామకృష్ణారెడ్డి మెంబరుగా ఉన్నారు. రామకృష్ణారెడ్డిగారు ఎ.జి. వెంకటరెడ్డిగారి సన్–ఇన్–లా. రెండవ ఆయన రవి, ఆయన ఒక ఇండస్ట్రియలిస్టు. మూడవ ఆయన సూర్యప్రకాష్‌రెడ్డిని కూడా ఇవీవల కో–ఆప్ట్ చేసుకున్నారని మా ఇన్‌ఫర్మేషన్. ఈ విధంగా ఆయన కూడా ఉన్నారు. ఈ ముగ్గురూ కలిసే చేశారు. మేము ఇక్కడ అడ్వొకేట్ జనరల్– సన్–ఇన్–లా ఉన్నారు, ఈ ల్యాండ్‌లో అయనే ఉన్నారని, ఈ గ్రాబింగ్‌లో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారని చెబితే మీరు ఒప్పుకున్నారు. మీరు ఒప్పుకుని, అడ్వొకేట్ జనరల్‌ను మారుస్తామని, స్పెషల్ ఎ.జి.ని పెట్టామనీ అన్నారు. అనంత బాబుని పెట్టమని ఆఫీసర్స్ అందరూ, సి.ఎస్. కూడా రికమెండ్ చేశారు. కాని పి. రామచంద్రారెడ్డిని స్పెషల్ ఎ.జి.గా పెట్టారు. పి. రామచంద్రారెడ్డిగారు, వెంకటరెడ్డిగారు బంధువులు. వీరందరూ రియల్ ఎస్టేట్‌లో బాగస్వాములు. ఆయన ఇప్పుడే క్లియర్‌గా చెబుతున్నారు. కేసు ఏమీ లేదు, కోర్టులో అప్పీల్ చేస్తాము, కోర్టులో కొట్టివేస్తారని అంతా అయిపోతుందని ఆయన అప్పుడేప్రచారం చేశారు. మీ ప్రభుత్వానికి సిన్సియారిటీ ఉందా అని అడుగుతున్నాను. మీకు ఏ మాత్రమ్మైనా ప్రభుత్వ ఆస్థిని కాపాడాలని ఒక్క పర్సెంట్ అయినా ఉందా అని అడుగుతున్నాను. నిన్న అబిగేషన్స్ వచ్చాయి. అడ్వొకేట్ జనరల్‌పైన. ల్యాండ్ గ్రాబింగ్‌లో ఆయన ఇన్‌వాల్వ్ అయి ఉన్నారని. ల్యాండ్ గ్రాబింగ్‌లో ఇన్‌వాల్వ్ అయిన వ్యక్తిని మీరు అడ్వొకేట్ జనరల్‌గా పెట్టుకుని మీరు న్యాయం సాధిస్తారా అని అడుగుతున్నాను. మీకు ధైర్యం ఉంటే, ఆయనను రాజీనామా చేయమనండి. ఒకవేళ ఆయన రాజీనామా చేయకపోతే, మీ చిత్తశుద్ధిని ప్రూవ్ చేసుకోవాలంటే, ఇమ్మీడియట్‌గా సాక్ చెయ్యండి. అది చేసే ధైర్యం మీకు ఉందా అని అడుగుతున్నాను. చేయమని డిమాండు చేస్తున్నాను. ఇక రెండో విషయం – ఆ ల్యాండ్ కూడా కాపాడవలసిన అవసరం ఉంది. రు. 240 కోట్ల ఆస్థి అది. మళ్లీ రిమ్మైండ్ చేస్తున్నాను. దయచేసి రామచంద్రారెడ్డిగారిని కాకుండా మంచి స్పెషల్ ఎ.జి.ని పెట్టి మీరు ఆ ప్రాపర్టీని కాపాడతారా? లేదా? దానికి కూడా ఒక డెసిషన్ తీసుకోవలసిందిగా నేను డిమాండు చేస్తున్నాను. అన్నిటి కంటే ముఖ్యంగా ఈ విషయంలో కె. సూర్యప్రకాష్‌రెడ్డిగారు మొట్టమొదట ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారు.

(అంతరాయం)

మీరు వినండి. నేను ఎవిడెన్స్‌తో చెబుతున్నాను. ఇన్‌వాల్వ్ అయి, ఈ రోడ్లు వేయించి, ఎలక్ట్రిసిటీ పోల్స్ వేయించారు. ఆలోచిస్తే, ఈరోజున ఆ ల్యాండ్ కూడా మూవ్ కావడానికి అయనే ముందున్నారని తెలియచేసుకుంటున్నాను. నేను కోరేది ఒకటే పదవులు ముఖ్యం కాదు. మంత్రిపదవులు శాశ్వతం కాదు. ప్రభుత్వ అస్థులు ఎవరైతే కాజేస్తున్నారో, వారి మీద చర్య తీసుకునే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను. గతంలో చాలా మంది ముఖ్యమంత్రుల పైన ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చాయి. కాని ఈ రోజు ముఖ్యమంత్రిగారి కుమారుడు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారు. నేను మీద్వారా ఈ

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

ప్రభుత్వాన్ని డిమాండు చేసేదేమిటంటే, హైకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా ఎంక్వెరీ చేయించండి. మేము ఈవాస్తవాలను ప్రూవ్ చేస్తాము. ప్రూవ్ చేయడమేకాదు; మీరే ఒప్పుకున్నారు ఈరోజు ఈ ఆస్థిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని మీరు డిసిషన్ తీసుకున్నారు. కాని అధికారులు కొంతమంది నీతిమంతులు ఉన్నారు. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే చెప్పారు. On receipt of further report from the Collector, Hyderabad to re-examine the issue, the Government re-examined the implications of the High Court order in consultation with the Law Department and decided to file Writ Appeal in respect of W.P. No. 9414/82 also. అంటే, కలెక్టరుగారు రి ఎగ్జామిన్ చేయమనే వరకు మీరు రీ-ఎగ్జామిన్ చేయలేదు. మీకు లా డిపార్టుమెంట్ ఉంది, సెక్రటేరియట్ ఉంది, అడ్వొకేట్ జనరల్ ఉన్నారు, మంత్రులు ఉన్నారు. కనీసం అధికారులకు ఉన్న నీతి మీకు లేకుండా పోయింది. ఇంతకంటే దారుణం ఏమి ఉందని అడుగుతున్నాను. ఎంతో మంది ముఖ్యమంత్రులపైన ఆరోపణలు వచ్చాయి. ఇంతవరకు చరిత్రలో ఏ ముఖ్యమంత్రిపైన కూడా ల్యాండ్ గ్రాబింగ్ ఎలిగేషన్‌రాలేదు. కాని ఈ ముఖ్యమంత్రిగారిపైన ల్యాండ్ గ్రాబింగ్ ఎలిగేషన్స్ వచ్చాయి. అది కూడా మీరు గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ల్యాండ్ గ్రాబింగ్ విషయం మీద మీరు ఇవన్నీ ఎందుకు మాట్లాడతారు? మీకు ఎలిగేషన్స్ ఉంటే ప్రూవ్ చేస్తామని అన్నారు. దాని మీద సమాధానం మీరు వినకుండా ముఖ్యమంత్రిగారి మీద ఇది ఎలిగేషన్స్.... అది మనం ఎందుకు చెప్పాలి?

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఎందుకు ఇంటర్‌ఫియర్ అవుతారు? వారు సమాధానం చెప్పాలి. మీరు ఎందుకు ఇంటర్‌ఫియర్ అవుతారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, గౌరవనీయులు చంద్రబాబునాయుడు ప్రభుత్వం పై ఆరోపణలను చేస్తూ, ఈ ముఖ్యమంత్రిగారిపై ల్యాండ్ గ్రాబింగ్ ఆరోపణల గురించి వారు ఏదైతే మనవి చేయడం జరుగుతోందో, ఏదైనా ఉంటే, స్పెసిఫిక్ ఇన్‌స్టెన్స్ ప్రావిజన్స్ ప్రకారం మట్లాడాలి. మీరు ఏవైతే ఛార్జెస్ లెవల్ చేయదలచుకున్నారో You give the particulars and give notice to the Chief Minister, who is a Member of this House. Without giving proper notice in proper form he cannot level any charge against any Member including the Chief Minister. గౌరవ సభ్యులు ప్రభుత్వ భూమిని గురించి ఎంతో ఆదుర్దా పడుతున్నారు. గతంలో అర్బన్ అగ్లామరేషన్ యాక్టు క్రింద హైదరాబాద్ నగరంలో 67,000 చ.గ. స్థలం

అదనంగా కలిగి వున్నారు. మీరు ప్రభుత్వానికి సరెండర్ చేయమని నిర్ణయం చేసి తరువాత ఆనాటి ముఖ్యమంత్రి సోమోటో··· ఏ అధికారుల యొక్క రికమండేషన్ లేకుండా ఆయన ముఖ్యమంత్రిగా ప్రిసైడ్ చేసి, ఆ క్యాబినేట్‌లో ఎగ్జింప్షన్ తీసుకుని 100 కోట్ల రూపాయల ఆస్థిని కాజేయడం జరిగింది. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మీకు ఒకరిపైన ఆరోపణచేసే ముందు ఎంత చిత్తశుద్ధి ఉంది? I stand by it. ఇది చంద్రబాబు నాయుడు గారికి ధైర్యం ఉంటే ···· కమీషనర్, అర్బన్ అగ్లామరేషన్ వారు రామకృష్ణా సినీ స్టుడియోస్, ఎన్.టి.రామారావుగారి కుటుంబానికి సంబంధించి, 67,000 చ.గ. స్థలాన్ని అధికంగా కలిగి వుననరు. ప్రభుత్వానికి సరెండర్ చేయండని నిర్ణయం చేసిన తరువాత ఎన్.టి.రామారావుగారు ఆయన ముఖ్యమంత్రిగా ఆయన క్యాబినేట్‌లో పెట్టుకుని మరి ఏ అధికారి యొక్క రికమండేషన్ లేకుండా ఎగ్జెంప్షన్ తీసుకున్న మాట వాస్తవమా? కాదా? అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆ సబ్జక్టు క్లియర్‌గా వోయి, రామిరెడ్డిగారు మాట్లాడే దానిలో మీరు లేపితే·····

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు 11.20
రోశయ్యగారున్నారు. మీకు మేము నోటీసు యిచ్చాము. ఇప్పినా యివ్వనేదు అని ఉ. రామిరెడ్డిగారు అభ్యంతరం పెట్టారు. తమరు మాకు చెప్పాలని ప్రయత్నం చేశారు. తమరు వారు ఏరూల్ క్రింద చెప్పిందీ పాయింటాఫ్ ఆర్డరు యిచ్చిందీ చెప్పకుండా, వారిని మొత్తం చెప్పనిచ్చారు. కనీసం ఒక్కసారీ కూడా దానిని ఇంటర్‌ప్ట్ చేయలేదు అందుకు ప్రయత్నమూ చేయలేదు. అందుకు నేను స్ట్రాంగ్ అబ్జక్షన్ చెపుతున్నాను. I take strong objection. దానిని మేము సోర్టిఫ్‌గా తీసుకుంటున్నాను. మీరు మాకు మట్లాడడానికి వీలు లేకుండా చేశారు.

(అంతరాయం)

Mr. Speaker:- I have already said.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇప్పుడు మాట్లాడుతున్నారు. This is the dual role, this is the dual attitude you are playing.

మిస్టర్ స్పీకర్:- నేనెవరినీ ఎలౌచేయడం లేదు.

(అంతరాయం)

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

మిస్టర్ స్పీకర్:- మీరు వారపాటు చేస్తున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, దయచేసి నా మైక్‌ను తీయవద్దని ఆపరేటర్‌కు చెప్పండి. If this occurs, we have to view it very seriously. తమరు ఒకసారి అన్ని పరిశీలన చేసుకోండి. జీవనరెడ్డి మాట్లాడుతూ వుంటే మీరెందుకు మౌనంగా వున్నారు? మాకు అభ్యంతరాలు చెపుతున్నారు. వారు చెప్పిన దానిని రికార్డులోకి పోనివ్వండి. అదే విధంగా వారిని కూడా సోపర్మిట్‌గా తీసుకోమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు ప్రతిసారి వారిని బ్లేమ్ చేస్తారు. You will always view seriously. When you were speaking on the point of order, I was asking him.

Sri K. Vidyadhara Rao:- You allow them to say what they want to say and you interrupt us when we speak. రూల్ 281 ఒకసారి మీరు చదవండి. మీరు దానిని ఎక్స్‌పంజ్ చేయమని అడగడంలేదు. మీరు అత్మ పరిశీలన చేసుకోమని చెపుతున్నాను. మీరు ఏవిధంగా ప్రవర్తించారో చూడండి. సభను హుందాగా నడపండి.

మిస్టర్ స్పీకర్:- నన్నెవరూ డిక్టేట్ చేయలేరు. నే చెప్పేది వినండి. మీరు చెప్పి వారపాటు చేశారు. నేను మైకు యివ్వలేదన్నారు. నా యిష్టం వచ్చినట్లు అంటున్నారు. అది నా హక్కు.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను చెప్పేది కూడా వారిని అర్థం చెసుకోమనండి.

శ్రీ ఎ. ధర్మారావు:- మీరు నాకు మట్లాడడానికి అనుమతి యిచ్చారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:-అనవసరంగా సబ్జెక్టు డైవర్ట్ చేసి....

(అంతరాయం)

Unless you quote the rule for the point of order, you have no right. మీరు మాట్లాడే ముందు ఏ సెక్షను క్రింద, ఏ రూల్ క్రింద, ఏ ప్రాక్టిస్

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

క్రింద, ఏ యూసేజ్ క్రింద అన్నది చూడకుండా మట్లాడి Whether they like or not and whether you like or not. ఎక్స్‌పంజ్ చేయడం మీరు చెపితే, చెయ్యమంటే కాదు. నేను ఫీల్ అయితే చేస్తాను. ఈ అడ్వయిజ్ వినండి, ఎవరి యిష్టం వున్నట్లు వారు మట్లాడితే ఎలా?

(అంతరాయం)

అందుకనే నేను రూల్స్ రెగ్యులేషన్స్ చదువుకొని రమ్మన్నాను. 304 పేరు వున్న వాళ్లు ఎవర్నైనా మట్లాడనివ్వండి, అబ్జక్ట్ చేసేది, ఎక్స్‌పంజ్ చేసేది అన్నీ నా చేతుల్లో వున్నాయి. అది ఇన్‌ఫర్మేటరీనా కాదా అన్నిది నేను చూస్తాను. ఇది ఏ పరిధిలో మట్లాడుతున్నారన్నది, పాయింటాఫ్ ఆర్డరని మట్లాడితే 295 ఇన్‌క్లూడింగ్ ఆఫ్ ఎక్స్ అఫిషియో. మీరు రూల్ చూపండి. లేకుండా మట్లాడతాను అంటే Is It the way? You have no right to speak like that.

(అంతరాయం)

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, జీవనరెడ్డిగారు మట్లాడింది అసంబద్ధంగా వుందని విద్యాధరరావుగారు ఎడమెంట్‌గా అభ్జెక్ట్ చేశారు.

(అంతరాయం)

మళ్లీ క్వాస్ టాక్‌వద్దు. అవాస్తవాలను ఎక్స్‌పంజ్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- జీవన్‌రెడ్డి మధ్యలోమాట్లాడకండి. మీరు యిది ఎవరికి కన్‌వీనియంట్ అవుతుందో ఆలోచించడం లేదు. ఎక్స్‌పంజ్ చేయండి, వద్దు అంటేకాదు. నాకు ఏ....

శ్రీ ఎ. ధర్మారావు:- జీవన్‌రెడ్డి మాట్లాడినది రెలివెన్స్ కాదని నేను భావిస్తున్నాను. కానీ చంద్రబాబునాయుడు మాట్లాడినప్పుడు ఒక విషయం కాదు, ఒక వ్యక్తినికాదు. ఒక అథారిటీని కాదు,.....

(అంతరాయం)

ఆయన మాట్లాడుతూ ఈ ల్యాండు గ్రాబింగ్ విషయంలో ఎంతో తీవ్రంగా అంటే అంత తీవ్రంగా వారు విమర్శించారు. కానీ ఈ ఎలిగేషన్స్ ఎంత విస్తరించారంటే చనిపోయి ఏ లోకాన వున్నాడోగాని రామానుజులు నాయుడు జడ్జిమెంటు యిచ్చిన తీరును, ఆయన

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

నిజాయితీని, కూడా ఛాలెంజ్ చేశారు. ఈ ఛాంబర్స్‌లో జడ్జిమెంటు యివ్వకూడదని, ఆయన మీద అవినీతి ఆరోపణలు కూడా చేశారు. అదీ అన్యాయం, దారుణం. అతను He is entitled to give the judgment in his chambers. ఈ కేసులో ఆయన అడ్వకేటు జనరల్‌ను అప్పియర్ చేస్తే ఆయన అబ్జక్ట్ చేసి దాంట్లో నేను అప్పియర్‌కానని మరో అడ్వకేట్ జనరల్‌కు రాసిచ్చారు. అది అతని మొరాలిటీని తెలియజేస్తుంది. అతను అత్యంత ఉత్తమమైన మోరల్ వాల్యూస్ కలవాడని నిరూపిస్తుంది. దానికి సంబంధించినవి తమ వద్ద వున్నాయన్నారు. వుంటే కాయితాలు, ఆధారాలు చూపించవచ్చు, రుజువు చేయవచ్చు, ఫర్దర్‌గా అంతా ఎక్స్‌టెండ్ చేసి అందులో సి.యం. కొడుకు వున్నారని, యింకా సి.యం. కూ పాత్రవుందనే, ఇంకా ఫర్దర్‌గా ఎక్స్‌టెండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ పుట్టిన తరువాత ల్యాండ్ గ్రాబింగ్‌లో మొట్టమొదటి సి.యం. అని ఆరోపణలకు గురయ్యారనీ అన్నారు. అప్పుడు జీవనరెడ్డి లేచారు రెలెవెంట్‌గా, మీ మామగారి మీద యింతకన్నా ఎక్కువ ఆరోపణలకు గురయ్యారు, రుజువయ్యాయన్నారు. ఆ సందర్భంలో అది రెలివెంట్ అని చెప్పడం తప్ప, చంద్రబాబునాయుడు అన్న మాటలను ఆయన పిట్‌డ్రా చేసుకుంటే లేక ఎక్స్‌పంజ్ చేస్తే, హైకోర్టు జడ్జిమెంట్ చూసి, వారన్న ముఖ్యమంత్రిగారి మీద ఆరోపణలూ, సూర్యప్రకాశ్ మీద ఆరోపణలూ, ఈ అవాస్తవాలన్నీ ఎక్స్‌పంజ్ చేస్తూ వారిని పిట్‌డ్రా చేసుకోమనండి, అప్పుడు తప్పుదారినపడిన ఈ హౌస్‌నుసవ్యంగా నడపవచ్చు. ఎవరిష్టం వచ్చినట్లు వారు మట్లాడితే, ఎవరి నోటికి వచ్చినట్లు వారు ఆరోపణలు చేస్తే, ఈ ప్రతిపక్షాలవారికి రణ్డం పెట్టడం తప్ప మేము చేయగలిగిందేమి లేదు.

11.30 మిస్టర్ స్పీకర్:- పాయింటాఫ్ ఆర్డరుపై లేచి ఎవరి పేరూ, ఎవరూ ఎవిడెన్స్ లేకుండా ఎందుకు దానిని మీరు ఒకళ్ళు మట్లాడి వాటిని ఎక్స్‌పంజ్ చేయకూడదు, మీరు చెప్పరు ఎక్స్‌పంజ్ లేకుండా మట్లాడుకుంటే నా ఒక్కడికే పట్టిందా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము అడిగితే మీరు చేయాలి. మేము వద్దు అంటున్నాం.

శ్రీ కె. రామిరెడ్డి:- దీని కంతటికి కారణం నేను మొదటే మనవి చేశాను ఏదైతే మీరు ఫ్రూవ్ చేయనటువంటి దాంట్లోకి పోవద్దు. సూర్యప్రకాష్‌రెడ్డి విషయంలో చెప్పింది ఐ హాపు గాట్ ఇన్‌ఫర్ మేషన్ అన్నారు కానీ ఫ్రూవ్ చేస్తామని, డాక్యుమెంట్స్ అది ఇది అని చెప్పలేదు. దీనిని కేసుకొని ఏదో బై అన్‌టో చేశామని అంటే మంచి పద్ధతి కాదు. Do not go into that. I have got information. రెండవది మీరు గట్టిగా మాట్లాడితే అంతకంటే నాలుగు రెట్లు మా రోశయ్యగారు గట్టిగా మట్లాడతారు, నాకు చేత కాకున్నా దానికి పోకండి. పబ్లిక్ ఇంట్రస్టులో, We are interested to secure public property. There is no second opinion. అటువంటి అప్పుడు

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్·ఎస్·నెం· 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి·

కావలసిన సజెషన్స్ అన్ని ఇవ్వండి, ఏదైనా అలిగేషన్స్ వుంటే ఫ్రూఫ్ డాక్యుమెంట్సు, రికార్డ్స ఇవ్వండి ఉదాహరణకు అప్పాయింటుమెంటు చేసిన రామచంద్రారెడ్డి ల్యాండ్ గ్రాబింగ్‌లో ఉన్నాడు, Such kind of sweeping remarks.... ఏమి బాగుంటాయి అధ్యక్ష· He is not at all concerned with land grabbing. మీరు అనేశారు, మనకు హక్కులు ఉన్నాయి, అధికారం ఉంది ఏదైనా అనగల్గితామంటే ఇదేం పద్ధతి అధ్యక్ష, అందుకని మనవి చేస్తున్నాను· If you want to safe guard the public property of the Government, we are ready to co-operate. Please suggest as to What methods we have to adopte to safe-guard this property, we are ready to do that.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు.- మంత్రిగారు వినక పోతే మేము ఏమి చేయలేము, ఆన్సర్స ఎంత మంది ఇస్తారు, 10 మంది ఇంటర్‌ఫీర్ కావడం ఏమిటి?

శ్రీ కె· రోశయ్య:- 304 వరకే పరిమితమైతే ఇవి అన్ని రావు అండి దాని పరిధి మించి దానికి మరికొన్ని జోడించి మట్లాడితే ఒకరు మాట్లాడితే మరొకరు మాట్లాడడం, రియాక్షన్ విషయం అన్ని వ్హాస్తాయి, అది సహజం నేను కోరేది ఒకటే 304కి పరిమితమైన విషయం వరకే ఉంచి మిగతాది ఉంచడానికి వీలు లేదని రూలింగ్ ఇచ్చినా ఎవరికి అభ్యంతరం ఉండవలసిన పని లేదు· వారికి గానీ ఇవతల వారికి గాని, As a matter of principle గా మనవిచేస్తున్నాను· ఎవరైనా ఒకరిని అడ్వకేట్‌ని గాని మరొకరిని గాని ఎక్సైండ్ చేస్తే ఎవర్ని పడితే వారిని యిమ్యునిటి ఉందన్న పేరుతో అవతల వారి స్థాయి కూడా చూడ కుండా రామచంద్రారెడ్డిగారు మనకు తెలిసినంత వరకు మాజీ అడ్వకేట్ జనరల్‌గానే కాకుండా ఆ పద్ధతిలో గౌరవం కల్గిన వారని మనకు తెలుసు వారిని పట్టుకొని ఏదో మోటివ్స్ ఆట్రిబ్యూట్ చేయడం దీంట్లో వాదు ఉండదు నీకు ఇష్టం లేకపోతే ఎవర్ని పడితే వారిని గుడ్డ కాల్చడం అతని నెత్తిన వేసి··· ఇది ఎక్కడి రాజకీయమో నాకు అర్థం కావడం లేదు· ఇదిరవలో చాలా సార్లు ఆరోపణలు ప్రత్యారోపణలు చలా లేవ్మైన విషయాలలో చేశాము కాని పరిధిని అతిక్రమించి ఈ రకంగా ఎవర్ని పడితే వారిని డైరెక్ట్‌గా అక్యూజ్ చేయడం ఇది సాంప్రదాయం కాదు· గౌరవ ప్రదం కాదు· రామచంద్రారెడ్డిని అప్పాయింటు చేస్తే వారిపైన వంక పెట్టడం కాదు ఇలాంటి వాటన్నిటిని ప్రత్యేకంగా మనవి చేస్తేది రామచంద్రారెడ్డిగారి గురించి చేసిన వ్యాఖ్యలు రికార్డ్‌లలోకి పోవడం ఏ మాత్రం సబబుకాదు· తమరు ఆలోచించండి· అసలు రక్షణ అంటు ఉండదు· శాసనసభ్యుడంటే ప్రజలకు ఉండే గౌరవం పోతుంది ఒకసారి ఏదైనా ఆరోపణ చేస్తే అందుకు ప్రత్యారోపణ చేస్తే కొంచెం ఉలికి పడతారు ఏమిటని ప్రజలు కూడా అనుకోంటారు· తెల్లవారి లేచిన దగ్గర నుంచి నీ జాబితాలో పేర్లు ఎన్ని దొరికితే కూడా వాడు దొంగ వాడు దొంగవాడు దొంగ వాడు దొంగ···· ఇక చంద్రబాబునాయుడు తప్ప మిగతా వారంతా దొంగలే ఈ రాష్ట్రములో ఇది ఎక్కడి పద్ధతి· ని మాటకు విలువ ఉండాలంటే నీ మాటలను ప్రజలు సీరియస్‌గా తీసుకోవాలంటే దయచేసి ఆలోచించాలని మనవి చేస్తున్నాను· మీరు పరిమితంగా

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

మాట్లాడండి ఇవి నాకు పరిమితమ్మనవేనంటే మీ మాటలకు వీలువ ఉండదు, అంతే కాస్ మీకు నచ్చని వాళ్లంతా నాన్ తెలుగుదేశం పార్టీ వారు, మరొక పార్టీ వారు అయితే నీ టోలెల్ లేకపోతే వారిని నిందిస్తే ఎట్లా? న్యాయం కాదు. అధ్యక్షా, వారు మట్లాడిన రామచంద్రారెడ్డిగారిపైన మట్లాడిన వాటిని ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మరి జీవన్‌రెడ్డిగారు మాట్లాడిన వాటిని.....

శ్రీ కె. రోశయ్య:- సార్, నేను ఇందాకనే చెప్పాను 304 నోట్స్ దాటి జీవన్‌రెడ్డి మట్లాడినా, రోశయ్య మాట్లాడినా అవి ఉండకూడదు. You will have to take a decision అని మిమ్ములను ప్రార్థిస్తున్నాను. దేంట్లో తర తమ బేధాలు లేకుండా ఎవరు అతిక్రమించి మాట్లాడినా.....

మిస్టర్ స్పీకర్:- నేను స్టార్టింగ్‌లోనే చెప్పాను, 304 పరిమితిలో ఉంది దాని పైనే మట్లాడమని, దాంట్లో ఉన్న కేసు చెపుతామని అది ఇది చెప్పారు, అనవసరంగా రామచంద్రారెడ్డిగారి పేరు వేశారు, వారిని మనం గౌరవించాల్సిన అవసరాలు ఉన్నాయి.

Sri K. Vidydhara Rao:- Sir, Please listen to me. Nothing unparliamentary about Sri Ramachandra Reddy has been said. As a matter of fact we have a right to say that. The officers have been selected on certain.....

(Interruptions)

Sir, it is not an allegation against Srii Ramachandra Reddy. As described by Rosaiah Garu, please do not reduce these discussion to a mockery. Sir, his name is very much there in the file. Let us put the file... He name was also mentioned there. మీరు వెస్టెడ్ ఇంట్రస్ట్‌తో పేరు మార్చారనే చెప్పే అధికారం ఉంది. అది అన్‌పార్లమెంటరీ కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- అన్ పార్లమెంటరీ అవసరం లేకుండా ఎవర్నైనా...దీన్నిపై చంద్రబాబు కరెక్ట్ లైన్ పై పోయి ఒక వేళ స్పోర్టివుగా వప్పుకోంటే చాలా మంచిది రామచంద్రారెడ్డి అని తెలియకుండానుందిగా....

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- తమరు ఒకసారి కరెక్ట్ చేసుకోండి, నేను మట్లాడిన దాంట్లో ఎవర్నైనా అన్‌పార్లమెంటరీ అన్నానా అనలేదే.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు అన్నారని నేను అన్నానా నేను తమతో అన్నది-అన్-పార్లమెంటరీగా మేము ఎవర్నైనా అంటే మీరు రికార్డ్స్ నుంచి తొలగించండి రామచంద్రారెడ్డి పేరు తీసినంత మాత్రాన మీరు తొలగించడం సబబుకాదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అన్‌పార్లమెంటరీ కాదు నేను ఒకటి మనవి చేస్తున్నాను, ఒక వ్యక్తిపైన ఆధారము లేకుండా అవకాశం వచ్చింది కదా అని మనం శాసనసభ్యులం కదా అని.....మనకు....

మిస్టర్ స్పీకర్:- మీరు నోబుల్‌గా తీసుకొని మట్లాడుతున్నారు, అటువంటివి రాకుండా మీరు ఏమైనా కేసులు ఉంటే ఫ్రూఫు చేస్తామని అన్నారు. If you are more sportive, I do not mind. I admit your statement. It is not good to take such names.

శ్రీ కె. రోశయ్య:- శాసనసభ్యునిగా నాకు ఎంత వరకు ఫ్రీడం అంటే ప్రజాస్వామికానికి ఉన్న హక్కులకు భంగం కానీయకుండా వారి హక్కులలోకి నేను ఎరోడ్ అయి ఎవరు, పడితే వారు మట్లాడడం న్యాయం కాదని చెప్పాను.

Sri K. Vidyadhara Rao:- Are you questioning the Constitution? Sir, is he questioning the Constitution.

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావుగారికి ఎన్నోసార్లు చెప్పాను. ఊరకే ఆయాస పడకు చేతులు ఊపి....

శ్రీ కె. విద్యాధరరావు:- మీకు సమాధానం లేకపోయినా ప్రతిసారి లేచి ఆయాస పడుతుంటారు, రామిరెడ్డిగారు ఉన్నారు సమాధానం చెప్పడానికి.

శ్రీ కె. రోశయ్య:- సభలో అంతా చూస్తున్నారు, అరుపులు ఆయాసాల కేకలు రొప్పు పోవడం....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రోశయ్యగారి కంటే గట్టిగా అరవగల్గుతాం...

మిస్టర్ స్పీకర్:- ఎవరికి అయినా హార్ట్ అయ్యేట్లు ఉంటే ఏమైనా చేయవచ్చు. కాని It is not necessary. Unparliamentary or undignified - there is no law for it. అన్‌పార్లమెంటరీ కాబట్టి అదే భావన వస్తుంది ఇటువంటిది కూడా తీయవచ్చు. మీరు చెప్పండి సబ్జక్ట్ కానీ ఏమేమో కేసులు ఉన్నాయి అంత కంటే మనం అక్కడికి పోకూడదు.

(అంతరాయం)

రూలు 304 క్రింద సభాధ్యక్షునికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మళ్లీ వారి ఇంటర్‌ఫియరెన్స్ ఎందుకు.

శ్రీ ఎ. ధర్మారావు:- I only appeal to the other side Sir. It is not encroching upon them. రామచంద్రారెడ్డిగారు ఈ రాష్ట్రంలో అడ్వకేట్ జనరల్‌గా చేసిన వారిలో చాలా ఎక్కువ కాలం చేసి వారు. రాష్ట్రానికి సంబంధించి డిపార్ట్‌మెంటు మ్యాటర్ వచ్చిన ఏ గవర్నమెంటు అయినా ఆయన మెరిట్‌ని గుర్తించి ఎన్‌గేజ్ చేస్తూ ఉన్నారు. రివర్ వాటర్ ట్రిబ్యునల్ మన్ ఆంధ్రా సేవ్‌లని రిప్రెజంట్ చేసిన రామచంద్రారెడ్డిగారు రాష్ట్రానికి కెడెన్షియస్‌గా పేరు సంపాదించారు. సుప్రీం కోర్టు ఏమిటి ఎక్కడ రిప్రేజంట్ చేసిన.... He earned a good name. అటువంటి అడ్వకేట్ జనరల్‌ని పట్టుకొని నిందలు వేస్తే రాష్ట్రాన్ని మొత్తం చిన్నబుచ్చినట్లు ఔతుంది, దాని వల్ల పర్‌పస్ సాల్వ్ కాదు. I only appeal to their good senses not to use his name. వారు యూజ్ చేసినా కానీ....But the subject is not a parliamentary subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఒకటి చెపితే ఇన్ని మట్లాడుతున్నారు, ఒక క్వశ్చన్ స్పేట్‌గా అడుగుతున్నాను, ఈ ఆఫీసర్స్ అందరూ కలసి సి.ఎస్. కానీ, సెక్రెటరీస్ కానీ, వారందరూ కూడా అనంతబాబు మీ గవర్నమెంటులోనే అడ్వకేట్ జనరల్‌గా పని చేస్తున్నారు, ఆయనని రికమండ్ చేశారు. ముఖ్యమంత్రిగారు ఇంటర్‌ఫేర్ అయి రామచంద్రారెడ్డి కావాలని చెప్పి ఆయన పేరు పెట్టించారు దీనికి సమాధానం చెపుతారా అండి. రెండవది నేను చెప్పింది ఏమంటే ఆయనకు వెంకటరెడ్డి అడ్వకేట్ జనరల్ ఎవర్నైతే ఉన్నారో వారికి రియల్ ఎస్టేట్‌లో వాళ్ల ఫ్యామిలీ మెంబర్స్ అంతా పార్ట్‌నర్స్, ఆ విషయం తెచ్చాను, నేను అనేది అనంత బాబు సరిగా పని చేయలేదా? ఆయన ఇన్ ఎఫిషియంటా? మీకు ఆయన మీద నమ్మకం లేదా? మీ కందరకు రెడ్ల పైనే నమ్మకం ఉందా? పెట్టుకోండి దీనికి సమాధానం చెప్పండి. అధ్యక్షా రెండవది ఆలోచించాలి. నేను క్లియర్‌గా
11.40 చెప్పాను. ఎన్.టి.ఆర్. విషయాలు తెచ్చారు. నాలుగున్నర సంవత్సరాలు అయిపోయింది.
శ్రీ వీరి ప్రభుత్వమే ఉంది, నేను ఇప్పుడు ఛాలెంజ్ చేస్తున్నాను. ఏ యాక్షన్ తీసుకోగలుగుతారో, ఏమీ చేయగలుగుతారో చేయమనండి. చేయలేకపోతే వారిని అసమర్థులని ఒప్పుకోమనండి, మేము యాక్సెప్ట్ చేస్తాము.

(అంతరాయం)

(శ్రీ టి. జీవన్‌రెడ్డి లేచి మాట్లాడసాగారు)

ఆయన వల్ల అయ్యిందీ..చేయమనండి. వి ఆర్ ప్రిపేర్డ్. ఆయన ఎవరు మాట్లాడడానికి?

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

ధైర్యం ఉంటే చెయ్యమనండి. అక్కడ ఏమీ లేదు కాబట్టి ఊరికే మాట్లాడుతున్నారు. అసెంబ్లీ మాట్లాడేవరకే పరిమితం. వీరి వల్ల అయితే చేయమనండి. వీరు ఏమి యాక్షన్ తీసుకుంటే తీసుకోమనండి.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- దమ్ము ఉంటే, ధైర్యం ఉంటే ఆరోపణని....

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- దిక్కుమాలిన యాక్షన్ తీసుకోమనండి. వారి వల్ల అయితే యాక్షన్ తీసుకోమనండి. లేకపోతే వారి గవర్నమెంట్ ఇన్ ఎఫిషియంట్ అని ఒప్పుకోమనండి. దమ్ములు లేవు. కేసు లేదు కాబట్టి వదలిపెట్టారు. వీరు మట్లాడతారా? వీరి వల్ల ఏమి కాదు. ఏమి లేదు కాబట్టి చేయలేకపోయారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఇప్పుడు ఎన్.టి.ఆర్. మీద ఏమయినా కేసులుంటే, ధైర్యం ఉంటే దమ్ము ఉంటే యాక్షన్ తీసుకోమనండి. ప్రతీసారి ఎందుకు రామానామ స్తోత్రం చేస్తారు? అందులో అసలు కాంగ్రెస్ వెన్నుపోటుదారులే ఎక్కువ మట్లాడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:- ఐ యామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఇందాకటినుండి మనవి చేసేదేమంటే, 304కి కన్‌ఫ్లెన్ అయి మాట్లాడదామని అంటున్నాను. నేను ఇప్పుడు ఎక్కడో ఆదుగుతున్నాను. 35 సంవత్సరాల రూల్, దోపిడీలు, ఆ దోపిడీలు ఈజీ ఇట్ రిలవెంట్ అన్ దిస్ 304. ఇందాక జరిగిపోయిందంత అయిపోయింది. 5 నిమిషాలముందుది రిలవెంట్ కాదు. ప్రశాంతంగా విషయానికి సంబంధించింది మాట్లాడుకుందామని అనుకున్నాను. చంద్రబాబునాయుడు మాట్లాడిన మాట...

Mr. Speaker:- I have already said - Jeevan Reddy diluted all these things.

శ్రీ కె. రోశయ్య:- చంద్రబాబునాయుడుగారు మాట్లాడిన తర్వాత జీవన్‌రెడ్డి మట్లాడాడు.

(అంతరాయం)

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- వ్యాపారాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

(శ్రీ కె. విద్యాధరరావు లేచి మాట్లాడసాగారు.)

మిస్టర్ స్పీకర్:- మీకు కోపం ఉంటే నేను ఏమీ చేయాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- కూర్చోమంటారా?

మిస్టర్ స్పీకర్:- మిమ్ములను ఎవరూ కూర్చోమన లేదు; అది తప్పని చెప్పడం జరిగింది;

శ్రీ కె. విద్యాధరరావు:- చెప్పనిచ్చాక తప్పు అని అంటారా? మీరు వినవచ్చు;

Sri K. Rosaiah:- Sir, I will take a strong objection.

అధ్యక్షా, ఈ రకమయిన ధారుణమయిన ఆరోపణలూ, ఇది ఎక్కడండీ? ఐ యామ్ డేకింగ్ ఎ స్టాప్పింగ్ అబ్జక్షన్; డెప్యూటీ లీడర్ ఆఫ్ ది ఆపోజిషన్ ఏ మాటలు మాట్లాడారో వాటిని ఎక్స్‌పంజ్ చేయడమే కాదు, ఆపాలజీ చెప్పాలి;

(అంతరాయం)

నాకు అనుమతి ఇచ్చారు, నేను మట్లాడుతున్నాను, నేను మాట్లాడుతూఉంటే ఆయన లేచి సువ్యవహారమేమిటని చేప్పున్నారు కానీ వారికి మర్యాద ఉండక్కర్లేదా? వారి మర్యాద వారిని చేసుకోమనండి;, నా మర్యాద నేను నిపులుకుంటాను; వారికొక మర్యాద, నాకొక మర్యాద కాదు నేను నా సీట్లో ఉండి తమ అనుమతితో మట్లాడుతున్నప్పుడు ఆయనలేచి ఆ రకమయిన మాటలు మాట్లాడడం మరొక్కసారి అనేది It is not proper for the Hon'ble Member ఆయన లేచి హుందాగా ఛైర్ మీద ఈ యాస్పిరేషన్ ఏవయితే క్యాస్ట్ చేశారో వాటిని విత్‌డ్రా చేసుకోవడం గౌరవ ప్రదంగా ఉంటుంది లేదూ అంటే దయచేసి తమరు ఎక్స్‌పంజ్ చేయాలి; ఆయన ఇలా మాట్లాడితే ఎలా? సభలో స్పీకర్‌గారు కూర్చున్నా ఎవరు ఛైర్‌లో కూర్చున్నా ఏదిపడితే అది మాట్లాడడం ఎలాగండి? ఆ సంగతి తేల్చండి.

మిస్టర్ స్పీకర్:- ఛైర్‌ని అంటే విత్‌డ్రా చేసుకోవలసినదే, లేకపోతే నేను ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఛైర్‌కోసం కాదు; జీవన్‌రెడ్డిగారు మాట్లాడినంతసేపూ రోశయ్యగారు, మంత్రులు వింటూ కూర్చున్నారు; దినిమీద అబ్జక్షన్ రైజ్ చేయకుండా దానికి సమాధానం చెబితే, నేను మాట్లాడినంతపసేపు మళ్లీ అది ఎత్తారు అంటే అది ఎంత వరకూ సమంజసం?

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

Mr. Speaker:- He felt that it was said to the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- జీవన్‌రెడ్డి చెప్పింది రికార్డ్‌లో పోయాక దానిపైద కౌంటర్‌గా మా పార్టీ మీద ఎలిగేషన్ పెడితే We have a right to counter it

(అంతరాయం)

(శ్రీ టి. జీవన్‌రెడ్డి లేచి మాట్లాడసాగారు)

అరే, It is a fact. Who are you to speak I say. We are exposing your Governments inefficiency.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- ఆ పదం చూడండి, అరే, ఒరే ఏమిటండి? ఇది శాసనసభా? బజారా? ఇది మర్యాదా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు ఛైర్‌ని అన్నారనే మాట రోశయ్యగారు అన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- రోశయ్యగారిని సార్,

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారిని అన్నాకూడా; It does not look nice for both of you. I will expunge.

శ్రీ కె. రోశయ్య:- నేను మనవిచేసేదేమంటే, ఇంగ్లాకటి ఆ మాట కాకుండా, గౌరవనీయసభ్యులు మాట్లాడుతూంటే 'అరే', అనడం ఏమిటండి? ఎక్కడా వినలేదు; ఒక తోటి సభ్యుడ్ని పట్టుకొని అరే, అరే అనడం ఎక్కడండీ?

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ అరవడం ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:- ఇది 304 కాదు, వారికి 304 నిబంధనలతో పని లేదు, ప్రతి రోజూ లేచి ఎవరినిపడితే వారిని ఏరకమయిన భాషలో పడితే ఆ రకమయిన భాషతో బయట ఉన్నవారిని, బ్రతికి ఉన్నవారిమీద, చనిపోయిన వారి మీదా, అందరి మీద నిందలు వేయడం తప్ప మరొక కార్యక్రమం లేదు... ఈ బలపం కట్టుకొని వస్తున్న కాలికి...

రూలు 304 క్రింద సభాధ్యక్షునికి తెచ్చిన విషయం:- పొందరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ కె. విద్యాధరరావు:- రోశయ్యగారు విశ్వప్రయత్నం చేస్తున్నారు. అసలు 304కి సమాధానం చెప్పక దీనికి సమాధానం రానివ్వకుండా తప్పు దోవ పట్టించడానికి అలజడి సృష్టించడానికి తప్ప ఇంతకన్నా మరోకటి కాదు. దయచేసి సమర్థవంతంగా మంత్రిగారు సమాధానం చెప్పదల్చుకున్నారో చెప్పమనండి. ప్లీస్ చూపిస్తామన్నారు చెప్పనివ్వరు. తప్పుదోవ పట్టించడానికి జీవన్‌రెడ్డి, రోశయ్య ప్రయత్నం చేసేది మంచిదికాదు. 304 కొనసాగనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఐ అప్పీల్ టుది హౌజ్, సబ్జక్ట్ తప్ప మిగతా వాటికిపోయి అనవసరంగా అన్‌పార్లమెంటరీ, అన్‌డిగ్నిఫైడ్ ఉన్నప్పుడు హర్ట్ అయిన ఎవరికయినా బాధే, నేను అప్పుడే చెప్పాను. జీవన్‌రెడ్డిగారు మాట్లాడాక డ్రెల్యూట్ అవుతుంది అన్నారు. రోశయ్యగారు, ధర్మారావుగారు మంచిదికాదన్నారు. ఎవరు ఏమి అన్నా, రోశయ్యగారిమీద అన్నా, మేరు రోశయ్యగారి మీద అన్నా అవి పర్సనల్‌గా పోవు. ఛైర్‌ని అనలేదు అన్నారు కాబట్టి అది వాపస్ తీసుకున్నట్లే.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 304 మీద వీరికి ఇన్‌ట్రస్ట్ లేదు. డ్రెవర్ట్ చేస్తున్నారు. లేకపోతే లేనిపోని ఆరోపణలు పెట్టారు ఉన్నవాళ్లూ, లేనివారు వీరికి తెలుసు. వీరు చచ్చినవాళ్లపేర్లతో సంతకాలు పెట్టి డబ్బులు డ్రా చేయడం, లేని కొడుకులు ఉండేట్లు సృష్టించుకోవడం, లేని భార్యలు ఉన్నట్లు సృష్టించుకొని దేర్ ఆర్ ఎవిడెన్సెస్;;;;

శ్రీ కె. రోశయ్య:- ఇది 304 లో భాగమా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎస్,ఎస్, ఏమి మాట్లాడతారు?

శ్రీ కె. రోశయ్య:- శవాలు పెట్టుకొని పూజ చేసేవారు, సిగ్గులేకుండా అశ్రమానికి వెళ్ళి పూజ చేసుకునేవారు;;;;సభను సక్రమంగా నడపండి. ఈ విధంగా 304 పేరుతో అడ్డంగా మాట్లాడడం కాదు;;;; చచ్చినవారు ఎవరు? బ్రతికిన వారు ఎవరు? ఎవరు శవాలకు పూజ చేస్తున్నారు. చేతికి గాజులు, చెవులకు పోగులు, తలకు గుడ్డ ఎవరిది?

(అంతరాయం)

11.50 అధ్యక్షా, ఈ సభ్యుని ఈసభలో ఉన్నంతవరకు కార్యక్రమాలకు అడ్డువస్తున్నాడు. మీరు ఉ. సరిదిద్ది వలసిన అవసరం ఉంది. ఈ సభ్యుడి మీద సరైన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. సక్రమంగా నడపవలసిన అవసరం ఉంది. ప్రతి రోజు ఇదే కార్యక్రమాలు చేస్తున్నారు.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా ఆయన చెప్పినట్లు మేమురావాలా? రాసి పంపించండి.

శ్రీ కె. రోశయ్య:- మేము గవర్నమెంటు నడుపుతున్నాము. నీవు కాదు నడిపేది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మా రైటు ఇది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు ఎదుట వారి తిడితే వారిని తిట్టరా

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేమురూల్సు ప్రకారం వెళుతున్నాము. తిట్టు మీ వల్ల అయితే తిట్టు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దేశానికి అంతా తెలుసు ఎవరు శవాలు మీద పూజ చేసినారు, ఎవరు చేతికి గాజులు వేసుకోండి, ఎవరు చెవులకు పోగులు పెట్టుకొండి, ఎవరు రాత్రులు చీరెలు కట్టుకొన్నారు, దేశానికి అంతా తెలుసు, పత్రికలు రాసినాయి, నేను కట్టుకున్నానా చీర, చేతులకు గాజులు వేసుకొన్నానా * * *

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ప్రపంచానికి అంతా తెలుసు ఎవరు గంజాయి అమ్ముకొన్నారు, ఎవరు దొంగసారాయి అమ్ముకొన్నారో, * * *.

Sri K. Rosaiah:- Sir, I want to move a Resolution. Sir, you name the Member. You conduct the House. I am requesting the Chair. నేను [illegible]ర్‌ను అపీలు చేస్తున్నాను, సభ్యుడిని సవ్యంగా నడిచెటట్లు చేయాలి లేకపోతే మీరు సేమ్ చేయాలి నాకు అనుమతి ఇవ్వండి. మిమ్ములను రిక్వెస్టు చేస్తున్నాను. కార్యక్రమాలకు నిరంతరం అడ్డతగులుతున్నాడు, మేము అంగీకరించం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా వాళ్ల ఎం.ఎల్.ఎ చెప్పాడు, వాళ్ల మంత్రి చెప్పాడు వాళ్ల ఎం.పి. చెప్పాడు.

Mr. Speaker:- Let me tell one thing. Either Mr. Chandra Babu or any person make personal abuses, they shall not go to the Record. ఈ సభకు అమర్యాద అవుతుంది. శ్రీ చంద్రబాబునాయుడు చేశారు, శ్రీ కె. రోశయ్యగారు ఏమి పొరపాటుచేయలేదు. ఎవరు చెప్పాలి, 304 తీసుకొందాము

*** Expunged as ordered by the Chair.

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

అనుకొన్నాము. మీకు రెస్పాన్సుబులిటీ, సభ్యులకు లేదా సబ్జెక్టుపైకి పోదాము. విద్యాసాగరుగారు మైకు ఇస్తాను. కాని ఈ విధంగా పర్సనల్ అబ్జెక్టుపైకి పోదాము. విద్యాసాగరుగారు మైకు ఇస్తాను. కాని ఈ విధంగా పర్సనల్ అబ్యూజ్‌చేసుకొని సభను కించపరిస్తే మీకు ఏమీ లాభం వస్తుంది అంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మేము అనుకొంటున్నాము, మాట్లాడాలని మనస్తున్నాము మాకు అవకాశం ఇవ్వాలి. మీరు నిశ్శబ్దంగా ఉండండి. రికార్డులు నుంచి తొలగించారు వాస్తవం. మా చెవులు పోతున్నాయి. మాగతి ఏమిటి? దీనిని కుదిస్తారా? ఇక్కడ గ్యాలరీలో కూడా ఉన్నారు. ఇంతనేపంగా ఏమి అంటున్నారు. సభను కించపరచి ఉచ్చస్వరంతో మాట్లాడడం. మీరు రికార్డు నుంచి తొలగించండి. ప్రభుత్వం తరపున డ్యూరెస్సుకు వారికి భాద కల్గితే వాళ్ళు డిఫెన్సు అవుతారు కాని అంత ఉచ్చస్వరం సరైనటువంటి పద్ధతి కాదు. మనస్తే మాకు బాధకరం అనిపిస్తుంది. ఏమి అంటున్నారో మాకు అర్థం కావడంలేదు. ఇటువంటి పరిస్థితి మీరు కల్గించకుండా మీరు రెగ్యులేటు చేయమని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు ఇప్పుడు మీరు ఒకసారి లేచి అందరూ అధ్యక్షా, అధ్యక్షా నాకు వినరాకుండా మైకులు పగిలిపోతున్నాయి. మీరు ఏమి అంటున్నారు అంటే నాకు ఛాన్సు ఇస్తారా? లేదా? అంటున్నారు. ఎవరికి ఛాన్సు ఇవ్వాలి. విద్యాసాగరరావు అన్నా వినపడడంలేదు. ఇష్టం వచ్చినట్లు అభ్యూజ్ చేస్తున్నారు. చాలా మందిని మీ మర్యాద చాటించుకోడానికి పట్టుకొచ్చుకొన్నారు. ఇట్లా మాట్లాడే హక్కు ఉంది అని కేకలు వేస్తున్నారు. ఈ పదం నేను అనకూడదు. నేను తరువాత విత్‌డ్రా చేసుకొంటాను. నన్ను మట్లాడనిస్తారా లేదా అన్నారు మీరు. సబ్జెక్టు మీద 15, 20 నిమిషాలు అనుకొని బి.ఎ.సి.లో మాట్లాడుకొని మీపార్టీ వాళ్ళకు ఎడ్వైజ్ ఇవ్వకపోవడం చాలా పొరపాటు అంటే తప్పా మిమ్ములను నేను ఎట్లా కంట్రోలు చేయాలి? మీరు ఏమి అంటున్నారు. దీని మీద మట్లాడనీయండి, దీని మీద రూలింగు ఇవ్వండి. నాకు ఒకటే కంట్రోలు, మిమ్ములను అందరిని బయటకు పంపించి నేను ఒక్కడినే ఇక్కడ కూర్చొంటే కంట్రోలు అవుతుంది. Now, leave out all the things. ఇప్పటికైనా అన్ని విడచి పెట్టి సబ్జెక్టు తీసుకొందాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇప్పటికైనా అన్ని విడచి పెట్టి సబ్జెక్టు మీద తీసుకొందాము 304 షేక్‌పేటది తీసుకొందాము.

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికైనా మెయిన్‌టైన్ చేయండి.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను 304లో పార్టిసిపేటు చేయవలసిన అవసరం లేదు; కాని అవతల నుంచి వస్తున్న వాదనలు వినీ వివరకు రియాక్టు కావలసి వస్తుంది. మీరు అందరూ చంద్రబాబునాయుడుతో సహా 304కే కన్‌ఫైన్ అయి మాట్లాడండి. సంబంధించిన మంత్రిగారు సమాధానం ఇస్తారు;

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు నాగేశ్వరరావుగారు ఒక్క సెకండు కూడా కాలేదు మనం చెప్పి మీరు కూడా అందరం కలసి అన్ని విడచి పెట్టమని. ఇప్పుడు నలుగురు లేచారు. ఇప్పుడైనా కూర్చోండి. సబ్జక్టును 5 నిముషాలలో క్లోజ్ చేద్దాము; సమాధానం వినండి; దయచేసి వినండి; If all co-operates we can stay. Other wise I only sit. శాసన సభ్యులకు మరొకసారి చెప్పే అవసరం లేకుండా మెదులుతారని అనిస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నాకు అయితే చెవులు వినపడడంలేదు. మేము ప్రేక్షక పాత్ర వహించడానికి వచ్చినట్టు ఉన్నాము. మా విధులు నిర్వహించలేకపోతున్నామని మనవిచేస్తున్నాను;

మిస్టర్ స్పీకర్:- ఎవరికి చెబుతున్నారు;

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- కోదండరెడ్డిగారు లాంటి వాళ్ళు నాలాంటి వయస్సు మళ్ళిన వాళ్ళు ఏమి మట్లాడితే ఏమి వస్తుందో తెలియక, మీరు ఎవరిక్కైతే అనుమతి ఇస్తారో వాళ్ళనే మాట్లాడేటటువంటి పద్ధతి ఖచ్చితంగా అమలు పరిస్తేనే తప్ప, మీరు అనుమతి ఇవ్వకపోతే నేను కూర్చొన్నాను. అందరం పాటించాలి;

Mr. Speaker:- Again why do you take there?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ప్రకారం ఆలోచిస్తే మొత్తం ఈ సర్వే నెం. 30 ఎకరాలు, సర్వే నెం. 403 మొత్తం 240 ఎకరాలు ఒకవేళ ఇది ఒక సర్వే నంబరు పోతే మొత్తం ప్రభుత్వపు హోల్డర్‌గా వారు క్లెయిం చేసే 2.00
ప్రమాదంఉంది. 204 ఎకరాలు పోతుంది; ముఖ్యంగా మీరు ఆలోచించవలసింది మీర్ మ.
ఇక్బాల్ అలీఖాన్ ఎవర్నైతే ఉన్నారో వారు ఖాస్రా పహాణి 1954-55లో సంపాదించి ఉన్నారు; ఇది అప్పటినుంచి నా పొసెషనులో ఉందనీ ఆయన క్లెయిం చేస్తున్నారు. ఇటువంటివి హైదరాబాద్‌లో కొన్ని వేల ఫోర్జరీ డాక్యుమెంట్లు ఉన్నాయి; ఎవరికి కావాలనీ అన్నా ఇచ్చే పరిస్థితి ఉంది; అటువంటి ఫోర్జరీ డాక్యుమెంటును అసరాగా తీసుకొని ఈ లాండును గోదావరి కో-ఆపరేటివ్ హౌసింగు సొసైటీకి ఇవ్వడానికి మీరు డెసిషను తీసుకొనడం జరిగింది. ఈవేళ హైదరాబాద్ కలెక్టరు ఎవర్నైతే ఉన్నారో వారు తిరిగి రీఎగ్జామిన్

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- వ్యాపారాబాద్, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

పేయమని పంపించారు కనుక మేము రీఎగ్జామిన్ చేసి అప్పీలుకు పోతున్నామని మీరిచ్చిన నోటులో చెప్పారు. దీనినిబట్టి చూస్తేనే మీకు అర్థం అవుతుంది, రెండవది – మీరు రామచంద్రారెడ్డిగారిని వేసారు అనంతబాబుగారిని నమ్మకుండా, అనంతబాబుగారిని నమ్మకుండా రామచంద్రారెడ్డిగారిని ఎందుకు వేసారు? ఆయన వెంకటరెడ్డి కుటుంబ సభ్యులంతా రియల్ ఎస్టేటులో పార్టనర్సు: వ్యాపారం జరగుతున్నది; ఇదంతా చూస్తే వేరే ఫ్యాక్టు అవసరం లేదు; దీనిలో మీరు క్లియర్‌గా ఒప్పుకున్నారు; మేము ఇక్కడ జీరో అవర్‌లో రెయిజు చేసేవరకు ఆ ప్రాపర్టీని ప్రభుత్వానికి అప్పగించాలని మీరు డెసిషను తీసుకున్నారు; ఈ ఫ్లోరుమీద రవీంద్రారెడ్డిగారు సంతకం పెట్టి, ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టి డిపార్టుమెంటుకు కోర్టు ఆర్డర్సును ఇంప్లిమెంటు చేయమని పంపించారు; ఏదైతే పంపించారో దానికి అధికారులు రెసిస్టెన్సు ఇచ్చారు; నా ఇన్వర్వేషను ప్రకారం ఆ రోజున కోట్ల సూర్యప్రకాశరెడ్డిగారు, రవి – ఎవరైతే ఇండస్ట్రీయలిస్టు ఉన్నారో వారు కరీంనగర్‌నుంచి – ఇద్దరూ మంత్రిగారిపైన ప్రెషర్ తెచ్చారు; అప్పటినుంచి ఇది పెరవి సాగిందని మనవిచేస్తున్నాను; ఈ రోజున మీరు ఫ్లోరు పెట్టడంవల్ల వచ్చేది ఏమి లేదు; ఫ్లోర్సులో క్లియర్‌గా ఉంది; ఏదైతే 30 ఎకరాలు మీరు అప్పగించాలని ఆలోచించారో దానిని గురించి మేము అందరం అసెంబ్లీలో రెయిజుచేసిన తరువాత ఇస్యూ అయింది కనుక విధిలేని పరిస్థితులలో ఈరోజున మీరు అప్పీలుకు పోతున్నారు; ఇది వాస్తవం అని మనవిచేస్తున్నాను; దీనిలో ముఖ్యంగా ఇద్దరు ఇన్వాల్వు అయ్యారు; అడ్వకేటు జనరల్ మీద మట్టాడుతున్నామని అంటే మీరు కాదని అంటారు. అడ్వకేటు జనరల్ యొక్క సన్‌ఇన్‌లా రామకృష్ణారెడ్డిగారు ఇందులో డైరెక్టర్ అవునా, కాదా? సన్‌ఇన్‌లా డైరెక్టరు అయితే ఆయనకు సంబంధం ఉండదా? అటువంటివారిని మీరు అడ్వకేటు జనరల్‌గా పెట్టుకుంటారా? అందుకే మేము డిమాండు చేస్తున్నాము; ఆయన రాజీనామా చేయాలి; ఆయన మీద ఇంకా ఎన్నో ఆరోపణలు ఉన్నాయి; కనుక మీరే ఆయనను శాక్ చేస్తారా? మూడవది – రామచంద్రారెడ్డిగారి పైన నమ్మకం లేదు; దయచేసి ఆలోచించండి; మంచి స్పెషల్ ఎ.జి. ని పెట్టండి; ఈ లాండును కాపాడండి; 4; కేసు ఎస్టాబ్లిష్ అయింది; ఎవరు పెరవీ చేసారో, ఎవరెవరు చేసారో నేను క్లియర్‌గా చెప్పాను; ఆ రోజునుంచి ఇది కోట్ల సూర్యప్రకాశరెడ్డిగారు పెరవీ చేసారు; దీని వెనకాల ఆయన ఉన్నాడు; అందుకనే నేను చెప్పాను; వాస్తవాలు బైటకు రావాలంటే హైకోర్టు సిటింగు జడ్జిద్వారా ఎంక్వయిరీ చేయించండి, వాస్తవాలన్ని వస్తాయి; దానికి మీరు సిద్ధంగా ఉన్నారా? ఇంత జరిగింది– ఎవరివల్ల జరిగింది? ముఖ్యమంత్రిగారి వల్ల జరిగింది; 5; నేను మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను; మీరు నైతికంగా ఏమాత్రం ఒక్క క్షణం కూడా ఆ పదవిలో ఉండడానికి అర్హులు కాదు; కనుక నేను ముఖ్యమంత్రిగారిని డిమాండు చేస్తున్నాను; మీరు రాజీనామా చేయండి; జుడీషియల్ ఎంక్వయిరీ జరగనీయండి; మీరు నిర్దోషి అయితే మళ్ళీ మీరే ముఖ్యమంత్రిగా రండి అని డిమాండు చేస్తున్నాను; ఈ విషయం నేను చెప్పడమే కాదు, ఈరోజే కాంగ్రెస్ ఎమ్.పి. చెప్పారు; ఈ ముఖ్యమంత్రిగారిమొక్క కుల పాలన, ఫ్యూడల్ వ్యవస్థ, హరిజన ద్వేషం, వర్గ

రాజకీయం, బి.సి.లకు అనగద్రొక్కడం -ఇవన్నీ చేసారని కాంగ్రెస్ ఎమ్.పి. చెప్పారు. ఈ ముఖ్యమంత్రిగారు ఎన్నో స్కాండల్స్‌లో ఇన్‌వాల్వ్ అయినారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- అవి ఎస్టాబ్లిష్ కానిదే రాజీనామా అని అనకూడదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మార్నింగ్ అది. ఈ ముఖ్యమంత్రిగారు లాండు గ్రాబింగ్‌లో ఇన్‌వాల్వ్ అయ్యారు. ఈ లాండును కొట్టివేయాలని మేము డిమాండు చేస్తున్నాను. ఆన పుత్రవాత్సల్యంతో చేసారు. అయన తక్షణమే రాజీనామా చేయాలి. చేసి జుడీషియల్ ఎంక్వయిరీని ఫేస్ చేయమనండి, వాస్తవాలు బైటకు వస్తాయి. ఇకవేళ అయన నిర్దోషిగా ప్రూవ్ అవయితే మళ్లీ ముఖ్యమంత్రిగా రమ్మని చెప్పండి. అది మాకు అభ్యంతరం లేదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆయనది ఏమి లేదు. అది ఎస్టాబ్లిష్ అయితే చేస్తారు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- ఆయన చెప్పినవన్నీ రికార్డులలోకి పోతే ఎలాగ?

మిస్టర్ స్పీకర్:- ఆయన రాజీనామా పెట్టవలసిన అవసరం లేదు. ప్రూవ్ అయితే పెడతారు, అది ఆయన చెప్పరా? మీరు, నేను చెప్పడం ఎందుకు?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ సర్వే నెంబరు 403/2 షేక్‌పేట విలేజిలోన ఉ. ఇది బంజారా హిల్స్‌లోకి వస్తుంది. అందువల్ల దానికి ప్రాముఖ్యత పెరిగింది. ఇంకొకపోట అయితే ప్రాముఖ్యత వచ్చేది కాదు. అక్కడ గవర్నమెంటు లాండు అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి వచ్చిన తరువాత మాకు ఆందోళన కలిగింది. ఇప్పుడు ప్రభుత్వానికి కూడా ఆందోళన కలిగిందని శ్రీ రామిరెడ్డిగారు నిన్న నాకు చెప్పారు. ప్రశాంతంగా, పార్టీలకు అతీతంగా ప్రభుత్వానికి సంబంధించినటువంటి భూమి అన్యాక్రాంతం కాకుండా మాడవలసిన బాధ్యత మాకన్నా వారికి ఎక్కువ ఉంది. ఎందుకంటే వారు పరిపాలన చేస్తున్నారు. మీరు పరిపాలన చేస్తున్న సమయంలో ఇది అన్యాక్రాంతం కావడానికి కావలసిన ఫేర్వాట్లు జరిగాయి అని మాకున్నటువంటిఅభిప్రాయం. ఇంత ఎక్కువ ఖరీదైన భూమిని అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నం చేయడమంటే ఇందులో పెద్దపెద్దవారి హేతులు ఉన్నాయనే అనుమానం ఉంది. అది నివృత్తి చెయవలసిన బాధ్యత మీకు ఉంది. వారు ఇచ్చిన రిప్లయిద్వారా నేను ఈ నిర్ణయానికి వస్తున్నాను. రెండవ పేజీలో చెప్పారు. In view of the opinion of Advocate General the Government in consultation with Law Department decided not to proceed further

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

with the Writ Appeal in respect of W.P. No. 9414/82 while requesting Advocate General to proceed with Writ Appeals in the other two cases. వారు ఇచ్చిన అన్సరులో ఇది ఒక ఒపీనియను; వివరకు లాస్ట్ పేరాలో On receipt of further report from the Clollector, Hyderabad to re-examine the issue, Government re-examined the implications of the High Court Order in consultation with the Law Department and decided to file Writ Appeal in respect of W.P.No. 9414/82 also. What does it mean? ఏన లా డిపార్టుమెంటే, క్రింద కూడా లా డిపార్టుమెంటుతోనే కన్‌సల్ట్ చేసారు; మీ గవర్నమెంటే ఒకసారి ఒక అడ్వకేటు జనరల్ అభిప్రాయం లా డిపార్టుమెంటుతో కన్‌సల్ట్‌చేసి కేసును విత్‌డ్రా చేసుకొనడానికి అప్పీలుకు పోనవసరం లేదు అని చెప్పి ఫర్దర్ రిపోర్టులో మీరు చెప్పవలసిన అవసరం ఏమి వచ్చింది ఫిషీ లేకపోతే, శ్రీ చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లు ఈ 10 ఎకరాలు గోదావరి కో-ఆపరేటివ్ హౌసింగు సొసైటికి లేకపోతే ఎన్‌రిచ్‌కి 30 ఎకరాలతోనే సమస్య అయితే అది వేరే సంగతి; గవర్నమెంటు ఆఫీసర్సు ఎవర్నైతే రిపోర్టును న్యాయంగా పంపించారో ఇది గోదావరి కో-ఆపరేటివ్ హౌసింగు సొసైటీకి వదలకుండా వారిమీద రిట్ అప్పీలు చేయకపోతే దీనితోబాటు 240 ఎకరాలు షేక్‌పేట విలేజిలోని గవర్నమెంటు లాండు పోతుందనే అభిప్రాయం వచ్చింది; శ్రీ చంద్రబాబునాయుడుగారు ఆ ఏరియాలో ఉంటున్నారు; వారికి ఎస్టిమేషను తెలుసు; మొత్తం మీద వందల కోట్ల రూపాయల గవర్నమెంటు అస్థి అన్యాక్రాంతం అయ్యేది; గవర్నమెంటు భయపడి ఈ నిర్ణయానికి రెండవసారి వచ్చింది; మేమెందుకు ఇంత ఆందోళన చెందుతున్నాము? గోదావరి కోఆపరేటివ్ హౌసింగ్ సోసైటీ డిస్‌ప్యూట్ ఇక్కడ ఉండగా అక్కడ రోడ్లు వేస్తున్నారు; 10 లక్షలు పెట్టి స్వీడుగా తారు రోడ్డు వేస్తున్నారు; ఎలక్ట్రిసిటీ ప్రొవైడ్ చేసారు; ఎమ్.ఎల్.ఏ కాలనీలకు దిక్కు లేదు; అప్పుడప్పుడు ఇబ్బంది పడుతున్నాము; ఇక్కడ స్పెషల్ వెనుతో, కేబుల్సుతో వేస్తున్నారు; పర్మనెంటుగా ఉండేదానికి ఏర్పాట్లు చేస్తున్నారు; with what interest? Who is behind this? మేము అనుమానించడంలో తప్పు ఉందా? మీరు నివృత్తి చేయండి; గవర్నమెంటు అప్పీలు వేద్దామని అనుకున్న తరువాత ఆ ప్రాంతంలో ఈ డెవలప్‌మెంటు ఎట్లాగ జరుగుతున్నది? Why you are allowing? Why you are closing your eyes? అంటకని మేము కోరుతున్నాము; ఇందులో పెద్దపెద్దవారు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు, నేను వారి పేర్లు చెప్పదలచుకోలేదు;

12.10 ఆ వ్యక్తులు ఎవర్నైనా పెద్దవారు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు; ఇన్వాల్వ్ అయిన వాళ్లు
ము. ఎవరీయానా గానీ, వారెవరో బయట పెట్టాలని కోరుతున్నాను; బయట పెట్టకపోతే పెట్టించాలి; మరొక మార్గము ఆలోచన చేయాలి; పెద్ద వాళ్లు ఇన్వాల్‌మెంట్ అంటే అధ్యక్షా, మిమ్ములను అనడంలేదు. ఎవరు ఇన్వాల్వ్ అయ్యారో ప్రజలు తెలుసుకోవాలి; మంత్రిగారు ఎవరూ ఇన్వాల్వ్ కాలేదని అన్నారు;

(ఇంటరప్షన్స్)

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

సార్ మనము సీరియస్‌గా చర్చ చేస్తున్నాము. ప్రభుత్వ భూమి ఇది కొన్ని కోట్ల విలువచేసే భూమి. ఈ భూమి అన్యాక్రాంతం కాకూడదు, చట్టానికి వ్యతిరేకంగా; ఇది ప్రభుత్వ ల్యాండని ఇదివరకే డిక్లేడ్ చేశారు; వారిపై మెతక వైఖరి అవలంభించడంవల్ల, త్వరితగతిని రోడ్డు వేయడం, విద్యుచ్ఛక్తి వేయడం అంటే అర్థం ఏమిటి? ఇప్పుడు రెవిన్యూ మంత్రిగారి మీద – వారు నా స్నేహితుడు; ప్రక్క ప్రక్కనే వుంటాము; ఎక్స్ రెవిన్యూ మంత్రి ఆయన పిరియడ్‌లో కొంత ఫయిల్ నడిచింది; ఆయన ఏదో ఒక ఆరోపణ చేశారు. ఫ్యాక్ట్ అవునాకాదా ఆలోచన చేయండి; ఒకవేళ అది ఫ్యాక్ట్ అయితే ప్రభుత్వము ఆ భూమిని రక్షించుకోవాలి. కోటాను కోట్ల రూపాయలు కొంత మంది వ్యక్తులకు దుర్వినియోగము చేయటానికి ప్రయత్నము చేస్తే అప్పుడు నిజంగా ప్రభుత్వము రాజీనామా చేయవలసి వస్తుంది. ఆ డిమాండు నేను అప్పుడే పెట్టడం లేదు; మా ఫ్రండుని కోరేది– He is my friend, come with some sportive proposals for some sort of enquiry. ాది ప్రభుత్వ ల్యాండ్ మరల అపీల్‌కు పోతామని అంటున్నారు; ఇంత స్పీడుగా పనులు జరిగిపోతున్న తరువాత, వెనుక రెవిన్యూ మంత్రిగారు చూచిన తరువాత ఒక అడ్వకేట్ జనరల్ ఒక మాట చెబితే, యింకో అడ్వకేట్ జనరల్ యింకో మాట చెప్పిన తరువాత – మీరు నిన్న ఒక రూలింగ్ ఇచ్చారు. మేము కూర్చున్నాము; ఒకాయన ఒక ఒపీనియన్, యింకో ఆయన యింకో ఒపీయనియన్ ఇస్తే – ఇప్పుడు స్పెషల్ కౌన్సిల్ పెట్టమని అన్నారు; మాకు అనుమానముంది. అనుమానం వుందని చెప్పడం తప్పా. కారణం, టిజిటెన్స్‌లో ఆయనకు లావాదేవీలున్నాయి; ఆయన ఇన్వాల్వుమెంట్ వుంది. కనుక ఆ ఫీడర్‌ను మార్చండి. Some sort of enquiry, if possible, Judicial Enquiry or have a Committee or somethingelse. ుక కమిటీని వేయండి. లేదా అంతా మాకు వదలివేస్తున్నాము; మీకు ఆ హక్కు వుంది; మీ మీద మాకు నమ్మకం వుంది. రామిరెడ్డిగారు సోర్స్‌వేగా ప్రభుత్వ ల్యాండును రక్షించడం కోసం కావలసిన ప్రపోజల్స్‌తో సమాధానము ఇస్తారని ఆశిస్తున్నాము;

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మన రాష్ట్రములో ఆరు ప్రధాన పట్టణాలలో ల్యాండ్ గ్రాబింగ్ జరిగిందని ఇలాంటి వాటిని ఎంత పెద్ద వాళ్లయినా బయటికి లాగి, కేసును పరిష్కారము చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది; ఆ స్థానం ఖాళీ అయితే కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత, కూడా ఆ స్థానాన్ని భర్తీ చేశారు. ఒక సామాన్యుడు ఈ పట్టణాలలో ఒక 50 గజాల గెడిసె వేసుకుంటే, ఇది అక్రమ ఆక్రమణ అనిచెప్పి, బుల్‌డోజర్స్‌తో ధ్వంసము చేస్తున్నాం. కాని దురదృష్టమేమిటంటే, ఎకరాలకు ఎకరాలు వందల కోట్ల రూపాయలు విలువచేసే ఆస్తులు ప్రయివేటు పరం అవుతూ వుంటే చూస్తూ వూరకుండడం. ప్రజా ప్రతినిధిగా నా మనస్సు అంగీకరించదు. ఇక్కడ రెవిన్యూ మంత్రిగారు ఇచ్చిన వివరణలో పరస్పరం విరుద్ధమైన విషయాలు చాలా వున్నాయి; కొన్నింటిని మాత్రమే చెప్పారు 30 ఎకరాల భూమిని ఎన్‌రిచ్‌కి

రూలు 304 క్రింద సభాధ్యక్షునికి తెచ్చిన విషయం:– హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

ప్రభుత్వము కేటాయించిన సందర్భములో మధ్యలో ఒక భాగము 10 ఎకరాల బిట్‌ని విడదీయడానికి ప్రయత్నం జరిగిందని, మరల అది అవసరము లేదని అడ్వకేట్ జనరల్ యిచ్చిన దాని ప్రకారం మరల హైకోర్టుకు అపీల్‌కు వెళ్లాలని ప్రభుత్వము నిర్ణయం చేసిందీ. 31-8-1991న హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అపీల్‌ను దాఖలు చేయడం జరిగింది అయితే హైకోర్టు అపీల్‌ను తోసి పుచ్చింది. కారణం ఏమైనా వుండవచ్చు; హైకోర్టు జడ్జిమెంటును నేను కామెంట్ చేయడం లేదు; ప్రభుత్వము పూర్తిగా మరల అపీల్ చేయమని ఆ నాడిచ్చిన అడ్వకేట్ జనరల్ సలహాపై ప్రభుత్వము పరిశీలన చేసి, 10 ఎకరాలు మాత్రమే విడగొట్టడానికి దీనికి మేర్ ఇక్బాల్ అలీఖాన్‌కు జి.ఓ. 954 నమోదు అని చెబుతూ, ఒక ప్రక్కన అపీల్ చేయవలసిన అవసరము లేదని అన్నారు. ఇక్కడ నేననేది ఈ గోదావరి కోపరేటివ్ సొసైటీ ఎవరిది? దీనిలో వున్న డైరెక్టరు ఎవరు? ఇందులో ప్రభుత్వము దాచవలసిన పని ఏముంది? బహిరంగపరచవలసిన అవసరము లేదా? పది ఎకరాల బిట్‌ని విడగొట్టడానికి హైకోర్టు ఇచ్చిన రెండవ బిట్‌పై అపీల్ చేస్తున్నారు; ఒక బిట్‌ను అమలు చేయాలని కలెక్టరును కోరుతూ ప్రభుత్వము ఆదేశించింది; 31-3-93న దీనిపై రిట్ పిటిషన 9414/82లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని శ్రీ ఏ. రఘునాథ్ మెజర్స్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ పేర సర్వే నెం. 129/34/1లో పది ఎకరాల భూమిని బదిలీ చేయవలసిందిగా హైదరాబాదు జిల్లా కలెక్టరును ప్రభుత్వము కోరింది; ఒక వైపు అపీల్ చేయాలని అన్నారు; యింకోవైపు ఆరోపణలు వచ్చాయి, ఈ సభలో 4వ తేదీన జీరో అవర్‌లో వచ్చిన తరువాత, క్రింద చూడండి తమరు 11-3-94న తేదీన రెవిన్యూ అసైన్ 3-శాఖ ఎం.ఎస్/ 235 జి.ఓ.లో ప్రత్యేక న్యాయవాదిని నియమిస్తూ, జి.ఓ.ను ఇస్యూ చేయటానికి ఇంత కాలం ఎందుకు పట్టింది; కనుక దీనిపైన అనేక అనుమానాలు రావడానికి అవకాశముంది; నేను కోరేది ఏమిటంటే, కాగితాలన్ని సభముందు పెట్టండి; దీని వెనుక వున్న వారెవరో అర్థమవుతుంది; ప్రజలు తెలుసుకొంటారు; ఇది ప్రజలకు సంబంధించిన సమస్య; నేను ఎవరిపైనా వ్యక్తిగతమైన ఆరోపణ చేయటం లేదు; గోదావరి సొసైటీ డైరెక్టరు ఎవరో చెప్పండి అడ్వకేటు సీరియస్ ఆరోపణ నిన్నగాక మొన్న యిచ్చిన అడ్వకేట్ జనరల్‌కు విరుద్ధంగా, మరల జీరో అవర్‌లో వచ్చిన తరువాత మరల ప్రభుత్వము కేర్‌ఫుల్‌గా పరిశీలన చేసి, మరల అపీల్ చేయవలసిన అవసరం వచ్చిందని చెబుతున్నారు కాబట్టి, దీనిమీద అనేక రకాలైన అనుమానాలు కలుగుతున్నాయి కాబట్టి, దీనికి సంబంధించిన పత్రాలను సభ ముందు పెట్టాలని, న్యాయ
12.20 విచారణ ద్వారా ప్రభుత్వము తన నిజాయితీని రుజువు చేసుకోవలెనని కోరుతున్నాను; నేను మ. ఏ వ్యక్తిపైన ఆరోపణ చేయడం లేదు; ప్రభుత్వం నిర్ద్వంద్వంగా ధైర్యముగా ముందుకు రావాలని చెప్పి తమ సభా పరిశీలనకు ఈ పత్రాలను పెట్టాలని, న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను;

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ ఇస్యూ చాలా క్లియర్‌గా ఉంది. పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగుతూ ఉంటే ఎవరూ చూడరని అనుకుంటుంది; ఆ విధంగానే ఈ ప్రభుత్వం యొక్క ప్రవర్తన ఇందులో చాలా స్పష్టముగా ఉంది. ఈ కేసులో

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం; 403/2 లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

మొట్టమొదట రెవిన్యూ అధికారులు, రాష్ట్రములో ఉన్నటువంటి అధికారులు అవినీతిపరులైపోయి అందరూ నాశనమై పోతున్నారనే సందర్భములో ఇంకా రాష్ట్రములో కేసు యొక్క మొత్తం ఈ పూర్వాపరాలు చూసినప్పుడు రెవెన్యూ శాఖలో ఉన్నటువంటి కొంతమంది అధికారులు ఈ ఆస్థిని, ప్రభుత్వ ఆస్థిని దీనిని ఏవిధంగా అయినా కాపాడాలనేటటువంటి ఆలోచన వారు చేయడం, వారు ఎన్నో చర్యలు తీసికోవడం వివరగా కీల్ల కలెక్టర్ కిషోరుగారు కానివ్వండి, లేక రెవెన్యూ సెక్రటరీ నారాయణరావుగారు కానివ్వండి చాలా స్పష్టంగా ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకముగా ఈ ప్రభుత్వ భూమిని కాపాడాలనేటటువంటి వారు ప్రయత్నం చేయడం అది ఈ రికార్డులో స్పష్టముగా ఉండడం చాలా హర్షదాయకం; నేను సభముఖంగా అభినందనలు తెలియజేస్తున్నాను; మంత్రిగారు, రామిరెడ్డిగారు;

(ఇంటరప్షన్స్)

మీరు ఈ విధంగా ఇంటరప్ట్ కావడం వల్ల ఈ సభ మీకు సరిగా;

మిస్టర్ స్పీకర్:- చాలా బ్రిహ్మండముగా చేస్తున్నారు;

శ్రీ సిపాచ్; విద్యాసాగరరావు:- మిమ్ములను కష్టపెడుతున్నాము; చాలా డబ్బు కాలుష్యం కూడా ఉంది; కాబట్టి కొన్ని సందర్భాలలో సబ్జక్టు మీకు సరిగా అవగాహన రావడం లేదు; అందుకోసం నేను మళ్ళీ చెపుతున్నాను; ఈ ప్రభుత్వం ఆ మూడు రిట్ పిటిషన్స్‌లో ఒక రిట్ పిటిషన్ మాత్రమే హైకోర్టు డైరక్షన్ ఇంప్లిమెంటు చేయమన్నది; ఆ రెండు రిట్ పిటిషన్స్ రిట్ అపీలు చేసి ఈ ఒక్క రిట్ పిటిషన్ ఏదయితే 10 ఎకరాలకు సంబంధించినటువంటి రఘునాథ్, గోదావరి కోపరేటివ్ సోసైటీ సంబంధించినటువంటి భూమికి సంబంధించిన కేసులు రిట్ అపీలు చేయవలసిన అవసరం లేదు దీనిని హైకోర్టు ఆదేశం ప్రకారంగా దీనిని అమలుచేయాలి అన్నారు; ఇందులో ఆ స్పష్టం ఏమిటంటే ఈ రిట్ పిటిషన్‌లో ఎవరైతే రఘునాథ్, మీర్ ఇక్బాల్ అలీఖాన్, అతను ఏడ్వర్స్ పోజిషన్‌లో ఉన్నాడు, అతను ఇంటి టాక్స్ కడుతున్నాడు, ఎలక్ట్రిసిటీ టాక్స్ కడుతున్నాడు కాబట్టి ఏడ్వర్స్ పోజిషన్ టేక్ చేయండి, మీగతా రెండు రిట్‌పిటిషన్స్‌కి ఇది భేదంగా ఉంది దీనిలో కొంచెము కేసు ఉంది కాబట్టి హైకోర్టు డైరక్షన్ వేసింది; ఆ హైకోర్టు డైరక్షన్ ఇంప్లిమెంటు చేయమని పదేపదే ప్రభుత్వం మూడు మెమోల ద్వారా, ఇది ఖచ్చితముగా విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాదు, అంతకుముందే ప్రభుత్వం మూడు మెమోలు జారిచేసిన మాట వాస్తవం; కాని దీనిని అసరాగా తీసుకొని మన రెవెన్యూ మంత్రిగారు ఈ ఫైల్ కొంచెము మూవ్ చేయడములో మంత్రిగారికి కాలు మాత్రం జారిందని చాలా స్పష్టముగా ఉంది; మంత్రి రామిరెడ్డిగారు; ఈ సోసైటీలో, పేపర్స్‌లో వచ్చినటువంటి వార్తల ప్రకారంగా ఆ సోసైటీలో ఏదయితే గోదావరి సోసైటీ ఉందో అందులో ముఖ్యమంత్రిగారి కుమారుడు ఉండడం, ఇంకో మహిళా సభ్యురాలు ఉండడం,

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

ఇవన్నీ కూడా కొంచెము వివాదాస్పదంగా ఉన్నాయి; అయినప్పటికి ముఖ్యమంత్రిగారి కుమారుడు అయినంత మాత్రాన ఇది మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి అపాదించడానికి వీలులేదని అనవచ్చు. ముఖ్యమంత్రిగారు రిజైన్ చేయవలసిన అవసరం లేదని కూడా అనవచ్చు; కాని గత చరిత్ర అంతా ఇప్పుడు రెవెన్యూ అధికారులు – పంటచేలలో పశువులు పడకుండా రైతు కట్టె పుచ్చుకొని కాపాడుతూ ఉంటాడో, ఆ విధంగా ఈ లాండ్‌ను 1966 నుంచి కాపాడుకుంటూ వస్తున్నారు: 1966లో మీర్ ఇక్బాల్ అలీఖాన్ అనే అతను ఈ రఘునాథ్ అనే అతనికి 3-2-1966న అమ్మినాడు; అగ్రిమెంట్ ఆఫ్ సేల్ – సేల్ డీడ్ ద్వారా 1966లో అమ్మడం జరిగింది ఈ రఘునాథ్ అనే అతనికి ఇతను; అమ్మిన తరువాత State Government has prosecuted him. ఏదయితే డిస్‌ప్యూటెడ్ లాండ్ ఉందో ఈనాడు ఉన్నటువంటి భూమి 10 ఎకరాలు 1966లోనే రెవెన్యూ అధికారులు ఈయనను ప్రాసిక్యూట్ చేశారు నాయనా Forged documents, you have created all fictitious documents, sale-deeds. అని చేసే మేజిస్ట్రేట్ ముందు వారు ప్రాసిక్యూట్ చేస్తే, మేజిస్ట్రేట్ ముందు మన అడ్వకేట్, గవర్నమెంటు ప్లీడర్స్ ఏవిధంగా లాలోచికి లోనవుతారో మనకు తెలుసు; లాండ్ గ్రాబ్‌కి ఒక మోడస్ ఆపరెండి అన్న మాట; కోర్టులో లిటిగేషన్ పెట్టడం, కోర్టులో గెలవడం తిరిగివచ్చి ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడం, వేసిన తరువాత దానిని కబ్జా చేయడం ఇది ఒక పద్ధతి ప్రకారంగా జరిగేది; 1966లో ఈ కార్యక్రమం ప్రారంభం అయితే ఇప్పుడు రెవెన్యూ మంత్రిగారు మళ్ళా దానిని అమలు చేయాలనేటటువంటి పరిపక్వ దశకు వచ్చింది కాబట్టి ఈ ప్రభుత్వం, రెవెన్యూ మంత్రి మీద కాని, ముఖ్యమంత్రిమీద కాని వేలు పెట్టేటటువంటి అవకాశాన్ని మీరు కలిగించారు, దానిని క్లీన్ చేసుకోండి, మాకు అభ్యంతరం లేదు; ఈ మునిసిఫ్ కోర్టులో కేసు గెలిచిన తరువాత మళ్ళీ రెవెన్యూ అధికారులు మళ్ళీ ప్రాసిక్యూట్ చేశారు; డిస్ట్రిక్ట్ సెషన్ కోర్టులో కూడా He has created forged documents. అన్ని డిస్ట్రిక్ట్ సెషన్ కోర్టులో పెడితే ఆ గవర్నమెంటు ప్లీడర్ ఏమి చేసినాడో ఇది జెన్యుయన్ డాక్యుమెంట్స్ అని వచ్చినాయి ఆ కేసులో అయిన తరువాత రిట్ అప్పీల్స్ 1982లో గోదావరి కోపరేటివ్ సోసైటీ ఇంటర్‌ఫియర్ కావడం అప్పటి నుంచి ఫ్లెట్‌వుట్ చేస్తున్నారు; మీకు మనవి చేసేది ఒక్కటే; అది రిట్ అప్పీల్స ఏ విధంగా వున్న హైకోర్ట్ ఏ విధంగా వున్న మీకు స్పష్టముగా రెవెన్యూ ఆఫీసర్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కలక్టర్ మీకు చెపుతున్నారు అయ్యా ఇది ప్రభుత్వ భూమి అని మీరు ఎవరండి, మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అని ప్రభుత్వములో ఎవరు ఉన్నా కూడా రెవెన్యూ అధికారులు కూడా చాలా జాగ్రత్త పడుతున్నారు. ముఖ్యమంత్రి తన పదవీ కాలం గడవేలోపల ఇటువంటి స్కాండల్ ఉండే పరిస్థితిలో చాలా జాగ్రత్తగా ఉంటారు; ఒకసారి ముఖ్యమంత్రిగారు మారిపోతే కొంచెము శ్వాస పీల్చుకుంటారు ధీగా అయి; మళ్ళీ ముఖ్యమంత్రి వచ్చిన తరువాత చివరి దశలో ఇటువంటివి వచ్చేటటువంటి అవకాశం ఉంటుందని మళ్ళీ పకడ్‌బందీగా ఉంటారు; అప్పుడు దానిని కాపాడి కాపాడి అప్పటి నుంచి గట్టెక్కించే ప్రయత్నం చేస్తారు; అదే ప్రయత్నములో ఎప్పుడు కూడా ఏమవుతుంది, కాపాడే ప్రయత్నరి చేసే వారు చివరకు మళ్ళీ కలక్టర్ ఇస్తేనే దీనిని మీరు ఎంక్వయిరీ

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం; 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

చేశారు; శాసనసభలో ప్రస్తావన వస్తేనే ఈ కోట్లాది రూపాయల ఆస్థిని రక్షించడం కోసం మళ్లీ రిట్ అప్పీలు చేయడం కోసం నిర్ణయం చేసుకొన్నారు; ఈనాడు శాసనసభలో కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్థి దక్కింది అంటే ఈనాడు ప్రతిపక్షం చేసినటువంటి సూచన ద్వారానే; ఇది గమనించాలని మీతో మనవి చేస్తున్నాను; రాష్ట్రములో ఉన్నటువంటి కోట్ల రూపాయల ఆస్థి దక్కించే ప్రయత్నం చేశాము; నేను ఒకటే ప్రభుత్వాన్ని అడుగుతున్నాను; కలక్టరుగాని, రెవెన్యూ అధికారులుగాని ఒకసారి ఇది ప్రభుత్వ భూమి అని 1966 నుంచి వారు మొత్తుకుంటున్నారు; ఈ 245 ఎకరాలకు పైగా ఉన్నటువంటి ఈ భూమిని ఒకసారి ప్రభుత్వ భూమి అని మీకు తెలిస్తే మీరు కాని, కోర్టుకాని, సెషన్సు కోర్టు కాని, రిట్ అప్పీలు కాని, అడ్వకేట్ జనరల్ ఎవరు ఉంటారు ఆయన బంధువులు ఎవరు ఉంటారు అని మీరు చూడవలసిన అవసరం లేదు; మీరు పకడ్‌బందీగా ఒక చట్టాన్ని తీసుకురండి; మీరు అసెంబ్లీ లేకపోతే ఆర్డినెన్స్ తీసుకురండి మీకు అన్ని శక్తులు ఉంటే – తెలంగాణాలో సామెత మంచిగుండమంటే దీనికి రోగము; ఈ రకమైనది ప్రభుత్వానికి వస్తున్నది అనిపిస్తోంది; ఏ ప్రభుత్వం ఉన్నా, ముఖ్యమంత్రిగారు ఉన్నా మీకు అన్ని అధికారాలు ఉన్నప్పుడు, మీ సెక్రటరీలకు, రెవెన్యూ అధికారులకు భిన్నముగా పోయేటటువంటి ధైర్యం మీకు ఎందుకు వస్తోంది; మీ హృదయములో గాని లేక మీలో ఇటువంటి చెడు ఆలోచన లేకపోతే, కలక్టరు, రెవెన్యూ సెక్రటరీ వేసిన దానిని మీరు ఎందుకు అమలుచేయడం లేదు? మీరు ఈ ఆస్థిని రక్షించదలచుకుంటే హైకోర్టు జడ్జిమెంటు ఉన్నప్పటికి రిట్ అప్పీలు మీరు చేస్తే చేయండి; రిట్ అప్పీలు లేకున్నా కూడా You can have a special enactment మీరు లాండ్ గ్రాబ్ అక్టు చేస్తున్నారు; ఈనాడు మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఒకవేళ ఈ భూములు హైదరాబాదులో ఎన్‌క్రోచ్‌మెంట్స్ అయి వారికి మున్సిపల్ రిసిట్ వస్తున్నాయి; బేప్ వస్తోంది, ఎలక్ట్రిసిటీ వస్తోంది, పర్మిషన్స్ వస్తున్నాయి, ఇవన్నీ కూడా బోగస్‌వి సంపాదిస్తున్నారు; వివిధ జిల్లాలలో ఉన్నటువంటి వారు హైదరాబాదులో 10 సంవత్సరాల క్రింద ప్లాట్స్ కొనుకున్నారు; వారు ఆ ప్లాట్స్ ఉన్నాయనుకొనే భ్రమలో ఉన్నారు; వారందరు ఒకసారి హైదరాబాదుకు వస్తే వారికి ఉన్న స్థలాలను రక్షించుకోలేరు, వారి స్థలాల్లో ఇళ్లు కట్టబడుతున్నాయి; నిజాం పాపర్స్ కాని – వందల ఎకరాలలో ఇళ్లు కట్టిన సంగతి మీ అందరికి తెలుసు; కాబట్టి ఇందులో రిట్ అప్పీల్స్ అని కాకుండా ఖచ్చితముగా ప్రభుత్వ దురద్దేశం కనపడుతోంది; ఈ సోసైటీకి మీరు సహాయం చేయాలనే ఉద్దేశం ఉంది; అందులో ఎవరెవరు ఉన్నారు, మీరు ఆ సోసైటీ సభ్యుల పేర్లు పెట్టండి; 1982 నుంచి లేనటువంటి సోసైటీ సభ్యులను మీరు కొత్తగా కోఆప్ట్ చేసుకున్నారు; కొత్తగా కోఆప్ట్ అయిన వారిలో ముఖ్యమంత్రిగారికి సంబంధించిన వారు ఉన్నారు; వారికి అనుకూలమైన వాతావరణం మీరు ఏర్పరిచారు రెవెన్యూ అఫీషియల్స్‌కి వ్యతిరేకంగా; కాబట్టి ఇవన్నీ కూడా సభాముఖంగా రికార్డులోకి రావాలి; సభ ముందు ఈ రికార్డులు అన్ని ఉంచండి; మీరు ఇప్పుడు ఏది తీసుకున్నారు; ఇప్పుడు కాకపోవచ్చు, ఈ శాసనసభ కార్యక్రమాలు ముగిసేలోపల ఈ కార్యక్రమం చేసుకోకపోవచ్చు; కాని అధ్యక్షా, ఔట్‌రేజ్ అన్ మోడెస్ట్ మీదనే ఒక చట్టం – ఒక చట్టాన్ని, రెండు సార్లు బిల్స్ పెట్టాము; ఔట్‌రేజ్ ఆన్ మోడెస్టీ ఆఫ్ ది ఉమెన్ మీద

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:– హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

దానికి పనిష్‌మెంటుకు సంబంధించి చాలా పకడ్‌బందీగా ఆలోచించాము. ఇక్కడ ప్రభుత్వం యొక్క ఉద్దేశం దురుద్దేశం చాలా స్పష్టముగా కనపడుతోంది. మీరు ఈ భూమిని ఎన్‌క్రోచ్ చేసి శాసనసభ కార్యక్రమాల తరువాత కూడా ఇది మళ్ళా అన్యాక్రాంతము అయ్యే ప్రమాదం ఉంది. ఈ రిట్ అప్పీల్స్ గురించి, రిట్ పిటిషన్స్ మీరు బాధపడకుండా ఇవన్నీ ఈ మొత్తం కారణాల మీద ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చే ఆలోచన మీరు చేయండి. చేస్తానే క్యూర్, ప్రాథమిక రక్షణ జరుగుతుంది. కాబట్టి, లీగల్‌గా ఎస్టాబ్లిష్ చేసినటువంటి ఇల్లీగల్ రికార్డ్‌ని ద్వారా ఈనాడు ప్రభుత్వ భూమిని – ఈ ప్రభుత్వానికి సంబంధించినటువంటి రికార్డ్‌ని మీరు సభ ముందు పెట్టండి. ఎవరెవరైతే బాధ్యులు ఉన్నారో ఖచ్చితముగా రెవెన్యూ మంత్రికాని, మంత్రులు ఎవరికి సంబంధం ఉన్నా మీరు ఆశ్రితపక్షపాతం, అధికార దుర్వినియోగం ఇందులో రెండు చాలా స్పష్టముగా కనపడుతున్నాయి కాబట్టి దీనికి బాధ్యత వహించవలసిన అవసరం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి: – ఆ సమయం 4.30 కి. ప్రశ్నోత్తరాలు ఉన్నాయి. ఆ తరువాత ఈ విషయం చర్చకు తీసుకోవచ్చు.

మంత్రి (శ్రీ కె. ఆనందరావు): – ఈ విషయం మీద నేను ఇప్పటికే సమాధానం చెప్పాను. ఇంకా ఏమీ లేదు.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి: – ఈ విషయం మీద ఇంకా ఏమీ లేదు అని మీరు అంటున్నారు.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

(శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులైన రెవెన్యూ మంత్రిగారు ఇచ్చిన వివరాలను అధారంచేసుకొని నేను మాట్లాడుతున్నాను. సర్వే నెంబరు 403, ఇందులో 19 క్లెయిమ్స్ వచ్చాయి. 19 క్లెయిమ్స్ వస్తే 23-6-1993 నాడు 16 క్లెయిమ్స్ రద్దుచేయబడ్డాయి. జీ.ఓ.నెం. 942లో ఉత్తర్వులు జారీచేశారు. గవర్నమెంట్ అధీనంలోకి తేసుకొన్నది, ఇది సర్వే నెం. 403. మధ్యలో మీర్ అక్బర్ అలీఖాన్ వచ్చారు. అది కూడా గవర్నమెంట్ ల్యాండే, ఆసర్వే నెంబరు 129/34/1. ఆయన రఘునాథరావుకు విక్రయించారు. ఆయన గోదావరి హౌస్ బిల్డింగ్ సొసైటీని ఏర్పాటుచేశారు. అయితే డిఫ్యూటీ కలక్టరు ఆ క్లెయిముకూడా చెల్లదని కొట్టివేశారు. రఘునాథరావు పోయి హైకోర్టులో రిట్ వేశారు. అది పెండింగులో ఉంది. నేను చెప్పేదానిగురించి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే మెడికల్ ప్రాజెక్టు కొరకు ఎన్‌రిచ్ వారికి సర్వే నెంబర్ 403లో 30 ఎకరాలు ఇచ్చారు. దానిని ధృవీకరిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఇక్కడ మీరు ఆలోచించవలసింది ఏమిటంటే సర్వే నెంబరు 403లో 1983 లో పేరు కొట్టివేశారు. అది అయిపోయింది, ఆ సర్వే నెంబరు పోయింది. గతంలో సర్వే నెంబర్ 403 లో క్లెయిమ్‌ను కొట్టివేశారు, కాని అందులోనే ఎన్‌రిచ్‌కు మీరు 30 ఎకరాలు ఇచ్చారు. దీనివల్ల మీయొక్క నిజాయితీ బయటకు వచ్చింది కదా? వీరికి అసలు ఏ కారణాలవల్ల ఇచ్చారు, అట్లా ఇవ్వడానికి వీలులేదు మీరు గతంలోనే జీ.ఓ. ఇచ్చారు, అలాంటప్పుడు మధ్యలో మీరు ఇవ్వవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇందులో మీరు ఇన్‌వాల్వ్ వున్నారు. మీ వివరణ ప్రకారం స్పష్టంగా తెలుస్తున్నది. తప్పించుకోవడానికి 12.40 వీలులేదు. అప్పుడు మేము అసెంబ్లీలో జీరో అవర్‌లో రేజ్ చేశామో అప్పుడు మీరు అప్పీలు మ.
చేయడానికి హైకోర్టుకు పోతారని రెవెన్యూ మినిష్టరుగారు వేరే మార్గము అనుసరించారు. గానీ, నేను అడుగుతున్నాను - 403 మీరు యి మధ్యలో ఎన్‌రిచ్ దానికి యిచ్చినదానిపై అప్పీలు వెళతారా? లేక మీరు ఏదాని మీ పోతారు స్పష్టంగా చెప్పాలి. కాబట్టి, మీర్ అక్బర అలిఖాన్ విక్రయించింది కూడా గవర్నమెంటు లాండే, మీరు 403 లో యిచ్చింది కూడా గవర్నమెంటు లాండే. కాబట్టి, గవర్నమెంటు లాండు మీరు యిచ్చింది ఎన్‌రిచ్ పేరుతో మీరు ఎంత యిచ్చారు? యీమధ్యలో కాగితాలు సృష్టించి ఎన్‌రిచ్‌కు యిచ్చినట్లు - 30 ఎకరాలు యిచ్చినట్లు స్పష్టంగా తేలింది. దీనిలో మీ దురద్దేశ్యం బయటకు వచ్చింది. దీన్ని దాచడానికి వీలు లేదు. రెవెన్యూ మంత్రిగారికి గాని, చీఫ్ మినిష్టరుకుగాని నిజాయితీ వుంటే, చీఫ్ మినిష్టరు అని ఎందుకు అన్నాను అంటే, ఆయన కుమారుడు ఇన్‌వాల్వ్ వున్నాడు అని కొన్ని వదంతులు వాచ్చాయి. అందుకేమీకు నిజాయితీ, చిత్తశుద్ధివుంటే, యీ ప్రభుత్వ లాండును తిరిగి రాబట్టడానికి, ఎన్‌రిచ్ నుంచి తిరిగి రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. రఘునాథ్ నుంచి కూడా రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. నీతి, నిజాయితీ వుంటే, హౌసు కమిటీ వేయండి? పూర్తిగా విచారణ చేయాలి. హౌసు కమిటీ ఆదేశాలు ప్రకారం మీరు హైకోర్టుకు అప్పీలుకు పోతే బాగుంటుంది. కాబట్టి, రెవెన్యూ మంత్రిగారు ఆలోచించాలి? మీకు సంబంధం లేకపోతే, చీఫ్ మినిష్టరుగారి కొడుకుకు సంబంధం లేకపోతే, నిజాయితీ వుంటే, ఫైల్సు మీ ముందు పెట్టండి? హౌసు కమిటీ

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:– హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

వేయండి? విచారణ చేసినతరువాత దీంట్లో ఎవరు ఎవరు ఇన్‌వాల్వ్ అయ్యారో, 403లో గతంలో రిజెక్ట్ చేసిన దాన్ని మీరు ఏ విధంగా పట్టా యిచ్చారు? అన్ని బయటకు వస్తాయి. దీనికి అంగీకరించాలని కోరుతున్నాను. రెవిన్యూ మంత్రిగారికి చిత్తశుద్ధి వుంటే, వారి నిజాయితీని నిరూపించుకోవడానికి ముందుకు రండి? రెండు కేసులున్నాయి అంటే, మీరు ఏదానికి పోతారు? రఘునాథ్‌పై కూడా ఒక కేసు వున్నది. ఎన్‌రిచ్‌గారిపై కూడా వున్నది. రెండింటి మీద పోతారా ఒక దానిమీద పోతారా? మీరు యిచ్చిన దాని మీద పోతున్నారా. అది కూడా స్పష్టంగా చెప్పాలి? హౌసు కిమిట్ వేస్తే బాగుంటుంది. మీ నీళ్ళాయితీని నిరూపించుకోవాలని ప్రత్యేకంగా మంత్రిగారితో కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, యి 304 నిబంధన క్రింద యిచ్చిన నోటీసు – హైదరాబాదులో షేక్‌పేట గ్రామంలో వున్న సర్వే నెంబరు 403కు సంబంధించిన భూమి అన్యాక్రాంతం అవుతుందనే మాట యి నోటీసు ద్వారా తీసుకురావడం జరిగింది. అధ్యక్షా, ప్రతిపక్షనాయకుడు, గౌరవ సభ్యుడు శ్రీ చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. యిది చాలా ప్రజా ప్రాముఖ్యం గలిగిన విషయమని, అంతేకాకుండా, ప్రభుత్వ అస్తులను కపాడవలసిన బాధ్యత మన పైన వున్నది, ప్రభుత్వము పైన వుందని చెప్పగారు వారు మాట్లాడిన మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. కాని, చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ కొన్ని అసందర్భమైనవి, అసత్యమైన మాటలు మాట్లాడడం కూడా జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అన్ని వాస్తవాలే.....

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మీరు చెప్పింది అంతా విన్నాం. షేక్‌పేట గ్రామం చాలా పెద్దది. అందులో, సర్వేనెంబరు 403 కొన్ని వేల ఎకరాలకు సంబంధించినది. ఆ సర్వే నెంబరు పాత సర్వే నెంబరు తరువాత సర్వే చేసిన తరువాత కొత్త సర్వే నెంబర్లు వాడారు. దీంట్లో ముఖ్యంగా 27.12.82న మూడు రిట్ పిటిషన్లు దాంట్లో ప్రత్యేకంగా ఒక రిట్‌పిటిషన్‌కు సంబంధించి దానిలో 10 ఎకరాల భూమి 304 నోటీసు క్రింద యిచ్చిన విషయం చంద్రబాబునాయుడుగారికి తెలుసు. కాని, చంద్రబాబునాయుడుగారికి 10 ఎకరాల భూమి వారు చెప్పారు, గజానికి 2 వేల వీలువ చేస్తుందని, 10 ఎకరాల భూమికి వారి లెక్క ప్రకారం 10 కోట్లు అవుతుంది. కాని, వారు 240 కోట్ల రూపాయలు వీలువగల భూమి అన్నారు.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు అర్థం చేసుకోవాలని నేను చెప్పేది. నేను 10 ఎకరాలు అని చెప్పలేదు. గజానికి 2 వేలు పోతుందని, మొత్తం ఎకరాలకు కోటి రూపాయలు చేస్తుంది, 10 ఎకరాలు యిస్తే, 240 ఎకరాలు కోర్టులో పెండింగులో వున్నాయి, 240 ఎకరాలు క్లెయిమ్ చేస్తున్నారు. ఆ విధంగా ప్రభుత్వం 240 కోట్లు కోల్పోతుందని నేను చెప్పాను.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ ఎం. కొదండరెడ్డి:– ఏది ఏమైనా అధ్యక్షా, నేను ఒక్కమాట యిు స్పందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రతిపక్షపార్టీ, ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ ఆరోపణ చేసినప్పుడల్లా వాస్తవ విరుద్ధంగా మాట్లాడే అలవాటు వున్నది. గొరంతలు కొండంతలుగా చేసే అలవాటు వారికి వున్నది, నేను ఆ విధంగా, ఆ మాటలు చెప్పుకుండా, వాటి జోలికిపోకుండా, ఒక్కటే మాట నేను మొదలే చెప్పాను. మాకు కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమ్ కాకుండా వున్నది. దాన్ని కాపాడవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అదేవిధంగా రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. యీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది కాబట్టే ఈ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడడానికి ప్రయత్నం చేసిందనే మాట యిక్కడ ఎవ్వరూ చెప్పనవసరం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, వారు లేచి మాట్లాడుతున్నారు చాలా సంతోషం. వారు హుడా ఛైర్మన్‌గా పదవి బాధ్యత స్వీకరించారు. వారు, 403/2లో 240 ఎకరాలు అని చెప్పారు చంద్రబాబునాయుడు. ఇందులో కొంత భాగం హుడాకు యిచ్చింది వుంది. మరు, జడ్జిమెంటులో, కేసులో వున్నదో 10 ఎకరాలు అప్పీలు చేసింది దింతో ఇమిడి వుంది. హుడాకు ఇచ్చిన భూమే. హుడా ఛైర్మన్‌గా మీ బాధ్యత ఏమిటి చెప్పితే – అకెసు కూ దీనికి ఉన్న సంబంధం కూడా అవగాహన చేసుకుని మాట్లాడితే సంతోషిస్తారు.

ఛైర్ పర్సన్:– అది కూడా చెప్పండి కొదండరెడ్డిగారూ.....

శ్రీ ఎం. కొదండరెడ్డి.– శ్రీ కె. విద్యాధరరావుగారు నా బాధ్యతలు గుర్తు చేశారు. నేను మొదట తమతో మనవిచేశాను. ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది కాబట్టి; మా ముఖ్యమంత్రిగారు, కోట్ల విజయభాస్కరరెడ్డిగారు దానిపైన తగిన చర్య తీసుకోవడానికి వారు ఆదేశించిన మాట నేను చెప్పడం భావ్యం కాదు కానీ, ఎట్టాగూ రెవిన్యూ మీసిపల్ గారు చెప్పుతారు కాబట్టి, ఒక్క మాట మనవి చేయదలచుకున్నాను. చంద్రబాబునాయుడుగారు ప్రజా పిలుపుల గురించి ప్రజాసౌకర్యం గురించి నీతి నిజాయితీ గురించి ఎన్నో మాటలు చెప్పారు. నేను యీ సందర్భంగా ఒకటి మనవి చేస్తున్నాను. యీ 10 ఎకరాల భూమిగాని, వారు చెప్పినట్టుగా ఇతర భూములు కానీ కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నదని కూడా నేను వారికి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఇక్కడ, 403 సర్వే నెంబరు భూమి వున్నదో నేను కూడా ప్రస్తావించదలచుకున్నాను. నేను చేసే పాడినీ 12 కాదు; కానీ చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారి పైన ఆరోపణ చేశారు. ముఖ్యమంత్రిగారి కొడుకు పైన ఆరోపణ చేశారు. ఇంకా ఎవరెవరి పైననో ఆరోపణ చేశారు. ఆరోపణలు చేయరని అనుకున్నాను. మే 26, 89 నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నది అధ్యక్షా, యస్.బి.రామారావు ముఖ్యమంత్రి వారు అదే సర్వే సంభరులో అదే షేక్‌పేట్ గ్రామంలో 7.35 ఎకరాల భూమి ఆనాడు వారు నందమూరి భనవ తారక రామారావు క్యాన్సర్ ఫౌండేషన్, పేరుతో ఎలాట్‌మెంట్ చేసుకొని జీ.వో. నం. 484

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

ద్వారా ఆ ఫౌండేషన్‌కు ఆ భూమిని కేటాయించడం జరిగింది. అందులో కొన్ని షరతులు వున్నాయి అధ్యక్షా, ఆ షరతులలో ముఖ్యంగా The lease period shall be renewable and the lease amount shall be Rs, 50,000 per annum. అని అన్నారు, ఎందుకంటే వారే అధికారంలో వున్నారు కాబట్టి, ఆ మొత్తం ల్యాండ్‌కు సంవత్సరానికి లేజ్ రూ. 50 వేలు అని వ్రాసుకున్నారు. అది ఏమీ అయినా కానీయండి అధ్యక్షా, నేను యితరత్రా చెప్పడంలేదు హైదరాబాదులో కానీ, రాష్ట్రంలో కానీ వున్న ఆస్పత్రులను గురించి కానీ లేదా ఆనాడు యిచ్చిన హైకోర్టు తీర్పు గురించి ప్రస్తావించ దలచుకోలేదు. నేతి నిజాయితీ గురించి వచ్చినప్పుడు నేను ఒక విషయం ప్రస్తావించదలచు కున్నాను. చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లుగా యిది కాస్ట్లీ భూమి. ఇక్కడి కంటే అక్కడ వెయ్యి రూపాయలు ఎక్కువ చేస్తుంది భూమి వేల్యూ, తక్కువ చేయదు. ఈ భూమిలో శ్రీమతి బసవతారకం, పెద్దలు ఎక్కడ వున్నారో కానీ – అమె పేరుతో క్యాన్సర్ హాస్పిటల్ కట్టాలను కున్నారు. మంచి వుద్దేశమే. హైదరాబాదులో క్యాన్సర్ హాస్పిటల్ అన్ని వసతులతో లేదు. మంచి నిర్ణయమే. కానీ 1989 నుండి ఈనాటి వరకు ఫౌండేషన్ కూడా వేయలేదు. ఈ జి.వో.లో స్పష్టంగా, భూమిని ఎలాట్ చేసిన తరువాత రెండు సంవత్సరాల్లో భవన నిర్మాణం పూర్తి చేయాలని చెప్పడం జరగింది. అది వారు పెట్టుకున్న షరతే అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

రాష్ట్రంలోని యితర ఆస్పత్రులను గురించి నేను చెప్పడం లేదు. అలా చెప్పాలంటే నాదారం, రామాకృష్ణా స్టూడియో, గండిపేట ఇంకా ఎన్నో వున్నాయి వాటి జోలికి పోదలచుకోలేదు. షేక్‌పేట గురించి ఆరోపణ వచ్చింది కాబట్టి అక్కడి విషయాలే చెబుతున్నాను. వారికి ఫిమ్మెనా చిత్తశుద్ధి వుంటే, నేతి నిజాయితీ వుంటే వారు యిప్పటికైనా ఆయొక్క 7 ఎకరాల 35 కుంటల భూమిని నియమనిబంధనలకు కట్టుబడి ఉపయోగిస్తారా? ఈనాడు వరకు బిల్డింగ్స్‌కు ఫౌండేషన్స్ కూడా వేయలేదు వారిలో దురుద్ధి వున్నది. కాజేయాలనే ఆలోచన వున్నది. ఫౌండేషన్ వేయలేదు కనుక ప్రభుత్వం గుంజుకోకముందే, ప్రభుత్వం లాక్కోకముందే, ఆ జి.వో క్యాన్సిల్ కాకముందే, చిత్తశుద్ధి వుంటే వెంటనే ప్రభుత్వానికి అప్పచెప్పి ప్రజలకు ఉపయోగపడే రకంగా ప్రభుత్వానికి వాపస్ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, కోదండరెడ్డి గారికి బాగా తెలుసు. ఆయన హౌడా ఛెర్మన్‌గా కూడా వున్నారు. మీ ద్వారా వారికి తెలియజేసేది ఏమంటే నందమూరి బసవ తారకరామ క్యాన్సర్ హాస్పటల్ విషయంలో, రామారావుగారికి వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి సంబంధం లేదు. దీనికి ఒక ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో కొందరు అధికారులు, బయట వారు, కొంతమంది లీడింగ్

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

యిండస్ట్రియలీస్టును, అందరూ కలిసి ట్రస్ట్‌గా ఫార్మ్ అయినారు ల్యాండ్ కండిషన్స్ అన్ని చేసిన తరువాత వారికి ఓనర్‌షిప్ చేశారు; కొన్ని బిల్డింగ్స్‌కు ఫౌండేషన్స్ చేశారు; కాంపౌండ్ వాల్ కట్టారు; తరువాత వారిలో వుండే ల్యాండ్ గ్రాబర్స్; ఆ ల్యాండ్‌ను కొట్టేయాలనే ఉద్దేశంతో గుడిసెలు వేయించారు; మీ ముఖ్యమంత్రిగారికి పేరు చెబుతాను; ఆనాడు మ్మెసూరారెడ్డి బ్రదర్ కావాలని ఏంక్రోచ్‌మెంట్స్ పెట్టారు; దాని పైన మీ ముఖ్యమంత్రికి చెప్పాము; అవి కోర్టులో వున్నాయి; మొత్తం ల్యాండ్స్ అన్యాక్రాంతం చేసుకుంటూ వుంటే, వాటిని ఫ్రీ చేసిన తరువాత కట్టాలని అనుకుంటున్నాము; నాచారం కానీ, మరేడ్మెనా కానీ రామారావుగారి కష్టార్జితం. వారి మాదిరిగా ల్యాండ్ గ్రాబింగ్ చేసి ఎక్కడా ల్యాండ్ సంపాదించలేదు;

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

శ్రీ యం; కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను తమరితో ఒక విషయం మనవిచేస్తాను; నేను వారు చేసినట్లు నిరాధారమైన ఆరోపణలు చేయలేదు; జీవో నంబర్ చెబుతూ స్పష్టమైన ఆధారాలతో చెప్పాను; రెండు సంవత్సరాల్లో హౌస్‌బిల్ కట్టాలనేది జి.వో.లో స్పష్టంగావుంది;

శ్రీ యస్; చంద్రబాబునాయుడు:- మీరు ఫ్రీ చేసి యివ్వండి; రేపే కట్టిస్తాము; ల్యాండ్ గ్రాబింగ్ కేసులుకోర్టులో వున్నాయి. ఫ్రీ చేసి యిస్తే రేపే మొదలు పెడతాము; ఇల్లీగల్ ఎంక్రోచ్‌మెంట్స్ విషయంలో ఫోర్జరీ డాక్యుమెంట్స్‌తో కోర్టులో వేశారు; దయచేసి గవర్నమెంట్‌ను కోఆపరేట్ చేయమనండి; మరలా డిమాండ్ చేస్తున్నాము;

శ్రీ యం; కోదండరెడ్డి:- 1989లో వారు ప్రభుత్వంతో వున్నప్పుడు, వారికున్న అధికారంతో ఎలాట్ చేసుకున్నారు, ఇప్పటికి 5 సంవత్సరాలు గడిచిపోయింది; ఈనాటి వరకు భవన నిర్మాణానికి పూనుకోవడం వల్ల అనుమానం కలుగుతోంది; ఇతరుల పైన నిరాధారమైన ఆరోపణలు చేయడం మంచిది కాదు;

స్పీకర్ పర్సన్:- ఫౌండేషన్ వేశామని అంటున్నారు;

శ్రీ యం; కోదండరెడ్డి:- వేస్తే, ప్రభుత్వానికి తెలిసి వుంటే వారు చెబుతారు; నేను యిక్కడ ఇంకొక మాట మనవి చేస్తున్నాను; రోడ్డు నంబర్ 3 నుండి రోడ్ నం. 12 వరకు లింగ్ రోడ్డు అధ్యక్షా, బంజారా హిల్స్‌లో మీరు చూసే వుంటారు; రోడ్డు నం. 3 నుండి రోడ్ నం. 12 కి, వెంకటేశ్వరా కాలనీకి ఆ దారిగుండా పోవలంటే దాదాపు 15 కిలో మీటర్లు మట్టు తిరిగి రావాలి. చేరాన్ పాలెస్ పక్కనుంచి అపోలో హాస్పిటల్, వెంకటేశ్వరా కాలనీకి పోవాలంటే రోడ్డు నం; 12 లోని కాలనీలకు పోవాలంటే ఇదీ లింకు రోడ్డు, చాలా దగ్గర రోడ్డు, ఆనాడు యస్.టి. రామారావు అధికారంలో వున్నప్పుడు, ముఖ్యమంత్రిగా వున్నప్పుడు గండిపేటకు; నాచారానికి, అటిడ్స్‌కు రోడ్డు

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:– ప్లాదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

వేసుకున్నట్లు మేము రోడ్డు వేసుకోలేదు; అటువంటి అక్రమమైన పనులు ఈ ప్రభుత్వం ఎప్పుడూ చేయదు; చేయబోదు ఇది కేవలం ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని చేసిందే తప్ప మరొకటి కాదు; ఏమైనా అపోహలు యిందులో వుంటే అది సరి కాదు; అధ్యక్షా, చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వుంటే నాకు ఒక సామెత జ్ఞాపకం వస్తోంది. ఒక వంద ఎలుకలు తిన్న పిల్లి యాత్రలకు పోయిందట; 'ఇది ఉరుడ్డి సామెత, జీనో చూపె కో ఖానేకె బాద్ బీల్లీ హజ్ గయా' అనేది; నేను తెలుగులో చెప్పాను; ఇది తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా జరిగింది మేము చేసిన ఆరోపణ కాదు.

(అధికార పార్టీ నుండి హర్షధ్వానాలు)

ప్ర.00 ప్లాకోర్టు విషయం చెప్పమనండి; నీతులు మాట్లాడడం ఏమిటి అధ్యక్షా, అందు వల్ల వివరంగా ఒక మాట మనవి చేస్తున్నాను; మా ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు నీతి నిజాయితీ గల మనిషి అని నీతి నిజాయితితో పరిపాలిస్తున్న మాట వాస్తవం కాదా అని ప్రజలు ఇస్తున్నారు, దేశ ప్రజలు ఇస్తున్నారు; కానీ వారి సర్టిఫికేట్ మాకు అవసరం లేదు; మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది; దానిని బట్టి ఏ ఆరోపణలు చేసిన ధైర్యంగా జవాబు చెప్పడానికి మా ప్రభుత్వం తయారుగా ఉంది; కాబట్టి ఈ వాస్తవాలను ఇందులో ముఖ్యంగా నేను చెప్పిన మాటలు అమలు పరచాలి. ఒక వేళ తెలుగుదేశం పార్టీ వారికి చిత్తశుద్ధి ఉంటే – చంద్రబాబునాయుడుగారు సవాలు చేశారు, అధికారంలో ఉన్నారు కదా లాక్కోండి అని; నేను ఆ విధంగా చెప్పాను కాని ప్రభుత్వం అనకముందే చంద్రబాబునాయుడుగారిని వారి మామగారికి ఒక సలహా ఇవ్వమనండి. చిత్తుశుద్ధి ఉండాలంటే మనం 7 ఎకరాల 35 కుంటలు ప్రభుత్వానికి అప్పచెబుదామనే చెప్పమని సభాముఖంగా వారిని కోరుతున్నాను; 304 నిబంధన క్రింద ఇచ్చిన నోటీసు విషయంలో ప్రభుత్వం పూర్తిగా ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్; నేను సభలో లేనప్పుడు నా తమ్ముని మీద ఆరోపణలు చంద్రబాబునాయుడుగారు చేశారు. ఈ ఆరోపణలలో ఏ మాత్రం నిజం లేదు. ఆయనకేమైనా అటువంటి అలవాట్లు – వెంకటగిరి భూములు కబ్జా చేసినట్లు అలవాట్లు ఉన్నాయి కాబట్టి పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపించిన విధంగా ఉంది. ఈ ఆరోపణలు నిరూపించమని చెప్పండి. ప్రక్కనే నాగేశ్వరరావుగారు, వెంకటేశ్వరరావుగారు ఉన్నారు; నా రాజీనామా వ్రాయించి వారికి ఇస్తాను; సాయంత్రంలోగా విచారణ చేసి, అది నిజమైతే దానిని ఆమోదించండి; లేకపోతే చంద్రబాబునాయుడుగారు రాజీనామా ఇస్తారా అని సవాలు విసురుతున్నారు; సాయంత్రమే, పుళ్ళ ఎక్కువ టైం లేదు. సాయంత్రంలోగా వారిద్దరిని విచారించి, ఏ మాత్రం రుజువున్నా యాక్సెప్ట్ చెయ్యమనండి; లేకపోతే ఆయన రాజీనామా పత్రం ఇస్తారేమోనని సవాలు విసురుతున్నాను;

హైదరాబాదు, షేక్‌పెటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.- వేరే వారికి ఇచ్చిన ల్యాండ్‌ను మ్నూరారెడ్డిగారి తమ్ముడు ఎంక్రోచ్ చేసి, వారిని బెదిరించాడని నేను చెప్పిన విషయం ఇప్పుడే కాదు విజయభాస్కరరెడ్డిగారికి ఆ ట్రాన్స్‌ఫర్‌కి సంబంధించిన వ్యక్తి ఎప్పుడో కంప్లయింట్ చేశారు. ఇది వాస్తవం; అది కాని చెయ్యకపోతే నేను ఏది చెయ్యడానికయినా సిద్ధంగా ఉన్నాను. వారు కూడా సిద్ధంగా ఉన్నారా? ఈ రోజు ఎంక్రోచ్‌లో ఉన్నారని చెప్పలేదు.

డా. ఎం.వి. మ్నూరారెడ్డి:- ఆయన ఏ మాటలు చెప్పారో ఆ మాటల మీద నేను నీలబడుతున్నాను, రాజీనామా పత్రం ఆయన వ్రాసి నాగేశ్వరరావుగారికి, వెంకటేశ్వరరావుగారికి ఇవ్వమని చెప్పండి; నేనూ ఇస్తాను; ధైర్యం ఉంటె ఇవ్వమనండి; సాయంత్రం కాదు, రెండు రోజులలో విచారణ చేసి, నిరూపణ చేయ్యమనండి; విజయభాస్కరరెడ్డిగారి టైంలోనే కాదు, వారి రామారావుగారి కాలం నుంచీ, ఇంకా ఎవరి కాలం నుంచయినా సరే; "చంద్రబాబునాయుడూ, ఊరికే చెప్పితప్పించుకోవడం కాదు .

ఛైర్ పర్సన్:- సాయంత్రంలోగా ఏదయినా తేల్చుకోండి;

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మా మీద ఆరోపణలు వచ్చాయి; వాటి మీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేశారు; వేణుగోపాలాచారి లెటర్ మీద వేస్తే వేశారు; పాదాచే మద వేస్తే జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేశారు; గడ్డన్నారం భూముల మీద వేశారు; ఈ గవర్నమెంట్‌లోనే నా మీద కొన్ని ఆరోపణలు వేస్తే రెవెన్యూ ఎంక్వయిరీ వేశారు; నేను క్లియర్‌గా చెప్పాను; వారి చేతిలోనే ఉంది; సి.ఎం.గారిని చెప్పమనండి; ఏ ఎంక్వయిరీ అవసరం లేదు; పేరు కూడా చెబుతున్నాను; కృష్ణంరాజు అను బ్రిస్క్ డైరెక్టర్ - వన్ ఆఫ్ ది మెంబర్, వారి ముఖ్యమంత్రికే కంప్లయింట్ చేసిన మాట వాస్తవమా, కాదా? సి.ఎం.గారు ప్రక్కనే ఉన్నారు; రమ్మని చెప్పమనండి;

డా ఎం.వి మ్నూరారెడ్డి:- రికార్డు చూడమనండి ఆయన మళ్ళీ వెనక్కి పోయే అవసరం లేదు; ఇప్పుడే లెటర్ ఇస్తున్నాను; ఆయననే ఇవ్వమని చెప్పండి; ధైర్యం ఉంటే ఇవ్వమనండి. విచారించమనండి; నాకు కానీ మా తమ్ముడికి కానీ బసవ తారకం బ్రిస్క్‌కు సంబంధం ఉంటే ఏమయినా భూకబ్జా చేస్తే ఆయన స్టేట్‌మెంట్ మీద రికార్డు మాని, విచారించమనండి, నా రాజీనామా పత్రాన్ని నాగేశ్వరరావుగారికి, వెంకటేశ్వరరావుగారికి ఇస్తున్నాను, ఆయననే ఇవ్వమని చెప్పండి; సాయంత్రంలోగా నిరూపణ చెయ్యండి, లేకపోతే, నీకు ధైర్యం ఉంటే రాజీనామా పత్రం ఇయ్యి; * * * వారి మీతప్పకాళ్ల వారికే, వారి నాయకుల చేతికే ఇస్తున్నాను; అయిననూ ఇవ్వమనండి;

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.- మీనిన్ను కాపాడడానికి మీ స్పీకర్ మాస్టర్‌ప్లాన్ కృష్ణంరాజు సి.ఎం కే కంప్లయింట్ చేశారు;

---

* * * Expunged as ordered by the Chair.

రూలు 304 క్రింద సభార్డుష్మికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్;ఎస్;నెం; 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

డా;ఎం;వి; మైసూరారెడ్డి:- ఏనోరుందని వాగడం కాదు;

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- * * నువ్వు మాట్లాడతావా? *** నువ్వా మాట్లాడేది, మర్డర్ చేశావు.

(ఇంటరప్షన్స్)

డా; ఎం;వి; మైసూరారెడ్డి:- * * * శ్రీ రంగనీతులు చెప్పేది; ***

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ ఉంది;;;;;

(ఇంటరప్షన్స్)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలోకి వచ్చారు)

డా;ఎం;వి; మైసూరారెడ్డి:- నేను ఈ విషయంలో ఏ మాత్రం వెనక తీసేది లేదు; ఆయనను రాజీనామా ఇవ్వమని చెప్పండి; ఊరికే కారుకూతలు కూయడం కాదు; నోటి మాటలు మాట్లాడడం కాదు; అంత కంటే ఎక్కువ నేను మాట్లాడగలను; నాకు వచ్చు ఆ భాష; నా థాలెంట్‌ని తీసుకోమనండి;

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మైక్ సర్, మైక్;;;

మిస్టర్ స్పీకర్:- నేను ఎలవ్ చెయ్యను; ఇదేమిటి? ఎప్పటికి ఈ రాజీనామాలు? సబ్జెక్ట్ విడిచిపెట్టి మళ్ళీ ఈ హడావుడికి ఎందుకు వచ్చారు?

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- ఆ ల్యాండ్ గురించి చెప్పారు;

మిస్టర్ స్పీకర్:- ఎ ల్యాండ్ లేదు; నేను ఇవన్ని ఎలవ్ చెయ్యను;

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- ఆ ఎంక్రోచెస్‌కు ఆయన సపోర్ట్ ఉందని చెప్పాము; అవును; నేను చెబుతున్నాను;

మిస్టర్ స్పీకర్:- నేను ఎలవ్ చెయ్యడం లేదు; పర్సనల్ అబ్యూజెస్ కానీ ఇవన్నీ ఎలవ్ చేయ్యడం లేదు;

---

* * * Expunged as ordered by the Chair.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం; 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి:

శ్రీ కె; రాంరెడ్డి:- నేను ముందే మనవి చేశాను; దీనికంతటికీ పూర్తిగా అయనే బాధ్యుడు

(శ్రీ ఎన్; చంద్రబాబునాయుడును ఉద్దేశించి)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను క్లియరీగా చెప్పాను; క్యాన్సర్ హాస్పటల్‌కు ల్యాండ్ ఇచ్చారు;

మిస్టర్ స్పీకర్:- మీరు అనవసరంగా పోతున్నారు; నేనయితే ఏదీ రికార్డుకు పోనివ్వను;

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- దానికి సపోర్ట్ మ్మెసూరారెడ్డిగారు ఉన్నారు;

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషం; ఈ రిజిగ్నేషన్స్ అవే ఫ లెవెల్‌కి వచ్చాయి అన్నది విచారించుకోవాలి; ఏ సబ్జెక్ట్ ఇది? మనందరం ఏ స్థాయికి రావాలి? ఏ స్థాయికి వస్తున్నాము?

శ్రీ కె; రోశయ్య:- ఒక్క పాయింట్ అధ్యక్షా; ఈ 304 మీద చర్చ జరుగుతోంది; ఇందాక అవేశకావేశాలకు రావడం, తమరు జోక్యం చేసుకోవడం, ఇది పద్ధతి కాదని చెప్పడం జరిగింది; నేను రిపీటెడ్‌గా రోజూ చెబుతున్నాను; ఏదయినా సరే పద్ధతిగా నడిపించుకుందాము; 304 పేరుతో ఇప్పటికి గం; 1;04 నిమిషాలయింది; ఇంకా సాగుతోంది; ఎంత సేపు సాగుతుందో తెలీదు; ఏదయినా ఒక పద్ధతిలో సాగితే ఫరవాలేదు; తమరు ఇందాక ఇక్కడ లేరు; మేరీ రవీంద్రనాథ్‌గారు ప్యానెల్ ఛైర్మన్‌గా ప్రొసీడింగ్స్ నడుపుతున్నారు; కోదండరెడ్డిగారు మాట్లాడుతూ ఉన్నప్పుడు చంద్రబాబునాయుడుగారు లేచి డైరెక్ట్‌గా;;;;;

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- లేదు; అక్కడే తొందరపడుతున్నారు;

(ఇంటరప్షన్స్)

రోశయ్యగారు కూడా లేరు; అవాస్తవాలు చెబుతున్నారు; నా పేరు తెచ్చారు; అడిగారు; డిమాండ్ తెచ్చారు; క్యాన్సర్ హాస్పిటల్ భూములు తిరిగి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా అన్నారు;

శ్రీ కె; రోశయ్య:- కోదండరెడ్డిగారు మాట్లాడుతూ బసవ తారకం బ్రిడ్జ్‌కి సంబంధించిన ఆస్తుల గురించి ప్రస్తావించారు; దయచేసి రికార్డు చూడండి;

పొరపాటయితే సరిచేసుకుంటాను. వారి మీద ఆరోపణ చేసినట్లు రికార్డులో లేదు. బసవ తారకం ట్రస్ట్ తీసుకున్నారు. దానిని ఉపయోగించలేదు అని మాట్లాడారు. నేను వాస్తవానికి ఆ దశలో వచ్చాను. చంద్రబాబునాయుడుగారన్నారు. ఎప్పుడో కట్టి ఉండే వారం, ట్రస్ట్ కూడా ఏర్పాటు చేశారు. రామారావుగారికి, వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి సంబంధం లేదు. దానికి కొంత మంది ఫిలాంత్రఫిస్ట్‌లు, ఇండస్ట్రియలిస్ట్‌లు సభ్యులుగా ఉన్నారు. వారితో ట్రస్ట్ వేశారు. అయితే ఆ ల్యాండ్ మెనూరారెడ్డిగారి సోదరుడు కబ్జా చేశారనే మాట అన్నారు. దయచేసి రికార్డు చూడండి. ఆ మాట అన్నప్పుడు మెనూరారెడ్డిగారు అభ్యంతరం పెట్టారు. చంద్రబాబునాయుడుగారు మరొక అడుగు ముందుకు వేసి అది కాదు, చీఫ్ మినిస్టర్‌గారికి ట్రస్టులో గల ఒక మెంబర్ ఫలానా ఆయన కంప్లయింట్ చేశాడు అని విన్నాను అన్నారు. ఎవరు మాట్లాడినా, నేను కానీ, 1·10 మెనూరారెడ్డిగారు కానీ కోదండరెడ్డిగారు కానీ చంద్రబాబునాయుడుగారు కానీ ఒక మ· పద్ధతి లేకపోతే 304 ఏమిటండీ? ఎక్కడికి పోతున్నదో ఏమిటో నాకు అర్థం కావడం లేదు ఒక దానిలోంచి ఇంకో దానిలోకి కథలో కథ, కథలో కథ, వీరిలో వీరు ఎక్కడికి పోతుందో తెలియడంలేదు. అధ్యక్షా, మెనూరారెడ్డి తమ్ముడు అనే మాట దయచేసి మీరు అన్నారా, లేదా? ఇందాక చెప్పలేదు. ఆ ట్రస్టులో మెంబర్ ఒకాయన సి.ఎం. గారికి చెబుతుంటే నేను విన్నాను అనే మాట మీరు చెప్పింది – మొదటిలో చెప్పింది అవునా, కాదా? ప్లీజ్ మీకు మీరే ఆలోచన చేయండి. లేదా నేను అంత ఎక్స్‌ప్లనేషన్ చెప్పాలని అనుకోలేదు అంటే దటీజ్ ఏ డిఫరెంట్ మ్యాటర్. మీరు హౌసులో చెప్పిన మాట ఆ ట్రస్ట్ పాపర్స్ మీద మెనూరారెడ్డిగారి తమ్ముడు మీరు కూడా ల్యాండ్ గ్రాబర్స్ మీ పార్టీ వాళ్లు ఎంక్రోచ్ చేశారని చెప్పారు. ఈ రకమైన ఆరోపణలు చేస్తుంటే Where is the limit for all these things?

Mr. Speaker:- We are all loosing the time. Please hear me. పట్టాలను మనం గౌరవించుకోవాలి.

శ్రీ కె. రోశయ్య:- నేను మళ్లీ మళ్లీ మనవి చేస్తున్నాను. నేను మరొకసారి చంద్రబాబునాయుడికి కోరుతున్నాను. మనం సభను సవ్యంగా నడిపించుకుందాము. సభను సవ్యంగా నడుపుకోవడానికి దోహద పడదాము. మీకు ఏమయినా ఎలిగేషన్సు ఉంటే మెనూరారెడ్డి మీద కానీ, రోశయ్యమీద కానీ ఉంటే మీరు పాపర్‌గా ఒక మోషన్ ఇచ్చి వారికి నోటీసు ఇచ్చి మీకు కావలసిన మీ దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఆరోపణ చేయండి. అలాగే ఇవతల పక్షం కూడా చేస్తారు. కానీ మధ్యంతరంగా లేచి ఏదో అవకాశం వచ్చిందని ఊరికే మాట్లాడడం మొదలు పెడితే సవ్యమయిన పద్ధతి కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్ ఏమి జరిగిందో చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ హియర్ మి నౌ. నేను ఇవన్నీ తీసి వేస్తాను. ఏమీ బాగాలేదు. మే పర్సనల్ అబ్యూజెస్ – ఎన్నిసార్లు ఎక్స్‌పంజ్ చేస్తాను అన్నా అందరికీ అందరూ ఇదే చేసుకుంటున్నారు. దయచేసి పత్రికలలో ఎందుకు రానివ్వ వద్దు అంటే – మనది హుందాతనం పెరగాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నన్ను క్లారిఫై చేయనివ్వండి.

మిస్టర్ స్పీకర్:– ఏమి లాభం 2 1/2 గంటలు.

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మీరు కూడా వినే ఉంటారు; ఆయన అడిగారు; కోదండరెడ్డిగారు 7 1/2 ఎకరాలు రామారావుగారు ఆయన సి;ఎం;గా ఉన్నప్పుడు ఆర్డర్ వేసుకుని ఆ ల్యాండ్ అంతా కూడా కాజేశారని దానిని తిరిగి ఇస్తారా అనే విధంగా అడిగారు; నేను యూజ్ చేయలేదు 2 ఇయర్స్ కండిషన్స్ పెట్టారు;;;

(అంతరాయం)

వినండి; వినండి; 2 ఇయర్స్ కండిషన్ పెట్టారు; ఏదయితే ల్యాండ్ యూజ్ చేసుకోకపోతే రెండు సంవత్సరాల తరువాత తిరిగి గవర్నమెంటుకు వచ్చే విధంగా కండిషన్ పెట్టారు; మీరు ఉపయోగించుకోలేదు కాబట్టి తిరిగి ఆ ల్యాండ్ ఛ్యాండోవర్ చేస్తారా అన్నారు, నేను ముఖ్యంగా అయనకు చెప్పాను; మీరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఫైర్మన్; ఆ ల్యాండ్ ఇల్లీగల్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ జరిగాయి; ఆ ట్రస్ట్ మెంబరు అంతా కూడా ప్రయత్నం చేశారు; ఇంతవరకూ ఛ్యాండోవర్ కాలేదు; కాంపౌండ్ వాల్ కట్టారు; బిల్డింగుకు కూడా ఫౌండేషన్ వేశారు; దాని వల్ల పనులు కావడంలేదు;

శ్రీ సిపెచ్; విద్యాసాగరరావు:– 304కి ఏమి సంబంధం సార్?

మిస్టర్ స్పీకర్:– మీరంతా ఉండి ఏమి చేస్తున్నారు? సబ్జెక్టుకి సంబంధం లేదని ఇప్పుడు చెబుతున్నారు;

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:– కాబట్టి నేను చెప్పింది ఏమంటే ఆరోజున మ్మెసూరారెడ్డి తమ్ముడు ఎన్‌క్రోచ్‌మెంట్‌ను సపోర్టు చేశారు; సి;ఎం; గారికి కూడా కంప్లయింట్ చేశారని నేను చెప్పిన మాట అది; సి;ఎం;గారికి కంప్లయింట్ చేశారు; వెరిఫై చేయండి;

మిస్టర్ స్పీకర్:– ఐ డోంట్ ఎలౌ ఆల్ దీజ్ థింగ్స్; మీరిద్దరు చెప్పింది ఎలా చేయను; నేను ఉంటే అబ్యూసెస్ కాని ఒకళ్ల మీద ఒకల్లు మాట్లాడుకున్నది కాని రిజీగ్నేషన్స్ కానే – దయచేసి సభ హుందా తనాన్ని దించకండి; ఇంతకంటె నేను సభ్యులకు ఏమి చెప్పాలి;

శ్రీ సిపెచ్; విద్యాసాగరరావు:– 10 ఎకరాలకు సంబంధించినది ఉంచండి;

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం; 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

మిస్టర్ స్పీకర్:- మీరు అనవసరంగా ఆ సబ్జక్టును మాట్లాడి మీరు సమయం పెంచకండి; మినిస్టర్‌గారి రిప్లయి తరువాత క్లారిఫికేషన్స్ అడిగి తెలుసుకోవాలి కాని 304కు ఇన్ని గంటలు తీసుకుంటూ అన్నిటికి అన్ని అబ్యూజెస్ చేసుకుంటూ దేనికి? లెట్స్ హ్యావ్;;;; లెట్స్ హ్యావ్;

శ్రీ పి; నాగేశ్వరరావు:- నేను మీకు పంపిస్తున్నాను;

మిస్టర్ స్పీకర్:- ఏమిటి మీరు నాకు పంపేది?

శ్రీ పి; నాగేశ్వరరావు:- నాకు హోం మినిస్టరుగారి సెక్యూరిటీ కావాలండి; ఇబ్బంది అండి; గవర్నమెంటు ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్‌కు గురవుతున్నది; వారు నాకు లెటర్ పంపించారు; మ్మెసూరారెడ్డిగారు మీకు అడ్రసు చేస్తూ నా దగ్గర పెట్టమని రిజిస్ట్రేషన్ ఇస్తున్నానని ఛాలెంజ్‌లు చేసుకున్నారు; అది నా దగ్గరఉంది;

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరికి పంపను కాని మీరు అదే చేస్తే వాపసు చేయండి, ఛాలెంజీలు నేను ఒప్పుకునే వాడిని కాదు;

శ్రీ పి; నాగేశ్వరరావు:- హోం మినిస్టరుగారు నాకు సెక్యూరిటీ ఇవ్వాలి; మళ్ళీ ఇది నాకు చాలా ప్రమాదం వస్తుంది; ల్యాండ్‌కే దిక్కు లేకపోతే కాగితాలకు దిక్కేమిటి? అందుకే మీకు పంపిస్తున్నాను;

మిస్టర్ స్పీకర్:- మీరు ల్యాండ్ దానికి ఇటీజ్ నాట్ 304;

శ్రీ పి; నాగేశ్వరరావు:- సర్ మీకు పంపిస్తున్నాను;

Mr. Speaker:- I am not allowing alll those things. Let the Minister reply and then you can ask clarifications.

శ్రీ ఎం; రఘుమారెడ్డి:- అధ్యక్షా, నా పేరు తెచ్చారు; నేను చెప్పేదానికి అవకాశం ఇవ్వండి;

మిస్టర్ స్పీకర్:- రిప్లయి ఇచ్చినంక క్లారిఫికేషన్స్ తీసుకోండి; 2 1/2 గంటలు అయింది; మీకు కొన్ని ప్రొసీజర్స్ తెలిస్తే ఇక మీ ఇష్టం;

శ్రీ ఎం; రఘుమారెడ్డి:- ఒక్క అవకాశం ఇవ్వండి;

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

మిస్టర్ స్పీకర్:- మీకు అవకాశం ఇవ్వనని అనడం లేదు; దయచేసి దాని మీద అవకాశం కోరకండి; నేను ఇవన్నీ తొలగిస్తున్నాను; 403/2కి సంబంధం లేనిది మీరు మాట్లాడుకున్న పర్సనల్ అబ్యూజెస్ అన్నీ తొలగిస్తాను;

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- నా పేరు రికార్డులలోకిపోయింది;

మిస్టర్ స్పీకర్:- రోజూ ఈ మట్లాడుకునేది ఎందుకు? I have not followed till to-day.

డాక్టర్. ఎం.వి. మైసూరారెడ్డి:- వారు చేసిన ఛాలెంజ్‌కు వెనకకుపోయినట్లా? అని అడుగుతున్నాను;

Mr. Speaker:- I am not entertaining any challenges also please.

డాక్టర్. ఎం.వి. మైసూరారెడ్డి:- రోజు రోజూ ఎవరో ఒకరి కుటుంబ సభ్యుల మీద బురద చల్లుతుంటే ఊరుకోవలసిందేనా సర్?

Mr. Speaker:- No challenge is necessaryఛాలెంజెస్ ఏవయినా ఉంటే బయట కాని ఇక్కడ కాదు I am not entertaining any challenges - no challenges please. ఇక వీడిచి పెట్టండి;

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఛాలెంజ్ విడిచిపెట్టినట్లేనా? విడిచిపెట్టమనండి;

మిస్టర్ స్పీకర్:- నేను ఛాలెంజెస్ ఒప్పుకోకపోతే వెనకకు ఎందుకు? ముందుకు ఎందుకు? నేను ఉన్నచోట ఉన్నాను;

శ్రీ కె. రోశయ్య:- సర్ తమ అనుమతితో;;;;

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- రోశయ్యగారు ప్లీడ్ వారు నాకు ఒక్క అవకాశం ఇచ్చారు; క్లారిఫికేషన్ అయినా తరువాత మాట్లాడండి; నాకు ఒక్క అవకాశం ఇవ్వండి; తరువాత మీరు చెప్పండి; నా పేరు వచ్చింది కాబట్టి నేను వాస్తవం చెబుతాను;

మిస్టర్ స్పీకర్:- మీరు లేస్తే 50 మంది లేస్తారు; మీకు క్లోజ్ చేద్దామని లేదు; ఇలా అయితే అడ్జర్న్ చేసి పోతాను;

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్;ఎస్;నెం; 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

శ్రీ ఎం; రఘుమారెడ్డి:- మీరు వాస్తవం వినరు; మీరు వాస్తవం చెప్పడానికి ప్రయత్నం చేయరు; పేర్లు వచ్చినా చెప్పే అవకాశం లేదు; నా తరువాత వచ్చిన పేర్లు వారందరికీ అవకాశం ఇచ్చారు; నా పేరు రికార్డులోకి పోయింది; కనీసం అదయినా చెప్పనివ్వండి; నేను అంతకంటే ఎక్కువ డీటెయిల్స్‌లోకిపోను; మీరు వినదేమిటి?

మిస్టర్ స్పీకర్:- సమయం లేదు; Even if he does not reply also I am not responsible. 1;30 కి క్లోజ్ చేస్తాను;

శ్రీ ఎం; రఘుమారెడ్డి:- మూడు నిముషాలలో కంప్లీట్ చేస్తాను; ఎవరినీ అనవసరంగా చెప్పాను. ఎక్కువ టైం తీసుకోను; వాస్తవ పరిస్థితి చెబుతాను;

శ్రీ కె; రోశయ్య:- అధ్యక్షా, నేను తమరి అనుమతితో Under rule 289 of the Rules of procedure of A.P. Legislative Assembly, నేను ఇక్కడ జరుగుతున్న చర్చను క్లోజ్ చేసి నెక్స్ట్ ఐటెంకు హోమ్మంత్రిని చెప్పి మోషన్ మూవ్ చేస్తున్నాను; అధ్యక్షా, ఎందుకంటే 304 అన్నది ఇటీజ్ యన్ ఎస్టాబ్లిష్ కన్వెన్షనల్ రూల్స్; ఆ రూల్స్ ప్రకారం 15 నిముషాలి కావాలి; లేదూ అరగంట, గంట దానికి హద్దు లేకుండా పోతోంది; So, I am interested in the conduct of the business as per the Agenda. Now, I am moving a Motion under 289.

Mr. Speaker:- let us close with Mr. Raghuma Reddy's mentioning, so that he may reply. నేను అనేది రఘుమారెడ్డిగారు చెప్పిన తరువాత వారు సమాధానం చెబితే క్లోజ్ అవుతుంది;

శ్రీ కె; రోశయ్య:- మీరు ఆదేశం ఇస్తే నేను అంగీకరిస్తాను; కానీ లేకపోతే లిమిట్‌లెస్‌గా 304 పేరుతో రెండవ బిజినెస్ లేకుండా కండక్ట్ కావడానికి వీలు లేదు;

మిస్టర్ స్పీకర్:- ప్రజలు కూడా చూస్తున్నారు; ఎస్; దీనిని ఇప్పటికే క్లోజ్ చేయాలని కాని; I am not allowing anybody except Mr. Raghuma Reddy and then, the Reply.

శ్రీ ఎం; రఘుమారెడ్డి:- అధ్యక్షా, మీర్ అక్బర్ అలీ ఖాన్ ఎవరియితే ఉన్నారో అతను రఘునాథ్‌కు ఇల్లీగల్‌గా అమ్మాడని గవర్నమెంటు మెమో; ఈ ల్యాండ్‌ను ముటేట్ చేయమని కలక్టరుకు ఆల్‌రెడీ ఇవ్వడం వల్ల పబ్లిక్‌కు మోసం జరుగుతోంది; ఎందుకంటే రిట్ పిటిషన్ నెం; 9414/82, తేదీ 31-8-90ను ఆధారం చేసుకుని గవర్నమెంటు కలక్టరుకు దీనిని మ్యుటేషన్ చేయమని ఏదయితే ఆర్డర్ ఇచ్చారో ఈ ఆర్డర్‌ను, ఈ

అలేడ్ పరేషీ ఏదయితే ఇక్బాల్ దగ్గర కొన్నారో రఘునాథ్ అని చెప్పి – రెండు కాలీలను పెట్టి ఈ సొసైటీ వాళ్లు కొంత మంది పెద్దలు ప్రజలను మోసం చేశారని, చంద్రబాబునాయుడు నా పేరు చెప్పారు కాబట్టి ఆ విషయం క్లారిఫై చేస్తాను; ఎందుకంటే రెండు ఆర్డర్లు పెట్టి సొసైటీ వాళ్లు మాకు మ్యుటేషన్ వచ్చింది గవర్నమెంటు ఆర్డరు వచ్చింది ఇవన్నీ వచ్చాయి కాబట్టి అవన్నీ ప్లాట్స్ చేసి, రోడ్లు వేసి, కరెంటు పెట్టి ప్రజలకు మోసం చేస్తున్నారు; ఈ మోసం చేస్తున్న సందర్భంగా ఒక వ్యక్తి అడ్వకేట్ నా దగ్గరకు వచ్చి ఈ ప్లాట్స్ కొనాలా వద్దా అని అడిగాడు, ఆ బ్రోకర్ నా దగ్గరకు వచ్చి ఇది కొనాలా వద్దా అనే సందర్భంలో నేను కలక్టరుగారిని అడిగాను; ఈ ల్యాండ్ కొనవచ్చా; కొనకూడదా అని అడిగినప్పుడు కలక్టరుగారు అది మేము రిగ్రెట్ చేసున్నాము దీని మ్యుటేషన్ తప్పు, గవర్నమెంటు ఆర్డరు తప్పు కాబట్టి ఈ ల్యాండ్‌ను కొనవద్దని సలహా ఇచ్చారు, నేను మా ఫ్రెండ్‌కి చెప్పాను; అయ్యా ఈ ల్యాండ్ మంచిది కాదు; దీనిలో కుంభకోణాలున్నాయని కొనవద్దన్న విషయం చెప్పాను; దీని అభిప్రాయం ఏమంటే నేను చెబుతున్నాను; ఒక్కొక్క ప్లాటు లక్ష రూపాయలకు సొసైటీ వాళ్లు;;;;;

మిస్టర్ స్పీకర్:- మీకు లిమిట్ లేదు; టైం లేదు; ఏదయినా ఒక మాటలో క్లోజ్ ఉంటుంది;

శ్రీ యం; రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఇదే సర్వే నంబర్‌లో 10 ఎకరాలు ప్లాట్స్ 1·20
చేసి అమ్ముతున్నారు; అమాయక ప్రజల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు మ·
అమాయక ప్రజలు మోసపోతున్నారు; ఇప్పటికైనా, ప్రభుత్వానికి కేసు వచ్చే లోపల, కొత్త వారి దగ్గర అడ్వాన్సులు కలెక్టు చేయకుండా నోటిఫికేషన్ యిస్తే మామూలు ప్రజలకు న్యాయం జరుగుతుంది; 11-3-94 నాడు నోటిఫికేషన్ యిచ్చారు; మరలా ఎంక్వయిర్ చేయండి; మరలా కోర్టుకు వెళ్లండి··; మరలా రీఫ్లెట్ చేయండని యిప్పుడు అడుగుతున్నారు; మరలా దోంగలు దోచుకున్న తరువాత, అమాయక ప్రజల దగ్గర వసూలు చేసిన తరువాత ఇప్పుడు యిస్తే ఏమి లాభం? ప్రజల దగ్గర తీసుకున్న మొత్తం డబ్బు వాపసు యిప్పించడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి; ఇందులో మోసం వుంది; కోంతమంది పెద్ద వారి హ్యాండ్ వుంది? ఈ సొసైటీ మోసపూరితంగా, ప్రజలను మోసం చేస్తోంది; వారికి న్యాయం జరగాలి; దీని వెనుక ఎవర్నైతే పెద్ద మనుషులు వున్నారో, వారు బయటకు రావాలంటే అందరూ కోరినట్లుగా సిట్టింగ్ జడ్జితో న్యాయం విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నాను; అప్పుడు వాస్తవం బయటకు వస్తుంది; ఇది 10 ఎకరాలతో కాదు; 240 ఎకరాలు ఈ విధంగా అక్కడ అమ్ముతున్నారు; అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు; వాస్తవాలను బయట పెట్టడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను; న్యాయ విచారణకు ఆదేశించండి;

శ్రీ కె; రాంరెడ్డి:- అధ్యక్షా, 304 మీద చాలా మంది సభ్యులు మాట్లాడారు; అయితే వారంటున్నట్లు కుంభకోణం ఏమీ యిందులో లేదు; కానీ రీగాలిటీస్ విషయంలో

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం; 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

కొంత చెప్పవలసింది వుంది; ఎవరో ఏదో చేశారంటూ సభ్యులు చెప్పారు; అందులో పూర్తిగా నిజంలేదు, సత్యదూరం; ఇప్పుడు రఘుమారెడ్డిగారు కూడా చెప్పారు. షేక్‌పేట విషయంలో కాని, బంజారాహిల్స్ భూముల విషయం కానీ వారికి కూడా బాగా తెలుసు; ఏ పరిస్థితుల్లో గవర్నమెంట్ చాలా గట్టి చర్యలు తీసుకుంటోందో వారికి కూడా తెలుసు; కొన్ని ఈవెంట్స్ సభ ముందు వుంచుతాను; ఈ షేక్‌పేట విలేజ్ లోని సర్వే నం; 403 - ఇది పాత సర్వే నంబర్ తరువాత 129 సబ్ డివిజన్స్ అయినాయి 304కు సంబంధించినంతవరకు ఇది మూడు నోస్మేటీలకు సంబంధించిన విషయం; 28-2-81లో The Government directed the Collector, Hyderabad district to have enquiry about this 32 sarfek has and send a detailed report to the Government for consideration. కాష్ ఆఫ్ యాక్షన్ స్టార్ట్ అయింది అప్పటి నుండే అధ్యక్షా, 2-9-1981 నాడు డెక్కన్ క్రానికల్‌లో ఒక నోటిఫికేషన్ యివ్వడం జరిగింది; ఎవరయినా షర్పీకాన్‌కు సంబంధించిన ఎన్మెనీస్ వుంటే, డాక్యుమెంట్స్ ప్రొడ్యూస్ చేసి బుజువు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది. 27-8-1981 ఎ.పి. ఎక్స్ట్రా ఆర్డినరీ గజెట్ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది 19-3-82లో Government ordered allotment of 30 acres in survey No. 346/1 in Shaikpet Village (Gonconda, Tq.) to Anrich., ఆ తరువాత 19-3-1982లో ఎన్‌రిఛ్‌కు ఎప్పుడేతే ఎలాట్‌మెంట్ జరిగిందో, అప్పుడు వెంటనే అక్కడున్న సొస్మేటీస్ వారు, క్లెయిమ్ చేస్తున్నవారు, కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం జరిగింది; 15-12-82 నాడు The Hyderabad Collector orders in his file No. 4-3049/82 rejecting the 16 Sarfekhas cases .... 17-12-1982 (assignees) తరువాత 30 ఎకరాలు, ఎక్కడయితే పోర్షన్ వుందో, అది పంచనామా చేసి ఎన్‌రిఛ్ వారికి హ్యాండ్ ఓవర్ చేయడం జరిగింది; అప్పుడు ప్రైవేటు పార్టీస్ వారు; filed writ petitions and obtained Stay as detailed. ఇ డిటెయిల్స్ యిచ్చాను అధ్యక్షా; అయితే 10-6-82 నుంచి 5-4-83 వరకు; After enquiry Reports were sent to the Government against 16 cases in 15 references - 23-6-1983. Government orders were issued in G.O.Ms.No. 942/Rev. Department, accepting the recommendation of the Collector, Hyderabad District that the question of title of 16 alleged Sarfekhas assignees societies of the lands in Banjara Hills area in Hyderabad district, does not arise. The Government asked the Collector to take action as per rules and resume the lands. That is the order on 23-6-83. On 31-8-83... తరువాత మూడు సొస్మేటీస్ ఏవయితే వున్నాయో అవి కోర్టుకు పోయినా తరువాత The three writ petitions were disposed of in favour of the Writ petitioners ఇది యిక్కడ చూడవలసింది. అదే రోజు అడ్వకేట్ జనరల్‌గారి

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం: 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి:

లెటర్ నం: 1012/90/1: తేదీ 31-8-90, ఆయన ఒపీనియన్ ప్రకారం క్విట్ చేయడం జరిగింది: అది చూడవలసివున్నది: 31-8-90 తేదీన జడ్జ్‌మెంట్ డెలివర్ చేయడం జరిగింది: The same day, the Advocate General taking the abstract of the Judgement Appeal అప్పీలు చేయాలని ఆ రోజు అతను ఈ లెటర్ ద్వారా తెలియజేయడం జరిగింది: వెంటనే హైకోర్టు ఏమి చేసిందంటే, టెక్నికల్ డిఫెక్ట్స్ వున్నందువల్ల మరలా ఆయొక్క ఏవైతే మూడు రిట్ పిటిషన్ అప్పీలు ఫైశామో దె సెంట్ బ్యాక్ టుది గవర్నమెంట్ ఎడ్వకేట్ జనరల్ జడ్జ్‌మెంట్ సారాంశం చదివిన తరువాత ఈయన గవర్నమెంట్‌కు రికమెండ్ చేయడం జరిగింది: ఈయొక్క మూడు కేసులలో ఒక కేసు మాత్రం షీలులేదు· We cannot attack that in the case ఇంతకుముందు దానిలో వున్న గ్రౌండ్స్: యిప్పుడు వున్న దానిలో లేవు: అప్పీలు చేయవద్దు: విత్‌డ్రా చేయాలి అని అప్పుడున్న అడ్వకేట్ జనరల్ రికమెండ్ చేయడం జరిగింది: ఎప్పుడయితే డెలివర్ అయిందో: 31-8-1990 on the basis of the abstract of the Judgement only he recommended to appeal on three cases. మూడు కేసుల విషయంలో టెక్నికల్ డిఫెక్ట్స్ వున్నాయని తెలియపరచినప్పుడు, ఎడ్వకేట్ జనరల్ జడ్జ్‌మెంట్ చదివిన తరువాత, గోదావరి సోస్నెటీ ఫైదయితే వుందో అందులో కొన్ని పాయింట్స్ రెయిజ్ చేసి, ఆ పాయింట్స్ ప్రకారం జడ్జ్‌మెంట్ యిచ్చినప్పుడు దాన్ని మనం క్వశ్చన్ చేయలేమని, ఎటాచ్ చేయలేము కనుక ఈ కేసు విత్‌డ్రా చేసుకుందామని అప్పటి ఎడ్వకేట్ జనరల్ రీకమెండ్ చేయడం జరిగింది: దాని పైన లా డిపార్ట్‌మెంట్‌కు రిఫర్ చేసి అక్కడి నుంచి ఒపీనియన్ వచ్చిన తరువాత, అప్పుడు ఆ మూడవ కేసును విత్‌డ్రా చేసుకోవడం జరిగింది: రెండు కేసులలో అప్పీలుకు పోయాము: అప్పీలుకు పోయాక నేను దొరికిన మాట మనవి చేస్తున్నాను: Covernment memo No. 115280/No. /2/ 89/66 was issued directing the Collector, Hyderabad to file in all the cases. తరువాత 7-11-1990: There writ petitions were filed in S.R.Nos. 81892/ 81890 and 81894 of 1990. on 6-1-1991, the Advocate General wrote that the earlier opinion was based on the abstract of the Judgement, After studying the full Judgement felt that appeal... for only two except the 9114/.....let me complete Sir.....

శ్రీ కె: విద్యాధరరావు:- అధ్యక్షా, ఆయన దాటవేస్తున్నారు కనుక చెబుతున్నాను టెక్నికల్ అబ్జెక్షన్ మీద ఎప్పుడయితే 3 రిట్ అపీల్స్ తిరిగి యిచ్చారో, దాన్ని వారు మరలా సరిచేసి రిట్ అప్పీలు చేయకుండా మరలా ఎడ్వకేట్ జనరల్‌కు పంపింది ఎప్పుడు రవీంద్రారెడ్డిగారు మంత్రిగా వుండగా ఎప్పుడు సంతకం పెట్టారు? ముఖ్యమంత్రి మ్యుటేషన్ చేయండని ఎప్పుడు ఆర్డర్ చేశారు? అవి కూడా చెప్పమనండి: అయన చెప్పడం లేదు కాబట్టి చెప్పమన్నాను:

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- వ్యాసరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, జడ్జిమెంట్స్‌తో సహా యిస్తున్నాను అధ్యక్షా; The Advocate General wrote - that the earlier decision was based on the abstract judgement - ఎక్స్‌ట్రాక్ట్‌ను ఆఫ్ ది జడ్జిమెంట్; మొదట ఏదయితే యిచ్చామో దాని ప్రకారం ముందు అప్పీలుకు పోండని అన్నాము; జడ్జిమెంట్ చదివిన తరువాత ఈ కేసులో సరియగు గ్రౌండ్స్ లేవు కాబట్టి అప్పీలును విత్‌డ్రా చేసుకోవాలని గవర్నమెంట్ అనడం జరిగింది; విత్‌డ్రా చేసుకోవడం జరిగింది; The Government orderes in consultation with the Law Department not to procede with the Writ appeal in W.P.No. 9414/- and on 6-1-91, the Advocate General has given a report that oly basing the abstract judgement....the legal opinion, అధ్యక్షా బెంచ్ దట్ బెంచ్, వి.ఆర్.రెడ్డినీ అడ్వకేట్ జనరల్‌గా అపాయింట్ చేయడం జరిగింది; అయితే అప్పుడు ఉన్న ప్రిజంట్ ఏ.జి. ఓపినియన్ అడగండని మళ్ళీ మ. 1.30 సి.ఎం.గారు చెప్పడంతో, మళ్ళీ ఆయన ఒపినీయన్ తీసుకోవడం జరిగింది; ది ఏ.జి.ఆఫీసో పాజ్ గీవన్;;;;;

శ్రీ కె. విద్యాధరరావు:- ఏ.జి. జడ్జిమెంట్ అంతా చదివాక, దాంట్లో గ్రౌండ్స్ లేవని చెప్పారని చెప్పి మంత్రిగారు చెప్పారు, తరువాత 16-6-1991న కొత్త ఏ.జి.కి రెఫర్ చేయడం జరిగిందన్నారు; అంటే వేణుగోపాల్‌రెడ్డిగారు రెండు ఒపినీయన్లు ఇచ్చారనా మీ వాదన;

శ్రీ కె. రామిరెడ్డి:- చెప్పుతున్నాను; వేణుగోపాల్‌రెడ్డి జడ్జిమెంట్ వచ్చిన రోజునే ఆయన ఎక్స్‌ట్రాక్ట్ ఆఫ్ ది జడ్జిమెంట్ చూసిన తరువాత, దానిపైన అప్పీలు చేయాలని అతను వ్యాసాడు; ఎపుడు అప్పీలు చేసింది డెట్స్‌తో సహా చెప్పాను; అప్పీలు చేయమని కలెక్టరుకు కూడ ఆర్డరును ఇవ్వడం జరిగింది; అయితే కొన్ని టెక్నికల్ పొరపాట్లు ఉన్నందున కోర్టు నుండి ఏ.జి.కి రిటర్న్ చేయడం జరిగింది; అప్పుడు ఫుల్ జడ్జిమెంట్ చూసిన తరువాత, ఏ.జి వేణుగోపాల్‌రెడ్డి కూడా ఒపినీయన్ ఇచ్చారు; రెండు కేసులో అప్పీల్ చేయండి, 9414/82 కేసులో మాత్రం గ్రౌండ్స్ లేవు కనుక వీ కాంట్ ; ఎటా కాబట్టి దానిని విత్‌డ్రా చేసుకోమని వారు ఒపినీయన్ ఇవ్వడం జరిగింది; లీగల్ ఒపీనియన్ కొరకు లా డిపార్టుమెంట్‌కు రిఫెర్ చేస్తే లా డిపార్టుమెంట్ కూడా అదే ఒపినీయన్ ఇచ్చింది; దానిని ఆధారంగా చేసుకొని, ఎప్పుడయితే ఫైలు సి.ఎం.గారి దగ్గరకు వచ్చిందో, అప్పుడు సి.ఎం.గారు "ప్రిజంట్ ఏ.జి. ఒపినియన్ తీసుకొమని" చెప్పడంతో 16-6-1991న కొత్త ఏ.జి.ని ఈ విషయంలో ఒపినియన్ ఇవ్వవలసిందిగా అడగడం జరిగింది. అయితే వారు కూడా ఫార్మర్ ఏ.జి. ఇచ్చిన ఒపినియనే ఎండార్స్ చేస్తూ ప్రిజంట్ ఏ.జి కూడా ఓపినియన్ ఇచ్చారు; తరువాతనే 28-12-1991న Government issued the Memo to implement the High Court Order in the case of Godavari Society.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

అధ్యక్షా, ఎప్పుడయితే కలెక్టరుకు వ్యాయడం జరిగిందో, కలెక్టరు రీ-కన్సిడరేషన్ కొరకు గవర్నమెంట్‌కు వ్యాడుడం జరిగింది; ఇక్కడ ఒక్కటే అర్గ్యుమెంట్ ఏమిటంటే, ఒకవేళ ఈ కేసును కనుక విత్‌డ్రా చేసుకోంటే మిగతా రెండు కేసుల మీద కూడా ఎఫక్ట్ అయ్యే అవకాశం ఉంది కాబట్టి రీ-కన్సిడర్ చేయమని చెప్పి లా-డిపార్ట్‌మెంట్‌కు పంపడం జరిగింది. The Law Department and the Advocate General have seen the file It was put up for implementation of the High Court Orders. సేమ్ ఆర్డర్సును ఇంప్లిమెంట్ చేయమని గవర్నమెంట్ 30-8-92న ఆర్డర్సు ఇవ్వడం జరిగింది; తరువాత సి.ఎల్.ఆర్.మళ్లీ 23-10-1992 కొన్ని పాయింట్స్ రెయిజ్ చేస్తూ, గవర్నమెంట్ ఇంప్లిమెంట్ చేయకముందే మళ్లీ ఇంప్లిమెంట్ చేసేందుకు కొన్ని అభ్యంతరాలు వస్తున్నాయి కనుక నాలుగు పాయింట్లు ఫైన మళ్లీ గవర్నమెంట్‌కు వ్యాయడం జరిగింది; వాటి; అన్నింటిని గవర్నమెంట్ ఎగ్జామ్ చేసిన తరువాత 23-10-1992న రెవెన్యూ సెక్రటరీ సంతకం చేయడం జరిగింది లా సెక్రటరీ సైన్ చేయడం జరిగింది; ప్రిన్సిపాల్ సెక్రటరీ 16-2-1993న;;;; ఇందాక విద్యాసాగరరావు చెప్పిన దాని మీద చెప్పుతున్నాను; మళ్లీ రెవెన్యూ మినిస్టరు కూడా సంతకం చేశారు; అందరూ సంతకాలు చేసిన తరువాత సి.ఎం. దగ్గరకు ఫైలు వెళ్లిన తరువాత, వారు, "సి.ఎస్.మే సీ" అని అన్నారు; అయితే నేను ఇక్కడ ఒక మాట మనవి చేస్తున్నాను; సి.ఎం. గురించి చంద్రబాబు చారందరూ చెప్పారు; సి.ఎం.గారికి మా గవర్నమెంట్‌కు చిత్తశుద్ధి లేకపోతే, కలెక్టరుకు ఇచ్చిన ప్రీవియస్ ఆర్డర్సును ఇంప్లిమెంట్ చేయమని చెప్పుతామా? అన్ని విషయాల్లో క్రింది నుండి పైన వరకు ఎండార్స్‌మెంట్ వచ్చిన తరువాతనే సి.ఎం., సి.ఎస్.ను చూడమని డైరక్షను ఇవ్వడం జరిగింది; తరువాత సి.ఎస్. రీ-కన్సిడర్ చేశారు; అందరి ఆఫీసర్సుతో కన్సల్ట్ చేశారు; అప్పుడు ఉత్పన్నం అయింది, సి.ఎస్.గారు సంబంధిత అధికారులతో సమావేశం జరిపి, వారితో సంప్రదించిన తరువాత, 9414/82లో అప్పీలు చేయాలని నిర్ణయం తీసుకొని మా దగ్గరకు రావడం జరిగింది; దీంట్లో గూడుపుఠాణి, దాచి పెట్టవలసిన అవసరం లేదు; ఫైల్‌లో క్లియర్‌గా ఉంది; దీంట్లో ఏదైనా ఇన్‌ఫ్లూయన్స్ చేసినా, మీ మీద ఎవరైనా ప్రెజర్ తీసుకొని వచ్చినా, అది ఆ రఘుమారెడ్డి, లేదా చంద్రబాబునాయుడు తెచ్చిందే అధ్యక్షా, అధ్యక్షా నేను చెప్పుతున్నాను వాళ్లు నాపైన ఒత్తిడి తెచ్చారు, ఈ విషయంలో సంతకాలు చేయవద్దని; దానికి నా దగ్గర "జస్టిఫికేషన్" (రుజువు) ఉన్నది; కాబట్టి ఈ పరిస్థితులను ఆ విధంగా క్రియేట్ చేయకుండా, ఆపోహాలకు దారితీయకుండా చేయమని చెప్పుతున్నాను; ఇందులో వాస్తవం ఉందని గట్టిగా చెప్పుతున్నాను;

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఈ విషయంలో నేను ఎవరిని కలవడం కాని, చెప్పడం కాని జరగలేదు; ఎప్పుడు, ఏ డేట్‌లో నేను కలిసింది చెప్పితే, తక్షణం నేను రిజైన్ చేసి, ఇంటికి పోతాను;

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- వ్యాదరాబాదు, షేక్‌పేటలో ఆర్;ఎస్;నెం; 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి:

శ్రీ కె; రామిరెడ్డి:- అదే చెప్పుతున్నాను; ఏదో ఆలోచన చేసి, ఏవో ఉహాగానాలను ఆధారం చేసుకొని ఒకరిని ఇన్‌వాల్వ్ చేయడం ఎంతవరకు సమంజసం? నేను ఒక బాధ్యతగల వాడిగా, గోదావరి సొస్నెటీని సపోర్టు చేయమని చంద్రబాబునాయుడు చాల ప్రెజర్ తెచ్చాడని చెప్పితే మీరు నమ్ముతారా అధ్యక్షా?

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- నేను ఎప్పుడు ఏ విషయంలో ప్రెజర్ తెచ్చానో చెప్పమనండి అధ్యక్షా;

శ్రీ కె; రామిరెడ్డి:- అధ్యక్షా చంద్రబాబునాయుడుగారి గురించి నా కంటే దేశంలో అందరికీ బాగా తెలుసు. సివిల్ సప్లయిస్ మినిష్టరుగా ఉన్నప్పుడు ఏమన్నాడో తెలుసు; తరువాత 78లో మంత్రి అయిన తరువాత ఏమి చేసింది తెలుసు. యూత్ కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు ఏమి చేసింది తెలుసు; అవి అన్ని పోతే చాలా దూరం పోవలసి వస్తుంది; That is why I don't want to go into all those things. నేను ఒక్కటే చెప్పుతున్నాను In the interest of the plublic and the public and the public property. పబ్లిక్ ప్రాపర్టీని సేఫ్ చేయడంలో మాకు చిత్తశుద్ధి ఉందని మేము నిరూపిస్తున్నాం; ఈ విషయంపైన ఎవరు ఇన్‌ఫ్లూయన్స్ చేసింది లేదు;

(అంతరాయం)

లెట్ మీ కంప్లీట్;; ఫీఫ్ మినిష్టర్‌కు చిత్తశుద్ధి ఉంది కనుక, వారు నీతి నిజాయితీకి మారు పేరు కనుక....

(తెలుగుదేశం పార్టీ గౌ; సభ్యులు "అహా", "ఓహో" అనగా)

అవా, ఓహో ఏమిటి, ఆయన బట్టలు విప్పితే అన్ని మచ్చలే కనిపిస్తాయి, మాకు ఒక మచ్చ కూడా లేదు; అయన రాజకీయ జీవితం ఈ భారతదేశానికంతటికీ తెలుసు; నీ సర్టిఫికేట్ ఎవరికీ అవసరం లేదు అని మనవిచేస్తున్నాను; నేను సవినియంగా మనవి చేస్తున్నాను; ఈ కేసులో ఏదైనా పబ్లిక్ ప్రాపర్టీని సేఫ్ చేయాలనుకొన్నప్పుడు, మనమందరం కలిసి చేద్దాం; ఇందులో ఎవరికి సెకండ్ ఒపీనియన్ ఉండవలసిన అవసరం లేదు; దీంట్లో ఎవరు ఏమి చేసింది లేదు; ఇందాక ఒక మాట మట్లాడారు - మేము జీరో అవర్‌లో రైయిష్ చేసిన తరువాత జీ;వో; ఇస్యూ చేయాలని, అధ్యక్షా మీకు తెలుసు; మీకు కూడా మాపించాం; జనవరి 25వ తేదీన సి;ఎం;గారు ఆర్డరు వేశారు; రామచంద్రారెడ్డిగారిని ఎందుకు వేశారు, ఇంకొకర్ని ఎందుకు వేయలదేని కూడ వారు అడగవచ్చు. ఇందులో ఒక్కటే మా డిపార్టుమెంట్ నుండి క్లియర్‌గా "నోట్" వచ్చింది. దాంట్

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం; 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

ఫిమున్నదంటే, అనంతబాబు లేదా రామచంద్రారెడ్డి పేర్లు ఉన్నాయి; అప్పుడు నేను వ్యాసాను; అనంతబాబు జస్టీ బిభోర్ వెంకటరెడ్డి రిట్నెరు అయ్యాడు, వారి ఒపీనియన్ కూడా కేసుల్లో తీసుకోవడం జరిగింది; కనుక అనంతబాబును పెడితే మళ్లీ అపోహలకు దారి తీస్తుందనే ఉద్దేశ్యంతో, నేను రెస్పాన్సిబిలిటీ తీసుకొని, ఎందుకంటే అనంతబాబు జస్టీ బిభోర్ వెంకటరెడ్డి రిట్నెరు అయ్యాడు, వెంకటరెడ్డి తరువాత వచ్చాడు, వెంకటరెడ్డి వాలంటరీగా;;;;; మెరాల్టీ చూడండి అధ్యక్షా;;;;; వారు అన్నారు, ఈ కేసును నేను ఇంతకు ముందు ఆర్గ్యు చేశాను కనుక నాకు వద్దని, ఇంకా ఎవరిన్నైనా పేయండి అని చెప్పారు; లా డిపార్టుమెంట్ అనంతబాబు పేరు చెప్పితే, అనంతబాబు జస్టీ బిభోర్ వెంకటరెడ్డి రిట్నెరు అయ్యాడు, తరువాత వెంకటరెడ్డి వచ్చాడు; వారి సలహాలు కొన్ని తీసుకోవడం జరిగిందీ; వారు ఉంటే కొన్ని అపోహలకు దారి తీస్తుంది కాబట్టీ నేను రెండు పేర్లు సజెస్టీ చేశాను; నా స్వంత రెస్పాన్సిబిలిటితో, ఎవరి ఇన్‌ఫ్లూయన్స్ వల్లనో లేకపోతే ఎవరో, ఏదో చెప్పితే చేసినది కాదు; ఇందులో స్టాండింగ్ కౌన్సిల్‌ను గాని లేదా రామచంద్రారెడ్డి; ఫీ;జీ;ని పెట్టండి అని చెప్పడం జరిగింది; ఫీ;జీ రామచంద్రారెడ్డి మంచి అనుభం కలవాడు, మంచి చరిత్ర గలవాడు అని చెప్పి వారికి అపాయింట్ చేయడం జరిగింది. అటువంటి వారిని లాండ్ గ్రాబర్ అని చెప్పడం ఇంత కన్న దురదృష్టం ఇంకొకటీ లేదు. ఎవర్నైనా గాని అపోహలు కల్గించే విధంగా;;;;;

(అంతరాయం)

లెట్ మీ టెల్;;;; ఆ విధంగా రామచంద్రారెడ్డిని నిమించడం జరిగింది; అంతేగాని ఇందులో ఎవరు కూడా అపోహలు పడవలసిన అవసరం లేదు; రామచంద్రారెడ్డి మంచి చరిత్ర గలవాడు, మంచి అనుభవం కలవాడు అని అన్నీ విషయాలు తెలుసుకొన్న తరువాతనే జీ;వో; ఇస్యూ చేయడం జరిగింది; ఎందుకు ఆలస్యం జరిగిందంటే, 25వ తేదీన సి;ఎం;గారు ఆర్డరు వేసిన తరువాత, వారు ఒప్పుకొంటారో లేదో తెలుసుకోవలసిన ధర్మం ప్రభుత్వం పైన ఉంది కనుక, రామచంద్రారెడ్డిగారిని అడగడం జరిగింది; అతని కన్సెంట్ తీసుకొని తరువాత వారికి నోస్టెట్‌తో సంబంధం ఉన్నది లేనిది ఎంక్వయిరీ చేసిన తరువాత జీ;వో ఇస్యూ చేయడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను; On 15-9-1993, the C.S. 1·40 desired and note proposing filing of writ appeal.... on మ· 25-1-1994. C.M. ordered filing of writ appeal and decided to appoint Sri C. Ramachandra Reddy as Special Counsel to file the Writ Appeal in W.P.NO. 9414/82 with a petition for condonation of delay also. on 11-3-1994. appointing Sri C. Ramachandra Reddy as Special Counsel G.O.Ms.No. 235, Revenue.... తేదీలతో సహా మేము యిచ్చాం; ఎటువంటి అపోహలకు వీలు లేదని, అవకాశం లేదని మనవి చేస్తున్నాను; వారు మాట్లాడినవి దురదృష్టకరం. ప్రభుత్వం చిత్త

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

శుద్ధితో ప్రభుత్వ భూమిని పోగొట్టుకోకుండా రక్షించాలనే ఉద్దేశంతో వుంది; 1346 ఫసలీలో సబ్ డివిజను జరిగింది; సర్వే నెంబరు 353 నుంచి 403 వరకు ప్రభుత్వ ల్యాండు; సబ్ డివిజన్ పోడి జరిగింది; 403 is a Government land. Sub-division continued in 129/12-2, 129/87 about 400 acres is patta land except 129/19 and 129/85. Balance land continues to be S.No. 403 with an extent of 2965.27 acres. I have clearly told we have gone on appeal. There is no question.

శ్రీ కె; విద్యాధరరావు:- అధ్యక్షా;;;;;

శ్రీ కె; రోశయ్య:- అధ్యక్షా, రోజూ మాస్తున్నాం; సర్దుబాటుగా అబోయిటో మార్జినల్‌గా జరుపుకోవడానికి హద్దు వుంటుంది; మూడు గంటలు చర్చ జరిగేక మరలా 304 క్లారిఫికేషను ఏమిటి? He has given all the reply.

Mr. Speaker:- Just a minute, we have to close now.

శ్రీ కె; విద్యాధరరావు:- 304లో క్లారిఫికేషను లేదంటున్నారు; ఇదెక్కడి సంప్రదాయం? I would like to know from you.304 ఒకసారి చదివి, మీరు ఎనలైజ్ చేస్తే; I will try to learn from you. Let the Hon. Minister go through the conventions and practices also. కన్వెన్షన్ వుందో లేదో నాలుగేళ్ళ తర్వాత మళ్ళీ నన్ను అడిగితే నేను ఏం చెప్పను?

శ్రీ కె; రోశయ్య:- మీరంటున్నారు, 304లో క్లారిఫికేషను వుంటుందని;

శ్రీ కె; విద్యాధరరావు:- క్లారిఫికేషను అడిగితే కంగారుపడితే ఎట్లా? అడగనీయండీ, సమాధానం చెబుతారు; అయిపోతుంది; మీరు తొందరపడతారేం?

Sri K. Rosaiah:- If that is the case, I am moving Rule 289. నేను మోషను మూవ్ చేస్తానంటే మీరే సలహా చెప్పారు, ఆగండి, ఒక్క నిముషంలో ముగిస్తామని; వారంటున్నారు, భయపడుతున్నామని, ఎందుకు భయపడతామండి?

శ్రీ కె; విద్యాధరరావు:- అసుపత్రుల మీద మరి మూడు గంటలు వర్సించాం;;

Mr. Speaker:- Do you want to ask a clarification or can I ask him to move a motion under Rule 289?

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు ఒకటి చెప్పారు; ముందు 6-1-1991న వేణుగోపాలరెడ్డిగారు అడ్వకేటు జనరల్‌గా వుండగా అపీల్ చేయమన్నారు, టెక్నికాలిటీ మీద మూడూ రిటర్న్ చేస్తే మళ్లీ 16-6-1991న చదివి, 2 కేసులు మాత్రమే ఫైలు చేయమన్నారని చెబుతున్నారు; అది వాస్తవం కాదు; వేణుగోపాలరెడ్డిగారు ఒకటే సజెషన్ చెప్పారు; It is a fit case to appeal. All the three cases have to be appealed. Is the Minister prepared to show the file to the leaders to vidicate his stand ? రెండవది, 16-6-91న వి.ఆర్.రెడ్డి గారు కొత్త అడ్వకేట్ జనరల్‌గారు అన్నారు; It is not a fit case to appeal because there are other factors which are involved. Government have taken the stand right from the beginning that this person Mr. Iqbal Ali Khan sold to Mr. Raghunath. It was a fictitious document on which Mr. Raghunath is relying upon. అధ్యక్షా, ఒకటే అడుగుతున్నాను, మాజీ మంత్రి రవీంద్రారెడ్డిగారు, అనాడు ముఖ్యమంత్రిగారు ఫ్ బేసిస్ మీద మీద సంతకం పెట్టి జి.ఓ. చేసి మ్యుటేషను చేయమని ఆర్డరును పాస్ చేసి మళ్లీ జి.ఓ. యిష్యూ చేశాక ఫైలును రీసర్కులేట్ చేయమని రాయడం జరిగింది? అందులోనే వాస్తవాలు బయటకు వస్తాయి. మూడవది, మంత్రిగారు యిప్పుడు చెప్పారు, వెంకటరెడ్డిగారికి ముందు వున్నది అనంతబాబు, అడ్వకేట్ జనరల్, అందుకని వారు వద్దని, రామచంద్రారెడ్డిగారి పేరు సజెస్ట్ చేశామని, నేను దానికి బాధ్యత వహిస్తానని అన్నారు; But, as far as I am concerned, I stand for correction, before Venkat Reddy it was V.R. Reddy and before V.R. Reddy it was Venugopal Reddy and before Venugopal Reddy it was Mr. Anantha Babu. మేము ఈనాడు ఎలిగేషను పెడుతున్నాం; రామచంద్రారెడ్డిగారికి, వెంకటరెడ్డిగారి కుటుంబాలకు రియల్ ఎస్టేట్సులో సంబంధాలున్నాయి; అందువల్ల, It is not right. ఛీఫ్ సెక్రటరీ, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, మీ అధికారులు అనంతబాబుని వెట్టమని సజెస్ట్ చేస్తే;

శ్రీ కె. రామిరెడ్డి:- అనంతబాబుగాని, రామచంద్రారెడ్డిగాని అన్నారు;

శ్రీ కె. విద్యాధరరావు:- అందువల్ల రామచంద్రారెడ్డిగారు కాకుండా వేరే ఎరిన్నైనా వేస్తారా? వేయమని చెబుతున్నాం, డిమాండు చేస్తున్నాం; ఒకసారి జి.ఓ. ఇష్యూ చేశారు; మరోసారి ఎంక్వయిరీ చేయమన్నారు; నేను మంత్రిగా సంతకం పెట్టేక ముఖ్యమంత్రిగారు ఛీఫ్ సెక్రటరీకి రిఫర్ చేశారని, అప్పుడు తిరిగి మేము అపీల్ చేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు; Why this file has taken so many twists? ఇన్ని మెలికలు ఎందుకు తిరిగింది? వాస్తవం బయటకు రావడంకోసం జుడిషియల్ 1.50
ఎంక్వయిరీ చేస్తారా? ఇక్కడ ప్రభుత్వానికి దీంట్లో ఎలాంటి ఆలోచన లేదు; ప్రతిపక్ష మ.

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- వైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

సభ్యుల డెసిషన్ వచ్చిన తరువాత మ్యానివ్యులేట్ చేశారు గానీ You wanted to transfer this property to Godavari Society, though the Collector has taken a firm stand. జిల్లా కలక్టరుగారు, జిల్లా జాయింట్ కలక్టరుగారు అందరూ కూడా ఓ ఫరం స్టాండ్ తీసుకున్నప్పటికీ అది ఎలిమినేట్ చేసి గోదావరి సొసైటీకి ఇవ్వాలనే దురాలోచనతో వేశారు. లేకపోతే ఇన్ని సార్లు ఆలోచించాల్సిన పని లేదు. గవర్నమెంట్ క్లియర్‌గా వుంది రెవెన్యూ ఉద్యోగులు కూడా క్లియర్‌గా వున్నారు. The transaction between Ibkal Ali khan and Raghunath was a forged document స్పష్టంగా ఉంటే ఇవన్నీ చేస్తారా? Does the Hon'ble Minister was prepared for a Judicial Inquiry to clear the doubt?

శ్రీ కె. రోశయ్య:- నో.

శ్రీ కె. విద్యాధరరావు:- అయన నో అంటారేమిటండీ. ఇదెక్కడి గొడవండీ. that means he is guilty of mischief, he is guilty of mischief.

Sri K. Rami Reddy:- Sir, let me answer his questions.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- నేను నో అన్నమాట దానికి కాదు. దానికి జవాబు చెప్పవలసిన అవసరం లేదు. నేను ఒకటి మనవి చేస్తాను. 289 మీద మూవ్ చేశాను. తమరు సలహా చెబితే మెదలకుండా కూర్చున్నాను. 304 క్రింద.....

శ్రీ కె. విద్యాధరరావు:- 304 క్రింద మేము ప్రశ్నలు వేస్తుంటే, మంత్రిగారిని జుడీషియల్ ఎంక్వయిరీకి డిమాండ్ చేస్తుంటే నో నో అని ప్రామ్ప్ట్ చేస్తున్నారు. So, this Government is feeling guilty.

శ్రీ కె. రోశయ్య:- మరల నేను గిల్టీ అని చెప్పవలసి వస్తే, నువ్వు వందసార్లు గిల్టీ నీ పార్టీ గిల్టీ మా గవర్నమెంట్ కాదు. నేను నో అంటున్నది ఈ రకంగా హౌస్ కొనసాగించడానికి వీలులేదని.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు గిల్టీ, మీ పార్టీ గిల్టీ మీరు 10 సార్లు డిసిషన్ తీసుకుంటున్నారు అనేది రుజువు అవుతోంది.

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం; 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

శ్రీ కె; రోశయ్య:- కర్ర కాల్చి వాతలు పెట్టారు కోర్టులో, కర్ర కాల్చి క్రిందనుండి పైదాకా వాతలు పెట్టారు;

(అంతరాయం)

శ్రీ ఎన్; చంద్రబాబునాయుడు:- మీ సి;ఎం;కు వళ్లంతా వాతలు పెట్టారు.

శ్రీ కె; విద్యాధరరావు:- మీ పార్టీ శాసనసభ్యులకు మీ పార్టీ ఎం;పి;లకు అందరికీ వాతలు పెట్టారు; ముఖ్యమంత్రికి వాతలు పెట్టారు;

(తీవ్ర అంతరాయం)

శ్రీ కె; రోశయ్య:- మీపార్టీ నుండి ఎన్నికయిన పార్లమెంట్ సభ్యులందరూ భీకొట్టి బయటకు వెళ్లిపోయారు;

Mr. Speaker:- The matter is over..... . .Just a minute. మీరు చెప్పారు; జుడీషియల్ ఎంక్వయిరీ మీరు వేస్తారా అనేది వాళ్ల ఇష్టం వుంటే వెబుతారు లేకపోతే లేదు; మీరు 289 క్రింద ఇంతసేపు తీసుకుంటారా?

శ్రీ కె రామిరెడ్డి:- ఇది అంత తీవ్రంగా తీసుకోవాల్సిన పనిలేదు; ఆయన నో అన్నారు అని కాదు;; 289లో వారు ఫైదన్నా చెబుతారు;

శ్రీ కె; విద్యాధరరావు:- వేణుగాపాల్‌రెడ్డిగారు;;;;;;

శ్రీ కె; రామిరెడ్డి:- అధ్యక్షా, విద్యాధరరావుగారు రెయిజ్‌చేసిన డౌట్స్‌ను క్లియర్ చేస్తాను; It does not need and judicial inquiry. I want to clear his doubts Sir. ఎప్పుడయితే జడ్జిమెంట్ వచ్చిందో అదేరోజు అపీల్ చేయాలని వేణుగొపాల్‌రెడ్డిగారు ఇనస్ట్రక్షన్ ఇచ్చారు; On the same day, he has suggested to go on appeal...

(Interruptions)

రీట్స్ అపీల్ చేసిన తరువాత, నేను చెప్పేది వినండి; Let me complete it. విద్యాధర రావుగారికి డౌట్స్ వున్నాయి కాబట్టి క్లియర్ చేస్తున్నాను; ఫస్ట్ అపీల్ చేయమని చెప్పింది వాస్తవం; అందులో ఫైల్ చూడాల్సిన అవసరం ఏమీ లేదు; ఫైదయినా నమ్మకం వుండాలి; లేకపోతే ఫైదీ నడవదు;

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్;ఎస్;నెం; 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

శ్రీ కె; విద్యాధరరావు:- మేము నమ్మము అనడంలేదు. మీ డెసిషన్ మీరు మార్చుకున్నారు కాబట్టి అనుమానం వ్యక్తం చేస్తున్నాము; మీ అధికారులు రోజుకొక రకంగా సలహా ఇచ్చారని చెప్పారు కాబట్టి అనుమానం వస్తుంది;

Sri K. Rami Reddy:- Sir, on 7-11-90, three writ appeals were filed in the High Court.

డా; డి;ఎస్; రవీంద్రారెడ్డి:- స్పీకర్ సర్; If I remember correctly, I had seen the file twice. నామీద వెల్ల్ ఎలిగేషన్ చేశారు కాబట్టి హౌస్ కమిటీ వేయండి; ఇది నా పర్సనల్ ప్రెస్టేజ్‌కి సంబంధించింది; మనం తప్పు చేయలేదు; ప్రభుత్వం తప్పు చేయలేదు; వెల్ల్ ఎలిగేషన్స్ చేశారు కాబట్టి To Keep there records straight, let us have a House Committee. Let us have an inquiry.

Sri K. Rami Reddy:- Let me complete Sir. It might to his own opinion. I am rejecting it. Let him express his own opinion. నేను చెప్పేది ఏ ఎంక్వయిరీ అవసరం లేదు; ప్రతి ఒక్కటీ క్షుణ్ణంగా చూశాను; ఇందులో దాచిపెట్టవలసిన అవసరం లేదు; ఇందులో రవీంద్రారెడ్డిగారు కమిట్ కాలేదు. Only they have gone on Law Department's opinion and Advocate General's opinion. Nothing more than this in the entire file. I am clearly telling this to Sri Vidyadhara Rao and other Members.

మిస్టర్ స్పీకర్:- అయన హౌస్ కమిటీకి ఎగ్రీ కావడంలేదు;

శ్రీ కె; రామిరెడ్డి:- 31-8-90న జడ్జిమెంట్ డెలివర్ అయింది; జడ్జిమెంటీ ఇచ్చిన రోజే; The Advocate General has given his opinion on 31-8-90, to go on appeal. Appeal was filed on 7-11-90 in High Court. Three writ appeals were filed in the High Court. ఈ మూడింట్లో కొన్ని టెక్నికల్ డిఫెక్ట్సులు వున్నాయి కనుక రీ ఎగ్జామినేషన్‌కు పంపడం జరిగింది; ఇప్పుడు ఎడ్వకేట్ జనరల్ టోటల్ జడ్జిమెంట్ చదివి On 6-1-1991 the Advocate General wrote that his earlier opinion was based on an extract from the Judgment. After studying fully, he felt that appeal should be made ony in two cases. Sir, the same Advocate General has given the earlier opinion.

అది కాదు సీరియస్‌నెస్; వారు విద్యాధరరావుగారు అనేది Advocate General Sri Venugopal Reddy was only in one opinion. It is not correct. Without seeing the full judgement he has given his opinion to go on appeal. ఎప్పుడయితే బ్యాక్ వచ్చిందో డిఫెక్ట్ వుంటే When he studied the judgment he has given his opinion that in two cases we can fight. As in the case of remaining one case,..... in that case there are no grounded. I will give him the background of the case also Sir. ఎందుకండీ హౌస్ కమిటీ? ఇందులో దాచిపెట్టింది ఏదీ లేదు; ఇది క్లియర్‌గానే ఉంది; నంబియార్ కేసు మీకు తెలుసు; వాళ్లకు తెలీయదు; వెనుకటి సంగతి చెబుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. మేము అపీల్ వేస్తున్నాము; All three cases should be filed. ఇది లీగల్ క్వశ్చన్ కాదు; కలక్టరు రాసిన రిపోర్టు మీద ఒక కేసు విత్‌డ్రా చేసుకొంటే రెండు కేసుల మీద ఎఫెక్ట్ పడుతుంది కాబట్టి అది విత్‌డ్రా చేసుకోకుండా అపీల్‌కు పోవాలని We have gone on appeal. We are fighting. అని మనవి చేస్తున్నాను;

(Interruptions by opposition Members)

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మీరు ఏది మాట్లాడినా; He is not ready to face the House Committee. What is that you do then. He is not ready to face the House Committee or a Judicial Inquiry also. Can you demand like this. What is the democratic procedure left for you. సభ్యులు గవర్నమెంట్ తప్పు చేయలేదు అన్నారు;

శ్రీ ఎ; ధర్మారావు:- Sir, I have got a point of order. 15 నిముషాలు చర్చించాల్సిన విషయాన్ని మూడున్నర గంటలు చర్చించి చివరకు వడ్డగింజలో బియ్యపు గింజ వుందని తేల్చడం జరిగింది అధ్యక్షా;;;; గవర్నమెంట్ ప్రాపర్టీ కాపాడడానికి అపీల్ చేయవలసిన విషయంలో గవర్నమెంట్ తమంత తామే అపీల్ చేశారు సభలో ఈ విషయం రాకముందే జరిగిపోయింది; దానిని గురించి చర్చించడం అంటే సభా సమయం వృధా చేయడానికి సెన్సిమెన్ ఎగ్జాంపుల్ ఇది అధ్యక్షా; The Government themselves have sue-motto filed already writ appeals. Before the matter came up for discussion here, the appeeals were already filed. What is there for discussion here?

Mr. Speaker:- No, I am not allowing We have already given three hours to this issue. 2.00 మ.

రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయం:- హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం. 403/2లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి.

(శ్రీ బి. వెంకటేశ్వరరావు లేచి నిలుచున్నారు)

ఇంకా లాభమేముంది దీంట్లో? మీకు ఒకిరికి ఇస్తే మీగతా వారు ఎట్లా ఊరుకోవాలి?

(అంతరాయం)

మళ్ళీ రాకుండా క్లోజ్ చేద్దామనే భావన నాది Now, this is the last clarification.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నేను తమ ద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, ఇక్కడ 30-8-1990న హైకోర్టు ఇచ్చిన తీర్పు వచ్చిన మళ్ళీ తిరిగి అప్పీల్ చేయడానికి అవకాశం ఉందని చెప్పిన అడ్వకేట్ జనరల్, మరల అదే అడ్వకేటు జనరల్ దీనిని ఒక కేసు మీద మాత్రం చేయడానికి లేదు, రెండు కేసులకు అప్పీలు చేయాలని చెప్పిన ఆయన ఎవరు? ఇంక రెండో విషయం - గోదావరి కోపరేటివ్ హౌజింగ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు ఎవరు అని అడిగితే దానికి సమాధానం చెప్పలేదు; నేను తమకు మనవి చేసేదేమంటే, ఈ ఫైలు ఎప్పుడు కదిలింది? ప్రభుత్వం ఇందులో తన చిత్తశుద్ధిని నిరూపించదలచుకుంటే, మీరు సభ ముందు పెట్టడానికి ఒప్పుకోకపోయినా, ఆ పత్రాలు అన్నిటిని తమ సమక్షంలో ఫ్లోర్ లీడర్స్‌కు చూపించమనండి; ప్రభుత్వం సిటింగ్ హైకోర్టు జడ్జి ద్వారా విచారణకు ఆదేశించాలి; లేకపోతే ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించాలి; దీనికి సమాధానం చెప్పాలి మంత్రిగారు;

Mr. Speaker:- There are only two aspects. One is Judicial Inquiry.... (టెక్నికల్ పాయింట్ వైపు చూస్తూ) జుడిషియల్ ఎంక్వైరీకి రెడిగా ఉన్నారా? హౌస్ కమిటీకి ఒప్పుకుంటారా? అడ్వకేట్ జనరల్ రామచంద్రారెడ్డిని మారుస్తారా? ఈ మూడింటిలో ఏముందో చెబితే.....

(ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ప్రతిపక్ష సభ్యుల వైపు చూస్తూ) నేను విన్న మాటలు కరెక్టా? కాదా?

(తిరిగి అంతరాయం)

రోశయ్యగారు ఎందుకు చెబుతారు? రోశయ్యగారు చెబితే ఎందుకు చెప్పారని అంటున్నారు;

హైదరాబాదు, షేక్‌పేటలో ఆర్.ఎస్.నెం; 403/2
లోని ప్రభుత్వ భూమి బదలాయింపు గురించి;

శ్రీ పి; నాగేశ్వరరావు:- జుడిషియల్ ఎంక్వైరీ అవసరం లేదు; వారు వద్దు అన్నారు, వద్దు; మేము అడిగాము, అవతలి సభ్యులు కూడా అడుగుతున్నారు; ఎక్సైజ్ - రెవిన్యూ మంత్రిగారు కూడా అడుగుతున్నారు At least let them prepare for House Committee. వారికి ఏమీ బాధ లేదు కదా? To clear themselves from this, let them prepare for House Committee. I am requesting through you Sir. అది వారికే మంచిది;

మిస్టర్ స్పీకర్:- నేను మీరు అడిగిన మూడు అడిగితే వద్దు అన్నారు; రోశయ్యగారు అడిగితే జవాబు ఎట్లా అన్నారు; మీరు అడిగిన మూడుక్లియర్ చేసి అడిగాను. There is no other way.

శ్రీ పి; నాగేశ్వరరావు:- నేను రోశయ్యగారికి, రామిరెడ్డిగారికి మనవిచేస్తున్నాను; వారికి దానివల్ల నష్టం లేదు; వారి సభ్యులే అడిగారు, మేమూ అడుగుతున్నాము; హౌజ్ కమిటీ వేయడం ద్వారా;;;;;

మిస్టర్ స్పీకర్:- మీరు ఎవరిని అడుగుతున్నారు? రోశయ్యగారిని అడుగుతున్నారా ఇప్పుడు?

శ్రీ పి; నాగేశ్వరరావు:-ఎవర్నైనా ఫరవాలేదు; Sir, I want a reply from them.

శ్రీ కె; రోశయ్య:- అంతా విన్నాము; వారి సలహాలు కూడా విన్నాం; వారు మా మీద సదభిప్రాయంతోనే ప్రజలలో మా మీద అపోహలు కలుగుతాయి, అవి దూరం చేసుకోమని నాగేశ్వరరావుగారు కూడా చెప్పారు, సంతోషం; మా మీద ప్రజలకు ఎటువంటి అపోహలు కలుగడానికి అస్కారం లేని కేసు; Our hands are very clean. దీంట్లో తప్పు జరిగిందంటూ ఫీమి లేదు; అప్పీల్ చేయడానికి నిర్ణయం తీసుకున్నాము, అప్పీల్ జరుగుతుంది; We will fight out the case. హౌస్ కమిటీ అక్కరలేదు, జుడిషియల్ ఎంక్వైరీ అంత కంటె అక్కరలేదు; ఈ రకమైన అపోహలు అక్కరలేదు; ఇంక ఈ సమావేశాన్ని ముగించమని కోరుతున్నాను;

Mr. Speaker:- All papers are deemed to have been laid.

సభాసమక్షములో ఉంచిన పత్రాలు

1. 7th, 8th, 9th and 10th ANNUAL REPORTS OF ANDHRA PRADESH STATE NON-RESIDENT INDIAN INVESTMENT CORPORATION LIMITED.

Copies of the 7th, 8th, 9th and 10th Annual Reports of Andhra Pradesh State Non-Resident Indian Investments Corporation Limited, for the years 1987-88, 1988-89 1989-90 and 1990-91 respectively, together with Audit Reports and the Comments of Comptroller and Auditor General of India, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

2. ANDHRA PRADESH RECORD OF RIGHTS IN LAND AND PATTADAR PASS BOOKS RULES, 1989.

A copy of the amendments to the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books Rules, 1989, issued in G.O.Ms.No. 36, Rev. (A & R) Department, dt. 15-1-1994, as required under Section 11 (3) of the A.P. Records of Rights in Land and Pattadar Pass Books Act, 1971.

3. ANDHRA PRADESH UNAIDED PRIVATE MEDICAL AND DENTAL COLLEGES (ESTABLISHMENT, MANAGEMENT AND ADMISSION) RULES, 1992.

A copy of the Andhra Pradesh Unaided Private Medical and Dental Colleges (Establishment, Management and Admission) Rules, 1992, issued in G.O.Ms.No. 250, H.M. & F.W. Dept., dt. 22-5-1992, G.O.Ms.No. 263, H.M. & F.W. Dept., dt. 2-6-1992 and G.O.Ms.No 366, H.W. & G.W. Dept., dt. 6-7-1993, as required under Section 99 (3) of A.P. Education Act, 1982.

ప్రకటన:- 17-3-1994న మిగిలి వున్న రూలు 304 విషయముల వాయిదా గురించి;

Mr. Speaker:- The remaining two 304 notices are postponed.

రూలు- 304 క్రింద తీసుకొన్న అంశముపై చర్య కొనసాగింపు;

శ్రీ సివాచ్; విద్యాసాగరరావు:- అధ్యక్షా, నాది ఒక సజెషన్;

మిస్టర్ స్పీకర్:- సజెషన్ అయిపోయింది; Everything is over.

శ్రీ సివాచ్, విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ పరిక్యులర్ వీస్ ఆఫ్ ల్యాండ్ 10 ఎక్కర్లాలకు సంబంధించిన విషయంలో మెజిస్ట్రేట్ జడ్జిమెంట్, సెషన్స్ కోర్టు జడ్జిమెంట్ కానీ, హైకోర్టు జడ్జిమెంట్ కానీ, అవి అన్నీ వచ్చాయి, రిట్ అప్పీల్‌లో పుంది; కొంత ప్రాబ్లమ్ అయితే ఉంది; నేను అంటున్నది ఫీమటంటే మంత్రిగారు ఫీమనుకున్నా కూడా, గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి; ఏమి అంటోంది అంటే, ఈ భూమి ప్రభుత్వానిది అని, ఈభూమి ప్రభుత్వానిది కాదని మెజిస్ట్రేటు గారు సెషన్స్ కోర్టు జడ్జిగారు, హైకోర్టు కూడా తీర్మానం చేశాయి; మరి దీనిని ఓవర్‌రికం కావాలంటే హౌజ్ కమిటీలో చర్చించి, ఆర్డినెన్స్, లేకపోతే

పట్టమో చేయాల్సి ఉంటుంది; ఇన్ని గంటలు చర్చించిన తరువాత దీనికి సొల్యూషన్ లేకుండాపోతే బాగుండదు;

మిస్టర్ స్పీకర్:- ఏమి సోల్యూషన్? మీరు చెప్పిన సోల్యూషన్ రావాలనా? అప్పీలులో ఉంది;

శ్రీ సిపాచ్; విద్యాసాగరరావు:- గవర్నమెంట్ ఫిక్స్ చేయమని కాదు; వాస్తవాలు తెలుస్తాయి; ఇటువంటి కేసులలో మనం పరిష్కార మార్గం కనుక్కోకపోతే, హైదరాబాదులో కొట్లాది రూపాయల భూమిని మనం రక్షించుకోలేము; కాబట్టి ఒక హౌజ్ కమిటీ వేసి విచారణ చేసి;;;;;

మిస్టర్ స్పీకర్:- ఇది ఆల్‌రెడీ కోర్ట్ డౌట్; మేము చేయడం లేదని వారు చెబుతూ ఉంటే మీరు మళ్లీ లేచి అడుగుతూ ఉంటే ఎట్లా?

శ్రీ సిపాచ్; విద్యాసాగరరావు:- కోర్ట్ రోజులు అయిన తరువాత అది ఏదో అయిపోతుంది; డిస్మిస్ అయినా కూడా ఈ భూమి;;;;;;

మిస్టర్ స్పీకర్:- అప్పీలులో ఉంది, మేము న్యాయంగానే చేస్తున్నామని వారు అన్నారు; అంతకంటే ఏమి చెప్పలేరు;

శ్రీ సిపాచ్; విద్యాసాగరరావు:- దోషులతోపాటు అసలు ప్రభుత్వ భూమిని ఏ విధంగా రక్షించుకోవాలి అనే ఆలోచన ఉండాలి కదా? వందల ఎకరాలను రక్షించుకోవాలి;

శ్రీ ఎ; ధర్మారావు:- భూమిని రక్షించుకోవడానికి కదా అప్పీలు వేసింది; అప్పీలులో ఉండగా హౌజ్ కమిటీ వేయవచ్చునా? We have already filed the appeal. The Court has to adjudicate the matter. At this point of time there is no necessity to appoint a House Committee....

శ్రీ సిపాచ్; విద్యాసాగరరావు:- మీ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో మీకు అనుకూలమైంది పెట్టండి;

మిస్టర్ స్పీకర్:- మీ కోరికలు విన్న తరువాత వారు చెప్పిన సమాధానాలు వచ్చాయి; Do not take much time. I cannot help. ఒకటో లేదు, రెండూ లేదు; మీరు అడిగిన దానికి అన్ని చెప్పారు; మనం ఎన్ని గంటలు తీసుకున్నామో విచారించండి; They have already said that they clarified this.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఐదవ సారి అడుగుతున్నాను. నేను మోషన్ మూవ్ చేస్తే రెండు నిమిషాలలో అయిపోతుందని మీరు నాకు సలహా ఇచ్చారు. ఎన్ని గంటలు అవుతుందో మీరే చూడండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఎన్‌రిచ్ వారి పుస్తకం మాకు ఇవాళ ఇచ్చారు. దీని ప్రాపర్‌గా మీరు హాండోవర్ చేయడానికి సిద్ధంగా ఉంటే, మీరు చిత్తశుద్ధి లేకుండా మీరు అప్పీలు చేస్తాము అన్నారు. మీరు చేసే విధానం, మీరు తీసుకున్న నిర్ణయం సరికాదని అంటే మీరు పినకుండా ఈవేళ ఈ పుస్తకం టేబుల్ చేశారు.

Mr. Speaker:- The matter is over how. They can not take it again.

శ్రీ కె. రోశయ్య:- ఇది క్లోజ్ అయ్యేది కాదండి.. అధ్యక్షా, తమకు విజ్ఞప్తి చేస్తున్నాను. No Sir, I want a ruling on my motion. I am again moving 289. I am moving my motion. సర్, ఇది పద్ధతి కాదు. మీరు రెండు నిమిషాలు అని చెప్పిన తరువాత ఎంతసేపు జరిగిందో మీరే చూడండి. I am insisting on my motion. Come on, put to vote. I am moving the motion once again. నేను 289 మూవ్ చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- అయన వెదిరించడంలేదు. 289 అడిగినప్పుడు, మీరు అనవసరంగా టైమ్ తీసుకున్నారు. వన్ అవర్ తీసుకున్నారు. Within a second please. I am going to adjourn the House.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ధర్మారావుగారు ఒకటే చెప్పారు. మేము ఈ ప్రాపర్‌ని కాపాడుతున్నాము కాబట్టి ఎంక్వైరీ అవసరం లేదు అని. ఇందులో క్లియర్‌గా కొంతమంది వ్యక్తులు ఉన్నారు.

Mr. Speaker:- Now, that has not been agreed to by them.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అయనను రూల్ పొజిషన్ చెప్పమనండి. ఎవరైనా దొంగతనం చేస్తారు. ఇమ్మీడియట్‌గా ప్రాపర్టీ పెట్టుకుంటాము. అంటే కేసు ఉండదా? దీంట్లో సి.ఎం.గారు క్లియర్‌గా సి.ఎస్.కు రిఫర్ చేస్తూ 'ప్లీజ్ సీ' అన్నారు. అంటే మేము అనేది ఏమిటంటే,.....

Mr. Speaker:- Now, this has been under appeal.

గ్రూపు 304 క్రింద తీసుకొన్న అంశముపై చర్చ కొనసాగింపు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అసెంబ్లీ ఉంది కాబట్టి ఈ 4 రోజుల తరువాత వారికి హాండ్‌వర్ చేయాలని అనుకున్నారు. మేము అసెంబ్లీలో రెయిజ్ చేశాము కాబట్టి కోర్టుకు అప్పీల్ చేయడానికి సిద్ధపడ్డారు. ఇందులో సి.ఎం. ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టి.

మిస్టర్ స్పీకర్:- వారనేది అది కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రషీంద్రారెడ్డిగారికి ఉన్న ధైర్యం సి.ఎం.గారికి ఎందుకు లేదు? వారందరూ గిల్టీగా భయపడుతున్నారా?

శ్రీ కె. రోశయ్య:- సి.ఎం. మాకు కాదు, రాష్ట్రానికి, మాకు సి.ఎం. ఏమిటి? మీ ప్రైవేటు ప్రాపర్టీలాగా మాకు ఏమి లేదు. C.M. is the C.M. for the entire state.

మిస్టర్ స్పీకర్:- సి.ఎం. మీద అంటే నేను ఒప్పుకోను. అనవసరంగా అబ్యూజెస్ వోవు. I have allready said that. The House is adjourned to meet again at 4-30 P.M., today.

(The House then adjourned to meet again at 4-30 p.m., on the same day.)

సభ తిరిగి సాయంత్రం గం. 4.32 నిమిషాలకు ప్రారంభమయినది. 4.32 సా.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్ష, తమ ద్వారా ప్రభుత్వానికి చిన్న సూచన చేయదలచాను. ఉదయం సమాధానం చెబుతూ క్యాటగిరీ అప్పీల్ చేసుకోమన్నారు. చాలా సంతోషం. ఇప్పుడు ఒక విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఎందుకంటే అప్పుడు సడన్‌గా హౌజ్ అడ్జర్న్ చేయడం వల్ల చెప్పలేకపోయాము. I would like to appeal to the Government. Sir, the Government also expresses it is earnestness to expose and prevent private people from encoraching upon the Government land and want to safeguard the Government land... కాబట్టి రామిరెడ్డిగారు మంచి ఉద్దేశ్యంతో చాలా చక్కగా చెప్పారు. చిత్తశుద్ధితో చేయాలన్నారు

శ్రీ కె. రోశయ్య:- హౌజ్‌లో ఉండమంటే ఉంటాము లేకపోతే వెళతాము.

మిస్టర్ స్పీకర్:– నేనెక్కడన్నాను:

శ్రీ కె: రోశయ్య:– పొద్దున డిస్కషన్ అయింది· 289 మీద మోషన్ వోటింగ్‌కి పెట్టలేదు· మరల ఇప్పుడు మొదలు పెడ్తున్నారు:

(అంతరాయం)

శ్రీ కె: విద్యాధరరావు:– ప్రభుత్వం మంచి పని చేసిందని చెప్పడానికి వీలు లేదా? ఏమిటిది? ఆయనను ఓపిక లేకపోవడం ఏమిటి, అందులోనూ సహనం కావలసిన లెజిస్లేటివ్ ఆఫైర్స్ మినిష్టర్‌కి·

శ్రీ కె: రోశయ్య:– ఎవరిని రిక్వెస్ట్ చేయాలి· 289· పెట్టమని అడిగారు· 2 నిమిషాలని అడిగి··· 1 గంట వరకూ అయ్యింది· ఇప్పుడు సమావేశంలో బిల్లులు పెట్టుకోవడం అని అజెండాలో ఉంది, కానీ అది కూడా···

శ్రీ కె· విద్యాధరరావు:– 289 మోషన్ పెట్టమనండి· You put it to voting.

మిస్టర్ స్పీకర్:– బిల్లు పెట్టమన్నారు· సూచన చెప్పాను అన్నారు, ఏమీ చెప్పలేదు:

శ్రీ కె· రోశయ్య:– ఈయనకు కావలసినప్పుడు ఓటింగ్ కాదు· మేము మూవ్ చేసినప్పుడు వోటింగ్ పెట్టాలి: అనుకొన్న మాట ప్రకారం అప్పీల్ ఫైల్ చేస్తున్నాను·

శ్రీ కె: విద్యాధరరావు:– ఐ యామ్ మేకింగ్ సజెషన్·

శ్రీ కె: రోశయ్య:– మేము వినడానికి తయారుగాలేము· 304 మీద డిస్కషన్ అయిపోయింది: మేము చెప్పవలసింది చెప్పాము· వీరికి ఎలాంటి సందేహాలు లేవు· వి హావ్ డన్ అవర్ బెస్ట్· దానిలో హ్యాష్ ప్యాష్ కానీ ఏమి లేవు అని చెప్పాము· మరల ఈవినింగ్ సెషన్‌లో ఇది కంటిన్యూ చేస్తే ఎలా నాగేశ్వరరావుగారూ మీరే చెప్పండి దయచేసి·

మిస్టర్ స్పీకర్:– కంటిన్యూ లేదు· అప్రిషియేట్ చేస్తున్నామని అయన లేవి మాట్లాడారు·

శ్రీ కె· రోశయ్య:– వారి అప్రిసియేషన్ వద్దు, కండెమ్నేషన్ వద్దు·

శ్రీ కె· విద్యాధరరావు:– వారికి వినడానికి ఓపిక లేకపోయినా ప్రతిపక్షంగా చెప్పవలసిన బాధ్యత మాకు ఉంది· మేము చెప్తాము· ఏమయినాసరే ప్రభుత్వ భూమి కావాలని అన్నారు· ఇక్కడ ఉన్న విషయం ఇది· ఆ ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్‌ని ప్రభుత్వం స్టాండ్ తీసుకుంది· But Sessions Court had taken a different opinion, saying that it is not a forged document, it is genuine document. So, on this you have already delayed appealing. అని అప్పీల్ కూడా ఎలౌ చేశారు, అడ్వర్స్ పొజిషన్ కూడా చెప్పారు· Sir, there is every possibility that depending on the lower court's orders, Government may loss, the land. అప్పీల్ టైమ్ అయిపోయింది, డిలే కూడా కండెమ్ చేయకపోవచ్చు· Sir, through you, I will make an appeal to the Hon'ble Minister for Revenue, if the Hon'ble Minister for Legislative Affairs does not come in the way... నా అప్పీల్ ఏమంటే· You bring in some sort of special legislation to safeguard this property, otherwise... because the Courts have taken a different stand. క్రింద సెషన్స్ కోర్ట్ తీసుకుంది, హైకోర్ట్ తీసుకుంది· అడ్వర్స్ పొజిషన్ అంది· ఇక్బాల్ అలీఖాన్ విదయితే డాక్యుమెంట్ అమ్మాడో, అది ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్‌ని రఘునాథ్ చెప్పినా అది కాదని స్పష్టంగా చెప్పినా కోర్టు అంగీకరించలేదు· కాబట్టి· Are you ready to bring in a Special Legislation to safeguard this property?

Mr. Speaker:– I should not allow anything. The matter is over.

(అంతరాయం)

రోశయ్యగారూ, నేనేమీ పొరపాటు చేయడంలేదు· ఐ యామ్ రెట్·

శ్రీ కె· రోశయ్య:– సమస్కరించి చెబుతున్నాను· ప్రభుత్వానికిగానీ, తమకుగానీ, వారికిగానీ ప్రశ్నే మెంబర్స్‌కి గానీ ఎవరి రెట్ వారికి ఉంటుంది· కొన్ని హక్కులతోబాటు బాధ్యతలు ఉంటాయి····

మిస్టర్ స్పీకర్:– మీకు కోపం వస్తుంది, నేను కోపాన్ని తెప్పించడంలేదు· నేను మూవ్ చేయమన్నాను· నౌ ఐ అస్క్ హిమ్ టు మూవ్·

శ్రీ కె·· రోశయ్య:– మీరు మ్మెక్ ఇచ్చారు, ఇలా ఉంటే మినిస్టర్ ఎలా మట్లాడతారు·

మిస్టర్ స్పీకర్:- బాగా చెప్పారని నేను అప్రిషియేట్ చేస్తూ మాట్లాడతానని అంటేనే ఊరుకున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అప్రిషియేషన్ వద్దు, కండెమ్ చేయడం వద్దూ అన్నారు.

(అంతరాయం)

Mr. Speaker:- Now, I will ask the Minister for Excise and Prohibition to move "The Andhra Pradesh Excise (Second Amendment) Bill, 1994".

Sri G. Venkat Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 1994, be taken into consideration".

Mr. Speaker:- Motion Moved. Now, the Question is:

"That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 1994, be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు ఇద్దరు కల్గిస్తున్నారు. అయన సమాధానం చెప్పకపోతే నేను ఏమీ చేయలేను.

(అంతరాయం)

నేను జీరో అవర్ అనలేదు. ఒక వ్వెపు తప్పుగా అడిగి. Now, discussion on the Bill.

శ్రీ జి. వెంకటరెడ్డి:- అందరికీ తెలిసిన విషయం.

(అంతరాయం)

4.10 సా. శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈవినింగ్ సెషన్‌లో 304 అవసరంలేదు. గవర్నమెంటు బిల్స్ లేకపోతే ప్రధానమైన డిస్కషన్స్ చేయాలని మేమంతా అక్సెప్ట్ చేశాము. వొద్దున అప్రిసియేషన్ చెపుదామనుకొంటే చెప్పడానికి అవకాశం కల్గలేదన్న ఉద్దేశ్యంతో అడిగాము

కానీ మాకు ఇంటర్‌ప్షన్ చేద్దామన్న అభిప్రాయం కాదు. రోశయ్యగారు అపార్థం చేసుకొన్నట్టు ఉన్నారు. అప్రీసియేషన్ చెప్పడానికి కూడా వీలు లేదంటే మేము కొద్ది సేపు వాకౌట్ చేస్తాము. వారు వెళ్లిపోవాల్సిన అవసరం లేదు. అప్రీసియేషన్ వద్దంటే వ్రాతపూర్వకంగా చెపుతాము, మేము చేప్పే మంచి మాటలు వినడానికి సిద్ధంగా లేకపోతే మేము వాకౌట్ చేస్తాము సార్.

(సి.పి.ఐ. పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మా అభిప్రాయాన్ని, రిక్వెస్ట్‌గా వారు చెప్పిన బిల్లును అంగీకరిస్తామని చెప్పినా కానీ, మా రిక్వెస్ట్‌ని వినకుండా మమ్ము వెళ్లిపోమంటే వెళ్లిపోతామవే పరిస్థితి సర్కానది కాదండి, కనీసం మా నిరసన కూడా తెలియజేయడానికి అవకాశం ఇవ్వకపోతే మేము కూడా వాకౌట్ చేయడం తప్ప మరొక పరిస్థితి లేదు.

(సి.పి.ఐ. (ఎం.) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ సివాజీ. విద్యాసాగర్‌రావు:- రోశయ్యగారు 304 అయిపోయింది ఇప్పుడు స్కోప్ లేదు అన్నారు ప్రభుత్వం స్కోప్ లేదన్నప్పుడు మేము ఏమి చేసేది లేదు దానిని మేము విరమించుకొంటున్నాము.

(అంతరాయం)

రోశయ్యగారు ఏమంటున్నారంటే ఇది ప్రభుత్వ భూమి, అలగేషన్స్ అవి వదలేపెట్టండి, ప్రభుత్వ భూమి అన్నప్పుడు పోద్దుట నుంచి రోశయ్యగారు గొంతు పట్టుకుంది, మీరియాల పాలు ఇవ్వాలి, చాలా డిఫెన్డ్ చేశారు. ఇది రేపు హైకోర్టులో ఈ రిట్ అప్పీల్ నిల్వదు, రికార్డ్ ప్రకారంగా వారు ఖచ్చితంగా ఆక్యుపై చేసుకొంటారు, మన శాసనసభలో అల్లరే మనకు మిగిలింది, కాబట్టి ప్రభుత్వ పరంగా ఆ భూమి మీరు కాలాలనుకొన్నప్పుడు ఖచ్చితంగా మీ ఛాంబర్స్‌లో మీటింగ్ పెట్టండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను అందరినీ కూర్చోమని చెపుతున్నాను. దీని పైన 304లో వారు తీసుకొనే డిసిషన్ వారు తీసుకొన్నారు.

(అంతరాయం)

Mr. Speaker:- This is very bad. Now, I will ask the Excise Minister to move the Bill....

(అంతరాయం)

శ్రీ జి. వెంకటరెడ్డి:- సారా నిషేధించవలసినదిగా రాష్ట్రంలోని మహిళలు ఉద్యమం లేవతీసారు...

Mr. Speaker:- Hindrance will not solve any problem. I cannot help.

శ్రీ జి. వెంకటరెడ్డి:- ఆంధ్రప్రదేశ్‌లో ఈ యాక్ట్ అమండ్ చేయలని..

Sri Ch. Vidyasagar Rao:- Sir, this amendment....

(అంతరాయం)

(గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులంతా లేచి నుంచున్నారు)

Mr. Speaker:- I will ask the Legislative Affairs Minister to name them.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మీరు నేమ్ చేయండి, కమాన్స్...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఉదయం 304 సందర్భంగా సమాధానం చెపుతూ మంత్రిగారు ఏమైనా సరే ఈ భూమిని కాపాడాలన్న ఉద్దేశ్యంతో అప్పీల్ చేశాము, మా ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉందని పదే పదే చెప్పారు. ఆయ్యా ఈనాడు సెషన్ కోర్టు, హైకోర్టు కూడా మీ వాదన కాదని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది...By adverse possession it belongs to Mr. Raghunath... నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే కాకుండా ఏడైతే స్టాండ్ తీసుకొన్నారో ఇక్‌బాల్ అలీ ఖాన్ దగ్గర, రఘునాథ్ కొన్నది. It is a forged document. There is no such man existing. The Court has upheld the petitioner's stand, stating that it is not a forged document. అన్నదానికి కూడా you have delayed in appealing. ఈ రోజు మీరు అప్పీల్ చేయడం లేదు. జాప్యం చేశారు, మీరు పిప్‌పుల్‌గా డిలే చేశారు. Now, you want to put up a show that you are pretending to appeal this stand. It does not indicate the stand of the Government and the intentions of the Government.

మేము ఒకటే సూచన చేస్తున్నాము. అయ్యా మీకు చిత్తశుద్ధి ఉంటే సంతోషం. మీరు ప్రభుత్వ భూమిని కాపాడదలచుకొంటే స్పెషల్ లెజిస్లేషన్ తీసుకువద్దాము. చార్మినార్ దగ్గర ప్రాపర్టీస్ కాపాడడానికి స్పెషల్ లెజిస్లేషన్ తీసుకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. కనీసం నామమాత్రంగా అయిన రెవిన్యూ మినిస్టర్ లేచి సభలో ఉంది కూడా సమాధానం చెప్పక పోవడం ఇంత కంటే దురదృష్టం మరొకటి లేదు. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వం తోబాటు ఇప్పటి వరకు నేను ఆరోపణలు చేయలేదు కానీ రెవిన్యూ మంత్రి కూడా కాల్యూడ్ అయినారని చెప్పక తప్పదు. అయితే లెజిస్లేటివ్ ఆఫైర్స్ మంత్రిగారు ఈ చర్చకు అవకాశం లేకుండా కనీసం ఒక మంచి మాట చెప్పే అవకాశం ఈయకుండా...

మిస్టర్ స్పీకర్:- ఎంత చెప్పినా సమయం పాటించరు....

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు అనుమతి ఉంటే ఇవ్వండి, లేకపోతే లేదు, నేను అరవలేను...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- వారు అభ్యంతర పెడితే Are you dictated by the whims and fancies of the Legislative Affairs Minister?

మిస్టర్ స్పీకర్:- అప్రోసియేషన్ చెపుతామని చెప్పి....

శ్రీ కె. విద్యాధరరావు:- దీనిని బట్టి చూస్తే స్పెషల్ లెజిస్లేషన్ తీసుకు వచ్చి ఈ భూమి కాపాడతామని చెప్పి మేము సూచన చెప్పినా కూడా ప్రభుత్వం అంగీకరించనందుకు ప్రభుత్వ మొండి వైఖరికి, స్పష్టంగా ఈ భూమిని గోదావరి - కో-ఆపరేటివు సోసైటీస్ ఎందులో అయితే సూర్యప్రకాష్‌రెడ్డి సభ్యుడు వాళ్లకి కట్టిపెట్టాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉన్నందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిరి.)

Mr. Speaker:- I am not going to allow like this. It is not at all good. రామకృష్ణారెడ్డి, పేరు వేయడం మంచిది కాదు.

శ్రీ కె. రోశయ్య:- వారంతా కుట్రపన్ని వారి దగ్గర డబ్బులు తీసుకొని వారికి ఆ ల్యాండ్ కట్టపెట్టడానికి కుట్ర పన్ని చేస్తున్న దుర్మార్గం. ప్రభుత్వం క్లియర్‌గా ఉంది.

మీరు వారి దగ్గర కక్కుర్తి పడి వారికి ల్యాండ్ అప్పగించడానికి కక్కుర్తి పడుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీ యొక్క నోగ్గన్స్, ఆ డెప్యూటీ విప్, ఎట్లా మీరు విప్ అర్థము కాదు.....

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- నేను సూర్యప్రకాష్‌రెడ్డిగార్కి కానీ, ముఖ్యమంత్రిగార్కి కానీ రోశయ్యగార్కి కాని సంబంధం ఉంది అనడం లేదు. I was very clear in the morning also. Now also I am very clear. స్పీకర్‌గారు నేను ఒకటి అంటున్నాను, ప్రభుత్వ భూమి అన్నప్పుడు ఈ విషయంగానే మీరు రిట్ అప్పీల్ వల్ల సమస్య పరిష్కారం కాదు...

శ్రీ కె.రోశయ్య:- I want to reply Vidyasagar Rao. మీరు చెప్పిన సలహా ఆ రకంగా సలహా చెపితే మాకు ఎటువంటి అభ్యంతరము లేదు. పోద్దుటి నుంచి మీరు పిన్నారు, సిందలు వేయడం తప్ప మాట్లాడినవాడినల్లా, చివరకు రెవిన్యూ మంత్రి, ఇప్పుడు నేను అడ్డం మాట్లాడానని దేశంలో కనపడ్డ వారిపైన బండలు వేయడం వారి నెత్తిన దుమ్ము పోయడం, వారిపైన అభాండాలు వేయడం తప్ప ఏమైనా ఉందా. మన ప్రభుత్వ పక్షం నుంచి ఆర్థము చేసుకొనే ప్రభుత్వంతో చిత్తశుద్ధితో ఈ ల్యాండ్ కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రయత్నంలో మీరు ఏదైనా సలహా చెప్పడానికి వీలు ఉంటే, సలహా తీసుకోమన్నారు కదా. మీ సలహా, ఎం.ఐ.ఎం. వారి సలహా...

శ్రీ సివెచ్. విద్యాసాగర్‌రావు:- వాళ్లనేది కూడా నేను పోద్దున ఇచ్చిన సలహానే సార్.

శ్రీ కె. రోశయ్య:- వాళ్ల సలహా నేను తీసుకోను, నాకు అక్కర లేదు. వాళ్లకు కావలసిన ఈ ల్యాండ్ వారికి అప్పగించాలి. ఇక్కడ గవర్నమెంటు స్టాండ్, సపోర్ట్ చేయక బాగా గవర్నమెంట్ స్టాండ్ కన్‌ఫ్యూస్ చేసి ల్యాండ్ ఎవర్నైతే గ్రాబ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారో వారికి సపోర్ట్ చేసి స్టాండ్ అది నాకు అక్కర లేదు వాళ్లతో, మీరు ఏమైనా సలహా చెప్పాలను కొంటే. The Government is with an open mind. మాకు సలహా చెప్పండి మా హ్యాండ్స్ స్ట్రెంతెన్ చేయడానికి మీరు కానీ ఎం.ఐ.ఎం. కానీ ఉన్నటువంటిది చెప్పండి.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- అఫ్‌కోడే ఇది ప్రభుత్వ భూమి అంటున్నారు. దానిని మనమందరం కలిసి రక్షించుకొందాము, ఇటువంటి చట్ట బద్ధమైన చిక్కులు వచ్చినప్పుడు

అజమాబాద్ ఏరియాలో చిక్కు వస్తే అప్పుడు ఎనాక్ట్‌మెంటు అయ్యింది. మళ్లీ మీ ప్రభుత్వం కేద్రాన్ని అడిగితే ప్రెసిడెంటు అసెంటు ఇచ్చారు. అది ఒక చట్టము అయ్యింది. దీనికి హైకోర్టు వ్యతిరేకం చేసిన మీ ఇన్‌టెన్షన్ గుడ్ ఇన్‌టెన్షన్స్, కోర్టు డెసిషన్ వల్ల అది రేపు దక్కించుకొనే పరిస్థితి లేదు. కాబట్టి 250 ఎకరాలతో పాటు, వీటినన్నిటినీ రక్షించడానికి కోర్టు తీర్పులు వ్యతిరేకంగా ఉంటే వాటిని అధిగమించడానికి చట్టం చేస్తారా? దీని విషయంలో ఆలోచించాలి.

శ్రీ కె. రోశయ్య:- నేను తిరిగి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇక్కడ డిస్కషన 4.50 అవసరం లేదు. వారి సలహా గవర్నమెంట్ చేస్తున్న ప్రయోజనాలకు ఇతోధికంగా స్ట్రెంగ్థెన్ సా. చేయడానికి ఉంటే, వారి సలహా గవర్నమెంట్ తీసుకోడానికి సిద్ధంగా ఉంది. తీసుకుంటాము. కానీ అందరి అడ్వయిజ్ తీసుకువే సదర్భంలో కొందరు ప్రత్యేకంగా పని గట్టుకుని ల్యాండ్ గ్రాబర్స్‌కి మద్దతు ఉంటూ, ఈ ల్యాండ్ వారికి అప్పగించాలని, గవర్నమెంట్ ప్రయత్నాలకు అడుగడుగునా అటంకం చేసే వారి సలహా అవసరం లేదు. విద్యాసాగరరావుగారి సలహా తీసుకుంటాము. వారు ఇచ్చే మంచి సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- వారొకసారి మీటింగ్ పెడితే ప్రజలకు నమ్మకం కలుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- తీసుకుంటామని అన్నారు కదా?

శ్రీ జి. వెంకటరెడ్డి:- దీనిలో ప్రధానమైన అంశాలు ఉన్నాయి. New Section to be introduced i.e., 37 B in the Amendment Act.

(ఈ దశలో వాకౌట్ చేసిన తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభలోకి ప్రవేశించారు)

అందువల్ల ఇదొక క్లాజు పెట్టాము. రెండవ అమెండ్‌మెంట్ ఏమంటే New Clauses to be added for Section 46, 46A, 46B, 46C, 46D, 46E and 46F to be introduced in the Bill, Sir. Another amendment we are introducing in the Amendment Act to provide deterrent punishments to those who violates Excise Act. తీసుకువస్తున్నాము. ఈ సెక్షన్స్ ఏవయితే ఉన్నాయో నాన్‌బెయిలబుల్ సెక్షన్స్‌తో పాటు కన్వర్ట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ తీసుకుని చేస్తున్నాము. సారా నిషేధాన్ని రాష్ట్రంలో జయప్రదం చేయడానికి గాను ఈ సవరణ తెచ్చాము. అందరి సహకారంతో దీనిని చర్చ లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- ఈ రోజున సారా నిషేధం గురించి అన్ని పార్టీల వారు కూడా ఇంప్లిమెంటేషన్ ఎఫెక్టివ్‌గా ఉండాలనే ఉద్దేశంతో ఉన్నారు. గతంలో 1993లో క్యాబినెట్ సబ్ కమిటీలో వచ్చిన కొన్ని అమెండ్‌మెంట్స్‌ని మేమునీ కూడా సపోర్ట్ చేశాము. అప్పుడు ఇలిసిట్ ట్రాన్స్‌పోర్ట్ జరిగినప్పుడు శిక్ష వెయ్యడం, నకిలీ లేబుల్స్ ఉంటే శిక్ష వెయ్యడం చెస్తామని చెప్పారు. అడల్టరేషన గురించి కూడా తెలియజేసినప్పుడు మేము రెండు సంవత్సరాలు కాదు, మినిమం అయిదు సంవత్సరాలు పెట్టమని చెప్పాము. ఈ రోజున కొన్ని సవరణలు తెచ్చారు. సంతోషమే. అయితే కొన్ని విషయాలలో మాత్రం చర్య తీసుకోవలసిన అవసరముంది. చాలా వరకూ ఇలిసిట్ ట్రాన్స్‌పోర్ట్ పెరగడం వల్ల చాలా సంఘటనలు జరిగాయన్నది మనందరికీ తెలిసినదే, మొన్నకురు, అల్వాల్, బి.పౌష్.ఇ.ఎల్-రామచంద్రాపురంలో కల్తీ సారా వల్ల చాలా మంది చనిపోవడం జరిగిందనేది ప్రతి వారికీ తెలుసు. ఇటువంటి పరిస్థితులలో స్ట్రిజెంట్‌గా యాక్ట్ చెయ్యాలి. అదే విధంగా ఈనాడు డ్రగ్ ఎడిక్షన్ చాలా ఎక్కువగా ఉంది పేరెంట్స్ చాలా అందోళన చెందుతున్నారు. డ్రగ్ ఎడిక్షన్ పిల్లలకు రాకూడదనే ఉద్దేశంతో ఈ రోజు డెఫినిషన్‌ని ఎన్‌లార్జ్ చేస్తూ స్కోప్ పెంచారు. దానిని బలపరుస్తున్నాను. కాంపెన్‌సేషన్ యాక్ట్‌లో మాత్రం ఒకటి చెప్పారు. Provided that where the liquor or intoxicating drug is sold in a licenged shop, the liability to pay the compensation under this section shall be on the licensee. అన్నారు. కానీ ఇక్కడ మ్యానుఫ్యాక్చరర్‌కి కూడా బాధ్యత పెడితే బాగుంటుంది. ఇలిసిట్‌గా అనేక బ్రాండీ షాపులలో కూడా అమ్ముతున్నారు. ఇది మీకు తెలియనిది కాదు. మొన్న నెల్లూరులో జరిగిన సంఘటన పరిశీలిస్తే దాని మీద పారామౌంట్ డిస్సిప్లరీస్ అని వ్రాయడం జరిగిందని పత్రికలలో చూశాము. లెబుల్స్ తప్పుగా అంటిస్తే ఇంప్రిజన్‌మెంట్ ఎక్కువగా ఉండాలి. ఒక సంవత్సరం ఉండాలి. రెండవ సారియితే రెండు సంవత్సరాలుండాలి. లేబుల్స్ డూప్లికేట్ పెట్టడం వల్ల జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:- ఏ సెక్షన్ చెబుతున్నారు?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- 37 (బి)లో Provided that where the liquor or intoxicating drug is sold in a licenged shop, the liability to pay the compensation under this section shall be on the licensee. ఇది బాగానే ఉంది. కానీ అఫెన్స్ ఇన్‌వాల్వ్ అయినప్పుడు మ్యానుఫ్యాక్చరర్‌కి కూడా బాధ్యత పెడితే బాగుంటుంది. నెల్లూరులో సంఘటన జరిగినప్పుడు లేబుల్స్ మీద కంపెనీ పేరుంది. కనుక లయబిలిటీ వస్తే ఇద్దరికీ షేర్ ఇస్తే మంచిది. క్వాన్‌ఫిస్‌కేషన్ ఎక్కడయినా సరే చేసినప్పుడు, పట్టుకున్నప్పుడు డెప్యూటీ కమీషనర్‌కి తెలియజేసే అవసరం ఉందన్నారు. సెక్షన్ 46లో చాలా అధికారాలు కూడా ఇచ్చారు. రెస్పాన్స్ చేసే అధికారం కూడా ఇచ్చారు. పబ్లిక్ ఆక్షన్‌లో అమ్మడం కోసం

డెప్యూటీ కమీషనర్ శాటిస్ఫై అయితే అధికారం ఇచ్చారు. 24 గంటలలో కమీషనర్‌కు చెప్పాలన్నారు. సివిల్ సొసైటీ కూడా అడాప్ట్ చేయ్యాలన్నారు. అనేకమైన క్లాజులు పెట్టినప్పటికీ ఈ కాన్‌ఫిస్‌కేషన్ చేసేటప్పుడు ఈ విషయం పొలిటికల్ పిల్ ఉండే అవసరం ఉంది. పొలిటికల్‌గా చూడాలంటే - ఎడిటోరియల్స్‌లో కూడా చాలా చూస్తున్నాము, కాన్‌ఫిస్‌కేషన్‌లో ఎవరు సర్నైన నిందితులో అనే దానికి వర్తింపజేసేట్లు రూల్స్ మేకింగ్‌లో తగిన చర్య తీసుకోవాలి. అటువంటి అధికారాలు ఇచ్చేటప్పుడు సర్నైన విధంగా అమలు జరిగే విధంగా చర్య తీసుకోవాలి. అవసరమైతే సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీకి పంపాలి. రూల్స్ పాస్ అయిన తరువాత ఈ కమిటీ ముందుకు వస్తుంది కానీ ముందుగా ఈ కమిటీ చూడడం లేదు. ఈ యాక్ట్‌లో పిగరస్ ప్రసిష్‌మెంట్స్ పెట్టాము కనుక అవసరమైతే అన్ని పొలిటిక్ పార్టీస్ వారిని పిలిచి, వారిని కూడా ఇన్‌వాల్వ్ చేసి ఈ రూల్స్ ఈ విధంగా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 46 (సి) మరొక ముఖ్యమైన పాయింట్ ఉంది. పవర్ ఆఫ్ జ్యూరిస్‌డిక్షన్. దీని విషయంలో కోర్టుకు అధికారం లేకుండా పోయింది. అది ఉంచితే బాగుంటుంది. సప్రెషన్ ఆఫ్ పవర్స్ ఉండరాదు. రాజ్యాంగం ప్రకారం ఎగ్జిక్యూషన్, జ్యుడిషియరీ, లెజిస్లేషర్ ఉండాలి. అటువంటి పరిస్థితులలో జ్యుడిషియరీకి అధికారం ఇవ్వకుండా చెయ్యడం మంచిది కాదు. అరెస్టు చేసేటప్పుడు. Court shall not grant any Bill unless the Prosecution Oficer is given opportunity to oppose the application and the Court shall Record the reasons while granting the Bail. అన్నారు. ఆ విధంగా ఈ రోజున సర్నైన విధంగా అర్డ్స్ చెయ్యడానికి లేదు. కాన్‌ఫిస్‌కేషన్ గురించి కానీ దేని గురించి కానీ కోర్టుకు వెళ్లినప్పుడు, నోటీసు తెలియపేసి, డిపార్ట్‌మెంట్‌ను రీజన్స్ ఉన్నాయా లేదా అనేది తెలియచేయడానికి పెడితే బాగుంటుంది. కనుక కోర్టు జ్యూరిస్‌డిక్షన్ పూర్తిగా లేకుండా చెయ్యడం మంచిది కాదు. లేకపోతే సప్రెషన్ ఆఫ్ పవర్ అవుతుంది. ఈ మధ్య నేను ఆర్.టి.సి కాంప్లెక్స్‌కు వెళ్లాను. ఒక వ్యక్తి సూట్‌కేస్‌లో బాటిల్స్ తెస్తున్నాడు. కానిస్టేబుల్స్ గమనించి పట్టుకున్నారు. మంచిదే. ఆ వ్యక్తి ఏం చేశాడంటే అనుకోకుండా ఆటో ఎక్కాడు. అప్పుడు ఆటోతో కలిపి సీజ్ చేశారు. నేను పోలీస్ అధికారులతో మాట్లాడితే మనకు అనవసరం, పిగరస్ ఇంప్లిమెంటేషన్ లేదని అంటున్నారు కనుక కోర్టుకు పోవడమే బెటర్, కోర్టులో ఆయన ఇనోసెన్స్‌కు ప్రూఫ్ చేసుకుంటే బాగుంటుందని అంటే నేను కరక్టే అని అన్నాను. ఎప్పుడూ కూడా మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేయ్యకుండా ఇప్పుడు కూడా కోర్టు జ్యూడిస్‌డిక్షన్ ఇస్తే బాగుంటుంది. ఎక్కువ టైం నాకు ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలతో, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది మహత్తమయిన ఉద్యమం. స్త్రీలు 5.00 పవిత్రంగా పోరాటం చేసిన ఉద్యమం. అయితే ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ సారా సా. నిషేధించింది అని నమ్మడంలేదు. వాళ్ల ఉద్యమం వలన ఇది వచ్చింది. సంతోషం. ఇప్పుడయినా వాళ్లు నిషేధించారు. దీనితో సారాయి ఒకవేళ ఎవరన్నా అమ్మినా, సప్లయి చేసినా, సప్లయి చేసినవాళ్లకు కూడా వస్తుంది. కొంత పరోక్షంగా ఉంది. ఇతరులతో

సప్లయి చేయించేవాళ్ల యజమానులు ఉండారు. వాళ్లకు సహాయపడేలా ప్రధానమయిన సెక్షను రావాలి. ఇందులో ఒక విధంగా లేదు. చాలామందికి శిక్ష పడుతుంది. ఈ చట్టం ద్వారా అందరికీ శిక్ష పడే అవకాశం ఉంది. కాబట్టి ఇందులో చాలామంది తప్పించుకోడానికి వీలులేదు. ఇది ఇప్పటికయినా తెచ్చారు. సంతోషం. ఇది ఇంగ్లీషులో నుండి మీరు తెలుగులోకి అనువాదం చేశారు ఇందులో సంటెన్స్ తప్పు ఉంది దానిని సరిచేయాలని కోరుతున్నాను. ఎందుకంటే 37 (బి)లో చూడండి సారా అని పెట్టారు. కల్లు అని పోయింది. దీంట్లో ఎవరయినా సారా చేసినా మత్తు పదార్థాలు చేసినా శిక్షిస్తాము అంటూ, కల్లు తీసివేశారు. ఎందుకో అర్థం కావడంలేదు. కల్లులో కల్తీ కలుపుతుంటే జనం త్యాగి ప్రాణాలకు ముప్పు తెచ్చుకునే అవకాశం ఉంది. మరి ఈ విధంగా స్వేచ్ఛ యిస్తున్నారా అని అడుగుతున్నాను. సారా మరియు కల్లు మరియు ఇతరములు అంటే గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉంటాయి. కాబట్టి అధ్యక్షా. దీనిని అంగీకరించితే బాగుంటుంది కాబట్టి సారా, కల్లు మరియు ఇతరములు అని పెట్టండి.

Sri G. Venkat Reddy:- I will request the Hon'ble Speaker to go into the Section If it is satisfied that death or grivious heart or disability is caused, the persons who sold the liquor or intoxicating durg 'intoxicating drug it includes toddy. This question has also appeared in the recent Assembly. I have already given answer for that. Intoxicating drug includes toddy i.e., which contains about 5% alchohol.

శ్రీ సిహెచ్. విద్యాధరరెడ్డి:- సారాయి లేదా మాదక ఔషధాలు సేవించిన ఎవరయినా వ్యక్తికి మరణం లేదా తీవ్రమయిన అస్వస్థత కలిగిన అని వుంది. కాబట్టి కల్లులో డైజోపామ్, క్లోరిన్ కలిపి ఎంతోమంది ప్రాణం తీస్తున్నారు. సారాయి మరియు కల్లు అనే పెడితే నష్టం ఏమిటి? కలిపిన వాళ్లకు వస్తుంది. కాబట్టి ఇంగ్లీషులో వాట్ సోల్డ్ లిక్కర్ అని తెలుగులో మాత్రం సారాయి అని పెట్టారు. కాబట్టి మంత్రిగారి ఉద్దేశ్యం వేరే వుంది. మంత్రిగారు ఒప్పుకోవడం లేదని భావించాల్సి ఉంటుంది.

శ్రీ కె. వెంకటరెడ్డి:- నా ఉద్దేశ్యం వేరే ఏమి లేదు. లిక్కర్ అంటే సారాయి కాదు. అన్‌టాక్సికేటెడ్ డ్రగ్.

Sri P. Ashoka GajapathiRaju:- Can you repeat? We cannot hear you.

శ్రీ కె. వెంకటరెడ్డి:- లిక్కర్ అంటే సారాయి కాదు. ఇన్‌టాక్సికేటెడ్ డ్రగ్ అండీ.

Sri P. Ashoka Gajapathi Raju:- What the Minister says in English is correct. If the Minister says it is a printing

mistake, we have nothing to point out. But if the Telugu is correct then your Telugu translation is in the opposite direction of your English text. Then what is the text that then the Member has to reply upon?

మిస్టర్ స్పీకర్:- పొందిన పాపులో సారాయి లేక మాదకద్రవ్యాలు అమ్మబడుతున్నాయి అంటున్నారు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- సారా తెచ్చారు సార్. Intoxicated liquor will cover the whole gambit. Arrack does not cover the whole gambit.

మిస్టర్ స్పీకర్:- అది బొరపాటు ప్రింట్‌కావచ్చు. శ్రీ పి. అశోక గజపతి రాజు -ఆయనను చెప్పనివ్వండి. The Gcvernment should know whether is is a slip of the mind or slip of the tongue.

మిస్టర్ స్పీకర్:- గవర్నమెంట్ ఏమీ చేయలేదు. పొరపాటు ప్రింట్ అయింది అనుకొంటాను.

శ్రీ జి. వెంకటరెడ్డి:- I come to this point. డిఫినిషన్‌లో ఏముంది

మిస్టర్ స్పీకర్:- ట్రాన్స్‌లేషన్ సరిగా చేస్తే బాగుంటుంది.

శ్రీ జి. వెంకటరెడ్డి:- అబ్కారీ వస్తువు అనగా మనుషులు సేవించెడి నిషాకొలువు సారాయి అని ఇంగ్లీష్‌లో ఇచ్చాము. నిషాకొలువు సారాయి అని పెడితే బాగుండేది. దాని డెఫినిషన్ వచ్చి అబ్కారి వస్తువు అనగా మనుషులు సేవించెడి ఏదేని నిషాకొలువు సారాయి, లేక ఏదేని మాదక ద్రవ్యము అని అర్థము సారాయి బదలు లిక్కర్ అని పెట్టమంటే పెడతాను తెలుగులో.

Sri P. Ashoka Gajapathi Raju:- Kindly cover the whole gambit of intoxication whether it is Kallu, Arrack or any thing.

Sri G. Venkat Reddy:- So far as English is concerned it is alright.

మిస్టర్ స్పీకర్:- నిషాగొలిపే సారాయి లేక ఏదేని మాదక ఔషధిలో బేధం ఉంది కాబట్టి నిషాగొలిపే సారాయి అని అక్కడ ఇన్‌క్లూడ్ చేస్తే సరిపోతుంది.

శ్రీ జి. వెంకటరెడ్డి:- నిషాగొలిపే ఏ లిక్కర్ అనమంటే అంటాను సార్. నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు చాలా మంచి ఉద్దేశ్యంతో బిల్ పెట్టారు. మేము కూడా సహకరిస్తున్నాము. ఈ బిల జాయింట్ సెలక్షన్ కమిటీకి పంపిస్తే తప్ప ప్రయోజనం లేదు. ఈశ్వరరెడ్డి బ్రదర్ ఆఫ్ చెంచురెడ్డి, డిఫీటెడ్ కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ. శ్రీకాళహస్తి. బిల్లు పెట్టడంతో మన పని అయిపోలేదు. ఆయనమీద 18 కేసులు పెట్టారు. డేట్‌వారీగా, క్రయింవారీగా ఎంత పట్టుకున్నారు అనే మొత్తం ఇన్ఫర్మేషన్ అంతా నేను పంపిస్తాను పి.డి యాక్టు పెట్టారు. మంత్రిగారు ఇంటర్‌ఫియర్ అయి ఆయనను మళ్ళీ వదలిపెట్టారు. మిగిలిన అన్ని కేసులలో ఒక్కటి కూడా బుక్ కాలేదు మనిషి ఫ్రీగా తిరుగుతున్నాడు. మనం అసెంబ్లీలో కూర్చొని యాక్టు పెట్టడం కాదు. ఈ వ్యక్తిని టాడా క్రిందనో నాసా క్రిందనో, బుక్ చేయండి. ఈశ్వరరెడ్డి బ్రదర్ ఆఫ చెంచురెడ్డి, డిఫీటెడ్ కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ. ఇప్పుడు కాళహస్తిలో మీ నాయకుడు. 5-10 పి

మిస్టర్ స్పీకర్:- యాక్షను, ఏమ్మెనా అంటే అయెండుమెంటు తీసుకొని వచ్చిన తరువాత కదా.

డాక్టరు. టి. వెంకయ్య:- అధ్యక్షా, ఇప్పుడు ఈ అమెండుమెంటులో మినిస్టరుగారు చెప్పినట్లుగా సారాయి, మాదకద్రవ్యం, నిషా కొల్పోయిన అనే మాటలు వచ్చినప్పుడు సారా త్యాగితే నిషా వస్తుంది, కల్లు త్యాగినా నిషా వస్తుంది ఇక్కడ విశేలర్‌రెడ్డిగారు చెప్పింది అడల్ట్రేషన్ కల్లు గురించి వట్టి కల్లు త్యాగినా నిషా కలుగుతుంది. అందువల్ల కల్లులో అడల్ట్రేషను ఉండకూడదనే ఉద్దేశంతో కల్లు కూడా కలిపితే బాగుంటుంది.

శ్రీ ఎన్. రఘుమారెడ్డి:- సారాయిని మొత్తంగా నిషేధించారు కనుక సారాయి అని పెట్టవచ్చు, అభ్యంతరం లేదు. కల్లు దగ్గరకు వచ్చేప్పటికి అడల్ట్రేషను అని పెట్టడంలో అభ్యంతరం లేదు. ఊరికే కల్లు అని పెడితే ఎట్లాగ కుదురుతుంది? ఒక ప్రక్క మీరు కల్లు అనుమతించారు, సారాను నిషేధించారు. కల్లు త్యాగినా, సారా త్యాగినా పట్టుకుంటామని అంటే ఎట్లాగ కుదురుతుంది? క్రిమినల్ ప్రక్రియ వమ్ము కేసు విషయంలో తీర్పు ఇచ్చినప్పుడు న్యాయస్థానము. ఏదేని స్థలములో విక్రయించిన సారాయి లేదా మాదక ఓషధిని సేవించినందున ఎవరేని వ్యక్తికి లేక వ్యక్తులకు మరణము లేదా త్రీవమైన ఘాత లేదా అశక్తత కలిగినదని అభిప్రాయపడినచో అనేది వచ్చింది. డాక్టరు వెంకయ్యగారు చెప్పింది – అడల్ట్రేషను అవేది పెట్టడం కెరెక్టు. సారా నిషేధంలో ఉంది కనుక అది అక్కర లేదు. కల్లే మద్యం అని పెట్టండి. అది సవ్యంగా

ఉంటుండి ఈ చట్టంలో మంత్రిగారు శిక్షను పెంచుతున్నారు, బెయిలు దొరకకుండా చేస్తున్నారు; అట్లాగే కోర్టులకు పోకుండా చేస్తున్నారు. కోర్టులకు పోకుండా చేయడ మనేది మంత్రిగారికి ఎక్కడ అధికారం ఉంది? మనకు ఇతర చట్టాలు ఉన్నాయి. పౌర హక్కుల ప్రకారంగా వారు కోర్టులకు పోయే హక్కు ఉంది. దానిని ఎట్లాగ నిషేధించగలుగుతారు? రెండవది – ఇప్పటివరకు రెండు సంవత్సరాల శిక్ష ఉంది. 2 సంవత్సరాల శిక్ష ఈ 5 మాసాలలో ఎంతమందికి వేయించగలిగారు? ఒక్కరికి కూడా 2 సంవత్సరాల శిక్ష వేయించలేక పోయారు. ఇప్పుడు 2 సంవత్సరాలకు బదులు 5 సంవత్సరాలు పెంచుతున్నారు. ఇది నిషేధించి 5వ నెల నడుస్తున్నది. ఈ 5 మాసాలలో ఈ చట్టాన్ని మూడు సార్లు మార్చారు; ఒకసారి ఆర్డినెన్సు రూపంలో తీసుకొని వచ్చారు. దానిని మళ్ళీ చట్టం రూపంలో తీసుకొని వచ్చారు. ఇప్పుడు మళ్ళీ మార్చారు. ఒకేసారి అందరి అభిప్రాయాలు తీసుకొని సమగ్రమైన మార్పు తీసుకొని వస్తే గోల ఉండేది కాదు. మళ్ళీ మార్పు తీసుకొని వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఇటువంటివి తీసుకొని వస్తున్నారు. గీత కార్మికులకు వచ్చేప్పటికి మంత్రిగారి కొన్ని ఆర్డర్లు ఇచ్చారు. ఆ ఆర్డర్లు గీత కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాము. ఆర్డర్లు వేస్తాము; పరవాలేదని అన్నారు; ప్రతి సంవత్సరం తాడిచెట్టు ఎక్క వస్తుందని ఐడెంటిటీ కార్డు తీసుకోవాలని పెట్టారు. నాకు అర్థం కాలేదు. ప్రతి సంవత్సరం ఎందుకు తీసుకోవాలి; ఒకసారి ఎక్కువచ్చిన వాడికి మళ్ళీ ఒకసారి దిగి వస్తుందా, ఒకసారి ఎక్కరాదా అని అడిగితే మంత్రిగారు అది నిజమే, అది తీసివేద్దామని అన్నారు. కానీ ఇంతవరకు ఆర్డరు రాలేదు. ఎందుకు రాలేదని అంటే గవర్నమెంటు దగ్గర ఉన్నదని కమీషనరుగారు అంటున్నారు; కమీషనరుగారి దగ్గర ఉందని గవర్నమెంటు అంటున్నది. ఇద్దరి పోత్తులో ఎవరు వేస్తారో మాకు ఇంతవరకు తెలియదు. ఇంకొక చిన్న విషయం ఉంది. ప్రతి సంవత్సరం లైసెన్సు తీసుకోవాలని అంటే అర్థం ఉంది కాని ప్రతి సంవత్సరం చెట్టు ఎక్కవస్తుందని ఐడెంటిటీ కార్డు తీసుకోవాలని ఒక ఆర్డరు ఇవ్వడం భావ్యంగా లేదు. దానికి ఎక్సయిజ్ ఎస్.ఐ. ఇన్స్పెక్టరు, కో-ఆపరేటివ్ ఇన్స్పెక్టరు ఈ ముగ్గురు సంతకాలు చేయాలట. అంటే ఆ ముగ్గురి మామూళ్ళు వారికి ఇచ్చే చెట్టు ఎక్కువ వస్తుందని తెచ్చుకోవాలి అని అర్థం అన్నమాట. అది ఇదివరకు లేదు, ఇది కొత్తది. సారా నిషేధం వల్ల ఆ డబ్బులు పోయాయి. వరికి డబ్బులు ఎట్లాగ ఇప్పించాలని మంత్రిగారి దృష్టికి వచ్చిందేమో. దానిమీద ఒక ఆర్డరు తీసుకొని రావాలి. గీత కార్మికుడు పెట్టు పన్ను కడుతున్నాడు, బ్యాంకుద్వారా చలానా కడతాడు. ఆ చలానా తీసుకొని వచ్చి సి.ఐ. కో, ఎస్.ఐ. కో ఇస్తున్నాడు గీత కార్మికుడు. ఇస్తే ఆ సి.ఐ అక్కడ పెట్టుకొని చప్పుడు కాకుండా ఊరుకుంటాడు. టోకెన్ ఇయడు. చెట్టుకు నంబరు వేయడు. అక్కడ పెట్టుకొని 15 రోజులకు పోయి నీవు చెట్టుకు నంబరు వేయించుకోకుండా గీసావు కనుక నీమీద పెనాల్టీ వేస్తున్నామని చెబుతున్నారు. ఈ విషయం నేను మంత్రిగారి దృష్టికి, కమీషనరుగారి దృష్టికి తీసుకొని వచ్చాను. ఇది ఎట్లాగ పరిష్కారం చేయాలని అన్నారు. నేను చెప్పాను. చలానా తీసుకొని వచ్చినప్పుడు మీరు రసీదు ఇవ్వండి. ఫలానా ఇన్ని చెట్లకు కట్టినట్లుగా, చలానా ముట్టినట్లుగా రసీదు ఇప్పించండని చెప్పాను. అది ఎంత పని అన్నారు. నెల దాటింది ఇంత వరకు ఆ పని కూడా చేయలేకపోయారు ఈ చిల్లర పనులు

కూడా చేయలేక పోతున్నారు. ఈ 5 మాసాల వ్యవధిలో ఇదివరకు ఉన్న 2 సంవత్సరాల శిక్ష ఎవరికీ వేయించలేక పోయారు. ఒక్కరికి కూడా వేయించలేక పోయారు. అలాగే ఇప్పుడు ఈ 5 సంవత్సరాలు అనేది కూడా కాగితాలమీద ఉండడానికే ఉపయోగపడుతుంది మనకు చట్టాలు లేక కాదు, అమలు జరగడం లేదు. లంచం తినవద్దని చట్టం ఉంది. అట్లాగే చిన్న పిల్లలకు పెళ్లి చేయవద్దని, వరకట్నం తీసుకోవద్దని చట్టం ఉంది. మంత్రిగారు ఫలానా చట్టం అమలు జరుగుతున్నదని చెబితే మేము వింటాము. అట్లాగే ఈ చట్టం కూడా అయితే చట్టం చేయడమే అనవసరం ఆ 2 సంవత్సరాల శిక్ష తొందరగా అయిపోయింది. అది కుదరడం లేదు, 2 సంవత్సరాల శిక్ష పడినవాడు మళ్లీ చేస్తున్నారు అని 5 సంవత్సరాలు చేస్తున్నారా? అది కనపించడం లేదు. నిజంగా ఉంటుందా అంటే అది అపసవ్యంగా కనిపిస్తున్నది. అధికారుల మీద ఎవరైనా తిరగపడితే వారికి 7 సంవత్సరాల శిక్ష పెడతామని అంటున్నారు. ఇదివరకు ఒక చట్టం ఉంది. ఎవరైనా పబ్లిక్ సర్వెంటు మీద తిరగపడితే, ఆయన డ్యూటీ డిస్‌ఛార్జి చేస్తూ ఉన్నప్పుడు అటీస్ట్‌కు చేస్తే తీవ్రమైన చర్య తీసుకొనడానికి ఇదివరకే ఉంది. మళ్లీ దీనిలో ఎందుకు పెట్టాలో నాకు అర్థం కావడం లేదు. ఇటువంటివన్నీ పెట్టి మేము చట్టం చేసామని చెప్పుకొనడానికి మాత్రం ఉంటుంది. ఇక్కడ ఒక డేంజర్ ఉంది. పోయేకాడ అంతా పోతుంది. గుమ్మడి కాయలా దొర్లిపోతాయి. అవగింజ కాడ పట్టుకొని కూర్చొన్నట్లు ఈ చిల్లర వాడినా పట్టుకుని మామూళ్లు ఇవ్వలేదని హింసించడానికి దీనిలో ఉంది. నిజంగా చేసేవారిని వదలి పెడుతున్నారు. వారికి ప్రభుత్వ అండ ఉంటుంది. ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పారు. అటువంటి అండ ఉన్నవారు గుమ్మడి కాయాలా దొర్లి పోతున్నారు, ఎవరైనా చిల్లర వాళ్లు దొరికితే వారిని పట్టుకొని శిక్షించడానికి వీలుగా ఈ చట్టం తయారు అవుతుంది. లేకపోతే అందరి ఎడల సక్రమంగా జరుగుతుందా? అసలు దీని పద్ధతి ఏమిటి అనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఈ బిల్లు బలపరచగలిగిందే కాని ఒకసారి మీరు అందరితో చర్చించి అమెండుమెంటు తీసుకొని వస్తే ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుందనేది నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మాటమాటికి బిల్లు తెచ్చుకోని అమెండుమెంటు తీసుకొని రావడం, ఆర్డినెన్సు ఇవ్వడం మీకు మంచిది కాదు, మాకు మంచిది కాదు, శాసనసభకు అంతకన్నా మంచిది కాదు.

Sri Mohd. Virasat Rasool Khan:- Speaker Sir, under the Essential Commodities Act, number of trades are there in which even a Circle Inspector of the Vigilence Cell can raid the Trade, he can seize the entire material plus he can straight away take the trader and lock him up in the jail. Recently, the Government of Andhra Pradesh has announced that they are going to give all the ration shops to women. That day I happened to meet one of the Civil Suplies Officials. I told that there is some difference of punishment. I asked if

Vigilence Department official raids where a woman is doing, whether she will be directly sent to the jail; I did not get any reply. They are silent. We have not received any communication from the Government. In the same way if women are involved in adulteration, taking toddy from this side to that side, will they get the same punishment as men get?

Mr. Speaker:- Definitely.

Sri Mohd. Virasat Rasool Khan:- It is he or she, nothing is mentioned.

Mr. Speaker:- Why should he say 'he or she'?

Sri Mohd. Virasat Rasool Khan:- That is why I am quoting you the Essential Commodities Act under which a trader can be locked up in jail straightaway. Therefore, I want a clarification.

Mr. Speaker:- It is not necessary.

Sri P. Ashoka Gajapathi Raju:- The main Excise Act debars women and children from participating in any way in this trade. I do not think that should arise. When a legislation was brought here in this House, they were conscious about the fact of debarring women and children from participating in the trade.

Sri Mohd. Virast Rasool Khan:- Those have gone Sir. In every field, women is competing with man. It has to be amended. Moreover, whenever material is confiscated and if the owner is not found, is the Excise Superintendent liable to seize the material and destory it? Suppose a person drinks toddy and dies there and when the excise people raid they did not find the owner, to whom or from where they would pay?

Mr. Speaker:- A person includes 'he and she'.

Sri Mohd. Virasat Rasool Khan:- Under 46 (b) also, I want clarification from the Minister Sir. It is better to have a Select Committee for four or five days, so that the interpretation of a trader is given and the it may submit its report within three days and the Bill can be passed. Now, there is difference in the Bill bewteen English and Telugu languages. So, it is better if you send this Bill to the Select Committee to give its report within four or five days, so that it can be passed in the House after four or five days.

5.20 శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా ఇది అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన సా. బిల్లు.

మిస్టర్ స్పీకర్:- రాజకీయ పార్టీలకు సంబంధము కాదు. పర్సన్స్‌కు సంబంధము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- ఇందులో ముఖ్యంగా క్లాజు 7 ఆఫ్ ది బిల్‌లో "to provide for deterrent punishment....." ఎక్సయిజ్ షీపుల్ అన్న కొంత మిస్‌యూజ్ చేయడానికి అవకాశముంటుంది. ఎందుకంటే "any public servant discharging his duties....." అని ఐ.పి.సి.లో వుంది. ఐ.పి.సి లో వున్నప్పుడు దీన్ని ఎందుకు పెట్టారో చెప్పాలి. ఎందుకంటే, అందులో పనిష్‌మెంట్ వేరుగా వుంది. ఇందులో పనిష్‌మెంట్ వేరుగా కోట్ చేశారు. సేఫ్ సెక్షన్. ఐ.పి.సిలో వున్నప్పుడు ఈ సెక్షన్ ఎందుకు తేవలసి వచ్చింది? డిటరెంట్ పనిష్‌మెంట్ ఎందుకు పెట్టారు? ఇది మిస్‌యూజ్ చేయటానికి అవకాశముంటుందని నా అనుమానము. సెక్షన్ 46 (ఐ) ఫారాఫ్ జూరిస్‌డిక్షన్ అని చెప్పి, డివ్యూటీ కమిషనర్‌గాని ఎవరయిన గానీ సీజ్ చేసేటప్పుడు అఫీల్ చేసుకొనడానికి అవకాశము లేకపోతే ఈరోజు ఏ ప్రభుత్వమున్నాసరే, మిస్‌యూజ్ చేయడానికి అవకాశముంటుంది. ఎందుకు దేరీజ్ సపరేట్ ఆర్గాన్ – జుడీషియర్ వుంది. ఫయనల్‌గా జుడీషియరీకి అవకాశము లేకుండా 'ఫారాఫ్ జూరిస్‌డిక్షన్ టు కోర్టు' అనేది ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయండి. నేను వుంటాను. మీరే ఎక్సయిజ్ మినిస్టరుగా ఒక డి.సి.ని కి యూ డూ ట్రెక్ దిస్' అని ఆదేశాలిస్తారు. అప్పుడతను ఏమైనా చేయవచ్చు. అవిధంగా వీక తీయించడమేనా? అతను కోర్టుకు పోయే హక్కు లేదా అని ప్రశ్నిస్తున్నాను. కనుక అతను కోర్టుకు వెళ్లడానికి అవకశమిమ్మని కోరుతున్నాను. ఎంత కఠినమైన సెక్షన్ పెట్టినా సరే, ఇప్పటికే ఈ మద్యపాన నిషేధము పెట్టిన నాటి నుండి ఈ రోజు వరకు చాలా సంఘటనలు జరిగాయి. మీరు కూడా పర్సనల్‌గా పోయి విజిట్ చేశారు. మీర్లు ప్రత్యేకమైన కోర్టులు పెడతామని పత్రికా స్టేట్‌మెంట్ చదివాము. మనం ఎన్ని బిల్లులు పెట్టినా రోటిన్ కోర్సు ట్రయిల్ జరగాలి, పనిష్‌మెంట్ జరగాలంటే

సాధ్యమవుతుందా? ఈ సెక్షన్స్ పెట్టి, డిటరెంట్ పనిష్‌మెంట్ ఇచ్చి, అమెండ్‌మెంట్ చేస్తే సరిపోదు. ప్రత్యేకమైన న్యాయస్థానాలు ఈ కేసులను డిల్ చేయటానికి అవకాశమివ్వకపోతే, చట్టము తాలూకు ఉపయోగముండదు. కోర్టులో పరిష్కారము కావాలంటే 4-5 సంవత్సరాలు పడుతున్నది. దానివల్ల ఉపయోగము లేదు. కల్‌ప్రిట్స్ ఇంకా ఎక్కువ చేయటానికి అవకాశముంటుంది. ఎంత డబ్బు అయినా సరే 2-3 జిల్లాలకు ఒకటయినా లేక జిల్లాకు ఇకనయినా సరే మొబయిల్ కోర్టులు పెట్టి తక్షణమే పరిష్కారమయ్యేటట్లు శిక్షలు పడేటు చేస్తే, మీరు కొంత తగ్గించడానికి అవకాశముంటుంది. పార్షియల్ ప్రొహిబిషన్ పెట్టారు. మీరు పార్షియల్ ప్రొహిబిషన్ పెట్టి ఆఖరిగా సంపూర్ణ మద్యపాన నిషేధం రాష్ట్రములో ప్రవేశపెడదామని చెప్పి, మీరు ఎన్నో సందర్భాలలో గవర్నరు సమావేశములో కూడా చెప్పారు. ఇది మా స్టేట్ పాలసీ డైరెక్టివ్ ప్రిన్సిపుల్ అని మీరు చెప్పేటప్పుడు, చీప్ లిక్కర్ ఎందుకు ఇంట్రడ్యూస్ చేస్తున్నారనీ ప్రజలు అంటున్నారు. కనుక మీరు ప్రజలకు సమాధానము చెప్పాలి. ఎందుకంటే సగము మీరు పెట్టి, సంపూర్ణ నిషేధానికి మనము పోతామని మనం అనుకొన్నప్పుడు, కొత్తగా మీరు (స్పీకర్) అందోళన కూడా ఎన్నో సందర్భాలలో వ్యక్తము చేశారు.

మిస్టర్ స్పీకర్:- నేను సారా చూడలేదు. కల్లు చూడలేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- మద్యపాన నిషేధం ప్రవేశపెట్టి, చీప్ లిక్కర్ కొత్త బ్రాండ్ షాప్స్ ఇవ్వడం అవసరం ఏమి వచ్చింది? మీ ఉద్దేశము ఏమంటున్నారు? సంపూర్ణ మద్యపాన నిషేధమని అంటున్నారు. సంపూర్ణమని ఒక ప్రక్క చెబుతూ కొత్తగా చీప్ లిక్కర్ ప్రాయివేటు బ్రాండ్ షాపులకు లైసెన్సులు ఎందుకు ఇచ్చారు? ఇవన్నీ చెప్పాలని మనవి చేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- I have a very few suggestions to make to the Minister Sir. Toddy is adulterated by chemical adulteration--- by chlocal hydrate and narcotic and Psychotropics and by dizopam. In this piece of legislataion which has been in the Statute Book since 1985, The Narcotics and Psychotropies Act of 1985 is sought to be brought in here Sir. I welcome that. Will the offender be dealt through the Excise Act and also the Narcaotic and Psychotropics Act. That is one aspect, Sir, to be clarified. Mr. Speaker Sir, lot of 5.30 restrictions have been brought in this piece of legislation. సా. I subscribe to the idea that those dealing with dangerous drugs should not be treated on par with other citizens, because their offences are of different nature.

Since, you have proposed draconian action this has to be controlled by subordinate legislation (by Rules framed under this Act). My suggestion is you send this Bill to the Select Committee or in the alternative call a meeting of M.L.As., (who are interested in the subject) in a day or two, seek their suggestions and then pass the Bill. It will then be a meaningful exercise. Even while framing the rules under the Act, you may call the M.L.As. Who are interested. They will sit with the Officers and give suggestions, so that there are some safeguards. Otherwise it would become a piece of harassment.

Another thing with this Narcotic Drugs and Psychotropic Substances Act, what we understand is that plants like 'ganja' whether at nursery stage of any other stage-which are grown by some people are going scot free. We have not been told under this legislation how many people have been arrested for the offence. We have been kept in the dark. We do not know what concrete action has been taken against these offenders. Will the Minister enlighten?

శ్రీ డి. రాజగోపాల్:- ఇటువంటి ఆక్షు పెట్టడం మంచిదే, మేము సపోర్టు చేస్తున్నాము. అందులో ఎలాంటి వివాదం లేదు. కాని ఈ చట్టంలో ఏమిటంటే కొన్ని సెక్షన్స్‌లో అనవసరంగా వారిని ఇబ్బందిపెట్టే విధముగా ఉంది. వారిని వేధించే విధంగా ఉంది. ఎందుచేతనంటే 46-ఇ లో ఎటువంటి కోర్టుకు వెళ్లడానికి దరుఖాస్తు లేకుండా వీలులేని సెక్షన్ పెట్టారు. దాని వల్ల అధికారులు వారిని వేధించడానికి వీలుండే, అవకాశం ఉంది. కోర్టులకు వెళ్లడానికి మీరు అవకాశం కల్పించాలి. ఒక మత్తు పధార్థాలు పట్టుకెదుతున్నప్పుడు గాని అమ్ముతున్నప్పుడు గాని ఇటువంటివి ఉన్నప్పుడు ఎట్టి దరఖాస్తును గాని ఏ న్యాయసాక్షమెనను స్వీకరించరాదు అనే క్లాజు పెట్టారు. దీనిని మీనహాయించి కోర్టుకి వెళ్లడానికి అవకాశం ఉంటే మంచిది. 50-ఎ లో అధ్యక్షా, మీరు కూడా అడ్వకేటు మీకు తెలుసు. ఐ.పి.సి.లో డ్యూటీలో ఉన్న అధికారిని ఎవర్నైనా అటాక్ చేస్తే, అభ్యంతరం పెడితే అక్కడ ఏక్షన్ తీసుకోవచ్చు. మళ్లీ ఇందులో ఈ సెక్షన్ పెట్టడం వల్ల ఏదో విధంగా ఉన్నటువంటి వారందరిని వేధించడానికి ఇది ఉపయోగపడుతుంది. దీనిని కూడా పరిశీలించి ఈ రెండింటిని కనుక మినహాయించినట్లయితే ఎవరి మీద వేధింపులు జరగకుండా ఉండే అవకాశం ఉంటుంది. మీరు చట్టం పెట్టారు. దానిని చిత్తశుద్ధితో అమలుజరవడానికి ఎక్సయిజ్ మెషినరీ వారు పయత్నం చేస్తేనే అది సక్ససెఫుల్ అవుతుంది లేకపోతే నిరుపయోగంగా ఉంటుంది.

శ్రీ డి. చినమల్లయ్య:- నా ముందు మట్లాడినటువంటి పెద్దలు చెప్పినట్లు దీనికి అడల్టరేషన్‌కు వ్యతిరేకత కాదు. అడల్టరేషన్ ఎవరు చేసినప్పటికి ఆ పరిణామాలకు పని కలిగించేటటువంటి అవకాశం ఉండవలసిందే. కానీ 46-ఇ ఏదయితే ఉందో వారు కోర్టుకు వెళ్లకుండా, జుడీషియరీకి వెళ్లకుండా నిరోధించే చట్టం సరయినది కాదు. అది ఈ

పట్టములోనే కాదు, ఏ పట్టములో అయినా జుడీషియల్‌కి వెళ్లే అవకాశం కలిగించవలసిన అవసరం ఉంది. పోతే కల్లు పెన, కల్లులో కూడా ఇది వర్తింప చేయాలంటే కల్లులో కల్తీ మీకు తెలియదు కాని మాకు తెలసినంతవరకు ఈ సిటీలలో....

మిస్టర్ స్పీకర్:– నిజంగా నాకు తెలియదు.

శ్రీ డి. చినమల్లయ్య:– సిటీలలో విక్రయించే వారికి తప్ప గ్రామీణ ప్రాంతాలలో జరగదు. ఇది గ్రామీణ ప్రజలకు వర్తింప చేయడం వల్ల అనేక ఇబ్బందులు కలిగించే అవకాశం, అస్కారం ఉంది. దీనిని లేకుండా చేయాలి. ఇదివరకే మంత్రిగారు ఒక విషయం తీసుకువచ్చారు. టి.సి.ఎస్.లో కల్లు కల్తీ జరిగినట్లు రుజువు అయితే మొత్తం సోసైటీనే రద్దు చేస్తాము అన్నారు. ఎవరో ఒక వ్యక్తి తప్పు చేస్తే మొత్తం ఆ సోసైటీకి వర్తింపచేసి 50, 100 మంది జీవితాలతో చెలగాటాలాడడం...

మిస్టర్ స్పీకర్:– సబ్జక్ట్ నుంచి డీవియేట్ కాకండి.

శ్రీ డి. చినమల్లయ్య:– ఇది కల్లుకి వర్తించాలంటే కల్లులో ఎవరు కల్తీ జరుపుతారో వారిని శిక్షించండి. మొత్తం సోసైటీకి వర్తించేటట్లు చేయకూడదు. కల్లు విషయం వచ్చినప్పుడు అందులో కార్మికులు ఎవర్నైతే ఉన్నారో వారికి న్యాయం కలిగేటట్లుగా చూడాలి. చెట్ల మొదళ్లకు పెంచడం, లైసెన్స్ ఫీజులు పెంచడం వల్ల లంచాలకు అస్కారం కలిగిస్తున్నారు. వీటిని అన్నిటిని కూడా మాసి. వారికి న్యాయం జరిగేటట్లు, ఆ పద్ధతులలో చట్టం కొత్తగా సవరించేటట్లు ఏర్పాటు చేయాలి. కల్తీ చేసిన వారికి శిక్ష వేయాలి. మొత్తం సోసైటీకి శిక్ష వేసే పద్ధతి చేయకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. ముద్దకృష్ణమనాయుడు:– ఇందులో ఈ కల్తీ కల్లు గురించి ఏమి చెప్పలేదు. కల్లులో క్లోరల్ హైడ్రేట్ కలపడం వల్ల ఎక్కువ మంది చనిపోతున్నారు. అది లేకుండా మాడాలి. నకిలీ మత్తు పానీయాలు వస్తున్నాయి. బ్రాంది, విస్కీలలో సెకండ్స్ వస్తున్నాయి. అలా చేసే వారి మీద స్క్రీనింజెంట్ ఏక్షన్ కోసం చర్య ప్రపోజ్ చేయాలి. నాటుసారా, కల్తీ సారాల గురించి చేశారు. ఈ ఐ.ఎమ్.ఎఫ్.ఎల్ లో సెకండ్స్, ఎక్సయిజ్ డ్యూటీ కట్టకుండా నేరాలు చేసే వారు, అదే విధంగా కల్తీ మద్యాన్ని సప్లయి చేసే వారు, అదే విధంగా కల్లులో క్లోరల్ హైడ్రేట్ కలిపేవారు వారి మీద స్క్రీనింజెంట్ ఎక్షన్ తీసుకోవాలి. అదే విధంగా పొలిటిషియన్స్, మెయిన్‌గా ఎమ్.ఎల్.ఏ.లు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ఇటువంటి వారి బంధువులు చేస్తే దాని మీద ఏమీ ఏక్షన్ ఉంది? గట్టిగా మనము వేదావారి మీద ఏక్షన్ తీసుకోవడంకాదు. ఈరోజు అధికారములో ఉండేవారు ఎమ్.ఎల్.ఏ.లు, మంత్రి పదవులు చేసేవారు, ముఖ్యమంత్రి పదవులు చేసేవారు కూడా కల్తీ కల్లు, కల్తీ మత్తు పదార్థాలు అమ్ముకుంటూ ఉంటే ఇంక చర్య ఏమవుతుంది? దీనికి

ఏమయినా సెపరేట్ లెజిస్లేషన్, వారిని డిస్‌క్వాలిఫై చేయడమో, వారి మంత్రిపదవులు పోవడమే అటువంటివి ధైర్యము ఉంటే పెట్టండి. ప్రొహిబిషన్ పెట్టాము మేము అపరగాంధీలమని చెప్పుకుంటున్నారు మీరు....

మిస్టర్ స్పీకర్:- మొదటే శాసనసభ్యులు, తరువాతే మంత్రులు అవుతారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అందరూ కాదు కొంతమంది చేస్తున్నారు. కొంతమంది చేసినప్పుడు వారికి ఏమి శిక్ష?

మిస్టర్ స్పీకర్:- మానవుడు తప్పు చేసినప్పుడు పనిష్‌మెంట్ అనేది ఒక్కటే వస్తుంది.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు:- స్పెషల్‌గా పెట్టాలి.

మిస్టర్ స్పీకర్:- అవసరం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- పెట్టకపోతే ఆ పదవుల క్రింద వారు సేఫ్ అయిపోతున్నారు. వారి జోలికి ఎవరూ పోవడం లేదు. కేసులు బుక్ చేయడం లేదు. మొదుకూరు ఇన్సిడెంట్‌లో మీకు తెలుసు. మంత్రులు మంత్రులే చెప్పుకున్నారు. నీ దొంగ సారా అంటే నీ దొంగ సారా అని చెపితే ఏమి చేశారు, అరెస్ట్ చేశారా?

మిస్టర్ స్పీకర్:- మీరు మట్లాడేది కొద్దిగా కాంట్రడిక్షన్ ఎప్పుడూ వద్దు. శాసన సభ్యులు అయినాకే మంత్రులు అవుతారు. మీరు శాసనసభ్యుడు అయ్యాకు మంత్రి అయ్యారు ఒకసారి. అప్పుడు మీకు అదే పనిష్‌మెంటు ఇప్పుడూ అదే పనిష్‌మెంటు.

శ్రీ పి. పురుషోత్తమరావు:- ఈ కల్లు నిరోధించే దానికి చట్టం రూపొందించిన దానికి మద్దతు తెలుపుతూ, ఇందులో అధికారులకు చట్టప్రకారంగా అధికారాలు ఇస్తున్నాము. కాని ఏదయినా ఒక ప్రాంతములో ఒక ఇన్సిడెంట్ అయి కల్లు వల్ల చనిపోతే అప్పుడు అధికారుల మీద చర్యలు తీసుకొనే దానికి చట్టములో ఉండాలి. సస్పెండ్ చేయడం లేక ట్రాన్స్‌ఫర్ చేయడంతో కాదు.

మిస్టర్ స్పీకర్:- దానికి చట్టం ఉంది.

శ్రీ పి. పురుషోత్తమరావు:- ఇది కూడా అవసరం. అధికారులు నిద్రపోతున్నారు. వారికి ఇంప్లిమెంట్ చేసే అధికారాలు ఉన్నప్పుడు ఒక ఇన్సిడెంట్‌లో ఎవరయినా చనిపోతే ఏక్షన్ తీసుకొనే, దానికి ఈ చట్టములో లేకపోతే ఎలాగ? దీనిని కూడా మంత్రిగారు పరిశీలించి దానిని కూడా పొందుపరిస్తే మంచిదని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– నేను సపోర్టు చేస్తాను. కనుక మీకు హేపీగానే ఉంటుంది. మంత్రిగారికి కూడా హేపీగానే ఉంటుంది. ఇప్పుడు ఈ బిల్లు 3/94లో అన్ని బాగానే ఉన్నాయి. ఈ కంపెన్సేషన్ విషయములో ఆక్టు 2లో 37–ఎ ఏడ్ చేయమన్నారు 37–బి కి. అయితే ఇందులో కాంపెన్సేషన్ క్లాజు ఒకటి పెట్టారు. అయితే ఇందులో నష్ట పరిహారం క్లాజు వుంది. అసలు ఎవర్నైతే కల్తీసారా చేస్తారో, దానివల్ల ఎవరికైతే హాని కలుగుతుందో దానివల్ల ఫిజికల్‌గా ఇంజ్యూర్ అవుతారో, చనిపోతారో వాళ్లకు కాంపెన్‌సేషన్ ము అది తయారు చేసిన వారే పే చెయాలి. అయితే ఈ కల్తీ సారా ప్రూవ్ అయితే వారే పే మెంట్ చేయాలన్ని నిర్ణయం వారు దొరికినప్పుడు పే చయవలసి వస్తోంది.. అయితే అది జరిగే సరికి పుణ్యకాలం కాస్తా గడచిపోతోంది. కోర్టులు ప్రూవ్ చేయడం, తరువాత రివిజనుకు పోతూవుంటే అసలు బాధపడే వాడికి తక్షణ రిలీఫ్ దొరకడం లేదు. అలాంటప్పుడు ప్రభుత్వం రిలీఫ్ ఇమ్మీడియట్‌గా యిస్తుందా? ఏమి యిస్తుంది. 99 శాతం కల్తీ చేసిన వాడు దొరకడు. వారు ఎస్కేప్ అయిపోతున్నారు, మరి అలాంటప్పుడు 99 శాతం భారం ప్రభుత్వం మీద, ఒకశాతం కల్తీచేసి వ్యాపారం చేసిన వారిపైనా పడుతోంది. కనుక ఈ విషయంలో పకడ్బందీగా నేరస్తులు తప్పించుకోకుండా వారిని పట్టుకొనే చక్కని ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. 5-40

శ్రీ జి. వెంకటరెడ్డి:– ఈ అమెండ్‌మెంటుకు సభలో అందరూ మద్దతు తెలిపారు. సంతోషం. కానీ ప్రధానమైన విషయం ఏమిటంటే సారానిషేధాన్ని జయప్రదం చేయాలంటూ ఈ సవరణ చేయబడింది. అయితే దీని గూర్చి మొన్న మొదుకూరు సంఘటన గూర్చిగానీ, అల్వాల్‌లో జరిగిన సంఘటన గూర్చిగానీ, అందులో చనిపోయిన వారికీ, అంధులు అయిన వారికి లేక అంగవికలురు అయిన వారిక నష్టపరిహారం చెల్లించాలన్న ప్రతిపాదన అసెంబ్లీలో తెచ్చారు. అందుకు ప్రభుత్వం అంగీకరించింది. నష్టపరిహారం చెల్లించాలని నిర్ణయంచేసి ఒక చట్టం కూడా తీసుకువచ్చారు. అయితే నష్టపరిహారం చెల్లించడమే కాకుండా అందుకు బాధ్యుల్నెన వారికి రెండు సంవత్సరాలు మొదలు (జీవిత ఖైదు) యావజ్జీవ కారాగారం శిక్షవిధించడానికి నిర్ణయంచేశాము. అలాగే కొత్త క్లాజు 37 బి ప్రకారం నష్టపరిహారం చెల్లించవలసి వుటుంది. అది కూడా కోర్టు ఎంత వేగంలో నిర్ణయిస్తుంది. మరొవిషయం కోర్టులకు అధికారం తేసివేసి డెప్యూటీ కమీషనరుకు అధికారం యిచ్చారు. అంతకు ముందు మెజిస్ట్రేట్ కోర్టుకు ఈ అధికారం వుండేది. కానీ డిలేను నిరోధించడానికి, ట్రైమును సేవ్ చేయడానికి దీనికి పవర్స్ డెప్యూటీ కమీషనరుకు యిచ్చే అధికారం ఆర్టికల్ 226 ప్రకారం క్వశ్చన్ చేయడానికి, పబ్లిక్ అప్పీలు చేసుకునే అథారిటీ కూడా డెప్యూటీ కమీషనరుకు యివ్వబడ్డాయి. మరొకటి ఆఫీసర్లకు సంబంధించి సంతవరకూ సెక్షను 33 ఎ ప్రకారం సవరణ చేయబడింది. దీని ప్రకారం కఠిన శిక్షలు వేయబడతాయి. సారా నిషేధానికి అడ్డుతగిలే వారికి, దాని పరిరక్షణకు కొన్ని రక్షణ చర్యలు కల్పించాలన్ని ఆలోచనతో ఈ సివియర్ పనిష్మెంట్ చేయాలని నిర్ణయించాం అలాగే కల్తీ సారా తయారుచేసే అమ్మిన వారిపై అపరాధ పన్ను 50 వేల రూపాయలు నిర్ణయించాము. ఈ విధంగా ఈ సవరణ ఒక రకంగా మంచిది. నష్ట పరిహారానికి సంబంధించి 46, ఐ.డి.బి.ఎ చట్టాలను తేవడం జరిగింది. అప్పీలు ప్రొవిజను కూడా క్రియేట్ చేశాము. రాఘవరెడ్డిగారు చెప్పినట్లు లైసెన్సుల రెన్యూవల్ గూర్చి కూడా

చేయడం జరిగింది. ఈ చట్టం సక్రమంగా అమలు జరుగడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాము. చాలా కేసులు బుక్ చేయడం జరిగింది. ఈ 5 నెలలలో 28, 540 కేసులు బుక్ చేశాము. చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తున్నాం. 379 కేసులు మేము కన్‌ఫిస్కేట్ చేశాము. యిక సంచార కోర్టులు పెట్టాలని నిర్ణయించాము. అవి 5 కోర్టులు. వాటిని రెండు తెలంగాణాలో, రెండు కోస్తాలో, ఒకటి రాయలసీమలో పెట్టాలని నిర్ణయించాం. కనుక ఈ చట్టం సక్రమంగా పరిపూర్ణంగా సాగడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. It is under consideration of the Government. We accept in principle what the Member has indicated. We will issue necessary orders.

Sri G. Venkata Reddy:- (Minister for Excise and Prohibition):- Sir, I beg to move:

That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 1994, be taken into consideration.

Mr. Speaker:- The question is:

That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 1994, be taken into consideration.

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 10.

Mr. Speaker:- There are no amendments to Clauses 2 to 10. The question is: "That Clauses 2 to 10 do stand part of the Bill.

The motion was adopted and Clauses 2 to 10 were added to the Bill."

CLAUSE 1, ENACTING-FORMULA AND LONG TITLE.

Mr. Speaker:- The question is: "That Cluase 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri G. Venkata Reddy (Minister for Excise and Prohibition):- Sir, I beg move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1994 be passed."

Mr. Speaker:- Motion moved the question is:

"That the Andhra Pradesh Excise (Second Amendment) Bill, 1994 be passed.,

(PAUSE)

The motion was adopted and The Andhra Pradesh Excise (Second Amendment) Bill, 1994 was passed.

GOVERNMENT BILL:

THE ANDHRA PRADESH LAND GRABBING (PROHIBITION) (AMENDMENT) BILL, 1994 (L.A. Bill No. 5 of 1994).

Sri K. Ram Reddy (Minister for Revenue):- Sir, I beg move.

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1994, be taken into consideration."

Mr. Speaker:- Motion moved The question is.

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1994, be taken into consideration".

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker:- Now, the Discussion on the Bill will take place.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ ల్యాండు గ్రాబింగ్ యాక్ట్ 1982లో పెట్టారు. ఈ అరబ్ ల్యాండ్ అంతా కూడా కోటానుకోట్ల రూపాయల విలువ చేసేది. ఇది కొంతమంది గ్రాబ్ చేయడం ద్వారా ప్రభుత్వానికి నష్టం తేవడం జరుగుతూ వుంటే యాక్టు పెట్టడం, ఈ బ్రిబ్యునల్స్, స్పెషల్ కోర్టులలో పెట్టడం జరిగిందన్న విషయం తమకు తెలుసు. అయితే ఈ యాక్టును ఏ ఉద్దేశ్యంతో పెట్టారో అది మార్కెట్‌గా నెరవేరలేదని, దానికి 1992లో సవరణ చేయడం జరిగింది. అందులో బ్లాక్‌లిస్ట్ వాటర్ కూడా యాడ్ చేయడం జరిగింది. మేము గమనించిందేమంటే ఈ యాక్టు పెట్టిన పర్పస్ సర్వ్ కావడం లేదు.

దానిని ఇంప్లిమెంటు చేయడంలో కూడా విఫలమ్మెంది ఈ ప్రభుత్వం. ఎందుకంటే ఈరోజు ఉదయం అసెంబ్లీలో ఈ విషయమ్మె 3, 4 గంటల పాటు చర్చకూడా జరిగింది. ప్రభుత్వానికి సంబంధించిన ఎకరం లక్షల రూపాయల వీలువ చేసే కొన్ని కోట్ల రూపాయల వీలువ గల భూములను ప్రభుత్వంమాస్తూనే అన్యాక్రాంతచేస్తూ వుంటే ప్రభుత్వం కూడా దానికి వత్తాసు పలుకుతూ వుంటే, ఈ రోజు ఈ బ్లాకిష్ వాటర్ గూరించి మీరు యిందులో పెట్టారు. ఈ బ్లాకిష్ వాటర్ గూర్చి కృష్ణా జిల్లా తుమ్మలపాలెంలో కొన్ని ఇంటెర్నేషనల్ పార్శీలు వున్నాయి. వారి పేరు చెప్పడం లేదు. ప్రపం బ్యాంకు నుండి నిధులను పొందిన ఈ ల్యాండు అభివృద్ధి చేయవలసి వుండగా దానిని కూడా కొంతమంది గ్రాబ్ చేయడం జరిగింది. ఆ బృందాలు ఏనో, అవి ఎక్కడెక్కడి భూములను గ్రాబ్ చేయడం జరిగిందో మీకు తెలుసు. విజయనగరం జిల్లాలో ఒక యం.పి. డి.కె.డి. యిచ్చిన భూమిని అన్యాక్రాంతం చేసుకున్న దానిని గూర్చి యిదే అసెంబ్లీలో చర్చించుకున్నాము. దాదాపు
5.50 అయన 25 ఎకరాలు ల్యాండు గ్రాబింగు చేసినట్లు, అసెంబ్లీలో ప్రూవ్ కావడం – ఇదే
సా. అసెంబ్లీలో చర్చించుకున్నాము. మీకు అంతా కూడా తెలుసు దాన్ని అపలేకపోతున్నారు. పొలిటికల్‌గా, ఎం.పి. మంత్రులు వుండి వారు ల్యాండు గ్రాబ్ చేసే మీరు అపలేకపోతున్నారు. కాని ఎవరు అయినాసరే బీదవారు చేస్తే వారి మీద చట్టం ఉపయోగించి ఏక్షన్ తీసుకుంటూ, ఇంప్లిమెంటేషన్ చేస్తున్నారు. యిరోజు హైదరాబాదులో వేలాది ఎకరాలు గ్రాబ్ అవుతుంది. ఉస్మానియా యూనివర్సిటీ ల్యాండు గ్రాబ్ అయింది. అదేవిధంగా నిజామ్ ఆస్థులు గ్రాబ్ అయ్యాయి. ప్రభుత్వ స్థలాలు గ్రాబ్ అయ్యాయి. అదే విధంగా, విశాఖపట్నం, తిరుపతి.....

శ్రీ కె. రామిరెడ్డి:– యిది వద్దు అంటారా?

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు:– కావాలంటున్నాము, కానీ, సిన్సియారిటీ వుండాలి. సిన్సియారిటీ లేకుంటే చట్టం చేసుకుని లాభం లేదు. చాలా సంతోషం దాన్ని ఇంప్లిమెంటు చేస్తే; మూడు రిట్‌లు హైకోర్టులో వున్నాయి. రెండు అప్పీలు చేసి, ఒకటి విత్‌డ్రా చేసుకున్నారు. అంటే, ఏవిధంగా ఇంప్లిమెంటు చేస్తారో? ప్రభుత్వం, మంత్రులు, ముఖ్యమంత్రులు గ్రాబింగ్‌కు పాల్పడుతున్నారు. ఉదయం చర్చించుకున్నాం. షేఖ్‌పేటలో403 సర్వే నెంబరులో 240 ఎకరాలు దానిలో30 ఎకరాలు గవర్నమెంటు వత్తాసుతో గోదావరి హౌసింగు కార్పొరేషన్‌కు గ్రాంట్ చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. మీకు అంతా తెలుసు. కొల్లేరు సరస్సులో వెస్టు గోదావరి, యాస్టు గోదావరిలో వున్నది దాదాపు వేల ఎకరాలు గ్రాబ్ చేశారు. దాని గురించి ఏమీ మెన్షన్ చేయలేదు. నెల్లూరు జిల్లాలో కోటీశ్వరులు వేద వారికి డి. పట్టాలు యిచ్చినవి అంతా కూడా గ్రాబ్ చేసుకున్నారు. దాని గురించి మెన్షన్ ఏమి లేదు. అదేవిధంగా విజయనగరం జిల్లా, శ్రీకాకుళం, విశాఖపట్నం యిటువంటి జిల్లాలలో ల్యాండు గ్రాబ్ అయింది. కొంతమంది కోటీశ్వర్లు చేస్తున్నారు. దాని గురించి ఏమి చేస్తారు? మీ వ్యూస్ చెప్పలేదు. కొంత మంది అని చెప్పి మీరు కొన్ని పేర్లు పెట్టి, ఒకరు పేరు చెప్పి యిచట్టం చేశారు. ఎవరు ఎవరు గ్రాబ్ చేశారు? ఎవరు ఎవరు వున్నారో క్షుణంగా చెప్పితే మంచిది. దీన్ని ఇంప్లిమెంట్షేషన్‌కు, కేసులు పెట్టడానికి

కూడా వొ్యివిజన్ వుండాలి. కేసులు పెట్టలేదు. ఏక్షన్ తీసుకోలేదు, సీరియస్ ఏక్షన్ తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మేము డిమాండు చేస్తున్నాము.

శ్రీ డి. రాజగోపాల్:– యీ బిల్లును మా పార్టీ సపోర్టు చేస్తున్నది మొదటగా. యి ల్యాండు గ్రాబింగు ఏక్టు యిప్పుడు వచ్చింది కాదు, 1988లో వచ్చింది కోస్తా ప్రాంతంలో వున్న అనేక వేల హెక్టార్లు ప్రభుత్వ భూములు కొన్ని సంస్థల పేర్లు మీద, సేవా సంస్థల పేర్లమీద బోగస్ సొసైటీ పేర్ల మీద వేల ఎకరాలలో పెద్ద పెద్ద బడా బాబులు, భూస్వాములు అక్రమించుకున్న సందర్భాలు మీకు తెలుసు. చేపల చెరువులు, రొయ్యల చెరువులు, వేలాది ఎకారలు, కృష్ణా, నెల్లూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖ జిల్లా, సముద్ర తీరప్రాంతాలు, గోదావరి తీరప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములు పెద్ద పెద్ద వారు, బోగస్ సోసైటీల పేర్ల మీద వున్న మాట వాస్తవము. యినాడు ఏక్టు చేయడం చాలా మంచిది. యిప్పటికి మన రాష్ట్రంలో యి ల్యాండు గ్రాబింగు ఏక్టు వచ్చిన తరువాత వేలాది కోట్ల రూపాయలు విలువైన భూములు దురాక్రమాణలో వున్నాయి. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు, పెనుంచి, కిందవరకు కూడా రాజకీయ ప్రాబల్యంతో అక్రమించుకుని చట్టాన్ని తప్పించుకునే విధంగా వుంటే, ప్రభుత్వం కూడా కొన్ని సందర్భాలలో వారిని కాపాడడానికి ప్రయత్నం చేస్తున్న సందర్భం తెలుసు. పొద్దున కూడా చర్చకు రావడం జరిగింది. మా యొక్క రెక్వెస్టు ఏమిటంటే, ఏది అయితే, కోస్తా ప్రాంతంలో, ఇతర ప్రాంతాలలో బడాబడా భూస్వాములు, బోగస్ సోసైటీల పేర్ల మీద అక్రమంగా అక్రమించుకున్నారో యీ యాక్టు వచ్చిన తరువాత అయినా సిన్సియర్‌గా కేసుల పెట్టి ప్రభుత్వం తీసుకుంటే కొంత ఉపయోగంగా వుంటుంది. యీ ఏక్టు పేరు మీద పేదవారు అయినా, హరిజనులు, బలహీన వర్గాలు, మత్స్యకారులు ఎవరు అయితే వున్నారు అటువంటి ల్యాండును యీ బిల్లు పేరు మీద వారిని తొలగించడానికి ఉపయోగించకూడదు. యీ బిల్లులో వారికి రక్షణ కల్పిస్తే బాగుంటుంది. 1982లో ల్యాండు గ్రాబింగు ఏక్టు వచ్చింది. యింతవరకు సక్సెస్‌ఫుల్‌గా అమలు జరగలేదు. దానికి కారణం అధికారంలో వున్న ప్రభుత్వం వారిని రాజకీయంగా కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. సిన్సియర్‌గా అమలు జరిపితే తప్ప పేదవారిని కాపాడలేరు.

శ్రీ సిపాచ్. రామచంద్రరావు:– అధ్యక్ష, రెవిన్యూ మంత్రిగారు ల్యాండు గ్రాబింగ్ చట్టం – గతంలో పట్టణ ప్రాంతాల్లో మునిసిపాల్టీ ఏరియాలో, యీ ఎండోమెంటు లాండు గాని, వక్సు లాండ్సు గానీ దానికి సంబంధించి ఏక్టుకు ఎమెండుమెంటు తెచ్చారు. యిది ఏరకంగానూ సరిగా ఇంప్లిమెంటు కావడం లేదు. రమారమి 10 వేల ఎకరాలు ప్రభుత్వ పరంగా వున్నదని తెలుస్తున్నది. కలక్టర్ల రిపోర్టులు రాష్ట్రవ్యాప్తంగా వున్నాయి. వాటి మీద ఏమీచేయలేక పోతున్నారు. అనేక కేసులు పెండింగులో ఉన్నాయి. ఏక్టులో పెట్టాము. కోస్తా తీరప్రాంతల్లో, మత్స్యకారుల వద్ద చాలా తక్కువ వున్నది. చాలా భీప్‌గా వుండేది. యి మద్య చాలా తీవ్రమైన సమస్యగా వున్నది. మత్స్యకారుల సహకార సంఘాలకు కేటాయిస్తారా? బెక్వొక్యాట్స్‌కు 20 ఎకరాలు, హౌసింగుకు 20 ఎకరాలు అని ఏక్టు చేశారు. ఆ ఏక్టులో ఇంప్లిమెంటేషన్‌లో లోపాలుఉండడంతో అవేకమైన సంఘటనలు

జరుగుతున్నాయి. మత్స్యకారుల సహకార సంఘాలకు మరుకు భూమి యివ్వడంలేదు. మీరు ఏమి చేస్తున్నారు? యిప్పుడు ఏక్ష్ పెడుతున్నారు. 1988 అంతకు ముందు వున్నదాన్ని రద్దుచేయలేదు. 1991లో యిష్యూ చేసిన జీ.వో రద్దు చేశామన్నారు. ఛీఫ్ మినిస్టరుగారు మేము కలక్టర్ల సమావేశంలో పంపుతున్నామని - అసెంబ్లీలో రెండు సార్లు చెప్పారు. ఇంతవరకు కూడా కలక్టరుకు పంపలేదు, ఆదేశాలు కూడా యివ్వలేదు. లాండు ఎంత వున్నది సర్వే చేయలేదు. మత్స్యకారుల జీల్లా సహకార సంఘాలకు ఎంత చేస్తున్నారని చెప్పితే మంత్రిగారు ముందుకుపోకుండా పెద్ద వారిని లాండు గ్రాబింగ్ కింద తీసుకువచ్చి మత్స్యకారులను కాపాడండిని యీసందర్భంగా కొరుతున్నాను. తూర్పుగోదావరి జిల్లాలో తాళ్లరేవు మండలంలో వుండే వారు 1986లో జీ.వో. ఏక్ష్ అయింది. 2,800 ఎకరాలు వుండాలి. 1500 ఎకరాలు మత్స్యకారులకు యివ్వాలి. వారు అంతా భూమి ఆక్రమించుకుని వున్నారు. కాబట్టి ఏక్ష్ ప్రకారం వారినితొలగిస్తారా? వారికి యిచ్చిన పట్టా ప్రకారం 60 శాతం యిదివరకు చేశారు. అట్లాగే 1500 ఎకరాలు యిప్పించండి? తరువాత, మీరు ఎక్కడో ప్రాజెక్ష్ కడుతున్నారు. మత్స్యకారుల సంఘాలకు 60 శాతం ప్రభుత్వ భూములను లీజుకు యిచ్చే ఏర్పాటు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. దీనిపై ఒక్కొక్క మత్స్యకారునకు ఒక హెక్టారు ప్రభుత్వ భూమిని యివ్వాలని కొరుతున్నాను. మా కోస్తా ప్రాంతంలో 9 జిల్లాలకు సమస్య అవుతుంది కాబట్టి యీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కొరుతున్నాను. మత్స్యకారులను ప్రోత్సహించి వారికి యివ్వాలి. ఆ ప్రాంతంలో , కోస్తా తీర ప్రాంతంలో వారు నిరక్షరాస్యులుగా వున్నారు, వారికి ఏమీ తెలియదు, వారి బాగోగుల మూడాలి. కనీసం వారికి భూములు యిప్పించి వారి మృత్తిని కాపాడాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

6.00 సా. మహమ్మద్ రజాక్ అలీ:- అధ్యక్ష, ఈ చట్టం యొక్క ఉద్దేశాన్ని అధ్యయనం చేస్తే అనుమానాలు వస్తున్నాయి. ల్యాండ్ గ్రాబింగ్‌ను అపడానికి రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో చట్టాలు వున్నాయి. మద్రాస్ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ష్ ఇంతవరకు రద్దు కాబడలేదు. అచరణలోనే వున్నది. అది చాలా ఘాట్టిన చట్టం. ఎంత లావు మొనగాడ్నైన, పెనగాడ్నైన దీనిలో వున్న భూమిని తీయడానికి షీలు లేని చట్టం అది. అంతకంటే ఘాట్టినది ఒక్కటి వేశామని వ్యాసారు. మిస్‌డౌండ్స్ కోసం అని చెప్పి అనేక మంది పేదలకు దక్కకుండా ఈ భూములను కాజేయడానికి తలపడ్డారు. దానిని అరికట్టడానికి చేస్తున్నామని అనడంలో అర్థం ఏమిటో నాకు తెలియడం లేదు. మద్రాస్ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ష్‌ను ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదు.. అది లేకుండా ఒక రెండు పెజీలతో చట్టాన్ని వేసి రెండు సెక్షన్స్ ప్రొవైడ్ వేసి దీనితోటే గ్రాబింగ్‌ను అపు వేస్తామనే మాటకు అర్థం ఏమిటో కానీ ఇది కొంత రిజర్వేషన్లతో కూడుకున్నది. ఈ రిజర్వేషన్లతో కూడుకున్న ఈ చట్టాన్ని ఏమియినా విస్తృతమైన లార్జర్ ఇంటెర్స్ట్‌తోని ఇది కాపాడబడలేదు. ప్రభుత్వం తలపెట్టిన ఉద్దేశ్యం సర్వనది అయినా ఆ లక్ష్యాన్ని ఇది సాధించలేదు. సార్వకం చేయలేదని మాత్రం నేను దీనిలో వ్యాయబడిన అంశాలకు

పరిమితమై అర్థం చేసుకున్నంతవరకు తెలుస్తున్నది. అందువలన దీనిని రీసెట్ చేయండి. ఇంటర్‌లింక్ గావించండి. ఇప్పుడున్న ఎగ్జిస్టింగ్ ల్యాండ్ మద్యాస్ యాక్ట్‌కు ఇంటర్‌లింక్ చేయండి. ఇంటర్‌లింక్ చేసి కాస్తా ఘాటైన పద్ధతులలో తీసుకువస్తే మిల్‌టెంట్ యాక్షన్ తీసుకోడానికి ప్రభుత్వానికి అధికారాలు వుంటాయి. లేకపోతే ఇది పరిమితమైనదిగా రిజర్వేషన్‌లతో కూడుకున్న చట్టంగా ఉంటుందని ఈ చట్టం లోపభూయిష్టంగా వున్నదని, దీనిని హరీబరీగా ఏదో తీసుకుంటే మంచిది కాదు. దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించండి. దీనిలో లోపాలు వున్నాయి.

శ్రీ పి. కృష్ణమూర్తి:- అధ్యక్షా, నా నియోజకవర్గంలో బీటీపాలెం అనే గ్రామం వున్నది. పల్లెతుమ్మళపాలెం గ్రామం కూడా వున్నది. అది రొయ్యల పెంపకం ప్రాంతం. అక్కడ అంతా రొయ్యల పెంపకం చాలా విస్తృతంగా చేస్తున్నారు. అది చాలా సంపాదన ఇస్తుంది కానీ, ఇక్కడ మాత్రం దీనితో ఒక్క రూపాయి కూడా సంపాదించడం లేదు. నా నియోజకవర్గంలో పల్లెతుమ్మలపాలెం, వాడపాలెం, యాదర, చిన్నయాదర, కోన, పోలాటితిప్ప, కరగ్రహారం, తాళ్లపాలెం, కానూరు, పెద్దపట్నం, రుద్రవరం, ఇవన్నీ కూడా సముద్ర ప్రాంత గ్రామాలు. ఇక్కడ అగ్రికుల క్షత్రియులు ఎక్కువగా నివసిస్తారు. ఎస్.సి., ఎస్.టి.లు కూడా తీర ప్రాంతాలలో వుండే వాళ్లు. మా దురదృష్టం ఏమిటో కానీ ఉప్పెన మాకే వస్తుంది, తుఫాను మాకే వస్తుంది. సముద్ర దేవతకు ఎప్పుడు కోపం వచ్చినా మా మీదనే విరుచుకుపడుతూ వుంటుంది. పల్లెకారులు సప్లయ్ చేయుటకు వాన అనక, ఎండ అనక, ఆటు, పోటు అనకుండా చేపలు సముద్రం మీదకు పెడుతూ కొంత మంది వసిపోతువుంటారు. ఇవాళ రొయ్యల పెంపకం వచ్చిందనే ఉద్దేశ్యంతో చిన్న ఎకరం పొలంలోనా లేకపోతే ఒక కుంటో త్రవ్వుకొని జీవనం చేస్తూ వుంటే ఇవాళ ఈ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ వల్ల చాలా విచారణపడుతున్నాము. ఈ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ పెడితే అక్కడ నష్టపడేది బీద వాళ్లు తప్ప, బీద వాళ్ల పేరు మీద వున్న ధనికులకు నష్టం లేదు. ఎస్.సి., ఎస్.టి. బి.సి.లను ఉద్ధరించాలని ప్రభుత్వం అనుకుంటున్నదో అది ఈ ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకురావడం వల్ల వాళ్ల జీవనోపాధి తీసి వేయాలనే ఉద్దేశ్యం వున్నట్లు నాకు అర్థం అవుతున్నది. ధనికులు, బినామీ పేర్లతో పట్టాలు సంపాదించిన వారిని కాన్సల్ చేయడంలో అర్థం వున్నది. పల్లెకారులు, హరిజనులు, గిరిజనులు ఎకరం, అర ఎకరం పొలం త్రవ్వుకుని రొయ్యల పెంపకం చేసే వాళ్లను ల్యాండ్ గ్రాబింగ్ క్రింద చేస్తే మటుకు చాలా తీవ్ర నష్టం జరుగుతుందని రెవిన్యూ మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. అనేక సార్లు రెవిన్యూ మంత్రిగారు మచిలీపట్నం వచ్చిన సందర్భంలో మా ప్రాంతం చూపించాలని తాపత్రయ పడ్డాను కానీ వారికి తీరుబడి కాలేదు. మరల 19వ తారీఖున తీసుకువెళ్లాలని అనుకున్నాను. మా దురదృష్టం ఏమిటో కానీ అదీ కూడా మిస్ అయింది. నను ఒక్కటే కోరుకుంటున్నాను. కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో బినామీ పేర్లతో అమ్మకాలు చూపిన వాళ్ల పట్టాలు రెవిన్యూ వాళ్లు కాన్సిల్ చేయడం వొయి, ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు త్రవ్వుకున్న చెరువులను ల్యాండ్ గ్రాబింగ్ క్రింద పెట్టడం అనేది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. నేను ఆ నాటి

ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారికి కూడా చెప్పాను. ఎప్పుడయితే ఎంటర్‌ప్రిన్యూర్స్, టెక్నోక్రాట్స్ అన్నారో అక్కడ రక్తపాతం అవుతుంది, అక్కడ వుండే ఎస్.సి., ఎస్.టి., ఫిషర్‌మెన్‌లు చాలా నష్టపోతారని చెప్పాను. అప్పటి నుంచి నెమ్మది, నెమ్మదిగా రెవిన్యూ మంత్రిగారితో చెబుతున్నాను., ప్రాధేయపడుతున్నాను. ఎం.ఆర్.ఓ.లు, ఆర్.డి.ఓ.లు వారిని చాలా ఇబ్బందులు పెడుతున్నారు. వాళ్లను జైలుపాలు చేస్తున్నారు. ధనికులను ఏమి చేయడం లేదు. బినామీ పట్టాలు వున్న వాళ్లను ఏమి చేయడం లేదు. వందేసి ఎకరాలు తగ్గుకున్న బినామీదారులను ల్యాండ్ గ్రాబింగ్‌లో పెట్టండి. ఈ ఎస్.సి., ఎస్.టి., బి.సి.లను ల్యాండ్ గ్రాబర్స్‌గా పెట్టవద్దు. నేను కోరేది ఏమిటంటే ఆ పల్లె ప్రాంతంలోవున్న ఫిషర్‌మెన్‌లకు, హరిజనులకు, గిరిజనులకు అందరికీ అరవ నెంబరు డి.వో. ప్రకారం రెండేసి ఎకరాల భూమి ఇచ్చిన తరువాత ఎవ్వరయినా ల్యాండ్ గ్రాబర్స్ వస్తే ల్యాండ్ గ్రాబర్స్‌గా బుక్ చేయండి కానీ తొందరపడి పల్లెకారులను ల్యాండ్ గ్రాబర్స్‌గా బుక్ చేస్తే వాళ్లు వో, వో కారాలు వేస్తారు. ఏడుస్తారు. ప్రభుత్వం పాలిట దుఃఖ: పడి ఆత్మహత్యలకు పాల్పడుతారు. ఆరాచకశక్తులు ఉద్యమాలు చేస్తాయి. దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించండి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– ఈ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ చాలా మంచిది. దానికి ఈ రెండు ప్రొవిజన్స్ తేవడం గురించి నేను హృదయ పూర్వకంగా హర్షిస్తున్నాము. అయితే ఈ చట్టం మంచిదే అయినా అమలులో మాత్రం ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. గతసారి ఈ శాసన సభలో హుసేన్‌సాగర్ ఆక్రమణ గురించి చర్చ వచ్చినప్పుడు నగరం నడిబొడ్డులో అందరు చూస్తూ వుండగా చుట్టూ పోలీసు స్టేషన్‌లు వుండగానే 15 ఎకరాలు కబ్జా చేశారని చెప్పడం జరిగింది. మరి ఈ చట్టం ఏమి చేసింది? ఇప్పుడు నేర్ని కృష్ణమూర్తిగారు చెప్పారు. ల్యాండ్ గ్రాబింగ్ ఫర్ నాట్ ల్యాండ్‌లెస్ పూర్. ఈ రోజు ఇచ్ఛాపురం నుంచి తడ వరకు వున్న కొస్తా భూములు సన్నకారు, చిన్నకారు, ఫిషర్‌మెన్ ఆక్రమణలతో వున్నాయో అవి ఈ యాక్ట్ పరిధి నుంచి తప్పించవలసినదిగా కోరుతున్నాను. సన్నకారు చిన్నకారు రైతుల కోసం అప్పర్‌డీ మన రెవిన్యూ యాక్ట్‌లో ప్రొవిజన్ కల్పించబడింది. కాబట్టి భూఆక్రమణ క్రింద తీసుకున్న బడాదారులందరిని విడిచి పెడితే ఫిషర్‌మెన్ ఏరియాస్‌లో పెద్ద విప్లవం వస్తుంది. కొల్లేరు సరస్సులో వేల ఎకరాల భూమిని సొసైటీ
6.10 పేరుతో బడాదారులు కబ్జా చేశారు. మరి 5 గంటలకు వర్షకు అవకాశం ఇచ్చారు. బడా
సా. వాళ్లను అందరిని తీయడానికి చట్టాని ఉపయోగించాలి. చట్టం మీద చిత్త శుద్ధి చూపకపోయినా ఈ చట్టం అక్కరలేదు. ల్యాండు ఎన్‌క్రోచ్‌మెంటు యాక్టు అన్నీ ఉన్నాయి. ఈ యాక్టు ఉండగా మరొక యాక్టు తెచ్చాము అంటే ఉద్దేశ్యం ఏమిటి. స్పెషల్ కోర్టుకూడా పెట్టాము 1984 నుంచి ఇప్పటి వరకు ల్యాండు గ్రాబింగ్ క్రింద ఎన్ని కేసులు ఫైలు చేసినారు. ల్యాండు గ్రాబింగ్ చేతిలో ప్రభుత్వం స్వాధీనం చేసికొన్నవి కానీయండి, మరి యాక్టు ఎంతవరకు ఇంప్లిమెంట్ అవుతుందో తెలుసుకొందామని, ఎమెండుమెంటును బలపరుస్తున్నాను యాక్టు విధానం తెలుస్తుందని నా తాలుకా అభిప్రాయం

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, బిల్లులు తెస్తూనే ఉన్నారు. మంచి బిల్లులే తీసుకొస్తున్నారు కానీ తెచ్చిన బిల్లులు ఏవి అయితే ఉన్నాయో అవి అన్ని "We are getting with biting teeth". ఇప్పుడు చక్కటి బిల్లు తీసుకొచ్చాము. దీనితో ఒక ఆలోచనతో పెట్టినటువంటిది కానీ కమిటెడ్ గవర్నమెంట్ మిషనరీ ఉండి, ప్రభుత్వ యంత్రాంగం చక్కగా పనిచేస్తే ఏమి అయితే ఉన్నాయో వట్టాలు అవి సఫిషియంటు. కొత్త చట్టాలు తెచ్చి ల్యాండు గ్రాబింగు అపుతాము అనేది వట్టి బ్రమే. డాక్టర్. డి.ఎల్. రవీంద్రారెడ్డి, రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ఒక విషయం మీ ముందుకు తీసుకొచ్చాము. మీరాలం ట్యాంకులో ట్యాంకుబెడ్డు అంతా కబ్జాకు గురి అవుతుంది. అక్కడ ప్లాట్లు చేస్తున్నారు. ఇప్పుడు ప్లాటు ఈజీ కాంపౌండి వాల్ కట్టేస్తున్నారు. అక్కడ బంగ్లాలు తయారు అవుతున్నాయి. మల్టీనోర్లు బంగ్లాలు తయారు అవుతున్నాయి. అక్కడికి పోయి చూడండి. మాన్షన్‌లు తయారు అయినాయి. మీరు అక్కడ ఫ్రీగా ల్యాండు ఇస్తున్నారు. మల్టీనోర్లు బిల్డింగు కడుతున్నారు. దానిని మీరు ఏమి చేయబోతున్నారు సంవత్సరంలోపల మీరాలంట్యాంకు మీగలదు. మీకు క్లియర్‌గా చెబుతున్నాను

శ్రీ ఎం.నరసింహారెడ్డి:– అధ్యక్షా, Preliminary notification issue we are all doing - we will remove all encroachments..

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, మీరాలం ట్యాంకు లాగా ఇంకా ఎన్నో ల్యాండు గ్రాబింగులు స్టార్టు అయినాయి. రంగారెడ్డి జిల్లాలో సంఘి ఇండస్ట్రీస్ వాళ్లు సుమారు 800 ఎకరాలు కబ్జా చేసినారు.

మిస్టర్ స్పీకర్:– మీరు ల్యాండు గ్రాబింగ్ ఎమెండుమెంటు మీద మట్లాడండి. మొత్తం సబ్జెక్టు మీద సమయం తీసుకొని మట్లాడితే వచ్చేది కాదు.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, ఇంతకుముందు ఉన్న చట్టాలు ఏమి పనిచేసినాయి. ఇప్పుడు కొత్త చట్టం తీసుకొచ్చి ఏమి పనిచేయబోతున్నారు. యాక్షన్ తీసుకోవాలి. రంగారెడ్డి జిల్లాలో కొహెడా, అనాదిపురం, సత్తుపల్లి, ఇబ్రహింపట్నంలో 800 ఎకరాలు కబ్జాకు గురి అయినది. పారిశ్రామికవేత్త కబ్జా చేసినారు ప్రభుత్వ భూమిని.

మిస్టర్ స్పీకర్:– విషయం ఇస్తే ఆ విషయం మీద మాట్లాడాలి. మరల సబ్జెక్టు పక్కకు పోతుంది ఏమి లాభం.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, మీరు చెప్పండి ఏది మట్లాడమంటే అది మాట్లాడుతాను.

మిస్టర్ స్పీకర్:- బిల్లులో ఎమెండుమెంటు నెం 1లో దీనిలో ఏమి ఇచ్చారో అది మాట్లాడండి. 304... I don't allow. I should not allow also, because the matter already came - that will not be allowed once again.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, ఆర్బన్ ల్యాండు, మున్సిపాలిటీలలో ఉన్న ల్యాండు...

మిస్టర్ స్పీకర్:- సేలియంటు ఫీచర్సు ఒకసారి చూడండి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- 800 ఎకరాలు కబ్జా చేశారు.

మిష్టర్ స్పీకర్:- అది నేను రానీయడం లేదు. 304లో మాట్లాడండి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- ఎల్.బి.నగర్‌లో హ్మాస్కూలు కాంపౌండు వాల్ పడగొట్టి 2 ఎకరాలు కబ్జా చేసినారు. ప్రభుత్వం దృష్టికి తేసుకొచ్చినా ఎటువంటి చర్యలు తేసుకోకపోతే ల్యాండు గ్రాబింగు యాక్టు తేసుకొచ్చి విశేషధికారాలతో మీరు ఫీవిధంగా ల్యాండు గ్రాబింగు అపుతారు అనేది విశ్వాసం కల్పించేస్తారు. అందుకని చట్టంవల్ల కాదు. "There is the danger of entire brackish water lands passing into the hands of the said organised groups"..... For (Stopping) this committed machinery is required. గవర్నమెంటు తరపున స్వయంగా మీరు ఉన్న చట్టాలను వినియోగించి ఆ చట్టాల ద్వారా ల్యాండు గ్రాబింగు ఆపండి. ఏ చట్టాలు చేసిన...

శ్రీ కె. రామిరెడ్డి:- యాక్టు ఏమెండుమెంటు వారు ఎది అన్నారో ఇప్పుడు For everything there is a jurisdiction.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- చట్టాలు ఎక్కువ తెస్తే చెల్లని రూపాయకి గీతలు ఎక్కువ అన్న సామెతలాగ ప్రభుత్వం అసమర్థత ఉండే ఎక్కువ చట్టాలు తేసుకొస్తున్నారు.

శ్రీ కె. సబ్బారాయుడు:- అధ్యక్షా ఈ బిల్లు చూడడానికి ఎంతోచక్కగా ఉంది పైకి మేడి పండు వలే ఈ బిల్లును నిర్మాణం చేశారు. అంటే మేడి పండు చూస్తే ఎంతో అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది. దాని పొట్టవిప్పి చూస్తే పురుగులు ఉంటాయి అన్న సామెత మాలంగా బిల్లు చూస్తే నిజంగా అందరం కూడా దీనిని ఆమోదించవలసిన పరిస్థితి ఉంది. అయితే ప్రభుత్వపరంగా మనం చూసే అటువంటి బిల్లు లయినా సరే మరి అది సామాన్య ప్రజానీకానికి ఉపయోగిపడే రీతిలో ఉండేలాగా బిల్లులో మనం నిర్ణయం చేయవలసిన

అవసరం ఎంతైనా ఉంది. నిజంగా మంచి ఉద్దేశ్యంతో కనుక మీరు ఆలోచనచేసి అమలు పరిచేటట్లు బడుగు వర్గాల వారికి, బలహీన వర్గాల వారికి ఎంతో మేలు జరుగుతుంది. నగ్నసత్యం: ఈనాడు ప్రభుత్వ విధానం ఏవిధంగా ఉంది అంటే వెనుకబడిన తరగతుల వారికి ముఖ్యంగా కోస్తా ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు సంబంధించినటువంటి ఈ బీళ్ళు ఉప్పునీటి కొయ్యలు అంటే 100కి 100 శాతం నీ కోస్తాలో ఉన్నాయి. ఆ ప్రాంతంలో 100కి 100 శాతం ప్రజానీకానికి అగ్నికులక్షత్రీయులకు ఈ బీళ్ళు ద్వారా వారికి ఉన్నటువంటి వ్యాయం జరుగుతుంది. అటువంటి అవసరం ఉండగా ఈ బీళ్ళు ద్వారా ల్యాండును ప్రభుత్వపరం చేసి కేవలం ఉన్నత వర్గాల వారికి గత 3,4 సంవత్సరాల నుంచి మనం చూసుకొంటూ వస్తున్నాము. ప్రభుత్వపరంగా లీజ్‌కు ఇచ్చినటువంటి ల్యాండుకానీయండి, పట్టాలు ఇచ్చినటువంటి ల్యాండు కానీయండి అగ్నికుల క్షత్రీయులకు ఎన్ని వందల ఎకరాలు ఇచ్చారు. ఉన్నతవర్గాల వారికి ఒకకంపెనీకి 100, 200 ఎకరాలు ఇచ్చారు. శాతముత్తాతల దగ్గర నుంచి ముఖ్యంగా అగ్నికులక్షత్రీయుల అనుభవిస్తున్నటువంటి ఆ భూమిని ఈ బీళ్ళు ద్వారా మీరు ప్రభుత్వపరంగా పోలీసు పరంగా అనేకమైనటువంటి ప్రయోగాలు చేసి ఇబ్బందులు పెట్టి వారు తరతరాల నుంచి వారికి ఉన్నటువంటి హక్కును తొలగించడానికి ఈ బీళ్ళు ఉపయోగపడుతుంది తప్ప ఏ పరిస్థితులలోను అగ్నికులక్షత్రీయులకు ఈ భూమి పంపకానికి ఈ బీళ్ళు ఉపయోగపడడంలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి కేవలం 100కి నూరు శాతం వారి జీవన విధానం ఈ సముద్రం మీద ఆధారపడేటటువంటి జీవన విధానాన్ని మెరుగు పరచడానికి.

మిస్టర్ స్పీకర్:- ఇకను అయిపోయింది. కూర్చోండి. ఒక్క నిముషం అన్నా 6.20 డెఫినిషన్ లేకపోతే ఎలా? చట్టాలు ఉండి లాభం ఏమిటి? రవీంద్రనాథ్‌రెడ్డి చెప్పినట్లు సా. అతిక్రమించకూడదు.

శ్రీ కె. సబ్బారాయుడు:- ఇప్పటికయినా ప్రభుత్వం దొప్యం వేయకుండా కోస్తా తీరంలో ఉన్న భూములను తక్షణమే అక్కడున్నటువంటి మత్స్యకార్మికులకు పంపిణీ చేసి ఈ బీళ్ళును నూటికినూరు శాతం పేద ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మిస్టర్ బాల్‌రెడ్డి వన్ మినిట్ అంటే వన్ మినిట్. అతిక్రమించితే బాగుండదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ల్యాండ్ గ్రాబింగ్ బిల్‌ను మేము సమర్థిస్తున్నాము. కానీ ఈ ప్రభుత్వం ఈ బీళ్ళును చిత్తశుద్ధితో అమలు పరచడంలేదన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను, ల్యాండ్ గ్రాబింగ్ హైదరాబాదు సిటిలో కాదు రాష్ట్రం మొత్తం మీద ఎక్కడికక్కడ జరుగుతున్నప్పటికి కళ్ళు ఉన్నా ప్రభుత్వం గుడ్డిగా అయిపోతోంది. ఇటువంటివి చూస్తూ ఊరుకుండి పోయింది. ఉదాహరణకు ఎం.ఎల్.ఏలకు 500, 600, 1000 గజాలు స్థలం ఇవ్వాలంటే ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పడుతోంది. కాని ఫిలింనగర్ సోసైటీ, జూబిలీ హిల్స్ సోసైటీ, బంజరాహిల్స్ సోసైటీ

వాళ్లకు వేలాది ఎకరాల భూమి ఇవ్వడం జరిగింది. ఫిలిమ్‌నగర్‌కు, జూబిలీ హిల్స్‌కు ఇచ్చిన 300 ఎకరాలు షేక్‌పేట విలేజ్ క్రింద ఉన్న భూమి. దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి, తప్పుడు డిక్రీలు తీసుకు వచ్చి ప్రభుత్వ భూమి కబ్జా చేస్తుంటే ముఖ్యమంత్రిగారి దృష్టికి, మంత్రిగారి దృష్టికి, మీ దృష్టికి తీసుకువచ్చినా వారి మీద ఎలాంటి చర్యా లేదు. అసెంబ్లీ నడుస్తుంటే పోలీసు ప్రొటెక్షన్ రెవిన్యూ డిపార్టుమెంటుకు ఉండదని వార్నింగ్ మీద ఇళ్లు కడుతున్నారు. వాళ్లు ఏ మాత్రం జడవడం లేదు. హౌడావాళ్లకు ఇచ్చారు అక్కడనే షేక్‌పేట క్రింద ఇచ్చిన భూమిలో 300 ఎకరాలలో హౌడావాళ్లు బౌండరీస్ ఫిక్స్ చేసుకున్నప్పటికీ ల్యాండ్ గ్రాబర్స్ విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తూ అమ్ముకుంటుంటే వాళ్లను అరికట్టలేకపోతున్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లు లేని వాళ్లకు ఇళ్లు ఇస్తాము పట్టాలు ఇస్తామని అంటున్నారు. లక్షలాది మంది అర్జీలు పెట్టుకుంటున్నారు. హైదరాబాదు సీటిలో సంవత్సరానికి 5 వేలు కడతామంటున్నారు. అలాంటి పేద ప్రజలకు పట్టాలు ఇవ్వమని కోరుతున్నారు. ఇల్లు కూడా ఎక్కడా కట్టడం లేదు. దురాక్రమణ చేస్తున్న వారిని అరికట్టాలి. జూబిలీహిల్స్, బంజారాహిల్స్ హౌసింగ్ బోర్డు కాలనీలకు ఇచ్చిన భూములను రక్షించవలసినదిగా కోరుతున్నాను. ఈ బిల్లును సక్రమంగా సమర్థవంతంగా చర్య తీసుకోవాలని కోరుతూ, అమలు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Md. Virasat Rasool Khan:- Mr. Speaker Sir, we welcome the decision of the Government tobring the amendments to this Act. We do not know the motives behind this, for including some more jurisdiction. It will be better, if the Hon'ble Revenue Minister knows about it and explains as to why they are extending the jurisdiction - the Government knows better, and especially the Revenue Minister.

One thing is clear Sir - just now one of my colleagues raised about the matter of Miralam Filter tank and immediately our Municipal Administration Minister got up and siad: "We are going to dismantle all the houses".

Sir, I request the Municipal Administration Minister to Know that Miralam filter is in my constitutency - and this Act is - we are only amending and we welcome the amendments. But the problem is - as has been just now raised the matter of Miralam filters by my friend, pertaining to the illegal construction of houses, immediately the Minister for Municipal Administration got up and said "We are going to dismantle all the Houes". Sir, it is not correct. I request the Municipal Administration Minister that as this area falls under my jurisdiction and my Constituency - I personally have requested the A.C.P., C.P., the City Planner and everybody in the Municipal Corporation, Hyderabad to stop that illegal construction which was being done in the Miraalam Filter. I represented to the M.D., Water Works but they have not taken any action. Nobody took any action. Now

that the Budget Session is going on, the Municipal Administration Minister in this House said, they are getting World Bank loan to construct the Compound wall all around the Miraalam Filter to store pure water. I request the Hon'ble Minister to construct the compound wall and to Safeguard the storage of pure water and about dismantling the houses it is not possible suddenly Sir.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు తీసుకురావడం ముఖ్య ఉద్దేశ్యం పోయిన సెషన్‌లో అందరూ కలసి ఈ కొల్లేరు విషయం వచ్చినప్పుడు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను రూరల్ ఏరియాలకు ఇటువంటి ప్రాంతాలకు ఎక్స్‌టెండ్ చేస్తే బాగుంటుందని సభ్యులందరూ సలహా ఇచ్చిన మేరకు ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రాన్ కల్చర్, ఫిష్ కల్చర్ ఈ మధ్యన ఎక్కువగా ఇంటరెస్టు చూపిస్తున్నందు వల్ల ఈ బిల్లు ఇంతకు ముందు ఓన్లీ మునిసిపల్ ఏరియాలకు అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియాలకు తప్ప మిగతా ప్రాంతాలకు లేనందువల్ల గవర్నమెంట్ బై నోటిఫికేషన్ ఏ ప్రాంతం అయినా మన రాష్ట్రంలో ల్యాండ్ గ్రాబింగ్ చట్టం క్రింతకు తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకు రావడం జరిగింది. సభ్యులు ఇదే తరుణంలో కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. ముఖ్యంగా పేర్ని కృష్ణమూర్తిగారు చెప్పినట్లు మళ్లీ ఎస్.సి., ఎస్.టి., ఫిషర్‌మెన్ విషయంలో చాలా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌లోకి మస్తు నష్టపోతారని అన్నారు, తప్పక ప్రభుత్వం గ్రాపించి బై ఎక్జిక్యూషన్ ఆర్డర్ ల్యాండ్‌లెస్ ఫిషర్‌మెన్, ఎస్.సి., ఎస్.టి. వాళ్లు కాని పేద వాళ్లు ఎవరు ఉన్నా కూడా ఈ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ పరిధిలోకి రాకుండా భూస్వాములు, పెద్దలు ఉన్నారో వారిని ఈ ల్యాండ్ గ్రాబింగ్ క్రింద బుక్ చేయడానికి తప్పకుండా ఆర్డర్సు ఇస్తామని మీ ద్వారా మనవిచేస్తున్నాను. కొందరు పెద్దలు ఇందాక మీరాలం ట్యాంక్ విషయం చెప్పారు. సుబ్బారాయుడుగారు మేడిపండు అన్నారు. విప్పితే పురుగులుంటాయి. ఆ పురుగులు ఎవరో మీ అందరికీ తెలుసు. అడ్మినిస్ట్రేషన్‌లో చిత్తశుద్ధి లేదు అన్న మాట వాస్తవం కాదు. అన్ని విధాల మా ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు పరచడానికి ప్రయత్నం చేస్తున్నది. వారు చెప్పిన మేరకు కేసులు చేయడం లేదన్న మాట వాస్తవం కాదు. ఇప్పటి వరకూ స్టేట్‌లో 3405 కేసులు చేయడం జరిగింది. కొన్ని కేసులు డిస్మిస్డ్ అయ్యాయి. నా దగ్గర ఉన్న స్టాటిస్టిక్స్ ప్రకారంగా 21, 35,65,372 వర్త్ వాల్యూ ఉన్న ల్యాండ్స్, తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఏదయినా ఎమెండుమెంటు తీసుకు రావాలి. యాక్ట్ తీసుకు రావాలి స్ట్రెంగ్థెన్ చేయాలన్న ఉద్దేశ్యం ఉన్నప్పుడు చిత్తశుద్ధి ఉండే చేస్తుంది ఈ ప్రభుత్వం. కాని అందరి సహకారం ఉంటే తప్పకుండా ఈ యాక్ట్ అమలయ్యే దానికి అవకాశం ఉంది కనుక సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇబ్బందులు తొలగించడానికి ఈ యాక్ట్ తీసుకురావడం జరిగింది కనుక తప్పక దీనిని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH LAND GRABBING (PROHIBITION) (AMENDMENT) BILL, 1994.

Sri K. Rami Reddy (Minister for Revenue):- Sir, I beg to move,

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1994, be taken into consideration."

Mr. Speaker:- Motion moved. The question is:

That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1994 be taken into consideration."

(PAUSE)

Motion was carried and the Bill was considered.

CLAUSES I, ENACTING FORMULA AND LONG TITLE.

Mr. Speaker:- Now, I shall take up the clauses. There are no amendments to Clause II, Clause I, Enacting formula and Long title.

The Question is:

"That Clause II, Clause I, Enacting Formula and Long Title be added to the BIll".

(PAUSE)

Motion was carried and Clause II, Clause I - Enacting Formula and Long title were added to the Bill.

Shri K. Rami Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1994, be passed.

Mr. Speaker:- Motion Moved.

The Question is:

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill be passed.

(PAUSE)

Motion was carried and the Bill was passed.

ANNOUNCEMENT

1) Presentation of Supplementary Estimates for 1993-94.

Mr. Speaker:- I am to annouce to this House that the Supplementary Estimates for the year 1993-94 will be presented to this House on 23rd March 1994, instead of 22nd March, 1994.

2). Re-Nomination of Members on the Privileges Committee.

Mr. Speaker:- I am to announce to the House that I have nominated the following Members to be on the Committee on Privileges.

Shri B. Vedavyas, Deputy Speaker.. Chairman.

Members:- Sri C. Narsi Reddy.
Smt. Samanthakamani.
Sri. C. Somasundara Reddy.
Smt. Uma Venkatrama Reddy.
Sri. M. Madan Gopal.
Smt. V. Ratna Kumari.
Sri. Md. Jani.
Dr. T. Venkaiah.
Sri. C. Mutyam Reddy.
Sri. L.B. Dukku.
Sri. K. Subbarayudu.
Sri. Ch. Ramachander Rao.
Sri. Md. Rajab Ali.
Dr. T. Rajeswara Rao.

The House is now adjourned to meet at 8-30 a.m. tomorrow.

(The House then adjourned at 6-25 p.m., to meet again at 8-30 a.m., the next day i.e., on Friday the 18th March, 1994).